

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 98 పేజీలు: 16 వెల: 6.50




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికాసానికి
## మోదీ గ్యారెంటీ



భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు పాల్గొంటున్న
ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు లక్షలాదిగా తరలిరండి!
ఎన్డీఏతోనే ఆంధ్రప్రదేశ్ అని మోదీకి చెప్పండి!!



### భారీ బహిరంగ సభ

తేదీ: మే 8, 2024 (బుధవారం)
మధ్యాహ్నం 2:00 గంటలకు
స్థలం: కలికిరి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం

భారత ప్రధాని
**శ్రీ నరేంద్ర మోదీ గారు**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
**శ్రీ నారా లోకేష్ గారు**

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి
**శ్రీ నాగేంద్రబాబు గారు**

### రోడ్ షో

తేదీ: మే 8, 2024 (బుధవారం)
సాయంత్రం 5:00 గంటల నుండి
విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు

భారత ప్రధాని
**శ్రీ నరేంద్ర మోదీ గారు**

తెలుగుదేశం అధినేత
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు**

జనసేన అధినేత
**శ్రీ పవన్ కళ్యాణ్ గారు**

**ఎన్డీయే కూటమికి ఓటేద్దాం - బాబును మళ్ళీ రప్పిద్దాం**

08-5pg2exHMNWJQE.qxd:08-5pg2exHMNWJQE.qxd 1/1/02 8:32 AM Page 1





మంగళవారం అహ్మదాబాద్‌లో ఓటువేసినట్టు చూపుతున్న అమిత్‌షా, కుటుంబ సభ్యులు

# అరాచకాలకు చెక్

>> ఇప్పటి వరకు దాడులు జరగని రోజు లేదని,అక్రమాలు జరగలేదని,కేసులు పెట్టని రోజులు లేవన్నారు. తన పార్టీ తమ్ముళ్ళపై దాడులు చేసి,అక్రమకేసులు పెట్టించి పోలీసులు అరెస్టులు చేయించారన్నారు. సదుంలో రాజారెడ్డికి కిడ్నాప్‌చేసి కాళ్ళు చితక కొట్టారని,పుంగనూరులో టిడిపి కార్యాలయ అద్దెభవనాన్ని కూల్చడానికి కుట్రపన్నారని, చౌడేపల్లిలో మృత్యుంజయస్వామి ఆలయాన్ని నిర్మించిన ఎన్ఆర్ఐ రమణారెడ్డిని ఎస్సీ,ఎస్టీ అట్రా కింద కేసులు పెట్టి జైలుకు కూడా రాకుండా చేశారన్నారు.రామచంద్రయాదవ్ సదుంలో మంత్రి గ్రామానికి పోతే ఎనిమిది కార్లు కాల్చేశారని,పెద్ది రెడ్డి కొవ్వు కరిగిస్తానని, కబడ్దార్ జాగ్రత్తగా ఉండాలని ఆగ్రహించారు. చౌడేపల్లి సువ్వల రమేష్‌రెడ్డి వైసిపి జెండాకు అభ్యంతరం పెడితే 49మందిపై ఎస్సీఎస్టీ కేసులు పెట్టారన్నారు. తాను గతేడాది రోడ్‌షోకు వస్తే తనపై దాడులుచేశారని, పూతలపట్టుకు వెళ్ళడానికి తాను రాగా రాళ్ళదాడులు చేయించారన్నారు.తనపై కూడా కేసులు పెట్టారన్నారు. ఈదాడులు తామే చేశామని 800మందిపై కేసులు పెట్టారని,450మందిని జైల్లో పెట్టించారని, తన గుండెరగిలిపోతుందని, పుంగనూరు ఎవడబ్బ సొత్తని, ఎవడి జాగీర్దారు కాదని ఆగ్రహించారు.రాష్ట్రంలో జగన్‌కు పాలనరాదని, తండ్రి చేయిపెట్టి అధికారంలోకి వచ్చి ఇపుడు ధరలతో బాదుడు బాదుడు కార్యక్రమం చేశారన్నారు. తను పరిపాలన చేసినపుడు అర్ధ రూపాయలు క్వార్టర్ ఇపుడు రెండువందలయిందన్నారు. మద్యంలో పాపాల పెద్దిరెడ్డి,జగ్గుభాయ్ వాటాలున్నాయన్నారు. పుంగనూరు ప్రజలు సహనం,ఓపిక పక్కన పెట్టి,రోషంతో పెద్దిరెడ్డిని తరిమికొట్టాలన్నారు. జగన్ కోడికత్తి డ్రామా తీరిపోయి, గులకరాయి డ్రామా ఆడుతున్నారన్నారు. జగన్ వద్ద,పాపాల పెద్దిరెడ్డిల వద్దనే రాష్ట్రంలోని డబ్బంతా జగన్,పెద్దిరెడ్డిల వద్ద ఉందని, జూన్ 4న ఆడబ్బంతా కక్కిస్తానన్నారు. ఇందుకు ప్రజలు సిద్ధం కావా లని ఎంపి టిక్కెట్టు కిరణ్ కుమార్‌రెడ్డికి, అసెంబ్లీ అభ్యర్థిగా చల్లా బాబుకు సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు.మిధున్ పార్లమెంటులో సిఎఎ,ఎన్ఆర్సి సమర్ధించి, పుంగనూరులో గల్లీలో రాజకీయాలు చేస్తున్నారన్నారు. పుంగనూరుకు కుప్పంతో సమానంగా అభివృద్ది చేస్తానన్నారు. కిరణ్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ డిసిసి అధ్యక్షుడు పదవి కోసం తన కాళ్ళవద్దకు వచ్చే పెద్దిరెడ్డి వద్దాడని, తనకు అబద్ధాలు చెప్పే అలవాటు లేదన్నారు.పెద్దిరెడ్డి ఏడాదికి పాల కమీషన్ ద్వారా 132 కోట్లు,మామిడి కాయల ద్వారా 150కోట్ల రూపాయలు కమీషన్ ద్వారా పొందుతున్నారన్నారు.మూడు రిజర్వాయర్ల అ క్రమనిర్మాణంలో మూడువేల కోట్లరూపాయల వరకు దోచుకోడానికి ప్రణాళిక వేశారన్నారు. కార్యక్ర మంలో పార్టీ అభ్యర్థి చల్లారామచంద్రారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకటరమణరాజు, రాష్ట్ర వాల్మీకి సంఘ అధ్యక్షుడు కే.సుకుమార్‌బాబు,బిజెపి,జనసేన నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షురాలు షర్మిలపై బద్వేలులో కేసు నమోదు

**బద్వేలు, మే 7 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా బద్వేలు ప్రచారంలో వివేకా హత్య కేసుపై కోడ్ ఉల్లంఘన చేశారని బద్వేలు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల ప్రచారంలో వివేకా హత్యకేసు కోర్టులో ఉన్నప్పటికీ ఎంపీ అవినాష్‌రెడ్డిపై పదేపదే వ్యాఖ్యలు చేయడంపై మండిపడ్డ నాయకులు ఫిర్యాదు చేశారు. దీంతో మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు బద్వేలు స్టేషన్‌లో షర్మిలాపైకేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయాన్ని షర్మిలా నోటీసు ద్వారా తెలిపినట్లు సమాచారం.

# ఢిల్లీ పీఠం దద్దరిల్లాలి

>> వేస్తే కొండ చిలువ నోట్లో తల పెట్టడమేనని అన్నారు. గడచిన 58 నెలల్లో నాడునేడు స్కూళ్లు, ఇంగ్లీష్‌మీడియం, 6వ తరగతి విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌రూంలు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, 3వ తరగతి నుంచే టోఫెల్ తరగతులు, బైలాంగ్విల్ పుస్తకాలు అందిస్తున్నామని, ఐబి దాకా ఈ ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. విద్యాకానుక, గోరుముద్ద, అమ్మఒడి పథకాలతో విద్యార్థులను ఆర్వర్డ్ స్టాన్‌ఫోర్డ్ వంటి యూనివర్శిటీలకు వెళ్లే విధంగా శిక్షణ ఇస్తున్నామని అన్నారు. 3వేల రూపాయల పింఛను ఇంటి వద్దకే రావాలన్నా, రేషన్ ఇంటి వద్దకే రావాలన్నా, పౌరసేవలు ఇంటి వద్దకే అందాలన్నా మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీ, ఉచిత విద్యుత్, పంటల బీమా, రైతుభరోసా కేంద్రాలు, ఆటో, ట్యాక్సీలకు వాహనమిత్ర, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, చేదోడు, ఆసరా, లా నేస్తం, ఈబిసి నేస్తం, కాపునేస్తం వంటి మేనిఫెస్టోలో చెప్పిన పథకాలు 99 శాతం పథకాలు అమలుచేశామని అన్నారు. 2014లో ఇదే ఉమ్మడి మేనిఫెస్టోతో వచ్చిన చంద్రబాబు రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చేస్తానని మోసం చేశారని, 2024లో మరోసారి అవే పార్టీలు ఒక్కటిగా చేరి సూపర్‌సిక్స్ మేనిఫెస్టోతో మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. విలేజ్ క్లీనిక్‌లు, ఆరోగ్య సురక్ష, మహిళా పోలీస్, దిశా వంటి పథకాలే కాకుండా 30లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని అన్నారు. ఉత్తరాంధ్రను ఆరు జిల్లాలుగా విభజించి పరిపాలన వికేంద్రీకరణ చేస్తున్నామని, మూడు రాజధానుల్లో ఒకటైన విశాఖపట్నంలో జూన్ 4న మరోసారి సీఎంగా ప్రమాణం చేస్తామని అన్నారు. జిల్లాలో 4400 కోట్ల రూపాయలతో మూలపేట పోర్టు నిర్మాణంతో పాటు బుడగట్ల పాలెం, మంచినీళ్లపేట, ఫిషింగ్ హార్బర్‌లు, బోగాపురం విమానాశ్రయం, విశాఖపట్నం వరకు ఆరు లైన్ల రహదారి, అదాని డేటా సెంటర్, ఇన్ఫోసిస్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్య కోసం 760 కోట్ల రూపాయలతో తాగునీరు అందిస్తున్నామని, 80కోట్ల రూపాయలతో కిడ్నీ రిసెర్చ్ సెంటర్, కిడ్నీ ఆసుపత్రి నిర్మించామని చెప్పారు. ఉత్తరాంధ్రలోనే నాలుగు మెడికల్ కళాశాలలు పార్వతీపురం, పాడేరు, నర్సీపట్నం, విజయనగరంలో ఏర్పాటు చేశామని జెఎన్‌టియు యూనివర్శిటీ విజయనగరంలో ఏర్పాటు చేశామని, సాలూరులో గిరిజన యూనివర్శిటీ, కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటుచేశామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో 400 కోట్ల రూపాయలతో 400 టవర్లు ఏర్పాటు చేశామని, ఐటిడిఎను అభివృద్ధి చేశామని అన్నారు. పింఛన్లు ఇంటి వద్దకు రాకుండా చంద్రబాబు అడ్డుకున్నారని బడ్జెట్‌లో కేటాయించిన పథకాలుకూడా ఎన్నికల కోడ్ పేరుతోకుట్రలు పన్ని అడ్డుకుంటున్నారని, కోర్టులకు వెళ్లి ఆ పథకాలు అమలు జరిగేలా పోరాటం చేస్తున్నామని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేలండర్ ప్రకారం పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఢిల్లీ పీఠం కదలలంటే శ్రీకాకుళం ఎంపీ ఓటును పేరాడ తిలక్‌కు వేసి ఇక్కడ నుంచే తొలి అడుగు పడాలని అన్నారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పిరియా విజయను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ మద్ది చిన్నశ్రీను, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపిలు బోర పుష్ప, పైల దేవదాసురెడ్డి, నిమ్మన దాసు, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు

>> ఎన్టీఆర్ జిల్లా నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో 40మిమీ వర్షపాతం పడినట్లు సమాచారం, కృష్ణా జిల్లా అంతటా భారీ వర్షాలు పడ్డాయి.గుడివాడ, మచిలీపట్టణం, గుంటూరు.,పల్నాడు జిల్లాల్లో ఉరుములు మెరపులతో కూడిన వానలు పడ్డాయి.గుంటూరు జిల్లా అచ్చంపేట,అమరావతి,క్రోసూరు మం డలాల్లో అకాల వానలకకు మిర్చి,మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. ఏలూరు జిల్లా భీమ డోలు మండలంలో ఈదురుగాలులతో భారీ వర్షం పడింది.జిల్లాలోని ఏలూరు,వట్లూరు.,ఇతర ప్రాం తాల్లో విద్యుత్తు స్తంభాలు పడిపోవడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. కాకినాడ, రాజమండ్రి జిల్లాల్లోను ,ఒంగోలు,నెల్లూరు ప్రాంతాల్లో వర్షాలు పడ్డాయి.ఈ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రాష్ట్రమంతటా సగటున 39 డిగ్రీల ఉష్ణోగ్రత నెలకుంది.బాగా ఉబ్బదీయడంతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు.అయితే మధ్యాహ్నం తరువాత వాతావరణ చల్లబడి వర్షం కురవడంతో అన్ని ప్రాంతాల ప్రజలు ఉపశమనం పొందారు.రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందంటున్నారు.



మంగళవారం సాయంత్రం హైదరాబాద్ వచ్చిన ప్రధాని మోడీని రాజ్‌భవన్‌లో కలుసుకున్న పివి కుటుంబ సభ్యులు వాణిదేవి, రాజేశ్వరరావు తదితరులు

## నేడు రాష్ట్రంలో పర్యటించనున్న ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి తరఫున మోడీ రాష్ట్రంలో ప్రచారం చేయనున్నారు. బుధవారం ప్రత్యేక విమానంలో తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 3.35 నిమిషాలకు తిరుపతి నుంచి హెలికాప్టర్‌లో రాజంపేటలోని కలికిరికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 3.45 నిమిషాలకు బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇక సాయంత్రం 5.20 సభా ప్రాంగణం నుంచి మోడీ హెలికాప్టర్‌లో బయల్దేరి తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం 6.25కు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. గన్నవరం నుంచి రోడ్డు మార్గాన బందర్ రోడ్డులో ఇందిరాగాంధీ స్టేడియానికి రాత్రి 7 గంటలకు చేరుకుంటారు. స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు గంటసేపు ప్రధాని మోడీ రోడ్ షో నిర్వహించనున్నారు. అనంతరం గన్నవరం నుంచి నేరుగా ఢిల్లీకి ప్రధాని మోడీ వెళ్తారు.

## డెల్టాలో వరికి ముసురు వాయుగుండంతో రైతుల్లో ఆందోళన

**ప్రభాతవార్త: నరసాపురం:** పశ్చిమ డెల్టాలో వరి రాశులపై వర్షం ప్రభావం జోరుగా వుంది. గత వారం రోజులుగా వీచిన వడగాల్పులకు వర్షంతో జనం వాతావరణం చల్లబడి సేదతీరారు అయితే వర్షం జోరువల్ల వరి రైతుల్లో ఆందోళన మొదలైంది.ఇప్పటికి ఎగువ డెల్టాలో దాదాపు 75శాతం వరికోతలు పూర్తయి ధాన్యం గట్టుకు చేరింది. ఇందులో 50శాతం ధాన్యం మిల్లులకు వెళ్ళింది.తీర ప్రాంతం గోదావరి పరివాహక ప్రాంతంలో మాత్రం కోయాల్సిన వరి ఇంకా 40శాతం పైగానే వుంది. నరసాపురం,పాలకొల్లు,ఆచంట,వీరవాసరం,ఆకివీడు,ఉండి,భీమవరం ప్రాంతాలలో మాత్రం వరినూర్పిడిలు పూర్తికాలేదు.చాలా వరకు ధాన్యం రోడ్ల మీద కల్లాల్లోను ఉంది.రైతులు బరకాలు కప్పి వుంచారు. సగటున పశ్చిమ డెల్టాలో 45 నుండి 50 బస్తాలు వరకు ఎకరాకు దిగుబడి వచ్చింది.ధాన్యాన్ని రైతు భరోసాకు తోలిన వెంటనే ఖాతాల్లోకి ధాన్యం సొమ్ము సక్రమంగా పడుతుందని రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు కానీ ఇంతవరకు నూర్పిడిలు పూర్తికాని రైతులు మాత్రం తీవ్ర ఆందోళనలో వున్నారు.వర్షం జోరు పెరిగితే నష్టంకూడా తీవ్రంగా వుంటుంది.

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం!

**శ్రీనగర్, మే 7:**జమ్మూ -కశ్మీర్‌లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. కుల్గాం జిల్లాలో మంగళవారం భద్రతా బలగాలకు ఉగ్రవాదులక మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది.

ఈ ఘటనలో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే మృతి చెందిన ఉగ్రవాదుల సమాచారం ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కుల్గాంలోని రెడ్‌వానీ ప్రాం తంలో ఉగ్రవాదుల కదలికల గురించి భద్రతా దళాలకు సమాచారం అందించారు. దీంతో నిన్న అర్ధరాత్రి ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా బలగాలకు ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టాయని అధికారులు తెలిపారు. చొప్రు గాలా ప్రాంతంలోని పనామా గ్రామంలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్నట్లుగా వెల్లడించింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:07/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 843126
2nd Prize Rs.7000/- 12363
3rd Prize Rs.3500/-
03148 04823 08768 19836 32234
46724 62890 80546 83267 93537
4th Prize Rs.200/-
0811 1950 3256 3986 4497 6303 6881
7141 8312 8546
5th Prize Rs.100/-
1721 1919 4645 4798 5244 5342 6139
6537 8344 8697
6th Prize Rs.50/-
0078 2320 4027 6115 7730 8587 9299
0395 2328 4230 6132 7775 8626 9381
0401 2372 4340 6236 7792 8665 9389
0499 2476 4394 6360 7873 8720 9477
0560 2504 4481 6455 7879 8838 9632
0644 2702 5102 6740 8045 8841 9802
0886 2752 5186 6972 8052 8861 9839
0933 2786 5334 7118 8129 8871 9910
1314 2896 5570 7147 8142 8932 9927
1417 3115 5616 7162 8197 8962 9943
1707 3365 5619 7398 8221 9075
2081 3416 5727 7407 8260 9087
2122 3496 5888 7492 8298 9100
2140 3631 6060 7512 8482 9157
2269 3791 6068 7555 8487 9165

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 291639
2nd Prize Rs.7000/- 41730
3rd Prize Rs.3500/-
10043 20800 28801 32176 33195
48921 55543 73067 83583 97593
4th Prize Rs.200/-
1508 2222 3546 4125 5293 5961 6212
7667 8173 9001
5th Prize Rs.100/-
0096 0574 1260 1319 2013 2301 3186
4003 6874 8804
6th Prize Rs.50/-
0127 1355 2507 3889 5538 6739 8890
0142 1411 2540 4041 5632 6830 8916
0173 1467 2570 4270 5736 7332 8953
0201 1734 2651 4336 5922 7430 9157
0507 1846 2774 4351 6014 7462 9241
0534 1891 2811 4517 6056 7465 9386
0888 1914 2847 4599 6130 7557 9512
0898 1979 3280 4610 6311 7743 9580
0980 1992 3293 4688 6325 7756 9705
1144 2075 3334 5016 6441 7765 9832
1218 2136 3446 5066 6461 8114
1233 2180 3585 5187 6473 8233
1239 2283 3681 5198 6555 8465
1261 2352 3724 5434 6615 8721
1333 2428 3805 5535 6636 8875

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:07/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 345599
2nd Prize Rs.7000/- 16824
3rd Prize Rs.3500/-
16545 19739 31448 53390 55304
61447 62693 68711 85945 99767
4th Prize Rs.200/-
1070 1609 2894 3775 4436 6668 7765
8198 8882 8888
5th Prize Rs.100/-
0407 1965 3955 4826 5999 7185 7353
9029 9765 9992
6th Prize Rs.50/-
0004 1615 3350 4545 6734 7681 9013
0075 1668 3367 4616 6917 7814 9019
0091 1866 3509 4991 6974 7839 9067
0302 1913 3618 5038 7013 7901 9073
0315 1991 3652 5166 7224 7980 9114
0587 2020 3703 5305 7266 8027 9132
0588 2243 3880 5582 7296 8057 9336
0591 2361 3903 5685 7338 8060 9343
0635 2367 3938 6000 7358 8116 9779
0845 2475 4047 6411 7382 8183 9895
0860 2713 4110 6437 7426 8194
1056 2754 4178 6485 7428 8421
1133 2957 4352 6586 7448 8564
1200 3087 4416 6627 7473 8906
1204 3344 4542 6726 7548 8930

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 982570
2nd Prize Rs.7000/- 22345
3rd Prize Rs.3500/-
03583 06446 10934 20926 27539
30787 46104 82093 89405 95607
4th Prize Rs.200/-
0052 0262 1380 1502 1702 2554 3612
5704 9781 9995
5th Prize Rs.100/-
1105 1275 1476 2154 2773 3065 3335
4341 5481 8770
6th Prize Rs.50/-
0127 1617 2930 4241 5407 7241 9177
0255 1655 2939 4259 5424 7284 9398
0289 1832 2964 4263 5436 7317 9441
0531 1846 2982 4275 5523 7700 9493
0569 2115 3027 4419 5666 8187 9549
0638 2293 3098 4800 5726 8309 9568
0860 2301 3197 4914 5828 8367 9900
0932 2408 3261 4923 5884 8437 9907
1015 2465 3381 4924 6132 8498 9929
1034 2466 3387 4953 6621 8501 9999
1041 2596 3598 4975 6731 8625
1079 2648 3676 4980 6737 8652
1253 2748 3714 5177 6785 8758
1317 2754 3739 5231 6867 8842
1418 2810 3960 5255 6928 9043

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:07/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 446448
2nd Prize Rs.7000/- 78567
3rd Prize Rs.3500/-
26239 27439 30258 58277 62593
84522 88022 90711 95906 97828
4th Prize Rs.200/-
1991 2777 3879 4345 4769 5129 5962
7767 8318 8583
5th Prize Rs.100/-
0747 2263 3887 5497 5699 5945 6236
7598 8292 8632
6th Prize Rs.50/-
0177 2003 3914 5023 6403 7821 8819
0298 2472 3917 5030 6476 7911 8881
0316 2486 4039 5037 6496 8017 9343
0413 2626 4054 5076 6500 8126 9412
0552 2770 4127 5267 6569 8174 9442
0622 2889 4326 5321 6593 8253 9486
0733 3040 4361 5387 6607 8260 9498
0897 3081 4364 5537 6654 8327 9616
1349 3143 4390 5969 6760 8398 9781
1356 3551 4645 5990 6787 8482 9814
1413 3600 4653 6154 6973 8537
1451 3677 4727 6197 7122 8673
1475 3735 4821 6295 7540 8723
1546 3756 4940 6297 7648 8744
1983 3787 5012 6386 7698 8763

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 638818
2nd Prize Rs.7000/- 67132
3rd Prize Rs.3500/-
04964 05272 29314 33326 41919
50777 61160 74344 74679 82166
4th Prize Rs.200/-
0639 0872 2352 2441 2870 3984 4881
5905 7774 9153
5th Prize Rs.100/-
1403 1984 2081 2667 2671 2886 4012
7121 7135 9240
6th Prize Rs.50/-
0090 1619 2481 3801 5507 7411 8527
0158 1648 2483 3953 5557 7524 8634
0188 1665 2566 4101 5602 7555 8715
0220 1690 2859 4150 6227 7595 8746
0373 1701 2869 4305 6273 7631 8877
0376 1896 3145 4368 6457 7794 8944
0447 2021 3154 4480 6735 7824 9308
0836 2029 3184 4481 6778 7883 9320
0944 2092 3245 4548 6818 7921 9396
1306 2151 3346 4784 6852 8003 9645
1331 2283 3392 4790 6894 8113
1488 2293 3444 4899 6999 8255
1505 2335 3588 5076 7027 8264
1543 2448 3666 5119 7329 8273
1614 2471 3741 5174 7350 8440

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:07/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 176936
2nd Prize Rs.7000/- 42270
3rd Prize Rs.3500/-
07833 24210 24299 35075 39949
40317 47651 63114 73543 75501
4th Prize Rs.200/-
1464 2424 5595 6512 7086 7923 8393
8565 8697 9445
5th Prize Rs.100/-
0393 1779 1821 4248 5090 6223 6437
6549 8009 8116
6th Prize Rs.50/-
0151 1994 3533 4987 6162 7168 8583
0247 1998 3578 4998 6210 7169 8669
0257 2079 3742 5141 6273 7213 8753
0373 2134 3746 5302 6324 7459 8789
0507 2190 3786 5402 6461 7927 8808
0629 2569 3847 5435 6533 7972 8918
0633 2732 3879 5520 6708 7980 8950
0641 2806 4183 5547 6782 8094 8982
1015 2927 4186 5561 6804 8131 9190
1138 3027 4263 5652 6818 8151 9449
1188 3099 4335 5792 6863 8220
1190 3205 4518 5803 6944 8263
1462 3295 4752 5832 7001 8354
1646 3304 4907 5873 7138 8363
1906 3385 4969 5978 7157 8498

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 527324
2nd Prize Rs.7000/- 57342
3rd Prize Rs.3500/-
06427 36527 38047 55247 55267
65453 70284 72723 82773 97084
4th Prize Rs.200/-
0953 1667 2685 4106 6364 6808 7769
9089 9243 9323
5th Prize Rs.100/-
0164 1824 3541 4725 5220 6504 6964
8703 9737 9937
6th Prize Rs.50/-
0391 1455 2768 4392 5183 7007 8376
0484 1544 2864 4402 5212 7059 8591
0573 1622 3089 4405 5486 7110 8681
0608 1650 3094 4411 5500 7116 8939
0679 1654 3166 4580 5719 7228 9036
0722 2003 3181 4608 5759 7409 9216
0801 2219 3210 4709 5856 7473 9298
0854 2350 3291 4741 5924 7500 9425
1070 2433 3445 4751 5989 7631 9532
1082 2438 3461 4767 6124 7824 9956
1091 2466 3495 4849 6245 7985
1107 2550 3846 4878 6271 8096
1138 2648 3890 4967 6286 8131
1233 2683 3967 5086 6754 8138
1265 2691 4187 5110 6824 8200

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:07/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 746892
2nd Prize Rs.7000/- 13635
3rd Prize Rs.3500/-
10485 19836 33420 46653 48148
52574 60306 66351 78192 99336
4th Prize Rs.200/-
0019 0367 3295 5071 5966 6281 7193
7701 7776 9574
5th Prize Rs.100/-
0803 1103 2040 2483 3949 5530 5901
5995 6487 9716
6th Prize Rs.50/-
0040 1555 3641 4911 6089 6953 8963
0088 1578 3708 4961 6103 7082 9011
0145 1606 3710 4971 6114 7407 9022
0159 1723 3796 5044 6307 7495 9068
0371 1758 3848 5235 6331 7559 9233
0424 1787 3889 5265 6418 7564 9263
0753 2016 3916 5281 6510 7678 9353
0772 2053 4236 5359 6517 7916 9354
0919 2195 4298 5517 6640 7936 9507
0924 2218 4456 5526 6693 7980 9974
0967 2763 4477 5598 6713 8035
1137 2796 4577 5664 6731 8188
1210 2817 4608 5815 6768 8641
1328 3158 4651 5937 6856 8672
1516 3314 4731 6006 6906 8838

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 578935
2nd Prize Rs.7000/- 94639
3rd Prize Rs.3500/-
01451 07417 13651 27458 36480
39147 40629 44491 71707 72699
4th Prize Rs.200/-
0060 0614 1250 1446 5059 5210 5705
6336 7866 8075
5th Prize Rs.100/-
2115 2135 2435 2760 4208 4563 5263
5325 6621 8575
6th Prize Rs.50/-
0093 1623 2928 4191 5894 7146 9376
0116 1670 2999 4321 5915 7234 9461
0191 1720 3020 4592 6247 7267 9472
0338 1947 3081 4605 6270 7335 9554
0682 2007 3275 4638 6344 7560 9606
0703 2017 3420 4790 6389 7922 9680
0709 2101 3440 4955 6445 8019 9684
0752 2433 3476 5114 6462 8165 9900
0850 2438 3578 5445 6689 8281 9948
1052 2444 3660 5469 6751 8371 9978
1139 2580 3724 5619 6772 8597
1145 2731 3842 5680 7004 8661
1162 2741 3860 5766 7046 8726
1192 2796 3870 5782 7085 8864
1201 2886 3992 5872 7130 8916

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:07/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 241761
2nd Prize Rs.7000/- 37493
3rd Prize Rs.3500/-
13732 25770 34872 44744 59797
63407 71456 81231 92644 99781
4th Prize Rs.200/-
2088 2578 5279 5403 5535 6892 7178
7767 9316 9785
5th Prize Rs.100/-
0452 2212 2510 2801 2929 3370 4589
5151 8102 9047
6th Prize Rs.50/-
0134 1725 2474 3823 5697 7448 9553
0151 1888 2574 3989 5846 7522 9573
0344 1948 2592 4082 5887 7664 9752
0378 1949 2600 4134 6244 7859 9885
0403 1980 2667 4169 6338 7875 9894
0484 1993 2833 4313 6581 7879 9918
0697 2023 2849 4314 6663 8034 9936
1021 2122 2905 4370 6702 8089 9944
1032 2143 3059 4694 6736 8385 9989
1041 2166 3157 4971 6920 8571 9993
1069 2321 3192 4997 7011 8596
1078 2337 3350 5153 7108 8772
1470 2405 3461 5467 7216 9004
1472 2409 3608 5537 7266 9044
1531 2419 3729 5636 7304 9245

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 638887
2nd Prize Rs.7000/- 47239
3rd Prize Rs.3500/-
13650 24805 38476 46464 53456
65927 73461 77749 86757 95788
4th Prize Rs.200/-
0158 0502 0768 0878 3706 4201 4370
7464 7663 8719
5th Prize Rs.100/-
2140 2288 2367 2741 5359 5560 7740
8813 9226 9299
6th Prize Rs.50/-
0024 1220 2748 4182 5714 7311 8950
0049 1314 2752 4293 5725 7390 8956
0084 1352 2756 4367 5754 7662 8990
0230 1360 2957 4670 5791 7757 9056
0271 1483 2995 4676 5796 7768 9439
0557 1668 3233 4732 6012 7787 9584
0585 1693 3450 4828 6138 7802 9685
0671 1751 3520 4897 6241 7840 9875
0723 1970 3527 4912 6265 7911 9888
0762 2100 3661 5017 6463 8361 9974
0831 2139 3752 5116 6473 8504
0972 2160 3762 5219 6484 8594
1049 2334 3765 5433 6509 8611
1090 2542 3970 5468 7068 8644
1168 2615 4105 5548 7100 8827

# మూడో విడతలో 64.4% పోలింగ్

### 93 నియోజకవర్గాల్లో ఎన్నికలు

### ప్రధాని మోడీ సహా ఓటు వేసిన పలువురు ప్రముఖులు



**న్యూఢిల్లీ, మే 7:** దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరిగిన మూడో విడత సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో 64.4శాతం నమోదయినట్లుతేలింది. మొత్తం 93 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. మూడో విడత పోలింగ్‌లో అత్యధికంగా బిజెపికి పట్టున్న రాష్ట్రాలే ఉన్నాయి. 2019 ఎన్నికల్లో 93 స్థానాలకుగాను 72 స్థానాలను బిజెపి గెలిచింది. వాటిలో 26స్థానాలుఒక్క గుజరాత్‌లోనే ఉన్నాయి. జమ్ముకాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌రాజౌరి నియోజకవర్గానికి జరగాల్సిన ఎన్నిక మాత్రం ఈనెల 25వ తేదీకి వాయిదా పడింది. రాత్రి ఎనిమిది గంటలతర్వా తెన్నికల కమిషన్ విడుదలచేసిన గణాం కాలప్రకారం 61.45 శాతం పోలింగ్ నమోద యినట్లు వెల్లడి అయింది. అయితే క్యూల్లో ఇంకా ఓటర్లు నిలిచి ఉండటంతో పూర్తి అయిన తర్వాత మరింతగాపెరిగే అవకాశం ఉంది. మూడోదశతో మొత్తం 543 లోక్‌సభ నియోజకవర్గాల్లో సగానికిపైగా పూర్తి అయ్యాయి. మహారాష్ట్రలో 48 స్థానాల్లో 11 స్థానాలు మంగలవారం పోలింగ్‌కు వచ్చాయి. బారామతిలో పవార్‌వర్సెస్‌పవార్ వర్గాలుపోటీపడుతున్నాయి. అస్సాంలో నాలుగు, బీహార్‌లో ఐదు, ఛత్తీస్‌ఘర్‌లో ఏడు, గోవాలోరెండు, గుజరాత్‌లో 25, కర్ణాటకలో 14, మధ్యప్రదేశ్‌లో ఎనిమిది,మహారాష్ట్రలో 11, ఉత్తరప్రదేశ్‌లో పది, పశ్చిమబెంగాల్‌లోనాలుగు, దాద్రా నాగర్ హవేలి, డామన్‌డయ్యూల్లో రెండు స్థానాల్లో మూడో విడత పోలింగ్ జరిగింది. మాయావతి బహుజన్‌సమాజ్‌పార్టీ బేతుల్ అభ్యర్థి మృతిచెందడంతో రెండో విడత జరగాల్సిన ఎన్నిక ఈరోజు జరిగింది. మూడో విడత ఎన్నికల్లో అస్సాం, గోవా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో అత్యధిక శాతం పోలింగ్ జరగింది. 75.01, 74.22శాతం, 73.93శాతం పోలింగ్ నమోదయింది. మధ్యప్రదేశ్‌లో ఒక పోలింగ్‌కేంద్రానికి మొదటిసారి ఓటు హక్కుసాధించిన ఓటర్లు ఒక ప్రత్యేకరథంలో తరలి వచ్చారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు సాంప్రదాయ దుస్తులు ధరించి గిరిజన నృత్యాలతో ఎక్కువప్రదర్శనలు చేసారు. గుజరాత్‌లోని దహోద్‌లో సాంస్కృతిక ప్రదర్శనలతో ఓటర్లకు అభివాదంచేసారు. కొత్తగా పెళ్లి అయిన వారుకూడా పోలింగ్‌కేంద్రాలకు తరలివచ్చారు. కర్ణాటకలో మంత్రి ప్రియాంక్ ఖర్గే సేదామ్, చిత్తాపూర్‌నియోజకవర్గాల్లో బిజెపి ఓటర్లకు డబ్బులు పంపిణీచేసిందని ఆరోపించారు.పోలింగ్‌కేంద్రంలో ఎన్సీపీ అభ్యర్థి రూపాలి చకాంకర్ పూజలుచేయడంపై వివాదం చెలరేగింది. పూణె సిటీ పోలీసులకు అందిన పిర్యాదుతో కేసునమోదుచేసారు. చకాంకర్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, అజిత్‌పవార్ ఎన్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ఛైర్మన్‌గా ఉన్నారు. భాగల్‌వాడి ప్రాంతంలో మాధా లోక్‌సభ నియోజకవర్గంలో ఒక వ్యక్తి ప్రవేశించి ఇవిఎంను దగ్ధంచేసేందుకు ప్రయత్నించాడు. పోలీసులు ఆతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. స్వామినారాయణ్‌మఠం సభ్యులు సిబ్బంది అందరూ కూడా పోలింగ్‌కేంద్రానికి వచ్చి ఓటువేసారు. మహారాష్ట్రలోని బారామతిలో ఎన్సీపీ పవార్ అభ్యర్థి సుప్రియా సూలే అజిత్‌వర్గం ఎమ్మెల్యేపై ఫిర్యాదుచేసారు. తమ పార్టీ కార్యకర్తను ఎమ్మెల్యే దత్తాత్రేయ భార్నే బెదిరిస్తున్నారని సోషల్‌మీడియాలో వచ్చిన వీడియోను జతచేసారు.ఉత్తరప్రదేశ్‌లోని ఎస్పీనేత శివపాల్‌యాదవ్ ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు బదౌన్ నియోజకవర్గం వీడి వెళ్లాల్సి వచ్చింది. బీహార్‌లోని సుపౌల్ పోలింగ్‌కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి గుండెపోటుతో చనిపోయారు. ఆయన పేరును శైలేంద్రకుమార్‌గా అధికారులు గుర్తించారు. పోలింగ్ పరంగా పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో చెదురుమదురు సంఘటనలు జరిగాయి.

### అఖిలేష్‌యాదవ్ ప్రత్యేక పూజలు: ఆలయాన్ని శుద్ధి చేసిన బిజెపి శ్రేణులు

**కనౌజ్, మే 7:** కనౌజ్ లోక్‌సభ అభ్యర్థి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ స్థానిక సిద్ధపీట్ బాబా గౌరీశంకర్ మహదేశ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే ఆయన దేవాలయం నుంచి వెళ్లిన తర్వాత.. బిజెపి శ్రేణులు ఆ దేవాలయాన్ని గంగాజలంతో శుద్ధి చేశాయి. అందుకు సంబంధించిన వీడియో.. సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అఖిలేష్‌యాదవ్‌తోపాటు పలువురు ముస్లిం నాయకులు.. కాళ్లకు బూట్లు ధరించి దేవాలయ ప్రాంగణంలోకి వచ్చారని బిజెపి శ్రేణులు ఆరోపించాయి. అందుకే శుద్ధి చేసినట్లు వెల్లడించాయి. ఇక కనౌజ్ నగర బిజెపి అధ్యక్షుడు శివేంద్ర కుమార్ గవాల్ దీనిపై వివరణ ఇచ్చారు. అఖిలేష్‌యాదవ్ ఆలయంలోకి వెళితే ఇబ్బందిలేదు. ఎందుకంటే.. అతడు హిందువు అని తెలిపారు. కానీ దేవాలయం బయట.. సనాతనేతరులు ఆలయంలో ప్రవేశం నిషేధం అని బోర్డు తగిలించి ఉందని గుర్తు చేశారు. మరోవైపు ఈ ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు ఐపి సింగ్ స్పందించారు. అఖిలేష్‌యాదవ్.. వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి అని అందుకే బిజెపి శ్రేణులు.. ఆ దేవాలయాన్నీ శుద్ధి చేశాయని తెలిపారు. గతంలో ఇదే బిజెపి శ్రేణులు.. లక్నోలోని ముఖ్యమంత్రి బంగ్లాను సైతం గంగాజలంతో శుద్ధి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 08-05-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
అమావాస్య ఉ.8.52, భరణి మ.1.33
వర్జ్యం రా.12.44-2.13,
దు.సా.ఉ.11.47-12.38
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో స్వల్ప స్పర్థలు చోటు చేసుకుంటాయి.మీలోని ఉత్సాహాన్ని మరింతగా పెంచుతాయి.

**వృషభం :** వ్యాపారంలో ఒడి దుడుకులు చోటు చేసుకుంటాయి. పలువురి ప్రశంసలను అందుకుంటారు.

**మిథునం:** ఆర్థిక వ్యవహారాలు సానుకూలంగా ఉండటం ఊరటను కలిగిస్తాయి. మీకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకుంటారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులు అండగా నిలుస్తారు. సాంకేతిక పరమైన ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

**సింహం :**ఆర్థిక వ్యవహారాలు సానుకూలంగా ఉండటం ఊరటను కలిగిస్తుంది. రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**కన్య :** శత్రువుల వ్యూహాలను భగ్నం చేస్తారు. నూతన వ్యక్తుల తోటి పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** పూర్వపు మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:**పనులలో ఎదురైన పనులలో ఆటంకాలు తొలగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులలో సన్నిహితుల సహాయం తీసుకుంటారు. మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం :** సంఘంలో గౌరవం లభిస్తుంది. చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. బంధువుల ద్వారా శుభవార్తలు వింటారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది. ఋణాలు తీరుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఆదివారం గత వారంలోని పై ప్రచార విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 98 పేజీలు: 16 వెల: 6.50

నిలిచిపోయిన సునీత రోదసీ యాత్ర

నేను ముస్లింలకు వ్యతిరేకం కాదు: ప్రధాని మోడీ 5లో




# అరాచకాలకు చెక్

## రోడ్‌షోకు వస్తే దాడులు చేస్తారా?

### రిజర్వాయర్ల పేరుతో మూడువేలకోట్లుపైగా దండుకున్న పెద్దిరెడ్డి

### అతడిని ఊరికే వదలను: పుంగనూరు బహిరంగసభలో చంద్రబాబు

### సభలో పాల్గొన్న మాజీ సిఎం కిరణ్‌కుమార్

**పుంగనూరు,మే 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా, పుంగనూరులో అరాచకాలు,అక్రమాలు చేస్తూ, దౌర్జన్యాలతో హింసలకు పాల్పడుతూ, 450 మంది తెలుగుదేశం కార్యకర్తలను జైల్లో పెట్టించిన ఘటనలతో తన గుండె రగిలిపోతోందని, పెద్దిరెడ్డిని తాను వదిలిపెట్టేది లేదనిమాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఉగ్రుడై వాఖ్యానించారు. మంగళవారం సాయంత్రం యువగళం కార్యక్రమంలో భాగంగా ఆయన ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. ఆయన ప్రసంగంలో అధికశాతం సమయంపాటూ మంత్రి పెద్దిరెడ్డిపై తీవ్రంగా వాఖ్యలు చేశారు. గత ఏడాది జరిగిన దారుణ హింసాకాండకు, తగిన గుణపాఠం చెప్పి తన కార్యకర్తలు అనుభవించిన క్షోభను పెద్దిరెడ్డికి చూపిస్తానని ప్రధాన పాత్ర వహించిన పెద్దిరెడ్డి తెలుగుదేశంకు చెందిన వందలాది కుటుంబాలను దిక్కులేకుండా చేశారని, పెద్దిరెడ్డిని వదిలే ప్రసక్తేలేదని వాఖ్యా నించారు. పాపాల పెద్దిరెడ్డి పాలు,మామిడి రైతుల కమీషన్లను తీసుకుంటున్నాడని, మరోవైపు రిజర్వాయర్లపేరుతో మూడువేల కోట్లకుపైగా డబ్బులు తింటున్నారన్నారు. మంత్రులు,ఎంపిలు, కాంట్రాక్టుల, మైనింగ్,ఇసుక,మద్యం అన్నీ వాళ్ళే ఊడ్చేశారని,ఇప్పటి వరకు ముప్పైవేల కోట్లరూపాయలు అవినీతిలో సంపాదించాడని, కుప్పం నియోజకవర్గంలో గ్రానైట్‌లన్నీ పెద్దిరెడ్డి కొట్టేశాడని ఆరోపించారు. పుంగనూరులో >>2



మంగళవారం పుంగనూరు యువగళం సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, సభకు హాజరైన ప్రజలు



మంగళవారం ఇచ్ఛాపురం బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన అశేషజనవాహిని

# ఢిల్లీ పీఠం దద్దరిల్లాలి

## చంద్రబాబుకు ఓటేస్తే అభివృద్ధి పథకాలు ముగిసినట్లే

### పెన్షన్, రేషన్ ఇంటివద్దకు రావాలా, వద్దా?

### మేనిఫెస్టో హామీలు 99% అమలు చేశాం: ఇచ్ఛాపురం రోడ్‌షోలో సిఎం జగన్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), మే 7 ప్రభాతవార్త:** ఈ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థికి వేసే ఓటుతో ఢిల్లీ పీఠం దద్దరిల్లిపోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరిగిన రోడ్‌షో బహిరంగ సభలో మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలు మాత్రమే కాదని, రాబోయే ఐదేళ్ల అభివృద్ధి పథకాల కొనసాగింపునకు జరుగుతున్న ఎన్నికలని జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయని ఇంటింటా అభివృద్ధి జరుగుతుందని, చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపు పలికినట్లేనని అన్నారు. చంద్రబాబు మోసం చరిత్ర చెప్పిన సత్యమని అన్నారు. డిబిటి పథకం ద్వారా నేరుగా 2.70లక్షల కోట్ల రూపాయలు ఖాతాలో జమ చేశామని అదే చంద్రబాబు హయాంలో తన ఖాతాలో జమ చేసుకున్నారని అన్నారు. చంద్రబాబుకు ఓటు >>2

# పోలింగ్ తర్వాతే పథకాలు అమలు



## ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఓటుకు భద్రత

### ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సిఇఒ మీనా

**విజయవాడ, మే 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఇచ్చే పథకాలు ఆపాలని ఈసీ ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని, ఎన్నికల పోలింగ్ తరువాత ఇవ్వాలని మాత్రమే చెప్పామని రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఓటుకు భద్రత కల్పిస్తామన్నారు.ఉద్యోగులు కోరినట్లుగా పోలిం పోస్టల్ ఓటింగ్ తేదిని పెంచలేమన్నారు.విజయవాడలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఓట్లు బ్యాలెట్‌లో తప్పిదాల వల్ల ఓటు వేయలేకపోయిన వారికి తిరిగి ఓటు వేసే అవకాశం కల్పిస్తామన్నారు.పల్నాడుకు సంబంధించి వచ్చిన ఆరోపణలపైన స్పందిస్తామన్నారు.ఈ నెల 9న కుడా ఓటు వినియోగానికి అవకాశం కల్పించామన్నారు.

ముఖేష్‌కుమార్ మీనా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓట్లు హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, స్పాట్ లోనే ఫార్మ్ 12ను స్వీకరించి అర్హులైన ఉద్యోగులందరికీ ఓటు హక్కును కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు ఆదేశాలు జారీచేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న కొందరు ఓటర్లు ఫారం-12 ను సకాలంలో సమర్పిచం లేకపోవడం వల్ల తమ ఓటును వినియోగించుకోలేకపోతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఏ ఉద్యోగి/ఓటరు హక్కును తిరస్కరించరాదని పునరుద్ఘాటించారు. అనివార్య పరిస్థితుల కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఓటరు 1మే 2014 లోపు ఫారమ్-12ను సమర్పించలేకపోతే ఏ ఆర్వో పరిధిలో ఆ ఉద్యోగి ఓటరుగా నమోదు అయ్యారో, ఆ ఆర్వోకు ఫార్మ్ 12 సమర్పించేందుకు మరియు ఆ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించేకొనేందుకు అనుమతించాలని ఆయన ఆదేశించారు. నేడు,రేపు,ఎల్లుండి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆ ఫెసిలిటీషియన్ కేంద్రాలు పని చేస్తాయని ఆయన తెలిపారు.

ఉద్యోగులకు మంజూరు చేసిన స్పెషల్ ఫెసిలిటీ సెంటర్లో ఓటు హక్కు అవకాశాన్ని వినియోగిం చుకోవచ్చు అన్నారు. ఇసిఐ మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడువులోగా ఎన్నికల విధుల్లో ఉన్న అర్హులైన ఓటర్లందరి ఓటు హక్కును తప్పకుండా సద్వినియోగం చేసుకునేలా ఆర్వోలు అందరూ సహకరించాలని ఆయన ఆదేశించారు. ఓటర్ల వివరాలు అపాయింట్‌మెంట్ ఆర్డర్ యొక్క నిర్ణీత ధృవీకరణ తర్వాత మరియు పోస్టల్ బ్యాలెట్ ఇప్పటికే జారీ చేయబడలేదని నిర్థారించుకున్న తదుపరి ఓటు హక్కును వినియోగించుకోవడానికి అనుమతించాలని ఆర్వోలకు ఆయన సూచించారు.

ఇసిఐ మార్గదర్శకాల అమల్లో ఏమైనా తేడా వస్తే అందుకు సంబంధిత ఆర్వోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, అటువంటి అధికారు లపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. నిబంధనలను పాటించని ఉద్యోగులపై చర్యలుంటాయన్నారు.,విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఒక కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసామన్నారు.

# రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు

## ఈదురు గాలులకు విరిగిపడిన చెట్లు



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మంగళవారం మధ్యాహ్నం తరువాత నుంచి పలు చోట్ల భారీ వర్షాలు కురిసాయి.ఈదురుగాలులతోను, ఉరుములు,మెరపులతో ఆరంభమైన వర్షాలు కుంభవృష్టులుగా సాగాయి.కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఇప్పటివరకు లభించిన సమాచారాన్ని అనుసరించి పలు చోట్ల పిడుగులు పడ్డాయి.పిడుగు పాట్లుకు ఇద్దరు వ్యక్తులు,నాలుగు పాడిగెదేలు మరణించినట్లు సమాచారం. విజయవాడలో ఈదురుగాలులు కురిసాయి. >>2

# పథకాలపై ఇసి ఆంక్షలు: హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సంక్షేమ పథకాల నిధులు విడుదల నిలిపివేయాలని ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలైంది.ఈసీ ఆదేశాలతో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ నిలిచిపోయిందని హైకోర్టుకు పిటిషనర్ వివరించారరు.దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది.ఏపీలో కరువు మండలాల్లో రైతులు ఇబ్బందులను గుర్తించడానికి 2023లో ప్రభుత్వం కలెక్టర్లుతో కమిటీ వేసిందని పిటిషనర్ పేర్కొన్నారు.108 కరువు మండలాల్లో 6.95 లక్షల రైతులను గుర్తించి గత ఏడాది అక్టోబరులో కమిటీ రిపోర్టు ఇచ్చినట్లు పిటిషనర్ తెలిపారు. ఎన్నికల కోడ్ రాక ముందే లబ్దిదారుల గుర్తింపు,జీవో విడుదల చేసినట్లు పిటిషనర్ హైకోర్టు తెలిపారు.ఎన్నికల కోడ్‌కు 4 నెలల కింద జరిగిన ప్రక్రియ అని పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఇప్పుడు కేవలం లబ్దిదారులకు సొమ్ము జమ చేస్తున్నామని హైకోర్టుకు తెలిపారు. ఇది ఎన్నికల సమయంలో కొత్తగా తీసుకుని వచ్చిన పథకం కాదన్నారు.వరదలు,ఆన్‌గోయింగ్ స్కీమ్స్, అత్యవసర పరిస్దితుల్లో సాయం ఆపాల్సిప అవసరంలేదని ఎన్నికల కమీషన్ రూల్స్‌లో ఉందని పిటిషనర్ హైకోర్టుకు తెలిపారు.గత ఏడాదిలో నాలుగు దశల్లో జరిగిన ఈ ప్రక్రియకు చివరగా నగదు జమ చేస్తున్నారు తప్పించి. కొత్తగా ఏమీ చేయడం లేదన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి రావడానికి ముందు నాలుగు నెలల కితమే ఈ ప్రక్రియ చేపడితే ఎన్నికల సంఘం ఇప్పుడు నిలిపివేస్తూ ఆదేశాలు ఇస్తుందని పేర్కొన్నారు.ఇది ఏ విధంగా ఎన్నికల నిబంధనలను అతిక్రమించినట్లు అవుతుందో న్యాయస్థానం గమనించాలన్నారు. కరువు మండలాల్లో రైతులకకు మే,జూన్.జూలై నెలలో సాయం చేస్తామని,ఇప్పుడు అది తందకపోతే రైతులు ఇబ్బంది పడతారని పిటిషనర్ కోర్టు తెలిపారు.

## నేడు రాష్ట్రంలో ప్రధాని మోడీ పర్యటన

2లో

# మరో ఇద్దరు పోలీసు అధికారులపై ఇసి వేటు

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఇద్దరు పోలీసు అధికారులపై ఈసీ బదిలీ వేటువేసింది.చిత్తూరు జిల్లా పలమనేరు డీఎస్పీ మహేశ్వరరెడ్డి, సదుం ఎస్‌ఐ మారుతిపై ఎన్నికల సంఘం నిబంధనలు అతిక్రమించారనే అభియోగంపై విధులుకు దూరం పెట్టింది.వారికి ఎన్నికల విధులులేని ఇతర పోస్టుల్లో నియమించాలని ఆదేశించింది.వారి బాధ్యతలను కింది స్థాయి అధికారులకు అప్పగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్‌పై దాడి ఘటన సందర్భంలో పోలీసులు వైఖరిపై ఈసీకి చేసిన ఫిర్యాదుకు స్పందనగా ఈ దాడి జరిగినట్లు సమాచారం.ఇటీవల ఎన్నికల సంఘం డీజీపీ రాజేంద్రనాధ్‌రెడ్డి, అనంతపురం రేంజీ డీఐజీ ఆర్‌ఎస్ అమ్మిరెడ్డిని ఎన్నికల సంఘం బదిలీ చేసింది.ఈ క్రమంలో కొత్త డీజీపీగా హరిష్‌కుమార్ గుప్తా నియమితులయ్యారు. ఇక ఈసీ మరి కొందరు పోలీసు అధికారులపై రేపటిలోపు బదిలీకి సిఫార్సు చేయనున్నట్లు సమాచారం.

# ఇఫ్కో భూకేటాయింపుపై పిల్ కొట్టివేత




## మరికొన్ని వ్యాజ్యాలను కూడా కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** యూరియా, అమోనియా ప్లాంట్ నిర్మాణం కోసం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కో ఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో)కు భూములు కేటాయించడాన్ని సవాలు చేస్తూ..2017లో దాఖలైన పిల్‌ను కొట్టేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించింది. భూ కేటాయింపుల్లో అక్రమాలు చోటు చేసుకున్నందున సీబీఐ ద్వారా దర్యాప్తు చేయించాలని కోరారు. మరోవైపు తమ భూములను తీసుకొని పరిహారం చెల్లించకుండా ఇఫ్కోకు ఇచ్చారని పేర్కొంటూ మరికొందరు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఈ వ్యాజ్యాలపై ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం నిర్ణయాన్ని ప్రకటించింది. 1009 ఎకరాలు శ్రీ కోదండరామస్వామి దేవస్థానికి చెందినవి కాదని..ప్రభుత్వ భూములంటూ ఈ ఏడాది ఫిబ్రవరిలో హైకోర్టు తీర్పు ఇచ్చిందని ధర్మాసనం గుర్తుచేసింది. ఇఫ్కో కోసం కేటాయించిన భూమిని ప్రైవేటు ప్రయోజనం కోసం ఇచ్చినట్లు భావించలేమంది. స్విస్ ఛాలెంజ్ విధానంలో ఇఫ్కోకు భూములు కేటాయించి ఉండాల్సిందన్న పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. ఇఫ్కోకు 1997లో భూములు కేటాయించినప్పుడు ఆ విధానంఅమల్లో లేదని గుర్తుచేసింది. ఎరువుల ప్లాంట్‌కు కేంద్రం అనుమతివ్వలేదని తెలిపింది. ఇఫ్కోకు కేటాయించిన భూమిని అనంతరం కిసాన్‌ఎస్‌ఈజడ్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతిచ్చిందని పేర్కొంది. ఎస్‌ఈజడ్ పరిధిలో లేని భూములను మాత్రమే కోకాకోలా, సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం కేటాయించారంది. ప్రభుత్వం కేటాయించిన నీటిని కనిగిరి రిజర్వాయర్ నుంచి కోకాకోల సంస్థ వినియోగిస్తుందని పేర్కొంటూ దాఖలైన వ్యాజ్యాలను కొట్టేసింది. భూములు, సహజ వనరుల కేటాయింపు, వేలం నిర్వహించడం లాంటి ప్రక్రియల్లో ఏది సరైనదని నిర్ణయించుకునే విచక్షణాధికారం ప్రభుత్వానికే ఉంటుందని పేర్కొంది. పారిశ్రామికాభివృద్ధి ఆకాంక్షిస్తూ భూముల కేటాయింపు జరపొచ్చంది. ఇఫ్కోకు కేటాయించిన భూములకు బహిరంగ వేలం నిర్వహించినట్లయితే ప్రభుత్వానికి మరింత ఆదాయం వచ్చేదని పిటిషనర్ల తరపు న్యాయవారులు చేసిన వాదనను తోసిపుచ్చింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

**కేసు నేపథ్యం:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం కొత్తూరు పరిధిలోని శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానానికి చెందిన 1009 ఎకరాలతోపాటు కొడవలూరు మండలం బొడ్డువారిపాళెం, రేగడి చెలిక, రాచర్లపాడు, తలమంచి తదితర గ్రామాల రైతులకు చెందిన 1767 ఎకరాల పట్టాభూ ములతో కలుపుకొని మొత్తం 2776 ఎకరాలను ఇఫ్కోకు ఇచ్చారని పేర్కొంటూ..కొడవలూరు మండల అప్పటి జడ్పీటీసీ సభ్యులు ఈ శ్రీధర్ రెడ్డితో పాటు మరో ముగ్గురు 2017లో హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు.


మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# ప్రజాస్వామ్యమా! పైసల స్వామ్యమా?

ఎన్నికల సందర్భంగా దేశంలో పంపిణీ అవుతున్న డబ్బు, ఏరులైపారుతున్న మద్యం, కొందరు అభ్యర్థులు పెడుతున్న ఖర్చు ప్రజాస్వామ్య వాదులకే విస్మయం కలిగిస్తున్నది. ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా మరొకపక్క జంకుబొంకు లేకుండా నిరాటంకంగా ఈ పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. ఎన్నికల సంఘం ఎన్ని హెచ్చరికలు చేసినా, మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్దఎత్తున మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. తాజాగా జార్ఖండ్ రాజధాని రాంచిలోని ఒక ఫ్లాట్‌లో సోమవారం ఇడి అధికారులు చేసిన దాడిలో గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఆ ఇంట్లో ఏ మూల ఏసంచిని కదిలించినా నోట్ల కట్టలు బయటకు వచ్చాయి. అలాగే అదే రాష్ట్రంలో మరో రెండుచోట్ల జరిపిన దాడుల్లో మూడు కోట్ల రూపాయలకుపైగా నగదును పట్టుకున్నారు. గత యేడాది అవినీతి ఆరోపణలపై అరెస్టు అయిన జార్ఖండ్ గ్రామీణ విద్యుత్‌శాఖ చీఫ్ ఇంజినీర్ వీరేంద్రకుమార్ రామ్‌కు సంబంధించిన హవాలా కేసు దర్యాప్తులో భాగంగా ఆరుచోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు నిర్వహించింది. ఇందులో భాగంగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆలంగీర్ ఆలం ప్రైవేట్ కార్యదర్శి సంజీవ్ లాల్ పనిమనిషి జహింగిర్‌ఆలం నివాసంలో సోదాలు జరిగాయి. ఈ సోదాల్లో విస్తుపోయేలా ఆ పనిమనిషి ఇంట్లో ముప్పైరెండు కోట్లకుపైగా నగదు పట్టుబడింది. ఇక్కడే కాదు ఎన్నికల సందర్భంగా రోజూదేశంలో ఎక్కడో ఒక చోట కోట్లాది రూపాయలు పట్టుబడుతూనే ఉన్నాయి. గత నెలలో తమిళనాడులో ఎన్నికల సందర్భంగా దాదాపు పదమూడువందల అరవై ఒక్క కోట్లకుపైగా డబ్బు, వివిధ రకాల వస్తువులు సీజ్ చేశారు. చెన్నై నుంచి తిరునెల్వేలికి రైలులో తరలిస్తున్న నాలుగుకోట్ల రూపాయలు అధికారులు పట్టుకున్నారు. అది ఒక రాజకీయ పార్టీకి చెందిందని దర్యాప్తులో బయటపడింది. అలాగే అన్నాడిఎంకె మద్దతుదారు పంచాయతీరాజ్ అధ్యక్షురాలు ఇంట్లో జరిపిన దాడిలో కోటికిపైగా డబ్బు సీజ్ చేశారు. ఇక వేలాది చీరలు, బహుమతుల కింద ఇచ్చేందుకు నిలువ చేసిన చిన్నచిన్న బంగారు ఆభరణాలు కూడా ఇలా పట్టుబడిన వాటిలో ఉన్నాయి. తమిళనాడులోనే కాదు అటు కర్ణాటకలోనూ భారీఎత్తునే డబ్బు పట్టుబడింది. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే వందలాది కోట్ల రూపాయల నగదు, మద్యం పట్టుకున్నారు. చెక్‌పోస్టులు పెట్టి గట్టి నిఘాఏర్పాటు చేసినట్లు అధికార యంత్రాంగం ప్రకటిస్తున్నా ఈ పంపిణీ కార్యక్రమం ఆగే పరిస్థితి కన్పించడం లేదు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక మార్గం ద్వారా పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు. ఆశ్చర్యకరంగా కొన్ని ప్రాంతాల్లో అంబులెన్స్‌ల్లో రోగుల్లాగా కొందరిని పడుకోబెట్టి ఆక్సిజన్ సిలిండర్లు కూడా ఏర్పాటు చేసి పెద్దఎత్తున డబ్బు తరలించే కార్యక్రమం జరుగుతున్నట్లు చెప్తున్నారు. ఇలా రకరకాలుగా డబ్బును పంపిణీ చేసేందుకు మార్గాల అన్వేషణలో ఉన్నారు. వాస్తవంగా పట్టుబడుతున్న డబ్బు కానీ, మద్యం కానీ పంపిణీ అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ఫలితంగా ప్రజాస్వామ్యస్ఫూర్తికి ధనప్రభావం తూట్లు పొడుస్తున్నది. దీనిని కట్టడి చేసేందుకు ఎన్నికల కమిషన్ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. వాస్తవంగా ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు వారి ఎన్నికల ప్రచారఖర్చుపై ఇసి నియంత్రణ పెట్టింది.ఒక అభ్యర్థి తన ఎన్నికల ప్రచారం కోసం చట్టబద్ధంగా వెచ్చించదగిన వ్యయపరిమితిని నిర్ణయించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోనూ సెక్షన్ 77(1) ప్రకారం అభ్యర్థులు తమ ప్రచార ఖర్చుకు సంబంధించిన లెక్కలు పక్కాగా నిర్వహించాలి. నామినేషన్ వేసిన తేదీ నుంచి ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వీటినే కొనసాగించాలి. ఇందులో బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రకటనలు పోస్టర్లు, బ్యానర్లు వాహనాలకు సంబంధించిన ఖర్చును నమోదు చేయాలి. అయితే అభ్యర్థుల ప్రచార ఖర్చులపై మాత్రమే పరిమితిని నిర్ణయించిన ఇసి ఎన్నికల కోసం రాజకీయ పార్టీలు వెచ్చించే మొత్తాలపై ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో ఖర్చు అదుపు తప్పిపోతున్నది. స్వతంత్ర భారతంలో 1951-52లో జరిగిన తొలి ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థికి వ్యయపరిమితి ఇరవైఐదువేలుగా నిర్ణయించారు. ఆ తర్వాత దశలవారీగా పెంచుకుంటూ ప్రస్తుతం లోక్‌సభ అభ్యర్థి తొంభైఐదు లక్షలుగా వ్యయపరిమితిని నిర్ధారించారు. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం దాన్ని డెబ్బైఐదు లక్షలుగా నిర్ణయించారు. ఇక అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ప్రస్తుతం పెద్ద రాష్ట్రాల్లో నలభై లక్షలు, చిన్న రాష్ట్రాల్లో ఇరవైఎనిమిది లక్షల వరకు ఖర్చుపెట్టవచ్చు. కానీ అభ్యర్థులు ఖర్చుపెడుతున్న కొన్ని స్థానాల్లో వందలాది కోట్లు ఖర్చుపెడుతున్నారు. ఇలా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు తాము పెట్టిన పెట్టుబడికి రెండింతలు సంపాదించి మళ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.అడ్డదారులే రాజమార్గాలైపోతున్నాయి. రాజకీయమే జీవన సరళిగా సాగించే కుటుంబాలు కనుమరుగైపోతున్నాయి. ఇలాగే పరిస్థితి కొనసాగితే ప్రజాసేవకే అర్థం మారిపోతుంది. ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లుతుంది.

చదువుని మించిన ధనం అన్నది లేనేలేదు. అది మంచి రోజుల్లో ఆభరణంగా ఉంటూ చెడు రోజుల్లో ఆశ్రయాన్ని కల్పిస్తుంది.



అరిస్టాటిల్

తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆత్రుత.



శామ్యూల్ జాన్సన్

# ప్రజావాక్కు

### ఫార్మాస్యూటికల్ కంపెనీల హవా!

**బహుళజాతి** ఫార్మాస్యూటికల్‌కంపెనీలు భారతీయ మార్కెట్లో అధిక ధరలకు ఔషధాలను సులభతరంగా అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం తన పేటెంట్ నిబంధనలను సవరించింది. పేటెంట్ అనేదికొత్తగా కనిపెట్టిన ఉత్పత్తులపైపెట్టుబడిదారీ కంపెనీలు అనుభవిస్తున్న గుత్తాధిపత్యం ఒక రూపం. ఒక ఫార్మా కంపెనీ కొత్త ఔషధం కోసం పేటెంట్ పొందినప్పుడు, ఆ ఔషధాన్ని ఉత్పత్తి చేసి విక్రయించే ఏదైనాఇతర కంపెనీలేదా వ్యక్తి విక్రయించిన ప్రతి యూనిట్‌కురాయల్టీ అనిపిలువబడే రుసుమును పేటెంట్ హోల్డింగ్ కంపెనీకి చెల్లించాలి. అందువలన పే టెంట్లు, పెట్టుబడిదారీ కంపెనీలు సృష్టించే ఏదైనా కొత్త ఉత్పత్తిపై గుత్తాధిపత్యాన్ని కొనసాగడానికి ఉపయోగపడతాయి.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### 'టెక్'కు ఊతం భారతీయులే

**యేటేటా** అమెరికాకు భారతీయ విద్యార్థులు పోటెత్తుతున్నారు. విశ్వంలోని ఏ దేశానికి లేని క్రేజ్ అమెరికాకే దక్కింది. ఎందుకు అనుకుంటే ఇక్కడ చదివి ఉద్యోగంపొందితే డాలర్ల పంటే. అయితే ప్రస్తుతం ఉద్యోగాలు కొంచం కష్టంగానే ఉన్నాయి.అయినాసరే విద్యార్థులు వేచిచూస్తున్నారు. అమెరికా వాళ్లు కూడా భారతీయులను, వారి పనితీరు విధానం, నడవడి చూసి ముగ్ధులవుతున్నారు. అదే భారతీయులను కట్టిపడేస్తున్నది. ఇక్కడ అధికులు తెలుగు వాళ్లే కనిపిస్తున్నారు. పేరెన్నికగల దిగ్గజ కంపెనీలలో భారతీయులదే హవా. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటికంపెనీలకు భారతీయులే నాయకత్వం వహించడం గొప్ప విషయం. ప్రపంచంలో ఏ దేశంలో కూడా భారతీయుల వంటి నిపుణులు లేరు.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### సిబ్బందికి సౌకర్యాలు

**తీవ్రమైన** వడగాల్పులు, ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రస్తుత లోక్‌సభఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి తగినసౌకర్యాలు కల్పించాలి.మంచినీటి వసతి, తరచుగా బటర్ మిల్క్ విరివిగా అందించాలి. వడదెబ్బకు గురి కాకుండా ఎన్నికల ముందురోజు రిసెప్షన్ సెంటర్‌లలో కూలర్స్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు కానీ కూలర్లు కానీ అందుబాటులో ఉంచి సిబ్బంది ఉక్కపోతతో వడదెబ్బకు గురికాకుండా చూడాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### భూసార పరీక్ష కేంద్రాల ఏర్పాటు

**రైతులు** ఏదైనా పంటను పండించాలంటే దానికి ముఖ్యంగా కావాల్సింది సాగు భూమి. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, నీరు.ఇవి ప్రధానమైనవి. వీటితోపాటు అప్పుడప్పుడు భూసార పరీక్షలు చేయడంకూడా చాలాఅవసరం. దీనికోసం భూమిలోని మట్టి నమూనాలను సేకరించి పరీక్షలుజరిపించాలి. ఇలా చేయడం వల్ల పంటలకు ఎంత మోతాదులో పోషకాలు అవసరమో తెలుస్తుంది. అలాగే ఎటువంటి ఎరువులను వినియోగించాలో, వాటిని ఏ మేరకు అందించాలో అన్నదాతలకు ఒక అవగాహన వస్తుంది. చాలామంది కర్షకులు భూసార పరీక్షలు చేయించకుండా అధిక మొత్తంలో రసాయనిక ఎరువులను వాడటం వల్ల పెట్టుబడి ఖర్చులు పెరిగి, పంట దిగుబడి తగ్గుతోంది. ఈ విధమైన వృధా ఖర్చులు తగ్గించుకోవాలంటే రైతులు దుక్కిదున్నడానికి ముందుగానే భూసార పరీక్షలు చేయడం చాలా అవసరం. తెలంగాణరాష్ట్రంలో పరీక్షకేంద్రాలు అందరికీ అందుబాటులో లేకపోవడం వల్ల అన్నదాతలు ఇటువంటి విషయాల్లో పెద్దగా ఆసక్తి చూపించడం లేదు.

-శ్రీనివాస్, హైదరాబాద్

### కళ్లు తిరిగే ఆస్తులు

**ఎన్నికల్లో** పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు చూస్తుంటే కళ్లు తిరగకమానదు. అంతా కుబేరుడి వారసులుగానే కనిపిస్తున్నారు. ఎక్కువ మంది అభ్యర్థులు వందల కోట్ల ఆస్తులకు అధిపతులు. ఇవి అధికారికంగా ప్రకటించిన ఆస్తుల వివరాలు. ఇక అనధికారికంగా ఎంతఉంటాయో అంచనాలకు అందదు. వీరంతా రేపు ఎన్నికైన తర్వాత తమ ఆస్తులను కాపాడుకోవడానికి, వాటిని పెంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అంతేతప్ప ప్రజాసమస్యలను పరిష్కరిస్తారని, ప్రజాసేవపై దృష్టి సారించగలరని విశ్వసించడం కష్టమే. ప్రజల్లారా ఓటు వేసే ముందు ఆలోచించండి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### చారిత్రక కట్టడాలను సంరక్షించాలి

చారిత్రక కట్టడాలను పూర్తిస్థాయిలో సంరక్షించాలి. వీటి గురించి వివిధ ప్రచార సాధనాల ద్వారా ప్రచారం చేయాలి. ఈ కట్టడాలు ఉన్న చోట పర్యాటకులు రాత్రిపూట బస చేయడానికి వసతి కూడా ఏర్పాటు చేయాలి. వారసత్వ సంపద అయిన చారిత్రక కట్టడాలను వాటి విశిష్టతను బయటి ప్రపంచానికి తెలిసే విధంగా కృషి చేయాలి. చిన్న చిన్న కట్టడాలను కూడా గుర్తించి వాటిని కూడా ఆదరణ లభించేలా కృషి చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజకీయాల్లో ఫలించని 'అనుకరణ'!

**రాజకీయాల్లో ఎప్పుడు కూడా శాశ్వత మిత్రత్వాలు, శాశ్వత శత్రుత్వాలు వుండవు. కాబట్టి సామాన్యపౌరుడికి 'జర భద్రం కొడుకో' అని మరొక్కసారి గుర్తు చేయాలి. ఎవరు ఎవరితో చేతులు కలిపారు, ఎవరు ఎవరికి అమ్ముడైపోయారు, ఎవరు ఎవరి జెండా భుజాలకెత్తుకున్నారు, ఎవరు ఎవరిని గుండెల్లో పెట్టుకున్నారు. మొదలైన విషయాలన్నీ బహిర్గతం కావాలన్నా, సామాన్యుడు చేయబోయే అసమాన్యకార్యాన్ని చూడాలన్నా ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.**



డా. ఉదుము రూన్సీ

ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించేదే వారసత్వం.ఇంకొక మాటలో చెప్పాలంటే ఒక మూలపురుషుడి నుండి పరంపరగా వచ్చేది అని చెప్పవచ్చు. అది సంతతి కావచ్చు, ఆస్తి కావచ్చు,పేరు ప్రఖ్యాతులు కావచ్చు. ఒక వంశానికి చెందిన మూలపురుషుడు పెద్దగా ఏమి సాధించలేకపోతే,ఆ తరువాతి తరం వారు,ఆ మూల పురుషుని వారసులమని చెప్పుకోవడానికి అసలు ఇష్టపడరు.ఒకవేళ అదే గొప్ప విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే, కొన్నితరాలపాటు అతనిని తమ మూలపురుషుడిగా, వంశోద్ధారకుడిగా చెప్పుకుంటారు.అతని పేరు పెట్టుకుని తద్వారా లబ్ధి పొందేవారిని సమాజంలో చూస్తూ వుంటాము. దాదాపు ఏ రంగం కూడా దీనికి అతీతం కాదు. అది సాహిత్య, సంగీత, సినిమా, రాజకీయం ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీరంగం ఈ వారసత్వపు మూసలో ఇమిడిపోతుంది. బహుశా ఇలాంటి సంప్రదాయం నుండే 'చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకోవడం" అని సామెత పుట్టిందేమో అనిపిస్తుంది. ఈ వివరణంతా అక్షరానుసారమైన లేదా భౌతికమైన వారసత్వానికి సంబంధించినది. అయితే నిజమైన వారసత్వం అనేది 'గొప్పగుణలక్షణాలతో' కూడినది. ఈ రోజుల్లో అనేకమంది భౌతికమైన వారసత్వాన్ని చెప్పుకుని పబ్బం గడుపుకునే ధోరణి కనిపిస్తోంది. ప్రస్తుత ఎన్నికల పోరులో ఉన్న రాజకీయ నేతలను చూస్తుంటే ఈ విషయం మనకు ప్రస్ఫుటమౌతోంది. ఈ సందర్భంలో అసలైన వారసులు ఎవరు అనే అంశాన్ని లోతుగా పరిశీలిస్తే, అక్షరార్థమైన వారసత్వం కంటే, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కలిగి, ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకోవడానికి కారణమైన గుణలక్షణాలను పుణికిపుచ్చుకుని, ఆ మహనీయుల తదనంతరం కూడా వారు కలలుకన్న 'నవసమాజ స్థాపనకై' శ్రమించే వారే నిజమైన వారసులు. అదే నిజమైన వారసత్వం, అదే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని నిర్మొహమాటంగా చెప్పొచ్చు.నేటి సమాజంలో అనేకమంది స్వతంత్రించుకుంటున్న లేదా అందిపుచ్చుకుంటున్న కొన్ని వారసత్వాల గురించి చూద్దాం. మొదటిగా అంబేద్కరిస్టుల గురించి చూద్దాం. ప్రపంచ స్థాయి మేధావుల వరుసలో ప్రప్రథమంగా చెప్పుకోదగినవాడుఅంబేద్కర్. నేటికీ అనేకమంది కులమతాలకు అతీతంగా, ఆయనకున్న జ్ఞానాన్ని బట్టికావొచ్చు, కార్యదక్షతను బట్టి కావొచ్చు, ఇంత గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించినందుకు కావొచ్చు, అట్టడుగు వర్గాల కోసం తీసుకొచ్చిన రిజర్వేషన్ వ్యవస్థ గురించి కావచ్చు, అన్నింటికంటే మించి 'సామాజిక న్యాయం' కావచ్చు, ఇలా రకరకాల కారణాల వల్ల ఆయనను అభిమానించే వారు, అంబేద్కర్‌ని తమ నాయకుడిగా చెప్పుకుంటూ, అంబేద్కరిస్టులమని అంటూ తమను తాము సగర్వంగా అభివర్ణించుకుంటూ వుంటారు. మంచిదే. అయితే, అంబేద్కరిస్టులమని చెప్పుకునేవారు. ఆయన ఆశయసాధనకై ఎంతరకు పాటుపడుతున్నారు? బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాన్ని ఎంతవరకు కార్యాచరణలోపెడుతున్నారు?అసమానతలు లేని సమాజ స్థాపనకై ఎంతమంది కృషి చేస్తున్నారు. అనేది ఆలోచించాల్సిన విషయం.అయితే ప్రస్తుతం వై.యెస్.ఆర్.సీ.పీ 'అంబేద్కర్ భావజాలంలో" ముందుకు వెళ్తున్నట్లు స్పష్టం మౌతుంది. రెండవది గాంధేయ వాదులు. స్వాతంత్ర్య సమరంలో గాంధీ పాత్ర ఎంతో గొప్పది. ఆయన తదనంతరం అనేక మంది గాంధేయవాదులమని బయలుదేరారు. అయితే వారు పేరుకు మాత్రమే గాంధేయ వాదులుగా కనిపిస్తున్నారు. కానీ రాజకీయ లబ్ధి కోసం హింసాత్మక ధోరణిప్రదర్శిస్తున్నారు.వీరు గాంధీకలలు కన్న 'గ్రామ స్వరాజ్యస్థాపకులు' ఎలా అవుతారు? గాంధేయులు ఎలాఅవుతారు? సంఘ విద్రోహశక్తులు స్త్రీ ప్రాణ మానాలకే 'గంగలో కలిపివేస్తున్నా, నిమ్మకు నీరెత్తినట్లున్నారు ఎందుకు?



ఇవన్నీ ప్రశ్నార్థకాలుగా మిగిలిపోతున్నాయి. ఆనాటి ప్రముఖ నాయకులైన నెహ్రూ,ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ,వారసులమని చెప్పుకుని, కొంత మంది ఆ మహనీయుల త్యాగఫలాన్ని పొందారు కానీ, ఆ తరువాత కాలంలో, దాన్ని కొనసాగించలేకపోయారు. తద్వారా ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకున్నారు. 'కాంగ్రెస్ అడ్డా'గా పేరొందిన సొంత నియోజకవర్గాలైన అమేథి, రాయ్‌బరేలీ గడ్డపై కాంగ్రెస్‌కి ఓటమి తప్పలేదు. ప్రజలు విశ్వసనీయతను పొంది,దానిని కాపాడుకోలేకపోతే, ప్రజలు దానికి తగిన తీర్పు ఇస్తారు. ఎవరైనా ఎంతకాలం ముందు తరాలలో ఉన్న గొప్పనాయకుల పేర్లు చెప్పుకుంటూ నెట్టు కొస్తారు? అలా చెప్పుకుని ఒకసారి, లేదా రెండుసార్లు గెలవగలమేమో కానీ ఎప్పుడూ అదే మంత్రం జపిస్తే, పని జరిగిపోతుంది అనేది అపోహ మాత్రమేమని నేతలు గ్రహించాలి. తండ్రి పేరు పెట్టుకునో, స్టార్ ఫ్యామిలి అనో,సెంటిమెంటల్ పొలిటిక్స్ అనో, తండ్రి లాంటి హావభావాలు ప్రదర్శిస్తేనో ఓటరన్న దయదలచడు. ఓటరన్నకి కావలసింది నాయకుడు' ప్రజల కోసం ఏమి చేశాడు' అనేదే ముఖ్యమైన విషయం. ఓటరు నాయకుని 'పనితనం' చూస్తాడు. 'ఇంకానా.. ఇక సాగదు అంటూ' ఓటరు,విశ్వసనీయతకు పట్టం కట్టే రోజు దగ్గరవుతుంది. రాష్ట్రఎన్నికలు చూస్తే కొన్ని పార్టీలు 'అస్తిత్వ సంక్షోభం'లో ఉన్నట్లు స్పష్టమౌతోంది. పార్టీ ప్రచార సభలు ఎద్దేవ సభలుగా, బూతుపురాణంగా, కుటుంబ,వ్యక్తిగత విషయాలే పార్టీ అజెండానేమో' అన్నట్లు వున్నాయి. పొలిటికల్ ఓనర్‌షిప్ అనేది'పేటెంట్' హక్కుకాదు. సర్వకాలా లలో, సర్వఅవస్థల్లో అదిమారుతూనే ఉంటుంది. ఉత్తర భారతదేశ రాజకీయాల్లో కొంతమంది మోడీని ఛాయ్‌వాలా అని తక్కువచేసి మాట్లాడారు కానీ 'నవ్విన నాపచేనే పండునన్న రీతి'గా ప్రజలు, మోడీకి పట్టంకట్టారు. పొలిటికల్ ఓనర్‌షిప్ అనేది 'పేటెంట్' హక్కులకాదు అనే విషయం సుస్పష్టమౌతోంది. దాన్ని ఒప్పుకుని తీరాల్సిందే. ఇంటిరచ్చ ఇంటిలో తేల్చుకోవాలి.దాన్ని ప్రజానీకంపై రుద్దడంవల ప్రజలు విని, విని విసిగి వేసారిపోతున్నారు. ముఖ్యంగా కడపజిల్లా పులివెందుల రాజకీయాలు చూస్తుంటే ఈవిషయం సుస్పష్టమౌతోంది.ప్రచారసభలో మాట్లాడడానికి ఎన్నో అంశాలున్నాయి. అవన్నీవదిలేసి, ఇంటిపోరునే రాష్ట్రపోరుగా మార్చేయడం ఎంతవరకు సబబు?నార్లశతకంలో చెప్పినట్టు 'కొత్తనీరు రాని కోనేరు పసరెక్కు అన్నట్లు ఎవరైన ఎంతకాలం 'పాత చింతకాయ పచ్చడి' మాటలు చెప్పుకుని బతుకు తారు కొత్తనీరు రావాలి. కొత్తబ్రాండ్ రావాలి. బ్రాండ్‌కి తగిన పాలన సాగాలి.'రాజకీయ జీవితం' అనేది ఎప్పటికీ వారసత్వం కాదు, కాకూడదు.ఇది ఎవరికివారు కృషివలుడిలా కష్టించి పనిచేసి, స్వతంత్రించుకోవాలి. ప్రజల ఆదరాభిమా నాలు పొందాలి.అప్పుడే ప్రజలు బ్రహ్మరథం పడతారు. సాహిత్య పరిభాషలో చెప్పాలంటే, వర్షాకాలం కప్పల్లాగ 'ఎన్నికల సమయంలో' బెకబెక మన్నంత మాత్రాన ఒరిగే దేమీ వుండదు.ఒక రాష్ట్ర ఎన్నికలు ముగిసేసరికి మరొకరాష్ట్రంలో గుడారం వేసుకున్నంత మాత్రాన ఏమైనా ప్రయో జనం చేకూరుతుందా? తెలుగులో మనకి 'పండిత పుత్ర పరమ, శుంఠ' అని ఒక నానుడివుంది. పండితుడి కడుపున పండితుడే పుడతాడు.పామరుడి కడుపున పామరుడే పుడతాడు అనే సిద్ధాంతం యేమిలేదు. ఏ రంగంలోనైనా, స్వతహాగా శక్తిసామర్థ్యాలు లేకపోతే పైకిఎదగడం కష్టం మరీముఖ్యంగా ప్రజా నాయకుడిగా వెలుగొందాలంటే,నాయకత్వపు లక్షణాలు తప్పనిసరి. 'అనుకరణ' అనేది అన్ని వేళల ఫలభరితం కాదు అనేవిషయం ఇప్పటికే చరిత్రలో చాలాసార్లు రుజువైంది.ఒక సినీనాయకుడిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ముఖ్యమంత్రిని చేసినప్రజలే, మరో సినీనాయకుడి పార్టీని తట్టాబుట్టా సర్దించేశారు. ఎవరికి వారే ప్రత్యేకమైన వారు. ఎవరిది వారిదే ప్రత్యేకమైన శైలి. ఒకరు మరొకరిని చూసి అనుకరించాలనుకుంటే అది 'పులినిచూసి నక్కవాతలు పెట్టుకున్నట్టే'. ఇది చరిత్రలో అనేకసార్లు రుజు వైంది. రుజువైన ఈ పాఠం,వ్యక్తిగత 'గుణపాఠం' కాక ముందే ఎవరికి వారు గ్రహిస్తే మంచిది. ఇక మిగిలిన ఈ కొద్ది సమయంలోనైనా నేర్పరితనంతో వ్యవహరిస్తే కొంతైనా ఫలితందక్కొచ్చు. రాజకీయాల్లో ఎప్పుడు కూడా శాశ్వతమిత్రత్వాలు, శాశ్వత శత్రుత్వాలు వుండవు. కాబట్టి సామా న్యపౌరుడికి 'జర భద్రం కొడుకో' అని మరొక్కసారి గుర్తు చేయాలి. ఎవరు ఎవరితో చేతులు కలిపారు,ఎవరు ఎవరికి అమ్ముడైపోయారు, ఎవరు ఎవరి జెండా భుజాలకెత్తుకున్నారు,ఎవరు ఎవరిని గుండెల్లో పెట్టుకున్నారు. మొదలైన విషయాలన్నీ బహిర్గతం కావాలన్నా, సామాన్యుడు చేయబోయే అసమాన్య కార్యాన్ని చూడాలన్నా ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. •

# ఉచితాలతో సంపద సృష్టి సాధ్యమేనా?

జోస్యుల వేణుగోపాల్

మన తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశం మొత్తం మీద సంపద సృష్టి చేయగలిగిన ఆర్థిక బ్రహ్మగా, నాయకుణ్ణి నేనేనంటూ చెప్పుకుంటున్న నాయకులు, వారికి వంతపాడే ఆర్థిక మేధావులు కోకొల్లలు. దశాబ్దాలుగా ఎన్నికల ముందు సభల్లో సహస్రనామార్చనలా వినపడే ఈ సంపద మాత్రం అధికారంలోకి రాగానే వారికి వినపడని నిశ్శబ్ద తంత్రమై సుదీర్ఘకాలం తాము అధికారంలో ఉన్నా కూడా పేదల బతుకుల్లోకి ఈ సంపద జొరబడదు. పరిధి దాటిన అప్పుల కుప్పలతో జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఖజానా ఖాళీగా దర్శనమిస్తుంటుంది. ఇక కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న జిఎస్టీ, ఏక పన్ను వివిధ రాష్ట్రాల్లో విభిన్న విశ్వరూపమై ఏది కొన్నా, ఏది తిన్నా జేబులు ఖాళీ చేస్తోంది. ఇది కేవలం ప్రభుత్వాల మాత్రమే సంపద సృష్టి. కేంద్రం వివిధ పథకాలకు రాష్ట్రాల వాటా కింద ఇస్తున్న నిధులు పక్కదారి పట్టి ఏ ఖాతాలోనో సంపదగా పోగై ఉండవచ్చు. దేశంలోను, రాష్ట్రాల్లోను సామాజిక బాధ్యతగా మానవ వనరులు సద్వినియోగమై ఆర్థికంగా ప్రజలంతా దిగువ, మధ్యతరగతి గీతదాటి వస్తే సంపద సృష్టి జరిగినట్లే. జాతీయ ఆదాయం పెరిగినట్టే. ప్రభుత్వాల మనుగడ కోసం, స్వార్థపూరితమైన ఆలోచనలతో ఇసుక మొదలు, కరెంటు, వాటర్, ఆస్తి పన్నులు, నిత్యావసర వస్తువుల రేట్లు చుక్కలనంటించి, అన్ని శాఖల్లో పన్నులు విపరీతంగా పెంచి మద్యం ఏరులై పారించి, అదే సృష్టించిన సంపదని భ్రమింపచేస్తే ఆ భారాన్ని భరించలేక ప్రజలు ఇక్కట్లపాలవుతున్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలైతే, వృత్తిపన్నులు, చెత్తపన్నులు అంటూ కొత్త పన్నుల బాటపట్టాయి. దేశవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం జరిగి దశాబ్దాలు దాటుతున్నా కనీసం రిపేర్లకు నోచుకోకపోయినా టోల్‌టాక్స్‌తో తోలు తీసేస్తారు. ఇది చాలదన్నట్లు ఆస్తి వారసత్వపు సంపదపై కూడా పన్నులు విధించాలనేమెరుపులాంటి ఆలోచనను కూడా సంపద సృష్టిలో భాగస్వామ్యం చేద్దామనుకుంటున్నారు.



భూమి, అడవులు, సముద్ర నదీజలాలు, రవాణా, ఖనిజ సంపదలు దోపిడీకి గురవ్వకుండా సద్వినియోగం చేయగలిగితే సంపద సృష్టి జరుగుతుంది. ప్రపంచబ్యాంకుల నుండి అప్పులుతేవడం, పేదల భూములన్నీ తక్కువ రేటుకు లాక్కుని ప్రభుత్వ బిల్డింగులు కట్టడం, అదే సంపద సృష్టి అనుకుంటే దానికి అనుభవం అక్కరలేదు. నాణ్యమైన ఉచిత విద్యనందించడంతోపాటు విదేశీ విద్యకు తోడ్పాటునందిస్తే విదేశాల్లో ఉద్యోగాలు చేసి మనదేశానికి సంపదను పంపుతారు. నాణ్యమైన ఉచిత వైద్యం ప్రభుత్వమే అందించి, ప్రజలకు ఖర్చు తగ్గిస్తే ఆరోగ్యమైన సమాజంతోపాటు ప్రజలకు ఆర్థిక పరిపుష్టి కలుగుతుంది. సన్న,చిన్నకారు రైతులకు నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు, సరికొత్త సేద్యపు విధానాలు, నిరంతర నీటి సరఫరా, పంటలకు గిట్టుబాటు ధరలపై ప్రభుత్వం శ్రద్ధపెడితే రైతేరాజై సంపదని సృష్టిస్తాడు. అంతేకాని ఆత్మహత్యల సౌధాలపై ఆర్థిక,జిడిపి లెక్కలు వేయకూడదు. ప్రభుత్వ ఖజానాలను కొల్లగొట్టి దివాలా తీయిస్తున్న ఉచిత పథకాల పునాదుల పిల్లర్లపై పార్టీలను, ప్రభుత్వాలను నిలబెట్టరాదు. అత్యధిక జనాభా కలిగిన దేశంగా ముందువరుసలో ఉన్న మనం ఐక్యరాజ్యసమితి 2019 లెక్కల ప్రకారం సుస్థిరాభివృద్ధి సాధన సూచికలో అమెరికా, డెన్మార్క్ లాంటివి 40వ స్థానం లోపలుంటే మనం 115వ స్థానంలో ఉన్నాం. ఇది మన పాలకుల సుదీర్ఘ కార్యనిర్వాహక సామర్థ్యం. ప్రణాళికబద్ధంగా మానవ వనరుల అభివృద్ధిచేసి వచ్చిన ఆదాయంలో నుంచి పేదవాళ్లకు ప్రభుత్వాలు పన్నురహిత ఉచిత సేవలు అందిస్తూ స్వయం ప్రకాశంగా ఎదిగేందుకు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రయత్నిస్తే అదే సంపదసృష్టి. ప్రభుత్వశాఖల్లో వారి జీతభత్యాలు, ఇతరత్రా ఉచిత సౌకర్యాలతోపాటు, పావలా పనిచేసి పదిరూపాయల ప్రచారం కోసం చేసే ప్రభుత్వ ఖర్చు, ఇవన్నీ తగ్గించే పొదుపు ద్వారా సంపద సృష్టి జరుగుతుంది.అపారమైన నీటివృధా అరికట్టడం, అటవీ వృక్ష సంపదను కాపాడడం ద్వారా ఔషధరూపంలో మందుల ఉత్పత్తి ఖర్చు తగ్గించవచ్చు. ఏదైన మామూలు మనిషి జీవనం మెరుగుపడే విధంగా చేస్తే అదే సంపద సృష్టి. •

# ఒక్క ఓటుతో ఫలితాలు తారుమారు!



యేచన్ చంద్రశేఖర్

ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ 2023లో విడుదల చేసిన డెమోక్రసీ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలోని 167 దేశాలు ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థను అనుసరిస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని 326 అధికరణం ప్రకారం దేశంలో లింగ, కుల, మత, వర్ణ, వర్గ విభేదాలు లేకుండా 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఓటు హక్కు రాజ్యాంగ హక్కుగా సంక్రమిస్తుంది. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేతగా ప్రకటింపబడే మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్క ఓటు అత్యంత విలువైనది. వివిధ సందర్భాల్లో కేవలం ఒకే ఒక్క ఓటుతో పరిస్థితులు తారుమారైన దృష్టాంతాలు చరిత్రలో కోకొల్లలు. 2024లో కర్ణాటక శాసనసభ ఎన్నికలలో సంతేమారహళ్లి రిజర్వుడు నియోజకవర్గం నుండి జనతా దళ్(ఎస్)కు చెందిన ఏఆర్ కృష్ణమూర్తికి 40,751 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్‌కు చెందిన ఆర్ ధృవనారాయణ్ 40,752 ఓట్లు దక్కించుకుని కేవలం ఒకే ఒక్క ఓటు ఆధిక్యంతో గెలుపొందారు. 2008 రాజస్థాన్ శాసనసభ ఎన్నికలలో నాథ్వారా నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి సిపి జోషి 62,215 సాధించగా ఆయన ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కళ్యాణ్ సింగ్ 62,216 దక్కించుకుని కేవలం ఒకే ఒక్క ఓటు ఆధిక్యంతో విజయం సాధించారు. అయితే ఇక్కడ ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగానే కాక ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలో నిలిచిన సిపి జోషి తన పార్టీకి విజయం సాధించిపెట్టినప్పటికీ, వ్యక్తిగతంగా ఒకే ఒక్కఓటు తేడాతో పరాజయం పాలయ్యారు. అయితే తన ప్రత్యర్థి భార్య రెండు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారని ఆయన న్యాయ పోరాటం చేసి హైకోర్టులో విజయం సాధించినప్పటికీ సుప్రీం కోర్టులో ఓడిపోవడంతో ఊరట లభించలేదు. అంతేకాదు 2013లో టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం ఆ ఎన్నికలలో సిపి జోషి తల్లి, సోదరి, డ్రైవర్ కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోలేదట. అలాగే 2004లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు డ్రైవర్ పర్మిషన్ కోరినప్పటికీ అందుకు ఏ ఆర్ కృష్ణమూర్తి నిరాకరించడంతో విని



యోగించుకోలేకపోయాడట. 2018లో మిజోరంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో తీవాల్ నియోజకవర్గం నుండి బరిలో నిలిచిన మిజోరం నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి లాల్ చంద్ రాట్లే సిట్టింగ్ కాంగ్రెస్ అభ్యర్థి ఆర్ఎల్ పియాన్మావియాపై కేవలం మూడు ఓట్ల తేడాతో గెలుపొందారు. రాట్లేకు 5,027 ఓట్లు పోలవగా పియాన్మావియాకు 5,204 ఓట్లు వచ్చాయి. అయినా ఆయన రీ కౌంటింగ్ కోరినప్పటికీ లెక్క సరిగ్గా ఉందనితేలడంతో నిరుత్సాహపడక తప్పలేదు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 1989లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి నియోజకవర్గం నుండి కె. రామకృష్ణ, 1998లో బీహార్‌లోని రాజ్‌మహల్ నియోజకవర్గం నుండి సోమ్ మరాండీ కేవలం తొమ్మిది ఓట్ల ఆధిక్యతతో, 2014లో లడఖ్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి థూప్ స్తాన్ ఛేవాంగ్ 36 ఓట్ల ఆధిక్యతతో తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు.ఉద్యోగ, వ్యాపార తదితర కార్యకలాపాల నిమిత్తం వివిధ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు 'స్వర్గదపీ గరీయసీ' పదం స్ఫూర్తితో అందుబాటులో ఉన్న ప్రతిఅవకాశాన్ని వినియోగించుకుంటూ మాతృ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ తమ మమకారాన్ని చాటుకుంటున్నారు.విదేశాలలో తాము ఆర్జిస్తున్న సంపదను మాతృదేశంలో పెట్టుబడుల రూపంలోనే కాకుండా పలు సామాజికాభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా విరాళాల రూపంలో అందిస్తున్నారు. అంతేకాదు స్వదేశంలో ఓటు హక్కుగల ప్రవాస భారతీయులు ప్రజాస్వామ్యంపై ఎంతో గౌరవంతో ఎన్నికల సమయంలో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సకుటుంబంగా భారతదేశానికి విచ్చేసి తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతోపాటు ఇతరులకు ప్రేరణగా నిలుస్తున్నారు. ప్రత్యేకించి 2024 ఎన్నికల కోసం దాదాపు 1,18,000పై చిలుకు ప్రవాస భారతీయులు ఇప్పటికే ఓటు హక్కును వినియోగించుకునేందుకు తమ పేర్లు నమోదు చేసుకోగా అందులో 22వేలమంది మలయాళీలు ఏప్రిల్26న జరిగిన రెండవదశలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో కొందరు 12 ఛార్టర్డ్ విమానాలలో భారత్ చేరుకోవడం వారి ప్రజాస్వామ్యస్ఫూర్తికి నిదర్శనం. మే 13, 2024 మూడవ దశలో భాగంగా తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడుపై పేర్కొన్న ఉదంతాలను దృష్టిలో పెట్టుకుని, ప్రతి ఒక్కఓటు విలువ తెలుసుకుని,అలసత్వం వీడి, తమ లోక్‌సభ నియోజకవర్గ అభివృద్ధికోసం విధిగా ఓటువేయాలి. •

08-5pg5EXH.qxd:08-5pg5EXH.qxd 1/1/02 6:25 AM Page 1



# నేను ముస్లింలకు వ్యతిరేకం కాదు: మీడియాతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 7:** ట్రిపుల్ తలాక్ రద్దు చేసినప్పుడు వారి ఆందోళనలను తాను అర్థం చేసుకున్నానని ముస్లిం సోదరీ మణులు భావించారని ప్రధాని మోడీవెల్లడించారు.సార్వత్రిక ఎన్నికల సమరంలో వాడీవేడిగా జరుగుతోన్న తరుణంలో ఓ జాతీయ మీడియాతో మాట్లాడిన ఆయన ఈ విధంగా స్పందించారు.'అది మా విధానం కాదు.నెహ్రూ కాలం నుంచే వారు ఈ కథనాలు ప్రచారం చేస్తున్నారు. ముస్లిం వ్యతిరేకులు అంటూ మాపై ఆరోపణలు చేస్తున్నారు. దాని నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు.మమ్మల్ని వ్యతిరేకులుగా చూపించి.. తాము వారికి స్నేహితులమంటూ కపట ప్రేమను ప్రదర్శిస్తారు. కానీ ముస్లిం సమాజం చైతన్యవంతగా మారింది. ట్రిపుల్ తలాక్ రద్దుచేసినప్పుడు వారి ఆందోళనపై నేను నిజాయితీగా ఉన్నానని ముస్లిం సోదరీ మణులు భావించారు. ఆయుష్మాన్ కార్డులు ఇచ్చినప్పుడు, కోవిడ్ వ్యాక్సిన్లు అందుబాటులోకి తెచ్చినప్పుడు వారు అలాగే భావించారు. నేను ఎవరిపైనా వివక్ష చూపడంలేదని వారు అర్థం చేసుకున్నారు. విపక్షాలు అబద్ధాలు బయటపడ్డాయి. అదే వారిబాధ. అందుకే తప్పుదోవ పట్టించేందుకు రకరకాల అబద్ధాలు చెప్తూనే ఉంటార్లు అని మోడీ విరుచుకుపడ్డారు. కొద్దిరోజుల క్రితం ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల సంపద అంతా మైనార్టీలైన ముస్లింలకు పంచుతుందని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. 'ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది. ఆ మేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి పంచుతార్లు అని విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల్లో లబ్ధి కోసం ఒక వర్గానికి వ్యతిరేకంగా ఆయన ఇలాంటి వ్యాఖ్యాలు చేశారని విపక్షాలు తీవ్రంగా మండి పడ్డాయి. ఈ హక్కును వినియోగించుకోవాలని ముస్లిం వర్గానికి పిలుపు నిచ్చారు.



# ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల విడియోలు

## 25 వేల పెన్‌డ్రైవ్‌లలో రాష్ట్రం మొత్తం పంపిణీ కఠిన చర్యలేవని ప్రశ్నించిన కుమారస్వామి

**బెంగళూరు, మే 7:** హాసన్‌ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణ అనేకమంది మహిళలపై లైంగిక హింసకు పాల్పడ్డారన్న అభియోగాలపై కేసునడుస్తున్న వేళ కర్ణాటకలో మరో సంచలనం వెలుగులోకి వచ్చింది. ప్రజ్వల్‌రేవణ్ణ పాల్గొన్నారని చెపుతున్న మహిళలపట్లవేధింపుల వీడియోలను 25వేల పెన్‌డ్రైవ్‌ల్లోకి మార్చి హాసన్‌నియోజకవర్గంలోను, రాష్ట్రంలోను పంపిణీచేసారని మాజీ సీఎం జెడిఎస్ అధినేత కుమారస్వామి ఆరోపించారు. ఈ కుట్ర వెనుక ప్రధాన హస్తం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివ కుమార్‌లే ఉన్నారని ఆయన అరోపించారు.



ఓపక్క ప్రత్యేక దర్యాప్తు కమిటీ విచారణచేస్తున్న తరుణంలో ఎన్నికల సమయంలో జెడిఎస్ పార్టీని, హసన్ నియోజకవర్గంలో తమ అభ్యర్థిని ఓడించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈకుట్రలకు పాల్పడుతున్నారని,ఇక సిట్‌ను ఏర్పాటుచేసి దర్యాప్తు చేయడందేనికని ఆయన ప్రశ్నించారు. అది స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ కాదని, సిద్ధరామయ్య ఇన్వెస్టిగేషన్ టీమ్ అని జెడిఎస్ నేత ఆరోపించారు. తమ ఇంట్లో ఉన్న వంటమనిషిని లైంగిక వేధింపులకు గురిచేసారన్న ఆరోపణలపై ఎమ్మెల్యే హెచ్‌డి రేవణ్ణ, హసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణలపై కేసులు నమోదయ్యాయి. ఎమ్మెల్యే రేవన్న ఒకమహిళను కిడ్నాప్‌చేసారన్న ఫిర్యాదుపై అరెస్టుచేసారు. అంతేకాకుండా ఇదే కేసులో ప్రజ్వల "అత్యాచారానికి దిగారన్న కేసు కూడా నమోదయింది. 25వేల పెన్‌డ్రైవ్‌ల చెలామణిపై కుమారస్వామి మాట్లాడుతూ పోలీస్ అధికారులే పెన్‌డ్రైవ్‌లు పంపిణీచేసారని కాంగ్రెస్ ప్రతినిదులు వారిని బెదిరిస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు రూరల్ నియోజకవర్గంలో పెన్‌డ్రైవ్‌ను సర్క్యులేట్‌చేసారని కాంగ్రెస్ అభ్యర్థి డికెసురేష్ పంపిణీచేసినట్లు తేలిందన్నారు. ఈ అభ్యర్థి డిప్యూటి సిఎం శివకుమార్ సోదరుడని గురుతుచేసారు. తమ పోలింగ్‌ఏజెంట్ పూర్ణచంద్ర జిల్లా డిసికి రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదుచేసారని జెడిఎస్‌నేత చెప్పారు. పూర్ణచంద్రకుఒకసందేశం వచ్చిందని ప్రజ్వల్ రేవణ్ణ వ్యవహారం మొత్తం వాట్సాప్‌ఛానల్‌లో వస్తోందిచూడమని చెప్పారన్నారు. నవీన్‌గౌడ అనే వ్యక్తి ఈ సందేశాలు పంపిస్తున్నట్లు తేలిందన్నారు. పూర్ణచంద్ర తన ఫిర్యాదులో నవీన్‌గౌడ, కార్తిక్ గౌడ, చేతన్ పుట్టరాజు అలియాస్ పుట్టిఅనే ఐదుగురి పేర్లను ఇచ్చారన్నారు. అయితే వీరిపై ఇప్పటివరకూ ఎలాంటి చర్యలుతీసుకోలేదని, మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ వారిని అనవసరంగా బయటకీడ్చిన వీరిపై ముందు కేసులు నమోదుచేసి అరెస్టులు చేయాలన్నారు. మొత్తం 25వేలకుపైగా పెన్‌డ్రైవ్‌లు రాష్ట్రం మొత్తం చెలామణి అయ్యాయని తన వాదనకు బలంచేకూరుస్తూ స్థానిక మీడియా కథనాలను కూడా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రస్తుతం శివకుమార్ ఇన్వెస్టిగేషన్‌టీమ్, సిద్ధరామయ్య ఇన్వెస్టిగేషన్‌టీమ్‌లే నడుస్తున్నాయని ఆయన ఎద్దేవా చేసారు.

# 'పోల్' పదనిసలు



మంగళవారం మూడోవిడత పోలింగ్ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

## పోలింగ్ కేంద్రంలో ఐదుగురే ఓటర్లు

### 9గంటలకే 100శాతం పోలింగ్!

**ఛత్తీస్‌గఢ్,మే 7:** దేశంలో లోక్‌సభ ఎన్నికల మూడో దశ పోలింగ్ జరుగుతోంది. ఒక పోలింగ్ బూతులో 9గం. వందశాతం ఓటింగ్ నమోదైంది. ఇది వినేందుకు ఆశ్యర్యంగా అని పిస్తోంది. ఈ పోలింగ్ కేంద్రం ఛత్తీస్‌గఢ్‌లో ఉంది.వివరాల్లోకి వెళితే ఛత్తీస్‌గఢ్‌లోని షెర్డాండ్ పోలింగ్ స్టేషన్ నంబర్ 143లో మొత్తం ఐదుగురు ఓటర్లు తమ ఓటు వేశారు. దీంతో ఇక్కడ 100శాతం పోలింగ్ పూర్తయింది. ఎంపీని ఎన్నుకునేందుకు వీరంతా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. షెర్డాండ్ పోలింగ్ కేంద్రం కొరియా జిల్లాలోని సోనాహట్ జన్‌పాడ్ పంచాయతీ పరిధిలోని మారుమూల అటవీప్రాంతంలో ఉంది. ఐదుగురు ఓటర్ల కోసం ఇక్కడ పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఇక్కడ ఓటింగ్ సమయం ఉదయం 7గం.నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉండగా ఉంయ 9గం.లకే 100శాతం ఓటింగ్ నమోదైంది. జిల్లా ఎన్నికల అధికారి వినయ్‌కుమార్ లాంగే, సీఈవో డాక్టర్ ఆశుతోస్ చతుర్వేది. అదనపు



కలెక్టర్ అరుణ్ మార్కం. ఎస్టీఎం రాకేష్ సాహు తదితరజిల్లా అధికారుల పర్యవేక్షణలో ఈ ఓటింగ్ ప్రక్రియ జరిగింది. ఈ ఓటర్లకు కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వినయ్ కుమార్ లాంగే కృతజ్ఞతలు తెలిపారు. నాంచల్ ప్రాంతంలో షెర్డాండ్‌లో మొత్తం ఐదుగురు ఓటర్లు ఉన్నారు. ఈ ఐదుగురిలో ఓటర్లలో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు, ఈప్రాంతంలో కనీస సౌకర్యాలు లేవు. ఇక్కడికి చేరుకోవడానికి పక్కా రోడ్లు లేవు. గ్రామ పంచాయాతీ చందా నుంచి పోలింగ్ పార్టీలు ట్రాక్టర్లలో పోలింగ్ కేంద్రానికి చేరుకుని,ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు.

## ఓటర్లపై తేనెటీగల దాడి.. ఎనిమిది మందికి గాయాలు!

**ఛత్తీస్‌గఢ్, మే 7:** ఈ రోజు లోక్‌సభ ఎన్నికల్లోని మూడో దశ పోలింగ్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొన్ని చొట్ల అనూహ్య ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని జషూర్‌లోని ఆరా పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలుచున్న ఓటర్లపై తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి.ఈ ఘటనలో గాయపడిన ఎనిమిది మంది ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిని ఆసుపత్రిలో జష్పూర్ ఎమ్మెల్యే పరామర్శించారు. మంగళవారం ఉదయం 7గం.కు జష్పూర్ జిల్లాలలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రారంభమైంది. తొలుత 85ఏళ్ల విద్యావతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలోలన తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. పెట్రోలింగ్ బృందాన్ని నియమించారు. ఎండవేడిని దృష్టిలో ఉంచుకుని ఓటర్లకు నీడ కల్పించే ఏర్పాట్లు చేశారు. జషూనపర్ జిల్లా పరిధిలో 878 పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేశారు. ఒక్కోపోలింగ్ బూతులో నలుగురు ఉద్యోగల బృందం విధులు నిర్వహిస్తోంది.

# నిలిచిన సునీతా విలియమ్స్ రోదసి యాత్ర!

**వాషింగ్టన్,మే7:** సునీతా విలియమ్స్ చేపట్టాల్సిన మూడో రోదసి యాత్ర వాయిదా పడింది. రాకెట్‌లో తలెత్తిన సాంకేతిక లోపం వల్ల మిషన్‌ను నిలిపివేస్తున్నట్లు నాసా ప్రకటించింది. భారత కాలామానం ప్రకారం మంగళవారం ఉదయం 8.4గంటలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉంది.కానీ చివర్లో గుర్తించిన లోపం కారణంగా ప్రస్తుతానకి ఈ మిషన్‌ను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ప్రకటించింది. తిరిగి ఎప్పుడు చేపడతారనేది మాత్రం వెల్లడించలేదు. ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్‌లో ఉన్న కెన్నెడీస్పేస్ సెంటర్ నుంచి బోయింగ్‌కు చెందిన అట్లాస్ వి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లడానికి సిద్ధమైంది. సరిగ్గా 90 నిమిషాల ముందు మిషన్‌ను ఆపేస్తున్నట్లు నాసా ప్రకటించింది. రాకెట్‌లోని ఆక్సిజన్ రిలీఫ్ వాల్వ్ పనితీరు అసాధారణంగా ఉన్నట్లు తెలిపింది.అప్పటికే వ్యోమనౌకలోకి ప్రవేశించిన సునీత విలియమ్స్‌తోపాటు మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.తాజా మిషన్‌లో భూకక్ష్యలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వారం పాటు బసచేయాలనేది ప్రణాళిక. స్టార్‌లైనర్ అభివృద్ధిలో అనేక ఇబ్బందులు తలెత్తాయి. 2019 ప్రయోగాత్మకంగా చేపట్టిన స్టార్‌లైనర్ తొలి మానవరహిత యాత్ర ఐఎస్‌ఎస్‌ను చేరుకోలేకపోయింది. మరో యాత్రలో పారాచూట్ సమస్యలు తలెత్తాయి. దీని వల్ల ఈ ప్రాజెక్టులో చాలా సంవత్సరాలు జాప్యం జరిగింది. స్టార్‌లైనర్‌తో మానవసహిత యాత్ర నిర్వహించడం ఇదే మొదటిసారి. తాజాది విజయవంతమైతే ఐఎస్‌ఎస్‌కు వ్యోమగాములను చేరవేసే రెండో వ్యోమనౌక అమెరికాకు అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం స్పేస్ ఎక్స్‌వ్యోమనౌక ఈ సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే.మిషన్ పైలట్‌గా వ్యవహరించాల్సి సునీతకు ఇది మూడో అంతరిక్షయాత్ర గతలో ఆమె 2006,2012లో రోదసిలోకి వెళ్లారు. మొత్తం 50 గంటల 40నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. మునుపటి యాత్రలో భగవద్గీతను తీసుకెళ్లాల్సిన ఆమె ఈసారి తన ఆరాధ్యదైవం గణపతి విగ్రహాన్ని వెంట పట్టుకెళ్లనున్నట్లు వెల్లడించారు స్టార్‌లైనర్‌కు ఇది మొదటి మానవ సహిత యాత్ర కావడం వల్ల ఒకింత ఆత్రతగా ఉందని అంతకు ముందు వెల్లడించారు. అయినప్పటికీ గాబారా పడిపోయి పరిస్థితి ఏమీ లేదని చెప్పారు.




## రష్యా దేశాధ్యక్షుడిగా పుతిన్ ఐదో సారి ప్రమాణం



**మాస్కో, మే 7:** రష్యా దేశాధ్యక్షుడిగా మంగళవారం వ్లాదిమిర్ పుతిన్ ప్రమాణ స్వీకారం చేశారు. అయిదోసారి ఆయన ఆ బాధ్యతలను చేపట్టారు. మాస్కోలోని గ్రాండ్ క్రెమ్లిన్ ప్యాలెస్‌లో ప్రమాణస్వీకారోత్సవం వైభవంగా జరిగింది. తన వర్క్ ఆఫీసు నుంచి ప్రత్యేక కారు రైడ్‌లో 71 యేళ్ల పుతిన్ క్రెమ్లిన్ ప్యాలెస్‌కు వెళ్లారు. రాజ్యాంగానికి చెందిన ఒక ప్రత్యేక కాపీపై ఓ చేయి వేసి దేశానికి సేవ చేయనున్నట్లు ప్రమాణస్వీకారం చేసారు. 2020లో జరిగిన సవరణలతో కూడిన రాజ్యాంగ పుస్తకాన్ని ప్రమాణ స్వీకారం వేళ వినియోగించారు. జాతీయ పార్లమెంటుకు చెందిన చట్టసభ ప్రతినిధులు, న్యాయమూర్తులు ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. చీఫ్‌జస్టిస్ వలెరి జోర్కిన్.. పుతిన్ అయిదోసారి అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని ధ్రువీకరించారు. దీంతో మరో ఆరేళ్లపాటు రష్యా అధ్యక్షుడిగా పుతిన్ కొనసాగనున్నారు. 2000, 2004, 2012, 2018 సంవత్సరాల్లో పుతిన్ ప్రమాణం చేశారు.ఈ యేడాది జరిగిన ఎన్నికల్లో పుతిన్ 87.28 శాతం ఓట్లతో గెలుపొందారు.


## గౌతమ్‌బుద్ధ వర్సిటీ వాటర్‌ట్యాంక్‌లో మహిళ మృతదేహం

**గ్రేటర్‌నోయిడా, మే 7:** నగరంలో ఉన్న గౌతమ్ భుద్ధ యూనివర్సిటీ సిబ్బంది క్వార్టర్లనుంచి ఒకమహిళ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆమె మృతి సంఘటనలో ఆమె భర్త, అత్తల ప్రమేయం ఉందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కౌశల్ అనే మహిళ తన భర్త కపిల్‌తో కలిసి నివసిస్తోంది. అలాగే వీరితోపాటే ఆమె అత్తకూడా సమీపంలోనే ఉంటున్నది. దంపతులమధ్య తరచూ తగాదాలు జరుగుతుండేవి. ఈఘర్షణల నేపథ్యంలోనే భర్త, అత్త కలిసి భార్యనుహత్యచేసి అక్కడినుంచి పరారయ్యారని తెలుస్తోంది. యూనివర్సిటీ



క్వార్టర్‌లోని తన ఇంటిపైకప్పుపై ఉన్న వాటర్ ట్యాంక్‌లోనే 32 ఏళ్ల మహిళ మృతదేహం లభించిందని తమకు సమాచారం అందిందని ఆమెభర్త 33 ఏళ్ల వ్యక్తి పరారీలో ఉన్నట్లు గుర్తించామని, కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మహిళ భర్త జెఐఎంఎస్ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. తరచూ వారిద్దరి మధ్య ఘర్షణలు జరుగుతుండేవి. ముందురోజు కూడా వీరిద్దరిమధ్య ఘర్షణ జరిగిందని, రాను రాను ఈ వాగ్వాదం పెరిగి ఉంటుందని భర్త తన భార్యనుహత్యచేసి ఆమె మృతదేహాన్ని వాటర్‌ట్యాంక్‌లో పడేసినట్లు పోలీసులు అనుమాని స్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకకు పంపించామని భర్త, అత్తకోసం గాలిస్తున్నట్లు తెలిపారు. పిఆర్‌వి కంట్రోల్‌రూమ్‌కు వచ్చిన సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్నట్లు తెలిపారు.

## కేరళలో మరో కొత్త వైరస్: మూడు జిల్లాల్లో వెస్ట్‌నైల్ ఫీవర్ కేసులు నమోదు



**కోజికోడ్, మే 7:** కేరళ రాష్ట్రంలో ఇపుడు కొత్త విషజ్వరాలు నమోదవుతున్నాయి. వెస్ట్‌నైల్‌ఫీవర్ కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరించారు. మాలాప్పురం, కోజికోడ్, త్రిశూర్‌జిల్లాల్లో కేసులునమోదయ్యాయని, అంతేకాకుండా ఇద్దరు మరణించినట్లు కూడా వెల్లడించారు. ఈ వైరస్ కేవలం దోమకాటువల్లనే వ్యాప్తిచెందుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆరోగ్య మంత్రి వీణాజార్జి మాట్లాడుతూ దోమలనిర్మూలన ఎక్కువ జరగాలని సూచించారు. మురుగనీటిని ఎక్కువ నిల్వ ఉండకుండాచర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే రుతుపవనాల సీజన్‌కావడంతో ఈవైరస్ మరింత వ్యాప్తిచెందే ప్రమాదం ఉందని వెస్ట్‌నైల్ జ్వరాలు మరింత ఉధృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వెస్ట్‌నైల్ జ్వరం అనేది కేవలం క్యూలెక్స్ అనే దోమకాటుతో సంభవిస్తుందని తేల్చారు. జపనీస్ ఎన్‌సైఫలిటిస్ లేదా జపాన్‌ఫీవర్ చిన్నపిల్లలకు సోకుతుందని, అయితే ఈ వెస్ట్‌నైల్ ఫీవర్ యువజనాభాకు ఎక్కువ సోకుతుందని స్పష్టం చేసారు. 1937లో ఈ వ్యాధిని మొట్టమొదటి సారి గుర్తించారు. ఆతర్వాత 2011లో కేరళలో గుర్తించారు. మొదటికేసు అలప్పూజలో గుర్తించారని వైద్య అధికారులు వెల్లడించారు. ఈ వ్యాధి సోకిన వెంటనే తలనొప్పి, జ్వరం, కండరాల నొప్పులు, మందకొడితనం, జ్ఞాపకశక్తి క్షీణిస్తుండటం వంటివి లక్షణాలుగా ఉంటాయి. వెస్ట్‌నైల్ ఫీవర్‌సోకిన వెంటనేకొంతమందిలో శరీరతత్వాన్ని బట్టి బయటికి కనిపించదు. అయితే తీవ్రతపెరిగే కొద్దీ లక్షణాలు బయట పడతాయని వైద్య అధికారులు చెపుతున్నారు. వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించి చికిత్సలు తీసుకోవాలనికేరళ ఆరోగ్యశాఖ సూచనలు జారీచేసింది. దోమల నివారణకోసం ఇళ్లలో దోమతెరలు, మస్కిటో కాయిల్స్, రెపెల్లెంట్ వంటివి వాడుకోవాలని వైద్యశాఖ ప్రజలకు సూచనలు జారీచేసింది.

## కాషాయ గూటికి చేరిన రాధిక!



**న్యూఢిల్లీ, మే 7:** ప్రముఖ నటుడు శేఖర్ సుమన్, కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రతినిధి రాధిక ఖేర బీజేపీలో బీజేపీలో చేరారు.మంగళవారం న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో వారిద్దరికి ఆ పార్టీ నేత వినోధ్ తావ్డే కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాధిక ఖేడా మాట్లాడుతూ అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించిన అనంతరం కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలు తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో న్యాయయాత్ర చేస్తున్న సమయంలో పార్టీలోకి కీలక నేత సుశీల్ ఆనంద్ సుక్ తనతో వ్యవహరించిన తీరును వివరించారు. ఈ అంశాన్ని పార్టీలోని సీనియర్ నేతలు సచిన్ పైలెట్, జైరాం రమేష్‌కు దృష్టికి తీసుకు వెళ్లి ఫిర్యాదు చేశానని తెలిపారు.కానీ సుశీల్ ఆనంద్‌పై వాళ్లు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆమె ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు సచిన్ పైలెట్‌కు ఫోన్‌చేస్తే.. తనతో మాట్లాడేందుకు ఆయన ఇష్టపడలేదన్నారు. అయోధ్యలోని రామమందిరాన్ని ఇటీవల రాధిక సందర్శించారు. అందుకు సంబంధించిన పొటోలు, వీడియోలు..సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ తనను లక్ష్యంగా చేసుకొందని రాధిక ఖేడాఆరోపిస్తున్నారు. ఇక శేఖర్ సుమన్ బీజేపీలో చేరడంతో ఆయన రాజకీయాల్లో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించినట్లు అయింది. 2009లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పాట్నా సాహెబ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేశారు. ఆయన ప్రత్యర్థిగా బీజేపీ అభ్యర్థి, ప్రముఖ నటుడు శతృఘ్న సిన్హాబరిలో నిలిచారు. అయితే ఈ ఎన్నికల్లో శతృఘ్న సిన్హా విజయం సాధించారు. 2012లో శేఖర్ సుమన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

# పతంజలిపై కేసువేసి మీరు చేస్తున్నదేమిటి?

## ఐఎంఎ అధ్యక్షుడి ఇంటర్వ్యూపై సుప్రీం చురకలు

**న్యూఢిల్లీ, మే 7:** ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యాపార ప్రకటనలుజారీచేస్తూ అల్లోపతి వైద్యం,చికిత్స మందులను కించపరిచే ప్రకటనలు జారీచేసిన పతంజలి ఆయుర్వేద సంస్థ కేసులో పిటిషనర్లు భారతీయ వైద్యమండలి (ఐఎంఎ)కు సుప్రీం బెంచ్ చురకలు వేసింది. తప్పుదోవ పట్టించేవిధంగాప్రకటనలు ఇచ్చారని కేసులు దాఖలుచేస్తున్న మీరుచేస్తున్న పనేమిటి? కేసు కోర్టులో నడుస్తుండగా మీరు ఇంటర్వ్యూలు ఇవ్వడం ఏమిటి? ఇలా ఎందుకు జరిగింది అంటూ పిటిషనర్ తరపు న్యాయవాదిని సుప్రీం తీవ్రంగా మందలించింది. జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ ఎ అమానుల్లాలతో ఉన్న బెంచ్‌పై ఈ ఇంటర్వ్యూ ఇచ్చి గౌరవ న్యాయస్థానాన్ని సైతం ధిక్కరించారని, ఐఎంఎ అధ్యక్షునిపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ పతంజలి బాలకృష్ణ దాఖలుచేసిన పిటిషన్‌పై సుప్రీం బెంచ్ విచారణకు స్వీకరించి ఐఎంఎ తీరును ప్రశ్నించింది. ఐఎంఎ తరపున సీనియర్‌న్యాయవాది పిఎస్ పట్వాలియా తన వాదనలు వినిపిస్తూ ఐఎంఎ అధ్యక్షుడు అశోకన్ సుప్రీం విచారణను ప్రశంసిస్తూనే ఉన్నారని, అయితే ఒక ప్రముఖ ప్రశ్న వేయడంతో వాటికి జవాబుగా మాత్రమే స్పందించారనిఅన్నారు. విచారణలో ఉండగా మీ క్లయింటు మీడియా ఇంటర్వ్యూలకు వెళుతున్నారు ఇది కోర్టు ధిక్కరణ కిందకు రాదా అని ప్రశ్నించారు. ఐఎంఎ అధ్యక్షుడి వివరణకోసం వచ్చే విచారణవరకూ గడువు ఇవ్వాలనిసీనియర్ న్యాయవాదికోరారు. అంతేకాకుండా కోర్టు విచారణలో ఉన్నంతవరకూ నోరుమూసుకుని ఉండాలని చెపుతామని, అంతేకాకుండా తమ క్లయింట్ సారి చెపుతారని కూడా అన్నారు. ఒకకేసు విచారణలో ఉన్నపుడు ప్రతివాదికి వర్తించేఅన్ని అంశాలు పిటిషనర్‌కు కూడా వర్తిస్తాయన్నది గుర్తుంచుకోవాలని సుప్రీం మందలించింది. పతంజలి ఎండి బాలకృష్ణ ఐఎంఎ అధ్యక్షుడు ఇచ్చిన ఇంటర్వ్యూను ప్రస్తావిస్తూ పిటిషన్ దాఖలుచేసారు. కోర్టు విచారణాంశాల్లోనేరుగా జోక్యంచేసుకున్నట్లుగా ఆయన ఇంటర్వ్యూలున్నాయని, కోర్టు హుందాతనాన్ని గౌరవానికి భంగం కలిగించేదిగా ఉందని, ప్రజల్లో న్యాయస్థానాల పట్లచుల కనభావం



ఏర్పరిచేవిధంగా ఉందని ఫిర్యాదు చేసారు. అంతేకాకుండా ఐఎంఎ అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. హారిద్వార్ కేంద్రంగా పనిచేస్తున్న పతంజలి ఆయుర్వేద జారీచేసినవ్యాపారప్రకటనల్లో అల్లోపతి వైద్యంకంటే ఆయుర్వేదం తమ ఉత్పత్తులు వాడితే చురుగ్గా నయం అవుతుందని చెపుతూ ప్రకటనలుజారీచేసిఅల్లోపతి వైద్యం, మందుల వల్ల ఉపయోగం లేదన్న రీతిలో ప్రకట నలు ఇచ్చి ప్రజల్లో అల్లోపతి వైద్యం పట్ల అపో హాలు కలిగించే విధంగా వ్యవహరించారని చెపుతూ పిటిషన్ దాఖలు చేసారు.

## ఆభరణాలతో ఉన్న కంటైనర్ బోల్తా

### డ్రైవర్, సెక్యూరిటీ గార్డుకు గాయాలు

**ఈరోడ్(తమిళనాడు), మే 7:** వందలకోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలను తరలిస్తున్న కంటైనర్ బోల్తాపడిన సంఘటన తమిళనాడులో చోటుచేసుకుంది. తమిళనాడులోని ఈరోడ్ సమీపంలో చిటోడేలో 810 కిలోల పసిడితో వెళుతున్న ఒకప్రైవేటు కంటైయినర్ సోమవారం రాత్రి బోల్తా పడినట్లు పోలీసులు వెల్లడించారు. అందులో ఉన్న బంగారు ఆభరణాల విలువ 666 కోట్లు ఉంటుందని అంచనావేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలప్రకారం ఓప్రైవేటు లాజిస్టిక్స్ సంస్థకు చెందిన కంటెయినర్ బంగారు ఆభరణాలను లోడ్‌చేసుకునికోయం బత్తూరు నుంచి సేలంకు బయలుదేరింది. సమతువపురం సమీపంలోకిరాగానేడ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. ఈఘటనలోడ్రైవర్ శశికుమార్‌తో పాటు సెక్యూరిటీగార్డు బాల్‌రాజ్ కిందపడిపోవడంతో గాయపడ్డారు. అయితే కంటెయిర్‌లోపల ఉన్న ఆభరణాలు సురక్షితంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చిటోడే పోలీసులు తెలిపారు.

## బిజెపి 200 సీట్లు కూడా దాటదు

### బీహార్ మాజీ సిఎం, ఆర్జేడీ నేత లాలూప్రసాద్ యాదవ్

**పాట్నా, మే 7:** ఈసారి 400కి పైగా స్థానాలు గెలుచుకుంటామనే నినాదాలతో కాషాయ పార్టీ హోరెత్తిస్తోందని బీహార్ మాజీ సిఎం, ఆర్జేడీ నేత లాలూప్రసాద్ యాదవ్ అన్నారు. 400 స్థానాలు దాటుతామని బిజెపి గొప్పలు చెబుతుంటే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని అన్నారు. శ్రేణుల్లో నైతిక స్థైర్యం నింపేందుకే బిజెపి నేతలు 400 స్థానాలు సాధిస్తామని చెబుతున్నారని, వాస్తవానికి కనీసం వారు 200 సీట్లు కూడా దాటే పరిస్థితి లేదని లాలూప్రసాద్ యాదవ్ స్పష్టం చేశారు. తాను గతంలో మండల్ కమిషన్‌ను అమలు చేశానని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లు అనేది సామాజిక ప్రాతిపదికన ఉంటాయని మతపరమైనవి కాదని లాలూయాదవ్ స్పష్టం చేశారు. అటల్ బిహారీ వాజపేయి రిజర్వేషన్లపై



రాజ్యాంగ సమీక్ష కమిషన్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇక లోక్‌సభ ఎన్నికల మూడో దశ అనంతరం ఇండియా కూటమికి అనుకూలంగా ఫలితాలు రానున్నాయనేది వెల్లడైందని చెప్పారు.

8-5pg6exHMNWJQE.qxd:8-5pg6exHMNWJQE.qxd 1/1/02 8:25 AM Page 1



# నేటి నుంచి రాష్ట్రం మీదుగా అరుణాచల్ ప్రదేశ్‌కు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 7 ప్రభాతవార్త** ప్రయాణికుల డిమాండ్ మేరకు రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా హుబ్లీ–అరుణాచల్ ప్రదేశ్‌లోని నహర్‌లగూన్ ఈటా నగర్ హుబ్లీలో మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి నహార్‌ల గూన్ వెళ్లే నెంబర్ 07387 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 08 నుంచి జూన్ 05 వరకు ప్రతి బుధవారాల్లో మధ్యాహ్నం 12:05 గంటలకు హుబ్లీ నుంచి బయల్దేరి శుక్రవారం రాత్రి 11:00 గంటలకు నహార్ లగూన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నహార్ లగూన్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్07388 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11 న ఉంచి జూన్ 08 వరకు ప్రతి శనివారాల్లో రాత్రి 11:00 గంటలకు నహార్ లగూన్ నుంచి బయల్దేరి హుబ్లీకు బుధవారం ఉదయం 9:00 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో గదగ్, కొప్పళ, హొస్పేట, తోరణగల్లు, బళ్లారి, గుంతకల్లు, డోన్, నంద్యాల, దిగువమెట్ట, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాద, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలస, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, భలేశ్వర్, ఖరగ్ పూర్, డంకునీ, భోలేపూర్ శాంతి నికేతన్, రాంపూర్ హాట్, మాల్దా టౌన్, కిషన్‌ఘంజ్, న్యూ జాల్పాయిగూరి, ధూవ్‌గురి, న్యూకూచ్ బీహార్, న్యూ బోంగాయిగాన్, రంగియా, ఉదల్‌గురి, న్యూ మిస్మారీ, రంగ్‌పారా, హార్ముతి స్టేషన్లలో నిలుస్తాయి.

# యువతకు 20 లక్షల ఉద్యోగాలు

## ప్రణాళిక సిద్ధం చేశాం, యువగళం కార్యక్రమంలో నారా లోకేష్



**విజయనగరం, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని యువతకు 20లక్షల ఉద్యోగ కల్పన చేసే విధంగా ప్రణాళికలు సిద్ధంచేశామని, ఇందుకు సంబంధించి పలు కంపెనీలతో కూడా చర్చించడం జరిగిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. జిల్లా కేంద్రం విజయనగరంలోని అయోధ్య మైదానంలో మంగళవారం సాయంత్రంనిర్వహించిన యువగళం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత అత్యధిక శాతం హాజరయ్యారు. ముందుగా యువత సమస్యలను నారా లోకేష్ ముఖాముఖీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి యువత అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్ కోసం కార్యాచరణను రూపొందించామని యువతకు హామీ ఇచ్చారు. అలాగే ఆటో డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులను కూడా త్వరలోనే నెరవేరుస్తామని అందుకు తగ్గ ప్రణాళికలను సిద్ధం చేశామని అన్నారు. తాము పాదయాత్ర చేసిన క్రమంలో అనేక సామాజిక వర్గాల సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని తమ పార్టీ అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలో నెరవేర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ముఖ్యంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు అందజేసేందుకు పలు కంపెనీలతో మాట్లాడి ఆర్థికంగా చేయూతనిస్తామని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆలోచించి దేశ భవిష్యత్‌ను, రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. అంతేకాకుండా బీజేపీ, జనసేన పార్టీల అభ్యర్థులకు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని యువతకు హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో ఎన్డీఎ కూటమి అభ్యర్థి పూసపాటి అదితిగజపతిరాజుతో పాటు, జనసేన, బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు.



# ఇసి విశ్వసనీయతపై అనుమానం కలుగుతోంది

## వైఎస్సార్సీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

**విజయవాడ, మే7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఈసీ విశ్వస నీయతపై పలు అనుమానాలు కలుగుతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. విపక్షాల ఫిర్యాదులపై స్పందించి నంతగా తమ కాంప్లెయింట్లను పట్టించుకోవడం లేదన్నారు. విపక్షాలు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడుతున్నా, ఆధారాలతో చూపినా పట్టించుకోవడం లేదన్నారు. ఏ అంశంలో పరిశీలించిన ఈసీ విధానం సరిగ్గాలేదన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు విద్యాదీవెన, చేయూత పథకాల నిధులు సంబంధిత అకౌంట్‌కు వచ్చాయన్నారు. ఈ నిధులు ఇప్పుడు ఎందుకు విడుదల ఆపేశారన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యవస్థను ఆదేశించే రీతిలో కూటమి పార్టీలు ఉన్నాయని ఆరోపించారు. ఏపీలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతపై అనుమానం కలుగుతుందని, చంద్రబాబు ట్రాప్ లో ఈసీ అధికారులు పడొద్దని వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఎన్నికల కమిషన్ ఏ రాష్ట్రంలో అయినా ఒకే రూల్ ఫాలో అవుతుంది కదా..కానీ పక్క రాష్ట్రాల్లో ఒకలా..ఏపీలో ఒకలా రూల్స్ ఫాలో అవుతున్నారని ఆరోపించారు. ఆ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాల పథకాలకు నిధులు యథావిధిగా ఇస్తున్నారన్నారు. ఈసీ నిర్ణయాలపై న్యాయ పోరాటం చేసే దిశలో ఆలోచన చేస్తున్నా మన్నారు. చంద్రబాబు సీఎం జగన్‌ను నిన్ను చంపితే ఏం చేస్తానంటే తగిన క్రిమినల్ చర్యలు తీసుకోలేదన్నారు. పవన్ కల్యాణ్, నారా లోకేష్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. వీటిపై ఈసీకి ఫిర్యాదు చేసినా స్పందన ఎక్కడ అన్నారు. ఎవ్వరు ఎన్ని రీతుల్లో వ్యవస్థలను మేనేజ్ చేసినా సీఎంగా జగన్ మళ్ళీ విజయం సాధిస్తామన్నారు.

**ఏకపక్షంగా ఇసి వ్యవహారం,**

**మేం ఇచ్చిన ఫిర్యాదులపై చర్యలు లేవు:** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ అనుహ్య నిర్ణయాలు తీసుకుంటుంది. డీజీపీ సహా పోలీసు విభాగంలోని కీలక అధికారులను బదిలీ చేస్తోంది. ఈ వ్యవహారంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇక రాష్ట్ర ఎలక్షన్ పై ఒత్తిడి ఉందన్న ఆయన మేం ఇచ్చిన ఫిర్యాదులపై చర్యలు లేవు అని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ కంప్లైంట్ ఇస్తే ప్రతిపక్ష నేతపై ఎలక్షన్ చర్యలు తీసుకుందన్నారు. ఇక నిబద్ధతతో పనిచేసే అధికారులను ఎలక్షన్ కమిషన్ బదిలో చేస్తున్నారని ఆరోపించారు.

ఇప్పుడు సీఎస్‌ను బదిలీ చేయించేందుకు ప్రతిపక్షాలు కంప్లైంట్ ఇస్తున్నాయన్న ఆయన 2019లో పసుపు కుంకుమ ఇచ్చినప్పుడు ఎందుకు పాత పథకంగా కనిపించలేదు..అని నిలదీశారు. విద్యార్థులకు, రైతులకు సకాలంలో నిధులు అందనివ్వకుండా పథకాలు నిలిపేశారని మండిపడ్డారు. డీబీటీ ద్వారా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని పథకాలనూ ప్రజలకు నేరుగా అందించిందని గుర్తుచేశారు వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు.

# నా తమ్ముడిని గెలిపించండి మీకు అండగా నిలబడతాడు

## - పిఠాపురంలో పవన్‌కల్యాణ్‌ను గెలిపించాలంటూ చిరంజీవి వీడియో



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఆయన అన్న, మాజీ కేంద్రమంత్రి, మెగాస్టార్ చిరంజీవి మద్దతు ప్రక టించారు. తన తమ్ముడిని గెలిపిం చాలంటూ ఆయన ఒక వీడియో ఎక్స్(ట్వీటరు) వేదికగా షేర్ చేసారు. తాజాగా ట్రెండింగ్‌లో ఉన్న ఈ వీడియోలో చిరంజీవి జనమే జయం అని నమ్మే జనసేనానిని గెలిపించండి, అమ్మ కడుపున ఆఖరివాడు, అందరి మేలు కోరే విషయంలో మొదటి వాడు, నా తమ్ముడు పవన్ కల్యాణ్ తన గురించి కంటే జనం గురించే ఎక్కువగా ఆలోచిస్తాడని ట్వీట్‌లో చిరంజీవి పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందే తన సొంత సొమ్ముతో కౌలు రైతులకు సాయం చేసాడు. జవాన్లుకు అండగా నిలిచాడని గుర్తు చేసారు చిరంజీవి. పవన్ వంటి నాయకుడే కావాలని సూచించారు. పవన్ సినిమాల్లోకి బలవంతంగా వచ్చాడు. రాజకీయాల్లో మాత్రం ఇష్టంతో వచ్చాడని తెలిపారు. పవన్ ఎంతో మందితో మాటలు పడుతుంటే మా అమ్మ బాధపడుతుంది. అన్నగా నేను బాధ పడుతున్నాను. ఎంతో మంది తల్లుల గురించి పవన్ పోరాటం చేస్తున్నాడు, బాధ పడొద్దని మా అమ్మకు చెప్పాను అన్నారు. అన్యాయాన్ని చూస్తూ ఊరుకుంటే మంచిది కాదని జనం కోసం పవన్ జనసైనికుడయ్యారన్నారు. ప్రజల బాగుకోసం పవన్ గొంతు చట్టసభల్లో వినపడాలన్నారు. పిఠాపురం ప్రజలు పవన్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

ప్రజల కోసం సేవకుడిగా. సైనికుడిగా పవన్ నిలబడతాడన్నారు. అవసరమైతే కలబడతాడు. పవన్‌ను గెలిపించండని చిరంజీవి విజ్ఞప్తి చేసారు. పవన్‌కు మద్దతుగా గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ వీడియో సందేశం పిఠాపురం నుంచి తన చిన్నాన్న పవన్ కల్యాణ్‌ను గెలిపించండి అంటూ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌తేజ్ వీడియో సందేశాన్ని విడుదల చేసారు.

తన చిన్నాన్న గెలిపిస్తే పిఠాపురం అభివృద్ధి పరంగా ఎంతో గుర్తింపు పొందుతుందన్నారు. అప్‌కమింగ్ హీరో తేజా సజ్జా పవన్‌కు మద్దతుగా సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. పవన్ మేనల్లుళ్లు వైష్ణవ్‌తేజ్, వరుణ్‌తేజ్, సాయిధరమ్‌తేజ్‌లు తమ మద్దతు ప్రకటించారు. జబర్దస్త్ నటులు పిఠాపురంలో పవన్‌కు అనుకూలరీతిలో ప్రచారం చేస్తున్నారు.



పోలీసులకు పట్టుబడ్డ కర్ణాటక మద్యం

# రూ.50 లక్షలు కర్ణాటక మద్యం పట్టివేత

## - ముగ్గురు అరెస్టు, పరారీలో మరో ఇద్దరు

**బంగారుపాళ్యం, మే 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా కర్నాటక అక్రమ మద్యం పోలీసులకు పట్టుబడింది. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య వెల్లడించిన వివరాల మేరకు చెన్నై–బెంగళూరు జాతీయ రహదారి మహాసముద్రం టోల్‌ప్లాజా వద్ద ఈ కర్నాటక మద్యంను పట్టుకొన్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన కర్నాటక మద్యం విలువ రూ.43,12,224 కాగా, మద్యం తరలించడానికి వినియోగించిన వాహనాల విలువ సుమారు 7 లక్షల రూపాయలు వుంటుం దన్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు మహాసముద్రం టోల్ గేట్ వద్ద మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. బెంగళూరు నుండి కెఎ51 ఎహెచ్ 0349 కంటైనర్‌లో 713 మద్యం కేసుల బాక్స్‌లను తరలిస్తూ పట్టుబడ్డారు. ఈ బాక్సుల్లో 34,224 క్వాటర్ బాటిళ్లు వున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించి ముగ్గురిని అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారీలో వున్నట్లు ఇన్స్‌పెక్టర్ వివరించారు.

# మా ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసమే పనిచేస్తాం

## - ప్రజాప్రభుత్వం ఏర్పాటుకే టిడిపి, జనసేన, బిజెపి పొత్తు!!

## - చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, మే 7 ప్రభాతవార్త** తమ చివరి ఊపిరి ఉన్నంత దాకా రాష్ట్ర ప్రజల కోసమే తాము పనిచేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. రెండు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఆమె శాంతిపురం మండలంలో పర్యటించి రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలోని ప్రజల కోసం ప్రజాప్రభుత్వం ఏర్పాటుకోసమే తెలుగుదేశం, జనసేన, బిజెపిలు పొత్తుతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పైకి తేవాలనేది చంద్రబాబు తపన అన్నారు. 74 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు చెప్పింది చేస్తారన్నారు. నాయకుడనే వారు ప్రజల సంతోషం కోసం పనిచేస్తారని ఇళ్లలో కూర్చోరని పేర్కొన్నారు. బ్రిటీష్ పాలనను వైఎస్సార్సీ ప్రభుత్వం పాలన తలపించిందన్నారు. వైఎస్సార్సీది రాక్షస ప్రభుత్వమని విమర్శించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చి ప్రజల నెత్తిమీద చేయిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలావరకు హామీలు ఇచ్చారని ప్రజలకు అందింది



శాంతిపురం మండలం అనికెర క్రాస్ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం పాలనలో దొరికిన దాన్ని దోచుకుని అమ్ముకుని వారి పాకెట్లు, పొట్టల్లో నింపుకున్నారన్నారు. ఇసుక, భూములను విచ్చలవిడిగా దోచుకున్నారన్నారు. రాష్ట్రాన్ని గంజాయిమయం చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ప్రజల భూములు లాక్కొంటున్నారని విమర్శించారు. ప్రజల పక్షాన చంద్రబాబు, లోకేష్‌లు నిలబడితే వారిని ఇబ్బందులపాలు చేశారన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో రాగానే సూపర్ సిక్స్ పథకాలు అమలు జరుగుతాయన్నారు. చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయన్నారు. యువతకు 3వేల నిరుద్యోగ భృతి ఇవ్వడంతో పాటు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగు తుందన్నారు. అలాగే రైతులకు ఏటా పెట్టుబడి సాయంగా ఇరవై వేలు అందించడం జరుగు తుందన్నారు. అన్నదాతలను దేవుళ్లలా చంద్రబాబు నమ్ముతారన్నారు. 18-59 ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు అందిస్తారన్నారు. అలాగే చదువుకునే ప్రతి విద్యార్థికి ఏటా 15వేలు, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారన్నారు. అలాగే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం ఉంటుందన్నారు. రాష్ట్రం బాగు కోసం చంద్రబాబు రేయింబగళ్లు పని చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేయాలనేది చంద్రబాబు తపన అన్నారు. ఎపిని దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలపాలని చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు ఈనెల 13న జరిగే యుద్ధానికి సిద్ధంగా ఉండాలని ఓటుతో వైఎస్సార్సీ ప్రభుత్వంను అవతల పడేయాలన్నారు.

# నరేంద్రుడి పాలన దేశానికి అవసరం

## ఐఎస్ఐని తరిమేసిన మోడీ : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**యూసుఫ్‌గూడ, మే 7, ప్రభాతవార్త:** ప్రస్తుత పరిస్థితుల్లో నరేంద్ర మోదీ పాలన దేశానికి ఎంతో అవసరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో అసోసియేషన్ సభ్యులతో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక 2014వరకు అనేక ఉగ్రదాడులు జరిగాయని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేశామని మోదీ, అమిత్‌షా, కొందరు అధికారులకు మాత్రమే తెలుసు అని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో 42వేలమంది పాకిస్థాన్ కారణంగా చనిపోయారన్నారు. హైదరాబాద్‌తో సహా అన్ని ప్రాంతాలలో ఐఎస్ఐకి నెట్ వర్క్ ఉండేదని అయితే మోదీ వచ్చాక దేశంలో ఐఎస్ఐ లేకుండా చేశామన్నారు.

పాకిస్థాన్‌ని టెర్రరిస్టు దేశంగా చేసి ప్రపంచంలో ఏకాకిని చేశామన్నారు. ఏదేశాలు కూడా పాకిస్థాన్‌కు కనీస సహాయం చేయకుండా చూశామన్నారు. అయితే మన కరెన్సీకి ఇతర దేశాలు ముద్రించి ఐఎస్ఐ ద్వారా ఇండియాలో చలామణి చేశారని గుర్తించారు. ఐఎస్ఐని దెబ్బతీయడంలో పెద్ద నోట్ల రద్దు కూడా ఒక భాగమే అని అన్నారు. బ్రెడ్ ముక్కలు బియ్యం కోసం పాకిస్తాన్‌లో ఇప్పటికి కొట్టుకుంటున్నారని పాకిస్థాన్‌లో రోజుకొక టెర్రరిస్టు ఆర్గనైజేషన్ లీడర్స్ చనిపోతున్నారు. ఎవరు చంపుతున్నారో కూడా ప్రపంచ దేశాలకు తెలియడం లేదన్నారు. భారత్‌ను దెబ్బ తీయాలని చూసిన టెర్రరిస్టులు అంతా చనిపోతున్నారు. పాకిస్థాన్ వాళ్ళు చంపేవాళ్ళు..... మనం చనిపోయే వాళ్ళం అనే భావన ఉండేదని అన్నారు. ఆర్టికల్ 370రద్దుకు ముందు వరకు జమ్మూకాశ్మీర్‌కు ఒక ప్రధాని, ఇండియాకు ఒక ప్రధాని ఉండే వారన్నారు. జమ్ముకాశ్మీర్‌లో మొన్నటివరకు చిన్నరాజ్యాంగం ఉండేదని ఇప్పుడు జమ్ము కాశ్మీర్‌లో భారత రాజ్యాంగాన్ని అమలు చేసి హక్కులను కాపాడుకుంటున్నామన్నారు. భయంకరమైన ఆర్టికల్ 370ని మోదీ రద్దు చేశారని గుర్తుచేశారు. ఒక్క రక్తపు బొట్టు చిందకుండా ఆర్టికల్ 370 ని రద్దు చేయడం ఎంతో గొప్పవిషయం అని అన్నారు. శ్రీనగర్ లాల్ చౌక్‌లో జాతీయ జెండా ఎగరాలని పెద్దల కోరిక ఉండేదని అయితే ఇప్పుడు లాక్‌చౌక్‌లో జాతీయ జెండా ఎగురుతుందన్నారు. 33ఏళ్ళ తర్వాత జమ్మూకాశ్మీర్ పంచాయితీ ఎన్నికలు నిర్వహించామన్నారు. దేశంలో ఎక్కడికి వెళ్ళిన అద్భుతమైన రోడ్లు వేశామని హైదరాబాద్ చుట్టు ట్రిబులార్(ఆర్‌ఆర్‌ఆర్) నిర్మాణం జరుగుతుందని ట్రిబులార్ గేమ్‌చేంజర్ కానున్నదని అన్నారు. రిజర్వేషన్ తీస్తే దేశంలో ఎన్నో గొడవలు జరుగుతాయని రిజర్వేషన్స్ తీసేస్తే పరిస్థితులు మన చేతిలో ఉండవన్నారు. మొన్నటివరకు బీజేపి బీఆర్ఎస్ సీట్లు పంచుకున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపిస్తూ ఇపుడు రిజర్వేషన్స్ అంటున్నాడని రేవంత్‌కు ఏమి దొరకక ఏదో ఒకటి ప్రచారం చేయాలని చూస్తున్నాడన్నారు. 10లక్షల కోట్లు అభివృద్ధి చేస్తే రేవంత్‌కు గాడిద గుడ్డులా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. రేవంత్ ముఖ్యమంత్రి అని ఆలోచన లేకుండా పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. రేవంత్ స్థాయి మరిచి దిగజారి మాట్లాడుతున్నాడని రేవంత్ తప్ప ఆపార్టీలో ఎవ్వరు మాట్లాడటం లేదని అన్నారు. ధైర్యంగా చెప్పుతున్నానని తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లు వస్తాయని ఈనెల 13న ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



# రాబోయే ఐదేళ్లలో మంచి జరగాలంటే మీ జగనన్నను ఆదరించండి!

## - కోరుకొండ సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 7, ప్రభాతవార్త :** రాబోయే ఐదేళ్లలో మంచి జరగాలంటే మీ జగనన్నను ఆదరించాలని రాజానగరం ఎమ్మెల్యేగా జక్కంపూడి రాజాను, ఎంపిగా గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ సిద్ధం సభలో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కోరారు. రాజానగరం నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందన్నారు. మేము సిద్ధం బహిరంగ సభకు ప్రత్యేక ఎలిఫ్యాడ్లో కోరుకొండ సాయిబాబా ఆలయం పక్కన ఖాళీ స్థలంలో ల్యాండ్ అయి ప్రత్యేక వాహనంపై రోడ్డు మార్గాన బహిరంగ సభకు చేరుకున్న వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ సమయం 12 కావస్తుంది. ఎండ తీవ్రంగా ఉన్నది అయినా నా అభిమానులు, నాయకులు , కార్యకర్తలు , అవ్వాతాతలు , అక్కా చెల్లెలు , అన్న తమ్ముళ్లు నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. చక్కటి చిరునవ్వుల మధ్య ఇంత ప్రేమానురాగాలు ఇంతటి ఆప్యాయతను చూపించిన అక్కా చెల్లెమ్మలకు మీ బిడ్డ మీ జగన్ పేరుపేరునా ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను. మరో 6 రోజుల్లో జరగబోతుంది కురుక్షేత్ర యుద్ధం. ఈ జరగబోతున్న ఎన్నికలు రాబోయే ఐదేళ్లు మీకు మంచి జరగాలని మీ జగన్, ఒక పక్కన కూటమి ఒకపక్కన నిలబడి ఉన్నారు. మీ జగన్ ప్రభుత్వంలో నేరుగా బటన్ నొక్కి ఎక్కడా లంచం లేకుండా ఎక్కడా వివక్ష లేకుండా నేరుగా ఇచ్చింది. ఎంతో తెలుసా రెండు లక్షల 70వేల కోట్ల రూపాయలు. రాష్ట్ర చరిత్ర ఎప్పుడు చూడని విధంగా 2లక్షల 70వేల కోట్ల రూపాయలు నేరుగా సంక్షేమ పథకాలు కింద మా అక్క చెల్లెమ్మలకు మీ బిడ్డ బటన్ నొక్కడం నేరుగా నా అక్క చెల్లెమ్మల కుటుంబాలకి ఎలాంటి వివక్షా లేకుండా ఎలాంటి లంచాలు లేకుండా అందించడం జరిగింది. గతంలో ఎప్పుడైనా ఏ ప్రభుత్వం ఇలాంటి బటన్ నొక్కడం మీరు చూశారా నా అక్క చెల్లెమ్మలకు ఖాతాల్లోకి ఎప్పుడైనా డబ్బులు పడడం చూశారా అని నేను అడుగుతున్నాను. గతంలో ఎప్పుడూ చూడని విధంగా మీ బిడ్డ వచ్చిన తర్వాత రెండు లక్షల సుమారు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. మేనిఫెస్టో చెప్పినవి ఏకంగా 99 శాతం అమలు చేసి ప్రతీ ఇంటికి మేనిఫెస్టో పంపించి అక్క చెల్లెమ్మ ఇదిగో మా మేనిఫెస్టో ఇందులో చెప్పినవన్నీ మీ బిడ్డ అమలు చేశాడో లేదో మీరే చూసి మీరే చెప్పాలని చెబుతూ ఆ మేనిఫెస్టోలో 99శాతం అమలు చేస్తామని నేను చేసిన పథకాలు గతంలో ఏ ప్రభుత్వమైనా ఇచ్చిందా అని మిమ్మల్ని ఆలోచించమంటున్నాను. నాడు నేడుతో గవర్నమెంట్ బడులు బాగుపడ్డాయని, గవర్నమెంట్ బడిలో ఇంగ్లీష్ మీడియం ఆరో తరగతి నుంచి క్లాస్ రూమ్‌లో డిజిటల్ క్లాసులని ఎనిమిదో తరగతి వచ్చే పిల్లోడికి చేతుల్లో ట్యాబు పెట్టానని బడులు తెరిచే ముందే పిల్లలకు విద్యా కానుక బడిలో పిల్లలకి గోరుముద్ద చదువులు ప్రోత్సహించిన తల్లులకు అమ్మబడి తల్లులకు భారం లేకుండా పిల్లలకు విద్యా దీవెన, వసతి దీవెన అందించిన మీ బిడ్డ జగన్ మోహన్ రెడ్డిని గురి ్తంచుకోమని తెలియజేస్తున్నాను. అక్క చెల్లెలు కోసం ఆసరా సున్నా వడ్డీ కార్యక్రమం అక్కా చెల్లెమ్మల పేరున 31లక్షలు ఇళ్ల స్థలాలు, గతంలో ఈ పథకాలు మీకు ఇచ్చారా.

# కూటమి నాయకులు సంక్షేమాన్ని అడ్డుకుంటున్నారు

## వారు రాజకీయ లబ్ధికోసమే పాకులాడుతున్నారు

## మంత్రి బొత్ససత్యనారాయణ



**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త** బీజేపీ కేంద్రంలో చేసిన అవినీతి తన అనుభవంలో ఏ ప్రభుత్వం చేయ్యాలేదని మంత్రి బొత్ససత్యన్నారాయణ అన్నారు. మంగళవారం బీచ్‌రోడ్డులో గల వైసీపీలోక్‌సభ అభ్యర్థి బొత్సఝాన్సీలక్ష్మి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు చంద్రబాబుతో కలసి కూటమి వారి ఆలోచనలు ఎంత నీచంగా, దుర్మర్గంగా , మానవత్వం లేకుండా ఉన్నాయో అని ఆయన అన్నారు. ఇప్పటికే గత నెల నుండి సుమారు 40 మందిని పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. వీరి చర్యల వృద్దులు ,పింఛెన్లు లు కోసం ఎన్ని ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఇప్పుడు బ్యాంకులో వేసిన తరువాత ఇద్దరు మృతి చెందారని మానవత్వం లేకుండా ఆలోచనలు చేస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్ ఆసరాపథకం ఉందని వాళ్ళకు కూడా బ్యాంకులో ఉన్న ఈసీ సోమ్ములు ఉన్న రిలీజ్ చేయడం లేదని పలు దఫాలు ప్రభుత్వ పరంగా ,పార్టీపరంగా కూడా ప్రయత్నించామని తెలిపారు. వీటీ పై 3 మేన్ కమిటీ కూడా వేసామని విద్యాదీవెన, రిలీజ్‌చేయ్యలేదని అదికూడా ఇవ్వలేదని ఎన్నికలకు సంక్షేమానికి ఏమి సంభందం అని ప్రశ్నించారు. ఇంతనీచంగా కూటమి ఆడినట్లు ఈసీ కూడా ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. సైక్లోన్ సోమ్ములు కూడా ఇవ్వనివ్వకుండా వారు ప్రయత్నిస్తున్నారని ఇప్పటికి వైఎస్ఆర్ ఆసర 3 విడతల ఇచ్చామని 4వ విడత ఇవ్వవలసి ఉందని ఆయన తెలిపారు. అన్ని బటన్‌నోక్కి ఉంచామని వాటికి సంబంధించి సోమ్ములు ప్రభుత్వ బ్యాంకు ఖాతాలో ఉన్నాయని అవి ఇవ్వవలసి ఉందని తెలిపారు. పేద వాళ్లు బ్రతక వద్దా అని గతంలో 2019 లో ఎని ్న కల ముందు పసు పు కుంకుమా వేయ్యలేదా అని గుర్తు చేశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నేను ఒప్పుకోలేదు

# అందుకే ప్రైవేటీకరణ ఆగింది

## - గాజువాకలో టిడిపికి ఓటు వేస్తే ప్లాంట్ అమ్మకానికి ఆమోదం తెలిపినట్టే

## - అమర్నాథుడ్ని గెలిపిస్తే ప్రైవేటీకరణ నిలువరించేందుకు చర్యలు

## - గాజువాక సభలో సిఎం జగన్మోహన్ రెడ్డి

**గాజువాక, మే 7, ప్రభాతవార్త** స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణకు తాను ఒప్పుకోలేదు కాబట్టి ఇప్పటివరకు ఆగిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గాజువాకలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తే ప్లాంటును అమ్మేయడానికి ఆమోదం తెలిపినట్టే అవుతుందని, ఆ తర్వాత తాను ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడలేనని జగన్మోహన్ రెడ్డి అన్నారు. అదే అమర్నాథ్‌కు ఓటేసి గెలిపిస్తే ప్లాంట్ ప్రైవేటీకరణకు తామంతా వ్యతిరేకమని ప్రజల నుంచి ఒక మేసేజ్ కేంద్రానికి వెళ్తుందని జగన్మోహన్ రెడ్డి వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్‌కు మద్దతుగా జగన్మోహన్ రెడ్డి సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొరపాటున గాజువాక ప్రజలు ఎన్డీఏకి ఓటేస్తే, దాన్ని కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ విక్రయానికి రెఫరెండంగా తీసుకుంటుందని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అమర్నాథుడ్ని గెలిపిస్తే ఈ ప్రాంతానికి మంచి జరుగుతుందని ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైల్వే జోన్ భవనాల కోసం భూములు ఇచ్చామని, కావాలనేవాళ్లు తీసుకోవడంలేదని, కూటమి నాయకులు రాష్ట్ర ప్రజలపై కపట ప్రేమ చూపిస్తారని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి అమర్నాథ్‌కు విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేసిన జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకుని నవరత్నాలను ప్రవేశ పెట్టి 99శాతం అమలు చేశారని చెప్పారు. తమ కుటుంబాలలో మంచి జరిగితేనే తనకు ఓటు వేయమని చెప్పిన దమ్మున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని,

స్వతంత్ర భారతదేశంలో ఇటువంటి ప్రకటన ఏ ముఖ్యమంత్రి కానీ ప్రధానమంత్రి కానీ చేయలేదని అమర్నాథ్ చెప్పారు. స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణ, రైల్వే జోన్ అంశాలపై ప్రధాని మోదీ ఎటువంటి వివరణ ఇవ్వకుండానే జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారని అమర్నాథ్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆయన సారధ్యంలోని ప్లాంట్ ప్రవేటీ కాకుండా పోరాటం సాగిస్తామని అమర్నాథ్ స్పష్టం చేశారు. తన తండ్రి తాత ఈ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తించుకుని తనను ఎన్నికలలో దీవించాలని కోరారు. గంగవరం నిర్వాసితుల సమస్యలను కార్మికుల సమస్యలను, అలాగే స్టీల్‌ప్లాంట్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పార్టీ వివిధ విభాగాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖకు చేరుకున్న నారా లోకేష్‌కు స్వాగతం పలికిన శ్రీభరత్, గణబాబు, సీతంరాజు సుధాకర్ తదితరులు విశాఖపట్నం, ప్రభాతవార్త

# వైసీపీ విజయానికి సైనికుల్లా పనిచేయండి

- పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్


11లో



# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఒప్పుకోలేదు

- గాజువాక సభలో సీఎం జగన్మోహన్ రెడ్డి వెల్లడి


11లో

# నర్సీపట్నం ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి

-జగన్‌కి ఓటమి భయం - కూటమి అసెంబ్లీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త:

నర్సీపట్నం ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి నర్సీపట్నం నియోజవర్గం తెలుగుదేశం జనసేన బిజెపీ ఉమ్మడి అభ్యర్థి అయ్యన్నపాత్రుడు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం పోస్టల్ బ్యాలెట్ బూత్ ల వద్ద వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికే అవమానకరంగా ఉందని అన్నారు. పోలింగ్ ఏజెంట్లకు ఇచ్చే పత్రాలపై ఆర్ఓ సంతకాలు పెట్టకుండా మిగతా 11లో

# కూటమి నేతలు సంక్షేమాన్ని అడ్డుకుంటున్నారు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

బీజేపీ కేంద్రంలో చేసిన అవినీతి తన అనుభవంలో ఏ ప్రభుత్వం చేయ్యాలేదని మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. మంగళవారం బీచ్‌రోడ్డులో గల వైసీపీలోక్‌సభ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు చంద్రబాబుతో కలసి కూటమి వారి ఆలోచనలు ఎంత నీచంగా, దుర్మర్గంగా , మానవత్వం లేకుండా ఉన్నాయో అని ఆయన అన్నారు. ఇప్పటికే గత నెల నుండి సుమారు 40 మందిని - మిగతా 11లో

# వైసీపీ తీర్థం పుచ్చుకున్న 56వ వార్డు యువత

- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి


11లో

# అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యం

కూటమి అభ్యర్థి శ్రీభరత్ సోదరుడు సిద్దార్థ్



విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

ఎంపీగా శ్రీభరత్‌ని ఎమ్మెల్యే అభ్యర్థిగా వెలగపూడి రామకృష్ణబాబును గెలిపించుకుని అభివృద్ధి సంక్షేమాలను అందుకుందామని శ్రీభరత్ సోదరుడు సిద్దార్థ్ పేర్కొన్నారు. టిడిపి, బీజేపీ, జేనసేన కూటమి అభ్యర్థిగా తూర్పు నియోజకవర్గ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి తొమ్మిదో వార్డు విశాలాక్షినగర్ పరిసర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు సిఎం అయితే సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరూ సంతృప్తితో ఇచ్చి అందరికీ సంక్షేమం ఇస్తున్నట్లుగా - మిగతా 11లో

# 30వ వార్డు కుమ్మరి వీధిలో వంశీకృష్ణ ప్రచారం


11లో



నగరంలోని భవన నిర్మాణదారులు, కార్మికులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కూటమి ఎంపి అభ్యర్థి శ్రీభరత్, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు

- ప్రభాతవార్త, విశాఖపట్నం

# జగన్ దూరదృష్టితోనే అన్ని వర్గాలకు సంక్షేమం

- ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయండి - ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్


11లో

# సుందరపు సమక్షంలో జనసేనలోకి..

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన కూటమి అభ్యర్థి విజయ్ కుమార్


10లో

# జోరు వానలోనూ గీత ప్రచారం


12లో

# భీమిలిలో స్వాహా, స్వార్థం పాలన పోవాలి.. అవంతి రావాలి


13 లో

# మీరు మాకు కావాలి...మీరే రావాలి

ఆత్మీయ సమావేశంలో పల్లాకు ముస్లిం సోదరుల భరోసా


12లో



## అల్లూరి వర్ధంతిలో కెకె రాజు

స్వతంత్ర సంగ్రామంలో విప్లవ జ్యోతిని రగిలించిన విప్లకారుడు అల్లూరి సీతారామ రాజు వందో వర్ధంతి సందర్భంగా రాజ్య సభ సభ్యుడు గొల్ల బాబురావు, విశాఖ ఉత్తర నియోజ కవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు పాల్గొని సీతమ్మధారలో గల అల్లూరి సీతారామ రాజు విగ్రహం వద్ద మంగళవారం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు. అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, వైసీపీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నేతలు, క్షత్రియ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో ఉత్సాహంగా సీఎం రమేష్

- ఉమ్మడి పక్షాల నాయకుల్లో ఎనలేని జోష్


12లో

# మైక్రో అబ్జర్వర్లు సునిశితంగా పరిశీలించాలి

శిక్షణ సదస్సులో జిల్లా కలెక్టర్ మల్లికార్జున్


11లో

# చంద్రబాబూ.. ఇంత నీచుడివా

ఆసరా, చేయూత, విద్యాదీవెన, తదితర నిధులు అడ్డుకోవడంపై బూడి ఫైర్


12లో

# కురిసిన వాన.. సేద తీరిన నగర జనం

ముందుగానే అప్రమత్తం చేసిన అధికారులు


11లో

## ఆడారి ఆనంద్‌కు మద్దతుగా పేడాడ ఎన్నికల ప్రచారం

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త



విశాఖ ఎంపీ అభ్యర్థి డా బొత్స ఝాన్సీకి ఆడారి ఆనంద్‌కుమార్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి విశాఖ ఎక్స్ జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ జెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీ పశ్చిమనియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 92వ వార్డు పరిధిలో జనతాకాలనీ ఎస్‌సి బిసి కాలనీ కంచరపాలెం పద్మనాభం కాలనీ వెంకటరావు నందమూరి నగర్‌లో రోడ్ షో చేశారు. ఈ మేరకు ప్రజలతో కొంతసేపు ముచ్చటించారు రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, 92వ వార్డు వైఎస్ఆర్‌సీపీ నాయకులు కార్యకర్తలు ఎస్ఎల్ ఎఫ్ సభ్యులు బూత్ కమిటీ సభ్యులు కన్వీనర్లు గృహసారధులు వివిధ అనుబంధ సంస్థల మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కళింగ కోమటి ఆత్మీయ కలియక

### ముఖ్య అతిథిగా కె కె రాజు

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త



మర్రిపాలెం ఉడా కాలనీలో గల ఉడా కళ్యాణ మండపం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి కళింగ వైశ్య సేవ సంఘం మర్రిపాలెం తాకాను సాయి మోహన్ అధ్యక్షతలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె కె రాజు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అన్ని పదవుల్లో సముచిత స్థానం కల్పించారని అన్నారు కావున ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైసీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, గుజ్జు వెంకట రెడ్డి, అమర్‌రెడ్డి సంఘం అధ్యక్షులు లాడి సత్యం, వారణాసి వెంకటరమణ, జామిశెట్టి, విశాఖ యువజన చైతన్య సేవా సంఘం సెక్రెటరీ బోగి ప్రవీణ్ కుమార్ పొట్నూరు సతీష్ వారణాసి రమేష్, బోయిన భగవాన్, సుమారు 150 మందితో ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ కూటమికి ఆంధ్రప్రదేశ్ రెల్లికులాల సంక్షేమ సంఘం మద్దతు

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త



టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు టీడీపీ కూటమికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రెల్లికులాల సంక్షేమ సంఘం సార్వత్రిక ఎన్నికల్లో పనిచేస్తుందని ఎన్నికల్లో పనిచేస్తుందని రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ నీలాపు వెంకటేశ్వరరావు సంఘం ఉపాధ్యక్షుడు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పాడుగు కుమార్ ప్రకటించారు. మంగళ వారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 18లక్షల మంది జనాభా ఉన్న రెల్లి కులస్తుల సంక్షేమం అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో గాలికి వదిలేసిందని తమ సమస్యలు చెప్పుకోడానికి కనీసం అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చంద్రబాబునాయుడు ప్రభుత్వం జీవో ఇచ్చి అమలు చేయడం వల్ల రెల్లి కులస్తులు చదువుల్లో ఉద్యోగాల్లో ఉన్న స్థాయికి ఎదగడం జరిగిందని అయితే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీల వర్గీకరణ అమలు చేయకపోవడం మూలంగా రెల్లి కులస్తులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఎస్సీ ఎబిసిడి వర్గీకరణసాధించే విషయంలో ఆర్డినెన్సును అమలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ నే అన్నారు. కేంద్ర స్థాయిలో షెడ్యూల్ కులాల కమిషన్ మాదిరిగా భాగంగా 2003లో రాష్ట్ర స్థాయిలో ఎస్సీ కమిషన్ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఎస్ సి షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ద్వారా దీనికిసంబంధించిన నిధులు సబ్సిడీతో కూడిన ఉపాధి అవకాశాలు కల్పించిన టీడీపీ చేసిందన్నారు. ఈసమావేశంలో రెల్లి నాయకులు పి ప్రసాద్ సత్యం, జయరాం అప్పారావు బి వేణు తదితరులు పాల్గొన్నారు.



ఏయూ తెలుగు ఇంగ్లీషు మీడియం పాఠశాలల వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డు గురించి రాష్ట్ర ప్రధాన అధికారి వివరిస్తున్న ఏడీసీ కె ఎస్ విశ్వనాధన్ విశాఖపట్నం, ప్రభాతవార్త





32వ వార్డులో కొనసాగుతున్న యువనేత సందీప్ ఎన్నికల ప్రచారంలో యువనేత సందీప్ వెంట కదంతొక్కిన టిడిపి బిజెపి జనసేన శ్రేణులు విశాఖపట్నం, ప్రభాతవార్త

## ప్రజలను మరోసారి మోసం చేసి అధికారంలోకి రావాలని వైసీపీ నేతలు

### విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త



ప్రజలను మరోసారి మోసం చేసి అధికారంలోకి రావాలని వైసీపీ నేతలు చుస్తున్నారని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంల ఎన్‌టిఆర్ భవన్‌లో రెల్లి సంఘం సభ్యులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో దక్షిణ నియోజకవర్గం జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. రెల్లి కులస్తులకు సామాజిక ఆర్థిక గుర్తింపు తెలుగుదేశం పార్టీ ద్వారానే వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు వైసీపీ ప్రభుత్వం సమాజంలో సంపద సృష్టించడంలో విఫలమయ్యిందన్నారు. దీనితో రాష్ట్రంలో ప్రజల ఆర్థిక పరిస్థితి దిగజారి పూర్తిగా ప్రభుత్వం పథకాలపై ఆధారపడాల్సిన పరిస్థితులతు తీసుకువస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ద్వారా విశాఖ అభివృద్ధితో పాటు సమాజిక అసమానతలు లేకుండా కృషి చేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నేతలు సీతంరాజు సుధాకర్‌తో పాటు టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు అందుబాటులోకి ఆనంద్ యాప్

### యాప్‌ని ప్రారంభించిన సీఎం

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త




జగన్ గడపగడపకు స్ఫూర్తితో ప్రజా సమస్యలు మరింత పరిష్కా రం కోసం మీతో ఆనంద్‌యాప్ సృష్టించి సీఎం చేతులమీదుగా ప్రారంభింపచేసి ప్రజలకు మరింత అందుబాటులోకి వచ్చాను విశాఖ వెస్ట్ వాసులు తమ సమస్యను ఈ యాప్ లో అప్లోడ్ చేసి పరిష్కారం పొందోచ్చు అంటే నాయకుడు ఇంటి దగ్గరకు వచ్చినప్పుడే కాదు– ఎక్కడికనుంచైనా ఎప్పుడైనా యాప్ లో సమస్యను అప్లోడ్ చేస్తే అది మీ ఆడారి ఆనంద్‌కు చేరుతుంది అంటే యాప్ వచ్చిన లోడ్ చేసుకుంటే చాలన్నమాట యాప్‌లో వచ్చిన ఫిర్యాదులను ఆఫీస్ సిబ్బంది వెంటనే సమస్యను పరిష్కరించి వారికి మరల ఫోన్ చేసి చెబుతారు అందుకే విశాఖ వెస్ట్‌లో ప్రతి ఒక్కరు నోట ఆడారి ఆనంద్‌కుమార్ అందుబాటులో ఉంటారని మాట ఫ్యాన్ గుర్తుకే మన ఓటు ...మన గుర్తు ఫ్యాన్ మన గుర్తు ఫ్యాన్ !!

## వైసీపీ తోనే యాదవులకు సముచిత స్థానం

### యాదవుల ఆత్మీయ సమావేశంలో కె కె రాజు

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త




విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు పెప్సీ కంపెనీ సమీపంలో గల కేరళ కళ్యాణ మండ పంలో యాదవుల ఆత్మీయసమావేశం జరిగింది. ఈసమా వేశానికి ముఖ్య అతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాలొన్నారు. జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి తదితరు లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్ని పదవులలో ప్రాదాన్యత కల్పించడం తోపాటు యాదవులకు నగర మేయర్ పదవితో పాటు పలు నామినెటెడ్ పోస్టులో కూడా సముచిత స్థానం కల్పించాలని ఆన్నారు. ఈకార్యక్ర మంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు భరణికాన రామారావు, కార్పొరేటర్లు సారిపల్లి గోవింద్ నాయకులు, లక్ష్మీపార్వతి రొంగలి జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే పిన్నింటి వరలక్ష్మీ పాల్గొన్నారు.

## గణబాబు కలక్షన్ కింగ్..

### టీడీపీ నేతలనూ వదలని పచ్చ గద్దలు - భవన నిర్మాణాలుంటే చాలా...వాలిపోతారు

### - విశాఖ వెస్ట్ సిట్టింగ్ ఎమ్మెల్యే సిత్రాలు

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త



సుబ్బడికి సుట్టాలరంది రాముడికి తామరరంది! అన్నట్లు విశాఖ వెస్ట్ సిట్టింగ్ ఎమ్మెల్యే గణబాబుకు డబ్బు రంధి యే స్థాయిలో వుందో పశ్చిమాన ప్రతీ గడపకు తెలుసు నాలుగు దిక్కులా విస్తరించిన అవినీతి సామ్రాజాన్ని ఆ నలుగురుతో నడిపించిన గణబాబు అక్రమాల గుట్టు బట్టబయ లైంది. అవినీతి కంచుకోటకు రక్షణ కవచంలా నిలిచిన ఆ నాలుగురు చేసిన దందాలు, కలక్షన్స్ ఈ ఐదేళ్ళు పచ్చగా సాగాయి. రాజకీ య చతురతే కలిగిన గణబాబుకు ప్రత్యర్ధి కూడా అంత తక్కువేమీ కాకుం డా దూసుకు పోతున్నారు. కానీ గణబాబు గత చరిత్రను చూసిన వారు ఈ ఐదేళ్ళలో గణబాబు స్థానిక ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో ఈసారి గెలుపు కాస్త కష్టమేనని కూడా చెబుతున్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో గౌరీయిలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఉన్నారు. అంతేకాకుండా పారి శ్రామిక ప్రాంతం కూడా కలిగి ఉంది ఈ నేపథ్యంలో స్థానికులకు 75శాతం ఉద్యోగాలిప్పించడంతో పాటు ప్రజాప్రతినిధిగా అనేకం చేయాల్సి ఉంది కానీ గణబాబు తన స్వార్థం తప్పితే ఇవేమీ చూడలేదనే విమర్శలని మూటగట్టుకున్నారు. ఆయన నివాసం వద్దే ఉన్న స్థలాన్ని ఓ కమర్షియల్ సంస్థకు అద్దెకు ఇవ్వడం ప్రభుత్వ స్థలంలో సినీ థియేటర్ నిర్మించడం వంటివ్ల ఆయన బయట పడలేకపో తున్నారు రెండుసార్లు ఎమ్మెల్యేగా పని చేయడంతో ఐదేళ్ళ కాలంలో గణబాబు భారీగానే మూటగట్టు కున్నారనే విమర్శలకు ఆయన నుంచిసమాధానం లేకపోవడంతో ఈ ఆరోపణలు నిజమేనంటున్నారు.

### భవనాలు కడితే వాలిపోవాల్సిందే:

ప్రభుత్వం ఉన్నా లేకపోయినా గణబాబు ఆయన అనుచరులు రెచ్చిపోతుంటారంటూ స్థానికులు చెబుతున్నా రు. ముఖ్యంగా విశాఖ పశ్చిమ పరిధిలో ఎవరైన కొత్తగా భవనాలు నిర్మించారంటే గణబాబు కప్పం కట్టాల్సి ందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేందుకు స్థానిక టీడీపీ నేత మాజీ కార్పొరేటర్ కూడా ఈయన బారిన పడ్డారని చెబుతున్నారు గణబాబు అనుచర గణం అక్కడు వాలిపోయి డబ్బులిస్తేనే నిర్మాణం కొనసాగు తుందని హెచ్చరించడంతో ఆయనకు డబ్బులివ్వక తప్పలేదట తర తమఅనేభేదం కూడా లేకుండా డబ్బులిస్తేనే గణబాబు ఏదైనా పని చేస్తారనే ఆపవాదులను మూటగట్టు కున్నారు. గణబాబు ఇలాకాలో ఆ నలుగురు ఆ నాలుగు అన్న ట్టు పోలీస్‌శాఖ జీవీఎంసీ, ఫైల్ మూవ్ మెంట్, భవననిర్మాణాల్లో కచ్చితంగా సొమ్ము లావాదేవీలు నడవాల్సిం దేనంటున్నారు గణబాబు ఆయన అనుచరులు చేసిన తప్పులకు పోలీస్ శాఖ వెనకేసుకు వస్తుందని అంతలా గణబాబు పోలీసుల పై ఒత్తిడి తెస్తారని చెబుతున్నారు. అదేవిదంగా జీవీఎంసీ అధికారుల్ని సొంత మునుషుల్లా భావించి దందా నడిపిస్తుంటారని ఆ ప్రాంతంలో ఏ పని జరగాలన్నా గణబాబు, జీవీఎంసీ సిబ్బందితోనే నడిపస్తుంటారని చెబుతుంటారు. అందుకోసం జీన్స్ కార్నర్ సతీష్, బాబీ, గోపాల్, వినయ్ అనే వ్యక్తులు సిద్ధంగా ఉంటారని విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఏ పని జరగాలన్నా ఈ నలుగురే హావా చలాయిస్తుంటారని చెబతున్నారు. స్థానిక కార్పొరేటర్లు కూడా ఫైల్ మూవ్‌మెంట్ చేసి గణబాబుకు సహకరించాల్సిందేనని, లేదంటే ఆ పని మరి పూర్తి కాందంటునానరు.

### ప్రచారంలో ఊపుదీ?

2019ఎన్నికల సమయంలో గణబాబు తన నియోజకవర్గంలో ఉదయం 6గంటలకే ప్రచారానికి వెళ్లిపో యే వారు అన్ని వర్గాల్నీ సంప్రదించి నియోజకవర్గంలో పనుల్ని చేపట్టడంతో పాటు త్వరలో చేపట్టబోయే పనులీన వివరించేవారు కానీ ఇప్పుడా పరిస్థితి లేదు ఎక్కడకు వెళ్తున్న ప్రజలకు నిలదీస్తున్నారు. ఎన్నికల్లో ఓడిపోయేం దుకు దాదాపు సిద్ధమైపోయిన ఆయన ప్రజలకు మొహం చాటేస్తున్నారు. తాను చేసిన తప్పులే తనను వెంటాడుతున్నాయి.



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆ పార్టీ యువ నాయకుడు గంటా రవితేజ మంగళవారం విశాఖ ఎయిర్‌పోర్టులో కలిశారు. ఈనేపథ్యంలో ఎన్నికల సందర్భంగా ప్రజల నుంచి కూటమికి అనుకూలంగా వస్తున్న స్పందన గురించి ఇద్దరు నాయకులు చర్చించుకున్నారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఉత్తర నియోజకవర్గంలో పలు పండుగ మహోత్సవములో పాల్గొన్న కె కె రాజు

విశాఖపట్నం, మే 6 ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు పండుగ మహోత్సవములలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాల్గొన్నారు. 48వ వార్డు బర్మా క్యాంపు శ్రీనివాసనగర్ శ్రీ కాళీమాత అమ్మవారు పండుగ మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. 47వ వార్డు న్యూ బాపూజీ నగర్లో శ్రీ నూకాంబిక అమ్మవారు పండుగ మహోత్సవంలో పాల్గొన్నారు.

## చందనత్సోవం ఏర్పాట్లు పరిశీలించిన విశాఖపోలీసు కమిషనర్

సింహాచలం మే7 ప్రభాతవార్త



10ని జరగబోయే చందనోత్సవంకు ఏర్పాట్లును విశాఖ పోలీసు కమిషనర్ పరిశీలించారు. ప్రధానంగా చందనయాత్రకు వచ్చే భక్తులు వహానాలు రాకపోకలకు సంబంధించి తీసుకోవలిసిన చర్యలు పై అధికారి యంత్రంగ ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టుంది. గత ఏడాది ట్రాఫిక్ నియంత్ర ణలో పూర్తిగా విఫలమైన యంత్రంగాం ఈ ఏడాది ప్రక్క ప్రణాళికతో ముందుకు వెళ్ళతుంది. ఈ నేపద్యంలో నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ జాయింట్ సిపి, ఫకిరప్ప ఇవో శ్రీనివాసమూర్తి, ఇ.శ్రీనివాసరాజు ఇతర అధికార బృందం మంగళవారం సింహగిరిపై పర్యటించి పలు ప్రాంతాలను పరిశీలించారు. భక్తుల వాహన రాక పోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నందుకు బస్సులో ప్రయాణించి పరిశీలించారు. ముఖ్యంగా దర్వనం అనంతరం బయటికి వచ్చే భక్తులను వాహానలతో తరలించే అంశాన్ని క్షేత్రసాధయిలో పరిశీలించారు.

## కూటమి అభ్యర్దులను గెలిపించాలని ఊపందుకున్న ప్రచారం

### జమాల్‌ఖాన్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన 96 కుటుంబాలు

చింతూరు ఎప్రిల్ 5ప్రభాతవార్త



కూటమి అభ్యర్దులను గెలిపించాలని కోరుతూ బిజేపి,టిడిపి,జనసేన ప్రచారం ఊపందుకుంది.టిడిపి అభ్యర్ది మిరియాల శిరీష మంగళవారం చింతూరు మండలంలోని కుమ్మూరు,చట్టి,వేగితోట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ ఆధ్వర్యంలో నిమ్మలగూడెం గ్రామానికి చెందిన 96 కుటుంబాలు టిడిపిలో చేరాయి.యంయల్ఎ అభ్యర్ది మిరియాల శిరీష,మాజీ యంయల్ఎ వంతల రాజేశ్వరీ ఈ కార్యక్రమానికి హాజరై 96 కుటుంబాలకు చెందిన వారిని పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మిరియాల శిరీష మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డియస్సీ తోనే ప్రారంభం అవుతుందని, పోలవరం నిర్వాశితుల సమస్య పరిష్కా రం అవుతుందని, ఏజెన్సీలో పేరుకొని పోయిన అన్ని సమస్యలను పరిష్కరిం చటానికి అంకుటిత దీక్షతో పనిచేస్తానని ఆమె హామి ఇచ్చారు. జమాల్‌ఖాన్ మాట్లాడుతూ వైసిపి పాలనలో అవినీతి అక్రమాలు, ఇసుక, మట్టి, మద్యం మాఫియా వంటివి వారి అజెండాలుగా మారాయని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసిపి ఆగడాలను



అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఆఫ్రిన్ ఆయుర్వేదిక్ క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు చిన్నారె డ్డి,ఓబిళ నేని రామారావు,మల్లెల వెంకటేశ్వరరావు,సురేష్,నరసింహారావు, మదు,పొడియం సావిత్రి, జన సేన నాయకులు కవిత,పయ్యావుల నాగేశ్వరరావు పాల్గోన్నారు.

## మళ్లీ జగనన్నను రప్పిద్దాం..సంక్షేమాన్ని కాపాడుకుందాం!

### మండల నలుమూలల వైసిపినేతల ముమ్మరప్రచారం



కొయ్యూరు, మే7, ప్రభాతవార్త

మళ్లీ జగనన్నను సిఎంగా గెలిపించుకుని, రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమపథకాలను కాపాడుకుందామని పలువురు వైసిపినేతలు అన్నారు. మండలంలోని నల్లగొండ, అంతాడ, బంగారంపేట, తాటిమానుపాలెం, కొప్పుకొండ, కొత్తపల్లి, వైఎస్‌పాకలు గ్రామాల్లో ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, మండలపార్టీఅధ్యక్షులు జల్లిబాబులు, ఎఎంసిఛైర్మన్ జైతిరాజులమ్మ, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, మండలసర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, నేతలు గాడిసత్యనారాయణ, ఎఎంసి డైరెక్టర్ అచ్యుత్, ఎంపిటిసి మల్లేశ్వరి, మండలమహిళా అధ్యక్షురాలు సడ్డాసావిత్రి, గాడిఅచ్చిరాజు,పాటిశేఖర్ తదితరులు వైసిపిపాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్యరాస విశేశ్వర్రాజుకు మద్ధతుగా ప్రచారం నిర్వహించారు. అలాగే డౌనూరు పంచాయితీ తురబాలగెడ్డ, రెల్లలపాలెం, నిమ్మలపాలెం తదితరగ్రామాల్లో స్థానిక వైసిపినేతలు సురేష్‌పట్నాయక్ ఆధ్వర్యంలోనూ, మరియు వెలగలపాలెంలో జెడ్పీటిసి వారానూకరాజు, నేతలు గోవర్ధన్‌గిరి, నీలాపుసూరిబాబు, రీమెలగంగాధర్, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, అలాగే వంతమర్రిలో నారాయణరావు తదితరుల నేతృత్వంలోనూ ముమ్మరప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వైసిపిప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్యాన్‌గుర్తుపై ఓటేసి వైసిపిఅభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సంధర్భంగా జై జగన్, జై విశ్వేశ్వర్రాజు అన్న నినాదాలతో గ్రామాలను హోరెత్తించారు.

## రూ.86వేల విలువగల రోజ్‌వుడ్‌కలప పట్టివేత

### వ్యాన్‌సీజ్-పెదవలస అటవీశాఖ రేంజర్ జగదీష్

కొయ్యూరు, మే7, ప్రభాతవార్త



అక్రమంగా తరలిపోతున్న రూ.86వేల విలువగల 11రోజ్‌వుడ్ దుంగలను వ్యాన్‌తో సహాఫారెస్టుశాఖ అధికారులు పట్టుకున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా మండలంలోని అతిమారుమూల బూదరాళ్లపం చాయితీ, నూకరాయితోట గ్రామంలో కూడా తనిఖీలు నిర్వహించిన పెదవలస అటవీశాఖరేంజర్ జగదీష్, కొయ్యూరు ఎఫ్ఎస్ఓ సింహాద్రి, ఫారెస్టుసిబ్బంది కనిగిరి దుర్గాప్రసాద్, రాకేష్, కన్నయ్య అక్రమంగా వ్యాన్‌లో తరలిపోతున్న రోజ్‌వుడ్ కలపను గుర్తించి పట్టుకుని వ్యాన్‌తోసహా కలపను స్వాధీనపర్చుకున్నారు. ఈ వ్యాన్ అనకాపల్లిజిల్లా, గొలుగొండ మండలం పాతకృష్ణదేవిపేటకు చెందినదిగా గుర్తించినట్టు, వ్యాన్‌ను సీజ్‌చేసినట్టు రేంజర్ జగదీష్ తెలిపారు.



చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ఎపిటిఎస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్ధి గంటా శ్రీనివాసరావు మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల గురించి వీరిరువురూ కొద్దిసేపు చర్చించుకున్నారు. విశాఖపట్నం, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం ఫెరీ రోడ్డులో స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

# సంక్షేమ పథకాలు అందకుండా చేస్తుంది కూటమి

## ఎలక్షన్ కమిటీకి ఫిర్యాదు చేసిన చంద్రబాబు - వారి ఆలోచనలను సాగనివ్వబోము - పైశాచిక ఆనందానికి మూల్యం చెల్లిస్తారు - పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదీప్‌రాజ్



విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

కూటమి నీచపు బుద్ధి బయట పడిందని నారాచంద్రబాబు పేదలకు అందవలసిన సంక్షేమాలు అందకుండా చేస్తున్నారని పెందుర్తి నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజు అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక వీడియోని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కేవలం రాజకీయ లబ్ధికోసం ఎంతమందికైనా ఇబ్బంది పెట్టడానికి వెనుకాడటం లేదని ఎంత నీచానికైనా దిగజారే స్థితిలో చంద్రబాబు నాయుడు ఉన్నారని ఆయన తెలిపారు. పేదలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమలబ్ధిని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి మరి ఆపే పరిస్థితికి వచ్చారంటే కూటమి నాయకులు ఎంతబయపడుతున్నారో ప్రజలు ఆలోచనలు చేయ్యాలని తెలిపారు. వారు పూర్తిగా అడ్డుకున్నా విషయం ప్రజలు అందరూ చూస్తూన్నారని ఆయన తెలిపారు. డ్వాక్రా, వైఎస్ఆర్ ఆసర చేయూత, ఈబీసీ నేస్తం,విద్యాదీవెన రైతులకు ఇవ్వలసిన సబ్సిడీ ముఖ్యమంత్రి బటన్‌నొక్కి ఉంచిన తరువాత లబ్ధిదారుల ఖాతాల్లో చేరాల్సి సమయంలో వీరు అడ్డుకోవడం వలన వారికి చేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజలను ఇబ్బంది పడుతుంటే ఏమిటి అంత పైసాచిక ఆనందం అని ఆయన కూటమికి ప్రశ్నించారు. పేదప్రజల జీవనాధారమైన సంక్షేమ పథకాలు అందకుండా చేస్తూన్నారని తెలియజేశారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ప్రజలు అందరూ వైసీపీని గెలిపించుకుంటారని ఆయన వివరించారు.

# టాటా ఎఐఎ ఓట్ కర్నెకో తైయార్ ప్రచారం ప్రారంభం

జగదాంబ, మే 7, ప్రభాతవార్త

ప్రముఖ జీవితభీమా సంస్థ టాటా ఎఐఎ, ఇటీవల ఓట్‌కర్నెకో తైయార్ పేరుతో ఒక విన్నూత్న షోషల్ మీడియా ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం యువభారతీయులను, ముఖ్యంగా మొదటిసారి ఓటర్లు, వెంటనే ఓటువేయడానికి తమను తాము నమోదు చేసుకోమని ప్రోత్సహించడంతో పాటు ఎన్నికల రోజున తమ సంబంధిత ప్రదేశంలో ముందుకు సాగి ఓటు వేయమని కోరుతుంది. పర్యావరణ అనుకూలత, రహదారి భద్రత, సైబర్ అవగాహన వంటి విషయాలపట్ల అధిక ఆసక్తిని జెన్‌జెడ్ ప్రదరిశస్తున్న సమయంలో దేశ భవిష్యత్‌ను రూపొందించడంలో వారు పోషించేకీలకపాత్రను టాటా పోషిస్తుంది.


**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
**Gr.& 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 530020.**

**O.A. No.25 OF 2022**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**Between:**
**Indian Bank, Rep.by its Manager, Madhurawada Branch, Madhurawada, Visakhapatnam ... Applicant**
**And :**
**Sri Bavirthi Sarath Chandra and another ... Defendants**

**SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS D1 & D2 BY WAY OF PAPER PUBLICATION**

**1. Sri Bavirthi Sarath Chandra,** Son of Neelakanta, Hindu, aged 35 years, R/at Flat No.202, MK Arena, Near Polamamba Temple, Endada, Visakhapatnam - 530045.
**2. Smt. Bavirthi Lalitha,** wife of Bavirthi Sarath Chandra, Hindu, aged 25 years, R/at Flat No.202, MK Arena, Near Polamamba Temple, Endada, Visakhapatnam - 530045.

WHEREAS this Honourable Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.32,02,709/-** (Application along with copies of documents etc., Annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without prior approval of the Tribunal;
(v) You shall not be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the application and to appear before Presiding Officer/Registrar on **09/05/2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and seal of the Tribunal on this 04th day of May, 2024.**

**Sd/- Signature of the Officer**
**Authorised to issue summons**


# స్వతంత్ర అభ్యర్థి వడ్డే శిరీషా కూటమికి మద్దతు



విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజ కవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వడ్డే శిరీషా మంగళవారం ప్రచా ర కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు ఎన్నికల కమి షన్ గాజు గ్లాసు గుర్తు కేటా యించిందని తెలిపారు. నా పోటీ వల్ల కూటమి అభ్యర్థికి ఇబ్బం దులు ఎదురవుతాయిని నాపూర్తి మద్దతును కూట మికి తెలియజేస్తున్నట్లు మీడియాకు తెలియజేశారు. ఈ ఐదేళ్ళ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన సాగించిందని వెల్లడిం చారు. విశాఖ తూర్పు, ఉత్తర నియోజకవర్గంలో గ్లాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయద్దు అని తెలిపా రు. విశాఖ ఉత్తర నియోజక వర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్తున్నాము అని తెలిపారు. విశాఖ ఉత్తర, తూర్పు నియోజకవర్గంలో జనసేన, సింబల్ గాజుగ్లాసును స్వతంత్ర అభ్యర్థికి కేటాయిం చారు కూటమికి ఇబ్బంది కలగుతుందని శిరీష సహృదయంతో కూటమికి మద్దతు తెలియజే శారు అని వివరించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేయాలి, అనుకున్న వాళ్ళు కమలం గుర్తుపై ఓటు వేయాలి అని అభ్యర్థించారు. ఈనేపధ్యంలో ఆయన మాట్లాడుతూ సహృదయంతో కూటమికి మద్దతు తెలియజేసిన శిరీషకు ధన్యవాదాలు తెలిపారు. విశాఖ తూరు నియోజకవర్గం లోగాజుగ్లాసు గుర్తుపై ఓటు వేయాలి అనుకున్నవాళ్ళు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.

# కూటమిని గెలిపించుకుందాం

## చంద్రబాబుని సీఎంగా మలచుకుందాం - పూపర్ సిక్స్ మన జీవితాలకు వెలుగు ఇచ్చే పథకాలు - బాలకృష్ణ కుమార్తె ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని



విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

టీడీపీ, జనసేన, బిజెపీ కూటమి అభ్యర్థులను గెలిపించుకుని అభివృద్ధి సంక్షేమాలను అందిపుచ్చు కోవాలని బాలకృష్ణ కుమార్తె ఎంపీ అబ్యర్థి ఎం శ్రీభరత్ సతీమణి తేజస్విని అన్నారు. మంగళవారం సాయంత్రం 29వ వార్డు 186, 187 బూత్‌ల పరిదిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని తేజస్విని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే సూ పర్ 6పధకాలు అందివ స్తా యన్నారు. ఎంపీగా శ్రీభర త్‌ని ఎంపిక చేసుకుంటే కేంద్రం దృష్టికి మన రాష్ట్ర అవసరాలు రావాల్సిన ప్రాజెక్టులను పార్లమెంట్ దృష్టికి తీసుకువెళ్లి సాదిం చుకు వస్తారన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారంని ప్రవేటు పరం కాకుండా పోరాటం చేస్తారని చెప్పారు. ప్రతి ఇంటికి అవస రం అయినవి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఇస్తే కేంద్రంలో విశాఖ స్వరాన్ని గట్టిగా వినిపించి పరిశ్రమలు మొదలు కొత్త ప్రాజెక్టులు వరకూ శ్రీభరత్ రప్పిస్తారని అన్నారు. గత అయిదేళ్లగా విశాఖ పరిస్తులను ఆధ్యయనం చేసి స్వయ ంగా మేనిపెష్టో సిద్ధం చేసిన శ్రీభరత్ విశాఖ యువతకు లక్ష ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసకుంటారని తేజస్విని చెప్పారు. పిల్లల చదవులు వారు సంపాదించే ఉద్యోగాలు వాలనే ఆదాయం వస్తుందని తద్వారా ఆ కుంటుంబాలు బాగుపడ తాయి అని వివరించారు.వార్డు అధ్యక్ష కార్యదర్శులు గణేష్ రాయణ బంగారు రాజు ఇతర నాయకులు పొలిపల్లి కృష్ణ నాని, మోహన్ గొపన్న తదితరులు పాల్గొన్నారు. వార్డు కార్పొరేటర్ నారాయణ రావు ఆద్వర్యంలో జరిగిన పర్యటనలో టీడీపీ జనసేన, టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# టీడీపీని గెలిపించి దుర్మార్గ పాలనకు చెక్ చెప్పండి

## సూపర్ సిక్స్‌తో చంద్రన్న ఇచ్చే సంక్షేమం అందుకోండి - విస్తృత ప్రచారం నిర్వహించిన వెలగపూడి, సిద్దార్ధ్‌లు



విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి సూపర్ 6సంక్షేమంను ఆందుకోవాలని ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ సోదరుడు సిద్ధార్ధ పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మంగళవారం రేసపువాణి పాలెం 22వ వార్డులో మంగళవారం విస్తృత పర్యటన ప్రచారం చేశారు. ఈసందర్భంగ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌లను గెలిపించుకుని అసలైన అభివృద్ధి సాంక్షేమాలను పొందాలన్నారు. హారతులు పట్టి, నుదట తిలకం దిద్ది పూలవర్షం కురిపించి స్థానికులు తమ మద్దతు సంఘీభావం తెలిపారు. ప్రచారం మొత్తం జై టీడీపీ జై చంద్రన్న జై భరత్ వెలగపూడి నినాదాలు పెద్ద ఎత్తున ఇచ్చారు.




## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

చోడవరం, మాడుగుల, కశింకోట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 13-05-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెం. 9848306312



**IN THE HONOURABLE COURT OF THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

**O.A. No. 202 of 2024**

**Between:**
**Indian Bank, Rep.by its Manager, Seethammapeta, Visakhapatnam ... Applicant**
**And:**
**Mr. N. Srinivasa Rao, S/o. N. Dalayya Reddy residing at Door No. 13-15-78/2, Sanjeevani Colony, B C Road, Gajuwaka, Visakhapatnam - 530026 and another .... Defendants**

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED FOR SHOULD NOT BE GRANTED**

**To,**
**1. Mr. N. Srinivasa Rao,** S/o. N. Dalayya Reddy,residing at Door No. 13-15-78/2, Sanjeevani Colony, B C Road, Gajuwaka, Visakhapatnam - 530026.
**2. Smt. N. Varalakshmi,** W/o. N. Srinivasa Rao, residing at Door No. 13-15-78/2, Sanjeevani Colony, B C Road, Gajuwaka, Visakhapatnam - 530026.

**1)** WHEREAS the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for recovery of loan amount together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal on **17.05.2023** at **10.30 a.m.** or at such time immediately thereafter according to the convenience of Tribunal to answer the claim.
**2)** A copy of the application is enclosed herewith. The copies are the annexure are also enclosed. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
**3)** If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
**4)** You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
**5)** Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

**Given under my hand and seal of the Tribunal on this 30th day of April, 2024.**

**Signature of the Officer**
**Authorized to issue summons**


# పెందుర్తి నియోజవర్గ ప్రజలంతా అదీప్‌రాజ్ వైపే

## ఎమ్మెల్యేగా ఆయన చేసిన అభివృద్ధే ఆయనను గెలిపిస్తూంది - ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా అందించిన ఘనత ఆయనదే - ప్రతీ పేదవాడును ఆదుకున్న ఆపద్బాంధవుడు



విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

రానున్న ఎన్నికలల్లో పెందుర్తి నియోజ వర్గానికి తిరిగి అదీప్‌రాజ్ ఎమ్మెల్యేగా కావాలని ఆ నియజవర్గ ప్రజలు ఆకాంక్షిస్తూ న్నారు. రాష్ట్రం లో అతి వేగంగా అభివృద్ధి చెందుతు న్నా నగరాలలో విశాఖ ఒకటి అటువంటి విశాఖ నగర శివారులో ఉన్న పెందుర్తి వెనుకబడిపోతుందని ఆలోచించిన అదీప్‌రాజ్ తన నియోజవర్గం అభివృద్ధి చెందడానికి తన వంతుకృషి చేయ్యాలని నడుంబిగించారు. పెందుర్తి మండలం రాంపురంకు చెందిన అదీప్‌రాజ్ సర్పంచ్‌గా తన వంతుసేవలు అందించారు. ఆయనస్వంత నిధులతో పేదలను ఆదుకోవడం కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుపోవడంతో ఆయనను పెందుర్తి నియోజవర్గం ప్రజలు హక్కున చేర్చుకున్నారు. ఇదే తరువుగా ఎమ్మెల్యే కాకముందు నుండి నియోజవర్గ అభివృద్ధికి కృషి చేశారు. అయితే ఆయన సేవలను గుర్తించిన వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేటికెట్ కూడా కేటాయించారు. వెలమసామాజిక వర్గానికి చెందిన ఆయన అన్ని కులాలను కలుపుకుంటూ పోవడం ఆయన నైజం. దీంతో ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణ మీద భారీ విజయంను స్వంతం చేసుకున్నారు. ఒక సీనియర్ నాయకుడిపై విజయం సాధించడం అంటే సామాన్య విషయం కాదు కానీ అది అదీప్ స్వంతం చేసుకు న్నారు. దీంతో ఆయన ఎదురులేని నాయకుడిగా ఎదిగారు. పెందూర్తి నియోజవర్గం అభివృద్ధి చెందడం లో ఆయన చేసిన కృషి మరువలేనివని నియోజవర్గ ప్రజలు కూడా కొనియా డుతు న్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలోగాని, పార్టీలకు అతీ తంగా ఆయన పేదలకు అందించిన సేవలు గాని ప్రజలు మరచిపో లేక పోతున్నారు. దీంతో వేరే పార్టీల నాయకులు అభిమానులు కూడా ప్రత్యేక్షంగా,పరోక్షంగా కూడా అదీప్ రాజ్‌కు జైకొడుతు న్నారు. ఆయన 21 ఏళ్లకే సర్పంచ్‌గా అరంగేట్రం చేసిన వైఎస్సార్ సి.పి అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పెందుర్తి నియోజకవర్గ వైఎస్సార్ సిపి భాధ్యతలు చేపట్టా రు. జూనియ ర్లను, సినియర్లును కలుపు కుంటూ పార్టిని సమర్ధవంతంగా నడిపారు. వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి పోరాట స్ఫూర్తితో అనుక్షణం ప్రజా సమస్యలపై పోరాడి నాయకుడిగా రాటుదేరారు. సర్పంచ్‌గా 70మంది నిరుపేదలకు తన సోంత నిధులతో ఇళ్లు కట్టించి అందజేశారు. నియోజకవర్గంలో 33 వేలమందికి ఇళ్ళ స్థాలాలు ఇళ్లు మంజూరు చేసిన ఘనత అదీప్‌రాజ్‌ది. కరోనా సమయంలో ప్రభుత్వ నుంచి అందిన సహాయంతో పాటు తన సోంత నిదులు 2 కోట్లు పైగా వెచ్చించి నిరుపేదలకు నిత్యావసర సరుకులు,మందులు అందజేశారు.



**నియోజవర్గంను అభివృద్ధి చేయడంలో అదిప్‌రాజ్ టాప్ -**

ఎమ్మెల్యే అదిప్‌రాజ్ ప్రతిపాదనతో పెందుర్తి సబ్బవరం రహదారి పున:నిర్మాణ పనులు 14 కోట్లుతో చేపట్టారు. అదే విధంగా బి,ఆర్.టి.సి. రహదారి 2.99 కోట్లతో,పెందుర్తి పునగానిపాలెం రోడ్డు 1-98,జివిఎంసి విలీన ప్రాంతాలలో పార్కులను 20 కోట్లుతో అభివృద్ధి, సబ్బవరం పెట్రో యూనివర్సిటి 9వార్డులో 20కోట్లు పెట్టి హస్పటిల్ నిర్మాణం 8కోట్లు పెట్టి పాలటెక్నిక్ కాలేజ్ నిర్మాణం చేపట్టారు. అభివృద్ధి అంటే అదిప్‌రాజ్ అనే విధంగా నియోజకవర్గంలో పని చేసిన జననేత అయ్యారు. దీంతో 2014 ఎన్నికల్లో కూడా తిరిగి అదీప్‌రాజ్‌కే కేటాయించారు. ఎంతో దూరదృష్టితో ఆలోచనలు చేస్తున్నా జగన్‌మోహన్‌రెడ్డి కూడా అదీప్‌కు ఎమ్మెల్యే టికెట్టు ఇస్తేనే తాను అనుకున్న 175కు 175 విజయం సాధించగలమని భావించారు. దీంతో ఆయనకు పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు దక్కించు కున్నారు. అయితే మరోవైపు కూటమి అభ్యర్థిగా పంచకర్ల రమేష్‌బాబును జనసేన తరుపున బరిలోకి దింపారు. ఆయనకూడా గతంలో వైసీపీలో ఉండి పెందుర్తిలో అదీప్‌రాజ్‌కు కాదని తనకు టికెట్టు దక్కదని తెలుసుకొని జనసేనలోకి మారిపోయారు. దీంతో ఆయన కు జనసేన పార్టీ తరుపున పెందుర్తి నియోజవర్గంలో టికెట్టు వచ్చింది. కానీ ఆయన విశాఖేతర వాసి కృష్ణా జిల్లాకు సంబంధించిన వ్యక్తి కావడంతో ఓటర్లు కొంతమేర ఆలోచనలు చేస్తున్నారు. అదీప్‌రాజ్ స్థానికుడు కాబట్టి ఇక్కడే నివాసం ఉంటారని తమకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ కనబడతారని ఒక నమ్మకంపై ఉన్నారు. ఏదిఏమైనా ఈ సారికూడా పెందుర్తి నుండి అదీప్ విజయం సాధిస్తారని నియోజకవర్గ ఓటర్లు నమ్మకంతోనే ఉన్నారు.


**Format C-1**

Declaration about criminal cases

**(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate: **GANTA SRINIVASA RAO S/o (Late) CHINA ROSAIAH, Door No.1-84-16/1, Plot No.231,Sector No 4, MVP Colony, Visakhapatnam**

Name of political party: **TELUGU DESAM PARTY**

Name of Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH 2024**

*Name of Constituency: **20-BHIMILI ASSEMBLY CONSTITUENCY**

I **GANTA SRINIVASA RAO** (name of candidate), a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | Cr.No.334/2023 Muvvalavanipalem Police Station Visakhapatnam Dated : 29-10-2023 | Under investigation | u/s 153/A, 285r/w 34 IPC and 188 IPC r/w 30 of Police Act 1861 Protest without permission, acted negligently and disobedience of orders |
| 2 | Special Court for the trial of Criminal Cases relating to Elected M.Ps and M.L.As of the state of Andhra Pradesh, Vijayawada | C C No/35/2023 In Cr. No. 133/2009 SHO Anakapalli Town Police Station Dated: 04-04-2009 | For Arguments | u/s 171(E) 511 of IPC Punishment for Bribery and punishment for attempting offences punishable with imprisonment for life or other imprisonment |
| 3 | XIth Additional Metropolitan Magistrate cum Ist Additional Jr. Civil Judge at Anakapalli | PRC No. 4/2023 in Cr.No.15/2009 of SHO Anakapalli Town Police Station Dated: 11-01-2009 | For Committal (For Submission of sureties | u/s 147,148,332, 307,447,188, r/w 149 IPC, 3 & 4 of P.D.P.P Act Rioting, armed with deadly weapon, Voluntarily causing Harm, attempt to Murder, Criminal Trespass, disobedience to order and damaging public property |

(B) Details about cases of conviction for criminal offences: NOT APPLICABLE

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి



పీఎం పాలెం, మే 7, ప్రభాతవార్త

మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా 7వ వార్డు మధురవాడ గణేష్‌నగర్ అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్య ప్రకాష్ పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమానికి పౌర సంక్షేమ సంఘం సభ్యులు, కోశాధికారి జగన్మోహన్ చౌదరి, కార్యదర్శి పాద వెంకటరమణ, ఉపాధ్యక్షులు పొలిశెట్టి నాగేశ్వర రావు, పాపారావు, డా. నాగభూషణ్ నాయుడు, డి.శ్రీనివాస్ రెడ్డి, కే.కరీం పాల్గొన్నారు.

## డిప్లొమా ఇన్ అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ ప్రారంభోత్సవ కార్యక్రమం

పీఎం పాలెం, మే 7, ప్రభాతవార్త



ప్రిన్సిపల్ ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్, విశాఖపట్నం, డిప్లొమా ఇన్ అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ ప్రోగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమంతో ఒక ముఖ్యమైన సందర్భాన్ని జరుపుకుంది. డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్ - ప్రీ-రిలీజ్ కోర్సులు, ఇండియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ద్వారా స్పాన్సర్ చేయబడిన ఈ కార్యక్రమం సాయుధ దళాల నుండి పరివర్తన సిబ్బందికి పాక కళలు, ఆతిథ్య నిర్వహణలో ప్రత్యేక శిక్షణను అందించడానికి రూపొందించబడింది. విశాఖపట్నంలోని ప్రతిష్టాత్మక ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియన్ నేవీ జాయింట్ కంట్రోలర్ ఎయిర్ స్టోర్స్ కమాండర్ ఎ.శ్రీహర్ష, డిఫెన్స్ స్టడీస్ స్కూల్ అడ్జంక్ట్ ప్రొఫెసర్ మిస్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్, ఫ్యాకల్టీ సభ్యులతో పాటు ప్రముఖులు పాల్గొన్నారు. సిబ్బంది, అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు విద్యార్థులు డా.కె. వెంకటరమణ తన ప్రసంగంలో పాల్గొనేవారి భవిష్యత్తును రూపొందించడంలో జ్ఞానం ప్రాముఖ్యతను, విద్య పరివర్తన శక్తిని నొక్కి చెప్పారు. ప్రభుత్వ ప్రభుత్వ సంస్థ నుండి గుర్తింపు పొందిన డిప్లొమా పొందడం ప్రాముఖ్యతను, రక్షణ దళాల నుండి పదవీ విరమణ తర్వాత ఉపాధి అవకాశాలు, వ్యవస్థాపక ప్రయత్నాలను సులభతరం చేయడంలో దాని పాత్రను నొక్కిచెప్పారు. డైనమిక్ హాస్పిటాలిటీ సెక్టార్‌లో అభివృద్ధి చెందడానికి అవసరమైన పాక నైపుణ్యాలు, పరిశ్రమ అంతర దృష్టులు, నిర్వహణ నైపుణ్యంతో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడం ప్రోగ్రామ్ లక్ష్యం. సైద్ధాంతిక జ్ఞానం, ప్రయోగాత్మక శిక్షణ కలయిక ద్వారా, విద్యార్థులు ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న పాక ప్రకృతి దృశ్యం డిమాండ్లను తీర్చడానికి, పరిశ్రమకు అర్థవంతంగా సహకరించడానికి సిద్ధంగా ఉంటారు. విశాఖపట్నంలోని ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో డిప్లొమా ఇన్ అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ ప్రోగ్రామ్, సాయుధ దళాల సిబ్బంది నుండి పౌర జీవితంలోకి సజావుగా మార్చడానికి, పాక కళలలో రివార్డింగ్ కెరీర్‌ను కొనసాగించడానికి అవసరమైన సాధనాలు, వనరులతో సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. అధ్యాపకులు ఎన్.పార్థసారథి, బి.కుముదిని, సిబ్బంది ప్రసాద్, వైకుంఠము దివ్య, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## దుంబ్రిగుడలో భారీ వర్షం

డుంబ్రిగుడ రూరల్, మే 7, ప్రభాతవార్త

మండలంలోని రెండు రోజులు నుంచి కుండ పోతా భారీ వర్షంతో ప్రజలందరూ ఉపాసమనం పొందారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు తరలివచ్చిన వివిధ శాఖల ఉద్యోగులు ఓటు వినియోగించేందుకు పోలింగ్ స్టేషన్కు వెళ్లేందుకు ఫీవర్ ఇబ్బందులకు గురయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం పడటంతో దూర ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఏది ఏమైనా తీవ్రమైన ఎండకు చల్లదనం ఇవ్వడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గిరి రైతులకు తొలకరి దిక్కులకు అనుకూలమిచ్చిందని రైతులు వాపోతున్నారు.

## గాలి, వాన భీభత్సం రహదారి వెంట నేలకొరిగిన చెట్లు

వి.ఆర్.పురం, మే 7, ప్రభాతవార్త



వి.ఆర్.పురం మండలంలోని పోచవరం, రేఖపల్లి ఆర్.అండ్.బి రహదారి మార్గంలో మంగళవారం గాలి, వాన భీభత్సం సృష్టించింది. పెద్ద ఎత్తున వీచిన గాలికి రహదారి మార్గంలో పలుచోట్ల పెద్ద పెద్ద చెట్లు నేలకూలాయి. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. రెవెన్యూ, అగ్నిమాపక సిబ్బంది యుద్ధప్రాతి పదికన శ్రమించి, ప్రధాన రహదారికి అడ్డంగా కూలిన చెట్లను తొలగించడంతో, రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి.

## బిజేపీలో చేరిన కొరియోగ్రాఫర్ రమేష్ బృందం

### కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, మే 7, ప్రభాతవార్త



గాజువాక పంతులు గారి మేడ బిజెపి కార్యాలయంలో పలువురు కళాకారులు బిజెపిలో చేరారు. 79వ వార్డు దేశపాత్రునిపాలెంకి చెందిన ప్రముఖ కొరియోగ్రాఫర్, డిపాల్ స్కూల్ డాన్స్ మాస్టర్ పండు, రమేష్, కొరియోగ్రాఫర్ చిన్న డాన్స్ మాస్టర్ తరుణ్, అరవింద్‌లకు కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు బీజేపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ సుపరిపాలనకు ఆకర్షితులైన యువకులు పార్టీ చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రమేష్ మాస్టర్ మాట్లాడుతూ ప్రధాని మోడి నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. బీజేపీ బలోపేతం కోసం కూటమి ఎంపి, ఎం.ఎల్ఏ అభ్యర్థుల తరఫున ప్రచారం చేసి కళాకారుల తరఫున తమవంతు కృషి చేస్తామని అన్నారు.

## రిషితశ్రీకు సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ కానుక



భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో 600 మార్కులకు 595 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నాలుగు ర్యాంక్ సాధించిన మైలపల్లి రిషితశ్రీని ప్రోత్సాహిస్తూ స్థానిక సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ తరఫున రూ.25 వేల బహుమతిగా వాకర్స్ అధ్యక్షులు కోట మల్లికార్జునరావు చేతుల మీదుగా అందజేశారు. భీమిలికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్, వాకర్స్ మెంబర్ మైలపల్లి లక్ష్మణరావు కుమార్తె మైలపల్లి రిషిత భవిష్యత్తులో మరింత చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తన కుటుంబానికి, చదువుకున్న విద్యాసంస్థలకు, భీమిలికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షులు కోట మల్లికార్జునరావు, కార్యదర్శి అవనాపు అప్పలనాయుడు, కోశాధికారి బొండా బాలాజీ, వాకర్స్ సభ్యులు కోట పద్మరాణి, ఎస్. ఆనంద రావు, ఎం.వి.పార్వతీశం, కట్టమూరి జగదీష్, వి.సుందరరావు, ఎస్. సూర్యనారాయణ, చరకల రమణ, టి.భీమారావు, బాల మాస్టర్, సత్యం, మరియా దాస్, ఎం.జి.గుప్తా, డి.అప్పలనాయుడు, బాబ్జి, సాంబ, పి.సింహాద్రి, ఎల్.గణపతి రావు, పి.నర్సింగరావు, ఫోటో సభ్యులు పాల్గొన్నారు.

## తరగతి గదుల్ని నిర్మించిన రౌండ్ టేబుల్ ఇండియా

### ఆనందం వ్యక్తం చేసిన విజయనగరం వాసులు

విశాఖపట్నం, మే 7 ప్రభాతవార్త



రౌండ్ టేబుల్ ఇండియా ఆర్గనైజేషన్ టేబుల్స్ ఆధ్వర్యంలో వైజాగ్ రౌండ్ టేబుల్-77, 'వాల్తేరు రీగల్స్ రౌండ్ టేబుల్-357, 'వైజాగ్ లేడీస్ సర్కిల్-201' సంయుక్తంగా విజయనగరంలోని గోకపేటలోనున్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నాలుగు తరగతి గదుల్ని నిర్మించి ఆదర్శంగా నిలిచాయి. దీంతో ఈ రౌండ్ టేబుల్ సంస్థలు చేసిన కృషిని పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. వైజాగ్ రౌండ్ టేబుల్-77 రెండవ ప్రాజెక్ట్ నిర్మాణ విషయంలో అద్భుత కృషి చేసిన అవినాష్, సిద్దార్థలకు తన ప్రశంసలను తెలియజేస్తూ వైజాగ్ రౌండ్ టేబుల్, వాల్తేరు రీగల్ రౌండ్ టేబుల్- 357 చైర్మన్ తేజ ముత్యం తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజుకు సన్మానం

మాధవధార, మే 7, ప్రభాతవార్త



ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే.రాజును మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కుటుంబం సభ్యులు ఆత్మీయ సమావేశంలో సన్మానం. అనంతరం వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ సనపల చంద్రమౌళితో కలసి 50వ వార్డు మాధవధార, వంశీ నగర్ తదితర ప్రాంతలో వైసీపీ ఎమ్మెల్యే కే. కే.రాజు, ఎం.పి అభ్యర్థి బొత్స జాన్సీలకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.

## పాండ్రంగిలో ఘనంగా అల్లూరి వర్ధంతి

భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త



పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో విప్లవ జ్యోతి అల్లూరి సీతా రామరాజు వర్ధంతి సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి ఆర్ఎస్ అప్పలనరసింహరాజు ఆధ్వర్యంలో గ్రామంలో అల్లూరి కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ డిపి అప్పల నరసింహరాజు మాట్లాడుతూ అల్లూరి త్యాగాలను ఆశయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో బీజేపి పద్మనాభం మండలం కన్వీనర్ మహంతి అప్పలరమణ (శ్రీనివాసరావు) ఎంపీటీసీలు పి.వెంకటరావు, బి.సంతోష్, కే.రమణ, టీ.ఎన్.ఎస్ ఎఫ్.సెక్రెటరీ పిన్నింటి శేఖర్, బూర్లె సత్యం, బర్నాల శ్రీను, పి.రామకృష్ణ, భోజరాజు సూరిబాబు,గ్రామ పెద్దలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని అల్లూరికి నివాళులు అర్పించడం జరిగింది.

## శబరిమలై దేవస్వామ్ బోర్డ్ స్పాట్ బుకింగ్ నిలుపుదలపై నిరసనలు

భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త




శబరిమలలోని స్పాట్ బుకింగ్ సదుపాయాన్ని నిలిపివేసేందుకు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా రోజుకు 80,000 మందిని పరిమితం చేసిన ట్రావెన్ కోర్ దేవ్‌స్వామ్ బోర్డు (టీడిబి) చర్యలపై అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం రూరల్ మండలంలో గల లక్ష్మీపురం గ్రామం శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు హరిప్రసాద్ మాట్లాడుతూ కేరళ పోలీసులు గతంలో ప్రవేశపెట్టిన వర్చువల్ క్యూ సిస్టమ్‌ను గత ఏడాది టిడిబి స్వాధీనం చేసుకుంది. ఇది టిడిబి, కేరళ పోలీసుల మధ్య చాలా అపార్థాన్ని సృష్టించింది ఇది12 నుండి 18 గంటల పాటు వేచి ఉండే అయ్యప్ప భక్తులకు చాలా కష్టాలను కలిగించింది. ఇది వర్చువల్ క్యూ సిస్టమ్ ఉద్దేశ్యాన్నే దెబ్బతీసింది. కొండ ప్రాంతంలో క్యూలో ఉన్నప్పుడు ఆహారం, నీరు, కూర్చోవడానికి స్థలం లేకుండా వృద్ధులు, పిల్లలు, మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. తిరుపతి క్యూ వ్యవస్థను శబరిమలతో పోల్చడం హాస్యాస్పదంగా ఉంది ఎందుకంటే తిరుపతిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల బోర్డులు అందజేస్తున్నాయి. క్యూలైన్లలో నిలబడిన భక్తులకు వెళ్లే ఆహారం, నీరు, మరుగుదొడ్లు పిల్లలకు పాలు మొదలైన సదుపాయాలు కల్పిస్తున్నాయి. కానీ ఇక్కడ శబరిమలలో నీరు కూడా ఇవ్వడానికి వ్యవస్థ లేదు. ఈ పరిస్థితుల్లో మండల మకరవిళ్లకు పండుగ మూడు నెలల ముందు స్లాట్‌లు తెరవడం, స్పాట్ బుకింగ్ లేకుండా చేయడం వంటి తాజా ప్రకటన రహస్య ఎజెండాతో కూడిన వ్యూహంగా కనిపిస్తుంది. ఎలాంటి అధ్యయనం లేదా గురుస్వాములతో చర్చ లేకుండా ఈ తుగ్లఖ్ నిర్ణయాలను ఎవరు అంగీకరించరు ఈ విధానం మొత్తం వాతావరణాన్ని పాడుచేసి మరో శబరిమల రక్షణ ప్రచారానికి దారి తీస్తుంది. శబరిమల వర్చువల్ క్యూ సిస్టమ్‌ను ప్రవేశపెట్టకముందే శబరిమలలో భారీ సంఖ్యలో రద్దీని చూసింది, అయ్యప్ప భక్తులకు పెద్దగా ఇబ్బందులు లేకుండా అంతా బాగానే జరిగింది. ఈ కొత్త నిర్ణయం వినాశకరమైన మార్గాలను తీసుకు రాబోతుండగా, తక్షణమే ఉపసంహరించుకోవాల్సిన అవసరం ఉంది. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ఒక నిర్ణయానికి రావడానికి దక్షిణాది రాష్ట్రాలలో కొన్ని సమావేశాలు నిర్వహించి, శబరిమల యాత్రకు సంబంధించి ఏకాభిప్రాయానికి అందరితోనూ చర్చించి శాస్త్రీయ అధ్యయనం జరపాలని టిడిబిని అభ్యర్థించడమైనది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ అధ్యక్షులు బెల్లపు హరిప్రసాద్, ఉపాధ్యక్షులు డా.పైల అధిమోహన్ రెడ్డి, లక్ష్మీపురం శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం ధర్మకర్త డా.గాడు తాతినాయుడు విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు శీరంశెట్టి విశ్వేశ్వరరావు, కార్యదర్శి మద్దిల గురునాయుడు, పాధ్యక్షులు నీలాపు సూర్యనారాయణ పాల్గొన్నారు.



## ఎంవిఐ మాధవికి డాక్టరేట్

మాధవధార, మే 7, ప్రభాతవార్త

ఎంవిఐ ఐ మాధవికి డాక్టరేట్ లభించింది. ఎక్సి పిరిమెంట్, ప్రెడిక్షన్ అనాలసిస్ ఆఫ్ డీజీల్ ఇంజన్ ఫ్యూల్లెడ్ టిఓ-2 బాబో పార్టికల్స్ డిప్రెస్డ్ సెమకరప్స్ అనాకార్డిఎం బయోడీజల్ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి లభించింది. రవాణా శాఖ అధికార్లు, సిబ్బంది ఆమెను సన్మానించి అభినందనలు తెలిపారు. డిటిసి రాజారత్నం, ఆర్టీఓ రాంకుమార్, మోటారు వాహన తనిఖీదారులు, సహాయక మోటారు వాహన తనిఖీదారులు ఎఓ ఐ రాము, బాబు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హుకుంపేట, మే 7, ప్రభాతవార్త



మండల కేంద్రానికి సమీపాన గల తాడిపుట్టు జంక్షన్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హైవే అథారిటీ ఇంజనీర్ దుర్మరణం పాలయ్యారు. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారం కొట్నా పల్లి గ్రామ బేస్ క్యాంపు నుండి హుకుంపేట గ్రామం వైపు వస్తున్న ఎపి39జి ఎం0379, నెంబరు గల బోలోర వాహనం తాడిపుట్టు జంక్షన్ వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో హైవే అథారిటీ లో పనిచేస్తున్న ఇంజనీరు నెల్లూరు జిల్లా ముత్తుకూరు గ్రామానికి చెందిన వలసంగారి ఏడుకొండలు(28) తీవ్ర గాయాల పాలై అక్కడకక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న హుకుంపేట ఎస్సై బి.సతీష్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. అదే వాహనంలో వెనుక సీటులో కూర్చున్న బాబురావుఅనే వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాగ గాయాలపాలైన వారిని పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి కారణమైన డ్రైవర్ లచ్చన్నను అదుపులో తీసుకొని కేసు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా మన్యం వీరుడు అల్లూరి వర్ధంతి వేడుకలు

మునగపాక మే 7 ప్రభాతవార్త



స్వాతంత్ర్య ఉద్యమనేత, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 100 వర్ధంతి సందర్భంగా మండలం లోని తిమ్మరాజుపేట గ్రామంలో ఆయన విగ్రహానికి అనకాపల్లి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి జానకి ఆధ్వర్యంలో పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, దాడి ముసిలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, ఆడారి నాగసత్యనారాయణ, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, గ్రామ శాఖ అధ్యక్షులు బీ.వీ రమణ, జనసేన నాయకులు దొడ్డి భాస్కరరావు,మళ్ల జగ్గు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో పలువురి చేరిక

యలమంచిలి, మే 7, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి నుండి పలువురు జనసేన పార్టీలో చేరారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన పురుషోత్తపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రాజాన వెంకట రమణ, కొత్తలి గ్రామానికి చెందిన పలువురు, మున్సిపాలిటీ పరిధిలో వార్డుల నుండి పలువురు జనసేన కండువా కప్పుకుని జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీలో విచ్చేసిన వారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యలమంచిలి అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ విజయానికి కృషి చేస్తామని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ కూడా గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బద్ధపు శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు కాంద్రకోట చిరంజీవి, జనసేన నాయకులు సతీష్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి యువి రమణమూర్తిరాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

యలమంచిలి, మే 7, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి యువి రమణమూర్తిరాజు పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు యలమంచిలి పట్టణంలో వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా ధర్మవరం కాకి వాని వీధి, పాత వీధి, తులసి నగర్, నెహ్రూ నగర్, ఎన్టీఆర్ కాలనీ వరకు రోడ్ షో, బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాదిగా బైకులు ర్యాలీలో కార్యకర్తలు తరలివచ్చారు. పట్టణం మెయిన్ రోడ్డు మొత్తం బైకులతో నిండిపోయింది. మధ్యలో ప్రచార వాహనం మీద ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు పార్లమెంటు అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, మున్సిపల్ చైర్ పర్సన్ రామాకుమారి, రొంగలి జగన్నాథం, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రచార రథం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ అభివృద్ధి అంటూ జరిగితే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి వల్ల జరుగుతుందని ప్రస్తుతం వస్తున్న సంక్షేమ పథకాలన్నీ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినవేనని నన్ను గెలిపించే బాధ్యత నీదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోధపు గోవింద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ కౌన్సిలర్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త గొలగాని నాగేష్, బొడ్డేటి సురేష్ భారీగా వైఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాదులను కలిసిన కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్

యలమంచిలి, మే 7, ప్రభాతవార్త



కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ మంగళవారం పట్టణంలో బార్ కౌన్సిల్ కార్యాలయంలో న్యాయవాదులను కలిశారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ సభ్యులతో మాట్లాడుతూ తాను కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీరం దరూ సహకరించాల్సిందిగా మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాస్ గుర్తుపై వేయాలని కోరారు. పార్ల మెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ పోటీ చేస్తున్నారని కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. అనంతరం స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే తాను పరిష్కరిస్తానని దానికి కృషి చేస్తానని సభ్యులతో అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బార్ కౌన్సిల్ సభ్యులు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బోద్ధపు శ్రీను, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ, పిట్టా శ్రీను, కరణం రవి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ తీరును పరిశీలించిన కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్

యలమంచిలి, మే 7, ప్రభాతవార్త



స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణలో జరుగుతున్న ఫెసిలిటేషన్ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ తీరును కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద పోలింగ్ సర్వే ఏజెంట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ అన్ని విధానాలు పాటించాలని స్టాంపు కచ్చితంగా వేయాలని ఒకవేళ స్టాంపులు వేయకపోతే స్థానిక సిబ్బంది బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. తూచా తప్పకుండా ప్రతి పోస్టల్ బ్యాలెట్ చెల్లుబాటు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు ఒకవేళ ఏదైనా జరిగితే కూటమి తరపున పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బోద్ధపు శ్రీను, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ, కొలకలూరు విజయబాబు కొటారు సాంబ కొటారు నరేష్ పల్లా సత్యనారాయణ, ఆడారి రమణబాబు ఆడారి ఆదిమూర్తి, సతీష్ పాల్గొన్నారు.

## భర్త సుందరపు విజయ్ కుమార్ గెలుపు కోసం సతీమణి శైలజ విస్తృత ప్రచారం..

### బుల్లితెర నటీమణులు సందడి



యలమంచిలి, మే 7, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తులసి నగర్ వినాయకుడి గుడి ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాలలో మంగళవారం కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ సతీమణి శైలజ, విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాబోయే ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతుందని మీరందరూ నా భర్త సుందరపు విజయకుమార్ కు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. శైలజకు తోడుగా సుందరపు విజయ్ కుమార్ అన్నయ్య సతీష్ కుమార్ సతీమణి దమయంతి, రవికుమార్ సతీమణి నందిని కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వీరికి తోడుగా బుల్లితెర నటీమణులు పూజా మూర్తి, సహస్రనాయుడు, హసీనా తారక్ కూడా ప్రచారంలో పాల్గొని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆడారి ఆదిమూర్తి ఆడారి రమణ బాబు, గంధం శివ, కొనగల రామకృష్ణ, సతీష్, బిజెపి నాయకులు నక్క శంకర్, జనసేన తెలుగుదేశం బిజెపి కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## అరకులోయలో బృందాకారత్ రోడ్ షో

### సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### -సిపిఎం కేంద్ర పొలిట్ సభ్యురాలు బృందా కారత్

అరకులోయ, మే 6, ప్రభాతవార్త



రానున్న ఎన్నికలలో పేదల పక్షాన నిలిచే ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలంతా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం పార్టీ కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ పిలుపునిచ్చారు. మంగళవారం అరకలోయలో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించిన ఆమె స్థానిక నాలుగు రోడ్డు జంక్షన్ వద్ద ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ ఆదివాసీల హక్కులు, చట్టాలను కాల రాస్తుంద న్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉండే అపారమైన ఖనిజ సంపదను బిజెపి దోచుకాడానికి ప్రయత్నిస్తుం దన్నారు. అటువంటి భారతీయ జనతా పార్టీకి ఓటు వేస్తారా అని ప్రశ్నించారు. రెండు ఓట్లు లో ఒక ఓటు ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం పార్టీ అరుకు పార్లమెంట్ అభ్యర్థి ఎం.అప్పలనర్సకు, మరొక ఓటు అరకు అసెంబ్లీ అభ్యర్థి శెట్టి గంగాధర్ స్వామికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల పక్షాన్న నిలబడి పోరాడే ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే గిరి సంపదను అంబానీ, అదాని వంటి బడా బాబులకు కట్టబెడుతుందని అన్నారు. అలాగే ఆదివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని చెప్పారు. పోరాటాల ఫలితంగా సాధించిన గిరిజన హక్కులు చట్టాలు కూడా కాలరాయడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు చివరికి గ్రామ సభను కూడా లేకుండా చేయడానికి చూసినట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోకి అంబానీ, ఆదానీ వంటి బడా పారిశ్రామిక వేత్తలు వస్తే గిరిజనులతో పాటు, చోటా మోటా వ్యాపారాలు చేసుకునే గిరిజనేతరులు కూడా తీవ్ర ఇబ్బందులు పడతారని బృందా కారత్ వివరించారు. ప్రజలంతా ఆలోచించాల్సిన సమయం వచ్చిందని, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసే నాయకులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి పాలనలో ధరల కూడా అమాంతం పెరిగాయని, మణిపూర్‌లో పరిస్థితులు అదుపు తప్పాయని చెప్పారు. పంచర్ పడిన బిజెపికి సహాయం చేయడానికి తొత్తులైన టిడిపి, జనసేన వంటి పార్టీలు చూస్తున్న అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీ ఎంపీలు ఏనాడు రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించలేదని, నోటికి ప్లాస్టర్ వేసుకున్నారని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంత సమస్యలపై ఇక్కడ ఎంపీ నోరు విప్పలేదని అన్నారు. మరి కొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికలలో ఇండియా వేదిక బలపరిచిన అరకు పార్లమెంటు అభ్యర్థి అప్పలనర్సను, అరకు అసెంబ్లీ అభ్యర్థి శెట్టి గంగాధర్ స్వామిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎంపీ, అసెంబ్లీ అభ్యర్థులు అప్పల నర్స, శెట్టి గంగాధర్ స్వామిలు మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి, టిడిపి అధికారంలోకి వస్తే దేశ, రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. బడా పారిశ్రామికవేత్తల పక్షాన నిలబడే భారతీయ జనతా పార్టీతో పాటు దాని తొత్తులైన పార్టీలను ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు సిహెచ్ నరసింగరావు, లోక్‌నాథం, కిల్లో సురేంద్ర, పొద్దు బాలదేవ్, వి.ఉమామహేశ్వరరావు, దీసరి గంగరాజు, కిండంగి రామారావు, పోతురాజు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని పల్లె పల్లెలో రేగం మత్స్యలింగం ఎన్నికల ప్రచారం

అరకులోయ, మే 6, ప్రభాతవార్త



వైసిపి అరుకు పార్లమెంటు, అరకు అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం నియోజకవర్గ పరిధిలోని పల్లె పల్లెలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం అనంతగిరి మండల పరిధిలో ప్రచారం నిర్వహించి అరకు ఎమ్మెల్యేగా తనను, అరకు ఎంపీగా గుమ్మ తనూజ రాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన పల్లెపల్లెలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2024 మేనిఫెస్టో నవరత్నాల ప్లస్ అంశాలను ప్రజల వద్దకు చేరవేస్తూ జగనన్న నాయకత్వానికి, ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తూ, మీ అమూల్యమైన రెండు ఓట్లును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ, గెలుపే లక్ష్యంగా నిరంతరం ప్రజలతో మమేకం అవుతున్నారు. అనంతగిరి మండలం పరిధిలో గల లంగుపర్తి, పైనంపాడు, గుమ్మ, వెంగడ, వలసి, పెద్ద బిడ్డ పంచాయితీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, ప్రజా మద్దతు కూడబెట్టుకొనే ప్రయత్నం చేశారు. కాగా అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం సమక్షంలో టీడీపీతో పాటు ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శెట్టి నీలవేణి, మండల జేసీఎస్ కో-ఆర్డినేటర్ సూరబోయిన నవీన్ మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు దూరు గంగన్నదొర, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పాగి అప్పారావు, మండల వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్నీ విభాగాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ నూకాంబిక నెలపండుగ ఉత్సవాలు

అనకాపల్లి, మే 7, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి అనకాపల్లి గవరపాలెంలో వెలిసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారి నెల పండుగ ఉత్సవాలు మంగళవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆఖరి వారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు.

# అభివృద్ధి , సంక్షేమం టిడిపీతోనే సాధ్యం

7వ పేజీ తరువాయి..

ప్రచారంతో మోసం చేస్తున్న జగన్‌కి ఆయన గ్యాంగ్‌కి బుద్ధి చెప్పాలన్నారు. చెత్తలపై కూడా పన్నులు వేసిన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకు లకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. శ్రీభరత్, వెలగపూడిను గెలపించుకుని మన ప్రాంత అభివృద్ధి మనమే దగ్గర చేసుకుందామన్నారు. టిడిపి, జనసేన, బిజేపీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు ఇచ్చి పూలతో స్వాగతం పలికి అడుగడుగునా సంఘీభావం పలికారు.

# ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి

7వ పేజీ తరువాయి..

ఇచ్చేసారని ఆయన తెలిపారు. ఈ విషయం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మీనా కి పిర్యాదు చేయగా ఆయన వెంటనే స్పందించి ఆర్‌డీఓలను మందలించారని చెప్పారు. పైగా పోలీంగ్ బూత్‌లలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తిరుగుతున్నారని నర్సీపట్నం సిఐకి ఫిర్యాదు చేయగా వెంటనే సిఐ పోలింగ్ బూతులు వద్దకు వచ్చి పరిశీలించారు. ఏజెంట్లకు ఇచ్చే పత్రాలు పైన ఆర్వో సంతకం పెట్టకుండా ఇచ్చారని చెప్పగా ఆయన కూడా ఇది పద్దతిగా లేదని నర్సీపట్నం ఆర్డీఓ జగన్‌రెడ్డికి భయపడుతున్నారా లేకపోతే అమ్ముడుపోయారా అర్ధం కావడం లేదని ఆయన ఆరోపించారు. వైసీపీ నుండి తనకు తన కుమారుడికి ఆహ్వానించారని డబ్బులు ఖర్చు వారే ఖర్చు చేసి గెలిస్తామని కబురుపెట్టారని పెట్టారని చెప్పారు. తన రక్తంలో ఉన్నది పసుపు రంగుమాత్రమే అందుకే తాను వైసీపీ ఇచ్చిన అవకాశాన్ని తిరస్కరించారని తెలియజేశారు. తనకు రాజకీయంగా ప్రజలు ఇచ్చిన తెలుగుదేశం పార్టీని వీడే ప్రసక్తి లేదని అన్నారు. వైనాట్ 175 అని గంభీరంగా పలికే జగన్ ఇప్పుడు స్వరం హీనంగా వినపడుతుందని చెప్పారు. జగన్‌మోహన్‌రడ్డికి ఓటమి భయం మొదలైందని వైసీపీ కి సమాధి కట్టాలని వర్గాల ప్రజలనిర్ణయం తీసుకున్నారని తెలియజేశారు. ఉద్యోగులు ప్రభుత్వంకి వ్యతిరేకంగా ఓటు వేస్తున్నారని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించడం లేదని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో నర్సీపట్నం రిటర్నింగ్ అధికారి వ్యవరిస్తున్న తీరు సరికాదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నర్సీపట్నం రిటర్నిగ్ అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు చాలా ప్రమాదకరం అయిందని ఈ చట్టం వలన ప్రజల ఆస్తులకి రక్షణ కరువు అవుతుందని చెప్పారు.బొత్స సత్యనారాయణకి మతి స్థిమితం కోల్పోయారని ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ పై ప్రజలు అబద్దాలు చెప్పున్నారని ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులు కావాలని కూటమి ఎజెండా అభివృద్ధి, వైసీపీ ఎజెండా దోపిడి అని మోదీ బహిరంగ సభలో కూడా చెప్పారని తెలియజేశారు. తల్లిని చెల్లిని చూడలేని జగన్ రాష్ట్ర ప్రజలను ఏం ఉద్దరిస్తారని ప్రశ్నించారు. ప్రజలు త్వరలో జరగనున్న ఎన్నికలలో ఆలోచించి ఓటువేసి జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని తెలిపారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండిబాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నాయకులు సంక్షేమాన్ని అడ్డుకుంటున్నారు

7వ పేజీ తరువాయి..

పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. వీరి చర్యల వృద్దులు ,పింఛెన్లు లు కోసం ఎన్ని ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఇప్పుడు బ్యాంకులో వేసిన తరువాత ఇద్దరు మృతి చెందారని మానవత్వం లేకుండా ఆలోచనలు చేస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్ ఆసరాపథకం ఉందని వాళ్ళకు కూడా బ్యాంకులో ఉన్న ఈసీ సోమ్ములు ఉన్న రిలీజ్ చేయడం లేదని పలు దఫాలు ప్రభుత్వ పరంగా ,పార్టీపరంగా కూడా ప్రయత్నించామని తెలిపారు. వీటీ పై 3మేన్ కమిటీ కూడా వేసామని విద్యాదీవెన, రిలీజ్‌చేయ్యలేదని అదికూడా ఇవ్వలేదని ఎన్నికలకు సంక్షేమానికి ఏమి సంభందం అని ప్రశ్నించారు. ఇంతనీచంగా కూటమి ఆడినట్లు ఈసీ కూడా ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. సైక్లోన్ సోమ్ములు కూడా ఇవ్వనివ్వకుండా వారు ప్రయత్నిస్తున్నారని ఇప్పటికి వైఎస్ఆర్ ఆసర 3 విడతల ఇచ్చామని 4వ విడత ఇవ్వవలసి ఉందని ఆయన తెలిపారు. అన్ని బటన్‌నోక్కి ఉంచామని వాటికి సంబంధించి సోమ్ములు ప్రభుత్వ బ్యాంకు ఖాతాలో ఉన్నాయని అవి ఇవ్వవలసి ఉందని తెలిపారు. పేదవాళ్ళ బ్రతకవద్దాలని గతంలో 2019 లో ఎన్నికల ముందు పసుపుకుంకుమ వేయలేదా అని గుర్తు చేశారు.

# మైక్రో అబ్జర్వర్లు ప్రతి అంశాన్నీ సునిశితంగా పరిశీలించాలి

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని వారు ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున సాధారణ పరిశీలకులు అమిత్‌శర్మ పేర్కొన్నారు. స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనాలో మంగళవారం జరిగిన ఒక్క రోజు శిక్షణ సదస్సులో మైక్రో అబ్జర్వర్లును ఉద్దేశించి వారిద్దరూ ప్రసంగించారు. పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పోలింగ్ ముందు రోజు,పోలీంగ్ రోజున చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్కడ పరిస్థితులను గమనించి నివేదించాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి మైక్రో అబ్జర్వర్లు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని దీనిని గుర్తు పెట్టుకొని వారంతా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రత్యేక్షంగా పాల్గోనడానికి వీలులేదని ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ అమిత్‌శర్మ స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలను నివేదించడానికి మాత్రమే మొబైల్ ఫోన్ వినియోగించాలని సూచించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ డీఈవో చంద్రకళ మాట్లాడుతూ పలు అంశాలపై మైక్రో అబ్జర్వర్లకు అవగాహన కల్పించారు.

# కురిసింది వాన.. సేద తీరిన నగర జనం

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

ఎండ మేడిమికి ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు వరుణుడు కాస్త ఉపశమనం కలిగించాడు. ఏపీలో ని పలు జిల్లాల్లో మంగళవారం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసా రిగా చల్లబడింది. పలు చోట్ల చెట్లు కొమ్మలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. సోమవారం సాయంత్రం నుండే వాతావరణం చల్లబడి ఈదురుగాలులు వీచాయి.దీంతో రాత్రి 10 గంటల నుండి వర్షం ప్రారంభమైంది. ఒక్కసారిగా పడిన వర్షం కారణంగా సబ్బవరం , కొటపాడు, తగరపువలస ,భీమిలి మండలాల్లో ఉన్న గ్రామాలకు చెందిన రైతులు కొంతమంది పంటను రోడ్డు పైనే ఉంచేయడంతో ఆ తడిచాయి. ఈదురుగాలులకు మామిడి పంట రైతులు కొంత మేరకు బయపడ్డారు. మరో వైపు తీవ్ర ఎండలతో ఉక్కపోతకు గురైన ప్రజలు మాత్రం కొంత ఉపశమనం పొందారు.

# జగన్ దూరదృష్టితోనే అన్ని వర్గాలకు సంక్షేమం

విశాఖపట్నం,మే 7 ప్రభాతవార్త:

ఓటు ఎంతో బలమైందని మీరు వేసే ఓటు మీకు ఎవరైతే సంక్షేమం అందిస్తారో ఎవరివలన మంచి జరుగుతుందో వారికే వేసి రానున్న 5 ఏళ్ళపాటు కుటుంబంతో ఆనందంగా ఉండాలని పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి ఎన్నికల హామీ అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని ఓటర్లను కోరారు. చంద్రబాబువి అన్ని మోసపూరిత మాటలే ... 2014 ఎన్నికల్లో ఇచ్చిన 600 హామీలను అమలు చేయకుండా చంద్రబాబు ఏవిధంగా మోసం చేశారో గుర్తు చేసుకోవాలన్నారు. ఇప్పుడు తిరిగి తప్పుడు హామీలతో వస్తున్న వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు.

**జగన్‌తోనే సంక్షేమ పథకాలు కొనసాగింపు..**

అమ్మఒడి , రైతు భరోసా, వైస్సార్ ఆసరా ,వైస్సార్ చేయూత వంటి సంక్షేమ పథకాలను ప్రజల చెంతకే నేరుగా అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ప్రజలంతా దీవించాలన్నారు. వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయకుండా చంద్రబాబు ఆయన తనయుడు లోకేష్‌లు వారి ప్రతినిధుల ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి నిలిపివేయించడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. వారికి వృద్ధులు, అవ్వాతాతల ఉసురు తగులు తుందన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు ద్రోహం... స్టీల్‌ప్లాంట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంపై ఆదీప్‌రాజ్ స్పందించారు.ఎందరో ప్రాణత్యాగాల వల్ల ఏర్పడిన స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని కనీస ప్రకటన చేయని కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తే ప్రైవేటీకరణకు మద్దతు ఇచ్చినట్టే అవుతుందన్నారు. రాష్ట్రంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఆదర్శంగా తీసుకోవాలన్న నాయకులు చంద్రబాబు ట్రాప్‌లో పడి ఎన్నికలు ఉన్నాయని విమర్శలు చేయడం దారుణమన్నారు. పార్టీ మండల కన్వీనర్ కర్రిబాబు, సబ్బవరం సర్పంచ్ చిట్టెం ప్రసాదరావు, ఉపసర్పంచ్ మండల లక్ష్మణ, పార్టీ జిల్లా కార్యదర్శి చిట్టెం పద్మావతి, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మోపాడ అప్పారావు, పార్టీ సీనియర్ నాయకులు పల్ల కృష్ణ , యర్రంశెట్టి రాము, యర్రా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీనివాసరావు, కొల్లి కృష్ణ సత్యగంగరాజు పాల్గొన్నారు.

# వైసీపీ తీర్థం పుచ్చుకున్న 56వ వార్డు యువత

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పరిధి 56వ వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీను ఆధ్వర్యంలో వార్డుకు చెందిన పలువురు యువకులు వైసీపీ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా ఆడారి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ విజయానికి కృషిచేయాలని పిలుపు ఇచ్చారు. ప్రజా సమస్యలతో పాటు కార్యకర్తల సమస్యలను కూడా పరిష్కరిస్తానని ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించాలని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే ప్రజా మద్దతు తమకు పుష్కలంగా ఉందని దానిని కార్యకర్తలు అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు సర్వసిద్ధి సాయిలత, ఎర్రికుమార్ ఎలమంచిలి గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# టాటా ఎఐఎ ఓట్ కన్నెక్టో తైయార్ ప్రచారం ప్రారంభం

జగదాంబ, మే 7, ప్రభాతవార్త

ప్రముఖ జీవితభీమా సంస్థ టాటా ఎఐఎ, జీవిత ఓటర్‌కనెక్టో తైయార్ పేరుతో ఒక విస్తృత సోషల్ మీడియా ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం యువభారతీయులను, ముఖ్యంగా మొదటిసారి ఓటర్లు, వెంటనే ఓటువేయడానికి తమను తాము నమోదుచేసుకోమని ప్రోత్సహించడంతో పాటు ఎన్నికల రోజున తమ సంబంధిత ప్రదేశంలో ముందుకు సాగి ఓటు వేయమని కోరుతుంది. వర్యావరణ అనుకూలత, రహదారి భద్రత , సైబర్ అవగాహన వంటి విషయాలపై అధిక ఆసక్తిని జెన్‌జెడ్ ప్రదర్శిస్తున్న సమయంలో దేశ భవిష్యత్తును రూపొందించడంలో వారు పోషించే కీలకపాత్రను టాటా పోషిస్తుంది.

# రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం తథ్యం!

- రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త



మన రాష్ట్రంలతో కూడా ఎన్డీయే సారథ్యంలోని డబుల్ ఇంజిన్ సర్కారే ఏర్పాటవుతుందని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు జోష్యం చెప్పారు. మంగళవారం లాసన్స్ బే కాలనీ నగర్ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నగర బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ధర్మవరంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన పర్యటనతోను ప్రధానమంత్రి రాజమండ్రి, అనకాపల్లిలో చేసిన పర్యటనలకు వచ్చిన ప్రజా స్పందనల వల్ల రాష్ట్రంలో కూడా ఎన్డీయే ఆధ్వర్యంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు ఖాయమైం దన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో అవినీతి మచ్చ అంటని రాజకీయ నేత నరేంద్రమోడీ అని అన్నారు. గత 10 సంవత్సరాల పాలనలో ఎక్కడా ఎటువంటి అవినీతి లేకుండా దేశ ప్రగతికి తోడ్పడ్డారని కొనియాడారు. రాష్ట్రంలో జరిగిన ఇసుక మాఫీయి మద్య మాఫియా, భూ మాఫియాల గురించి అనకాపల్లిలో మోడీ చేసిన విమర్శలకు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వాటిని కేంద్రంలోని బీజేపీ సర్కార్ మీదకే నెట్టడం గర్హనీయమన్నారు. అత్యంత పారదర్శకంగా పాలించిన నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని విమర్శించడానికి కాంగ్రెస్ సహితం వెనుకాడతోందిని అటువంటిటప్పుడు పిల్ల కాంగ్రెస్ అయిన వైసీపీ తమపై విమర్శలు చేయడం బాధ్యతా రహిత్యమన్నారు. గతంలో కే ంద్రంలో తమకు 303 లోక్‌సభ స్థానాలు వచ్చినప్పుటికి ఆంధ్రప్రదేశ్ నుంచిలోక్స భ ప్రాతినిధ్యం లభించనుందన్నారు. ఇంతవరకు జరిగిన వికసిత భారత్ లానే ఇకనుంచి వికసిత ఆంధ్రప్రదేశ్ కూడా సాకారం కానుందని ఆయన భరోసా ఇచ్చారు. సమావేశంలో నగర బీజేపీ నాయకులు వంశీయాదవ్ సేనపతి మహేష్ కరణంరెడ్డి నరసింహారావు ,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ విజయానికి సైనికుల్లా పనిచేయండి

విశాఖపట్నం, మే 7 ప్రభాతవార్త

ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున కార్యకర్తలు అందరూ సైనికుల్లాపనిచేయాలని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కుమార్ పిలుపు నిచ్చారు. జీవీఎంసీ మాజీ కొర్పొన్ సభ్యులు బెహర భాస్కరరావు ఆధ్వర్యంలో 91, 92 వార్డుల కార్యకర్తల సమావేశంలో పశ్చిమ నియోజకవర్గం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మేనిఫెస్టో అంశాలను వివరిస్తూ ప్రచా రంలో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టో నవరత్నాలు ఎలాగైతే అమలు చేసాము 2024 ఎన్నికల మేనిఫెస్టో భూటకమని 2014లో చంద్రబాబు ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. గత పదేళ్లగా ఎమ్మెల్యేగా గణబాబు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. పశ్చిమనియోజకవర్గంలో ప్రజలందరూ మద్దదతు వైసీపీ పార్టీగా ఉందని విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడి పని చేసేవారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. నియోజకవర్గం ప్రజలకు జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెసోట గురించి వివరించి ఓటును అభ్యర్ధించాలని కాంయ్కర్తలకు పిలుపునిచ్చారు. అబ్జర్వర్ పేడాడ రమణికుమారి పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు ఒప్పుకోలేదు

గాజువాక, మే 7, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణకు తాను ఒప్పుకోలేదు కాబట్టి ఇప్పటివరకు ఆగిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గాజువాకలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తే ప్లాంటును అమ్మేయడానికి ఆమోదం తెలిపినట్టే అవుతుందని, ఆ తర్వాత తాను ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడలేనని జగన్మోహన్ రెడ్డి అన్నారు. అదే అమర్నాథ్‌కు ఓటేసి గెలిపిస్తే ప్లాంట్ ప్రైవేటీకరణకు తామంతా వ్యతిరేకమని ప్రజల నుంచి ఒక మేసేజ్ కేంద్రానికి వెళ్తుందని జగన్మోహన్ రెడ్డి వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్‌కు మద్దతుగా జగన్మోహన్ రెడ్డి సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొరపాటున గాజువాక ప్రజలు ఎన్డీఎకి ఓటేస్తే, దాన్ని కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ విక్రయానికి రెఫరెండంగా తీసుకుంటుందని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అమర్నాథుడ్ని గెలిపిస్తే ఈ ప్రాంతానికి మంచి జరుగుతుందని ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైల్వేజోన్ భవనాల కోసం భూములు ఇచ్చామని, కావాలనేవాళ్లు తీసుకోవడంలేదని, కూటమి నాయకులు రాష్ట్ర ప్రజలపై కపట ప్రేమ చూపిస్తారని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి అమర్నాథ్‌కు విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేసిన జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకుని నవరత్నాలను ప్రవేశ పెట్టి 99శాతం అమలు చేశారని చెప్పారు. తమ కుటుంబాలలో మంచి జరిగితేనే తనకు ఓటు వేయమని చెప్పిన దమ్మున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, స్వతంత్ర భారతదేశంలో ఇటువంటి ప్రకటన ఏ ముఖ్యమంత్రి కానీ ప్రధానమంత్రి కానీ చేయలేదని అమర్నాథ్ చెప్పారు. స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణ, రైల్వే జోన్ అంశాలపై ప్రధాని మోదీ ఎటువంటి వివరణ ఇవ్వకుండానే జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారని అమర్నాథ్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆయన సారథ్యంలోని ప్లాంట్ ప్రవేటీ కాకుండా పోరాటం సాగిస్తామని అమర్నాథ్ స్పష్టం చేశారు. తన తండ్రి తాత ఈ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తించుకుని తనను ఎన్నికలలో దీవించాలని కోరారు. గంగవరం నిర్వాసితుల సమస్యలను కార్మికుల సమస్యలను, అలాగే స్టీల్‌ప్లాంట్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పార్టీ వివిధ విభాగాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# 30వ వార్డు కుమ్మరి వీధిలో వంశీకృష్ణ ప్రచారం

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త



30వ వార్డు కుమ్మరి వీధిలో డొక్కర మౌనిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దక్షిణ నియోజక వర్గం కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనినవాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ఉన్న ప్రతిసమస్యను పరిష్కరిస్తానని, రాబోవు రోజులలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్టు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సేవే ధ్యేయంగా రాజకీ యాలలో వున్నానని, నేను ఎటువంటి అవినీతి చేయనన్నారు. గ్లాజు గ్లాసు గుర్తుపై ఓటు తనకు సైకిల గుర్తుపై ఓటు ఎంపి అభ్యర్థి శ్రీభరత్‌కు ఓటు వేసిగెలిపించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ శేషులత, స్దానిక వార్డు టీడీపీ అధ్యక్షులు రమణ, టిడిపి బిజెపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు ప్రజాస్వామ్య నిర్దేశకులు

జగదాంబ, మే 7, ప్రభాతవార్త:



న్యాయవాదులు ప్రజాస్వామ్య నిర్ధేశకులని, సామాజిక నిర్మాతలని ఈ దేశపు పునరుజ్జీవనంలో న్యాయవాదుల పాత్ర ఎంతో సంతరించుకుందని విశాఖనగరానికి చెందిన నాయయవాది విశాఖపట్నం దక్షిణం బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కదిరిరాము పేర్కొన్నారు. విశాఖపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ ఆవరణలో న్యాయవాదులతో కలయిక కార్యక్రమంలో కదిరిరాము పాల్గొని న్యాయవాదులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కదిరిరాము మాట్లాడుతూ సాటి న్యాయవాదుల బ్యాలెట్ సీరియన్ నెంబర్1లో ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలనితన పాతికేళ్ళ న్యాయవాదాన్ని, రాజకీయ సంవాదాన్ని మేలవించి మెరుగైన సేవలందిస్తానని పేర్కొన్నారు. సామాన్యుల, మధ్యతరగతి ప్రజల రాజ్యాధికారమే లక్ష్యంగా, మాన్యశ్రీ కాన్సీరామ్ నేతృత ంలోపూలే, అంబేడ్కర్ ఆశయసాధన మేరకు బిఎస్పీ ఏర్పడిందన్నారు.న్యాయవాదులు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. అధ్యక్షుడు బెవరసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి దంతి నరేష్‌కుమార్ ,న్యాయవాదులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద సంస్థ మజ్జిగ మొబైల్ చలివేంద్రం

జగదాంబ, మే 7, ప్రభాతవార్త



వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో మొబైల్‌చలివేంద్రాన్ని ఎక్కువరద్దీగా ఉండే కూడళ్ళుఅయిన జగదాంబసెంటర్, పూర్ణామార్కెట్,జిల్లాపరిషత్ జంక్షన్‌లలో మొత్తం 2000 మందికి, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జహీర్ అహ్మద్ మజ్జిగ పంపిణి చేసారు.న ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు చాలా తీవ్రంగా ఉండడం వలన వివేకానంద సంస్థ వారు ఈ మొబైల్ చలివేంద్రాలను ఏర్పాటుచేసి ప్రజలకు ఉపశమనం కోసం మొబైల్‌చలివేంద్రం ద్వారా మజ్జిగను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ పంపిణి కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, వివేకానందసంస్థ సభ్యులు, టూ య్షన్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అనకాపల్లికి విచ్చేసిన ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిసి నమస్కరిస్తున్న టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్. - అనకాపల్లి, ప్రభాతవార్త

# తెల్లదొరలగుండెల్లో పితూరి..'అల్లూరి'..!

## మంపలో ఘనంగా మన్నెంవీరుడు వర్ధంతి

కొయ్యూరు, మే7, ప్రభాతవార్త



తెల్లదొరల గుండెల్లో పితూ రి పుట్టించిన విప్లవవీరుడు మన్నెం వీరుడు అల్లూరి సీతా రామరాజు అంటూ పలువురు వక్తలు కొనియాడారు. మంగ ళవారం మండలంలోని మం పలో అల్లూరిసీతారామరాజు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధ ర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన పలువురు నేతలు మాట్లాడుతూ -దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన ఎంతోమంది వీరుల్లో అల్లూరి సీతారామరాజు మొదటి వరసలో ఉంటారని కొనియాడారు. మన్యప్రజలకు అల్లూరి సీతారామరాజు ఆరాధ్యదైవంగా మారారన్నారు. అల్లూరిసీతారామరాజు యువజన సంఘ ప్రతినిధులు శ్యామలవరలక్ష్మి, మాకాడబూ ర్గలయ్య, టిడిపినేత బి.శివరామరాజు, కురుజుశ్రీ నుబాబు పాల్గొన్నారు.

# భారత్‌పే వన్‌ను విడుదల చేసిన భారత్‌పే

ఆరిలోవ, మే 7, ప్రభాతవార్త

ఫిన్‌టెక్ పరిశ్రమలో భారతదేశపు అగ్రగామి సంస్థ అయిన భారత్‌పే, పిఓఎస్, క్యూ ఆర్ స్పీకర్‌లను ఒకే పరికరంలోకి అనుసంధానించే భారతదేశపు మొట్టమొదటి ఆల్-ఇన్-వన్ చెల్లింపు ఉత్పత్తి అయిన భారత్‌పే వన్‌ను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ వినూత్న ఉత్పత్తి వ్యాపారుల కోసం లావాదేవీలను క్రమబద్ధీకరించడానికి రూపొందించబడింది. విస్తృత శ్రేణి డెబిట్, క్రెడిట్ కార్డ్‌లతో కూడిన సాంప్రదాయ కార్డ్ చెల్లింఉ అవకాశాలతో పాటుగా డైనమిక్ మరియు స్టాటిక్ క్యూఆర్ కోడ్, ట్యాప్- అండ్-పే సహా బహుముఖ చెల్లింపు అంగీకార ఎంపికలను అందిస్తుంది. మొదటి దశలో 100 కిపైగా నగరాల్లో ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకురావాలని కంపెనీ యోచిస్తోంది. ఈ తరువాత 6 నెలల్లో 450 కిపైగా నగరాలకు మరింతగా విస్తరించనుంది. ఈ ఆవిష్కరణపై భారత్‌పే సీఈఓ నలిన్ నేగి మాట్లాడుతూ భారత్‌పే వన్‌తో, డిజిటల్ చెల్లింపుల ల్యాండ్‌స్కేప్‌ను సమూలంగా మార్చే మరో వినూత్న ఉత్పత్తిని మేము తీసుకువచ్చామని, ఇది దేశవ్యాప్తంగా మిలియన్ల మంది ఆఫ్‌లైన్ వ్యాపారులకు సామర్థ్యాన్ని సౌకర్యాన్ని పెంచుతుందన్నారు.

# అక్షయ తృతీయ కోసం ఫోన్‌పే అందిస్తున్న గ్యారెంటీడ్ క్యాష్‌బ్యాక్ ఆఫర్

## 24కె డిజిటల్ గోల్డ్ వన్‌టైమ్ కొనుగోలు పై 2వేల రూపాయలు క్యాష్‌బ్యాక్

అల్లిపురం, మే 7, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ ఫోన్‌పే ఈసంవత్సరం అక్షయ తృతీయ సందర్భంగా ఆఫర్‌ను ప్రకటించింది. ఈపండుగను యూజర్లకు మరింత మార్చింది మే 10 నుంచి4 ఫోన్‌పే యాప్‌లో గోల్డ్‌ను కొనుగోలు చేస్తే 2వేల వరకు క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చు. వేయి విలువ చేసే గోల్డ్‌ను ఆర్డర్ చేయాలి ఫోన్‌పేలో మాత్రమే వర్తిస్తుంది. యూజర్లు పిపి ఐ, యుపిఐ లైట్ క్రెడిట్ డెబిట్ కార్డ్‌లు వాలె ట్ గిఫ్ట్ కార్డ్‌ల వంటి అనేక రకాల పేమెంట్ పద్ధతుల ద్వారా పేమెంట్ చేయవచ్చు. గోల్‌కాయిన్‌పై అదనపు 2శాతం, డిసోక్కంట్, ప్లైయిన్ ఆభరణాలపై 10శాతం డిస్కౌంట్, ఎంఐఎంటిసి, పిఏఎంపిల నుంచి అత్యధిక స్వచ్ఛత కలిగగిన గోల్డ్‌ను ఫోన్‌పే అందిస్తుంది. భాగస్వాములు అందిస్తున్న 99.99 శాతం స్వచ్ఛత ఉందనే ధృవీకరణ, 24కె డిజిటల్ యూజర్లు కొనుగోలు చేయవచ్చు.ఇన్సూరెన్స్, మజూరీ ఛార్జీలు ఉండవు, ఉచిత బ్యాంక్ గ్రేడ్ గోల్డ్ వన్‌టైమ్ కొనుగోలు సౌకర్యంతో పాటు సిప్ రూపంలోనూ డిజిటిల్ పెట్టుబడిపెట్టే అవకాశాన్ని ఫోన్‌పే ఇస్తొంది. మా బ్రాండ్‌పై ఎల్లప్పుడూ ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది.

# ట్రాచెల్ డైలేషన్‌తో రోగి ప్రాణాలు కాపాడిన వైద్యులు

జగదాంబ, మే 7, ప్రభాతవార్త



శ్వాసతీసుకోవడంలో 59ఏళ్ళ మహిళారోగి పదిరోజులుగా ఇబ్బంది పడుతు మెరుగైన చికిత్స నిమిత్తం మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ కరుణాకర్ పాధే డైరెక్టర్, కార్డియోథొరాసిక్, వాస్క్యులర్ సర్జన్‌ను సంప్రదించారు. వెంటనే సర్ కేసును పల్మనాలజిస్ట్ డాక్టర్ సత్యపద్మజకి రిఫర్ చేసారు.ఆమెకు తగిన పరీక్షలు నిర్వహించిన డాక్టర్ రోగికి ట్రాచల్ స్టేనోసిస్ ఉన్నట్టు నిర్ధారించారు. ఇటువంటి పరిస్థితి అరుదైనప్పటికి శ్వాసకోశ పనితీరుపై ఆమెకు తగిన వైద్యపరీక్షలు నిర్వహించిన డాక్టర్ రోగికి ట్రాచల్ స్టెనోసిస్ ఉన్నట్టు నిర్ధారించి అక్కడి ఛీఫ్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, పల్మనాలజిస్ట్‌లు, డాక్టర్ సుధీర్‌థాలే, డాక్టర్ సత్యపద్మజ, డాక్టర్ మోనిషాసిల్లా, డాక్టర్ రాజశేఖర్ నేతృత్వంలోని అనస్థీషియా విభాగం సాధారణ అనస్థీషియా కింద శ్వాసనాళాన్ని బెలూన్ ద్వారా ట్రాచల్ డైలేషన్ ప్రక్రియను నిర్వహించి రోగి శ్వాస సమస్యలను సమర్ధవంతంగా తగ్గించింది అనంతరం రెండురోజుల్లో డిశ్చార్జ్ చేసారు. అనంతరం పేషెంట్ అటెండర్ మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులుగల మెడికవర్ హిస్పిటల్‌స యాజమాన్యానికి, డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.

# గుండెపోటుతో హెచ్ఎం బైరాగి మజ్జి మృతి

పాడేరు,మే7,ప్రభాతవార్త:



జికెవీధి మండలం సప్పర్ల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానోపా ధ్యాయులుగా విధుల్లో ఉంటూ గత కొంత కాలంగా సెలవులో ఉన్న బైరగి మజ్జి మానసిక ఒత్తిళ్లకు గురై విశాఖపట్నంలో గుండెపోటుతో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. మృతి చెందిన ప్రధానోపాధ్యాయులు బైరాగి మజ్జి స్వగ్రామమైన హుకుంపేట మండలం సుకూరు గ్రామానికి విశాఖపట్నం నుంచి ఆయన పార్థివాదేహాన్ని తరలించారు.బుధవారం సుకూరు గ్రామంలోమృతుడు ప్రధానోపాధ్యాయులు బైరాగి మజ్జి అంత్యక్రియలను నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు.బైరాగి మజ్జి మృతి వార్త సమా చారం తెలుసుకున్న ఉపాధ్యాయు లు,ఉద్యోగులు ధిగ్బ్రాంతికి గురయ్యారు. సప్పర్ల హెచ్ఎం బైరాగి మజ్జి మరణ ం ముమ్మాటికీ అధికారులు హత్యేనంటూ గిరిజన ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించింది.అధికారులు మానసిక వేదింపులు తట్టుకోలేక మజ్జి మరణించారని గిరిజన ఉద్యోగులు సంఘం, ఉపాధ్యాయ,ప్రజా సంఘాలు ఆరోపించారు.దీనిని గిరిజన ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.మజ్జి మరణానికి అదికారులే బాధ్యత వహించాలని,అంతేకాకుండా గిరిజన ఉద్యోగులపై అధికారులు వేదింపులు మానుకోవాలని ప్రధానోపాధ్యాయులు బైరాగి మజ్జి మృతి తీరని లోటని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని గిరిజన ఉద్యోగుల సంఘం,ఉపాధ్యాయ,ప్రజా సంఘాలు తెలియజేసారు.

# బలపడుతున్న గీత

అరకులోయ, మే 7, ప్రభాతవార్త

అరకు పార్లమెంటు స్థానంలో బీజేపీ అభ్యర్థి, మాజీ ఎంపీ కొత్తపల్లి గీత రోజు రోజుకూ బలపడు తున్నారు. 2014 ఎన్నికలలో వైసీపీ అభ్యర్థిగా అరకు నుంచి గెలిచిన ఆమె ఇప్పుడు బీజేపీ తరపున బరిలోకి దిగి పాత పరిచయాలతో పావులు కదుపుతూ ప్రచారంలో మిగిలిన వారి కంటే స్పీడ్‌గా ఉన్నారు. బీజేపీతో పాటు మిత్ర పక్షాలకు అన్ని నియోజక వర్గాలతోనూ బలమైన క్యాడర్ ఉండడం ఆమెకు కలిసి వస్తోందనే చెప్పాలి.

## కనిపించని తనూజా రాణి

వైసీపీ టికెట్ పొందిన అరకు శాసనసభ్యుడు శెట్టి ఫల్గుణ కోడలు తనూజారాణి ప్రచారంలో పెద్దగా కనిపించడం లేదు. ఫల్గుణ మీద వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఆయనకు వైసీపీ టికెట్ నిరాకరించి కోడలికి ఇచ్చింది. అయితే, అయనపై ఉన్న వ్యతిరేకత ఆమెపైనా వ్యక్తమయ్యే అవకాశాలు కనిపిస్తు న్నాయి. అభ్యర్థి కొత్త కావడం అరకుతో పాటు మిగిలిన ఆరు అసెంబ్లీలలో తిరగాల్సిరావడం కూడా సమస్యగానే ఉంది. అసెంబ్లీ అభ్యర్థులతో సమన్వయం చేసుకొని పర్యటనలు చేయాల్సి వస్తోంది.

## వైసీపీని వెంటాడుతున్న అసమ్మతి...

బహిర్గతం కాని అసమ్మతి వైసీపీని వెంటాడుతోంది. గత ఎన్నికలలో 52 శాతం ఓట్లతో రెండు లక్షలకుపైగా మెజారిటీతో గెలిచిన అరకు ఎంపీ గొట్టేటి మాధవికి అకారణంగా సీటు నిరాకరించారు. తొలుత అరకు అసెంబ్లీకి ఎంపిక చేసి కారణం లేకుండా ఏ సీటు లేకుండా చేయడం పట్ల ఆమె వర్గీయులతో వ్యతిరేకత వ్యక్తమౌతోంది. పాడేరు శాసన సభ్యురాలు కె.భాగ్యలక్ష్మీకి చివరి నిముషంలో టికెట్ నిరాకరించడం నిరాశకు గురిచేసింది. పాడేరు టికెట్‌పై ఆశ పెట్టుకొన్న మాజీ మంత్రి పసుపులేటి బాలరాజుకు గానీ, ఆయన కుమార్తెకు గానీ టికెట్ దక్కపోవడం అసంతృప్తికి కారణమైంది.

## సీపీఎం ఎవరి ఓటు చీల్చుముందో?..

అరకు పార్లమైంటు నుంచి సీపీఎం తరపున పాచిపెంట అప్పలనర్స పోటీచేస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో గిరిజన ఉద్యమాలతో సీపీఎం బలంగానే ఉంది. అయితే, ఆ బలం పార్టీని గెలిపించలేదని, ఓట్లు చీల్చడం ద్వారా ప్రత్యర్థుల గెలుపు ఓటములను ప్రభావితం చేయగలదని భావిస్తున్నారు. ఏ మాత్రం చెప్పుకోదగ్గ విధంగా త్రిముఖ పోటీ జరిగినా అది బీజేపీ అభ్యరి కొత్తపల్లి గీతకే అనుకూలంగా అవుతుందని భావిస్తున్నారు.

## విశాఖ నిర్మాణ రంగానికి పూర్వ వైభవం తీసుకువస్తాం..

**వైసిపి ప్రభుత్వ హాయాంలో నిర్మాణ రంగం కుదేలు ఇసుక నుండి అనుమతుల వరకు అవినీతి -వైసిపి ప్రభుత్వం కూల్చడమే కాని కట్టింది మాత్రం లేదు -భవన నిర్మాణ కార్మికులకు 25 లక్షల భీమా సౌఖర్యం -నాటి తెలుగుదేశం పార్టీ పరిస్థితులు తిరిగి తీసుకువస్తాం**

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

విశాఖ నిర్మాణ రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తామని కూటమి పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. మధుర వాడలో బిల్డర్స్ అసోసియేషన్, భవన నిర్మాణ కార్మికులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కూటమి భీమిలి అభ్యర్థి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్నారు. నిర్మాణ రంగంలో ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న అభ్యర్థులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో ముఖ్యంగా చిన్న భవనాలు అపార్ట్ మెంట్లు నిర్మాణం చేపట్టే వారు అనేక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చిందని భరత్ విమర్శించారు. ఇసుక కొరత, సిమెంట్, స్టీల్ ధరలు అదుపులో లేకపోవడం, అనుమతుల వరకు అన్ని దశల్లో అవినీతితో పాటు ఆలస్యం చేస్తుండటంతో భవనాల నిర్మాణం వ్యయం మరింత పెరిగి నిర్మాణ దారులు నష్ట పోవలసి వస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత కృత్రిమ ఇసుక కొరత సృష్టించడంతో భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిందన్నారు. పనులు లేక కార్మికులు వలసలుదారాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. నిర్మాణ రంగం అభివృద్ధి సాధిస్తేనే ఏ రాష్ట్రమైన పురోగతి సాధిస్తుందన్నారు. కాని వైసిపి ప్రభుత్వంలో కూల్చివేతలే తప్పితే నిర్మాణాలు మాత్రం లేవన్నారు. భవన నిర్మాణ కార్మికులను దృష్టిలో ఉంచుకుని 25 లక్షల భీమా పాలసిని కూటమి పార్టీలు మేనిఫెస్టోలో పెట్టామన్నారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖలో వచ్చిన అనేక పరిశ్రమలు కంపెనీలు వెనక్కి వెళ్లిపోవడంతో నిర్మాణ దారులతో పాటు భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోవలసి వచ్చిందని విమర్శించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తిచేయడం ద్వారా నిర్మాణ రంగంలో అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేసారు.. భోగాపురం– విశాఖ మధ్య ఉన్న భీమిలి ప్రాంతం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో అనేక కంపెనీలు ఇక్కడకు వచ్చే అవకాశం ఉందని వాటిని అంది పుచ్చుకోవడం ద్వారా నిర్మాణ రంగం పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా 300 మందికి పైగా భవన నిర్మాణ కార్మికులు భరత్ గంటా సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈకార్యక్రమంలో మధుర వాడ బిల్డర్స్ అసోసియేషన్ నుండి పోతిన శివ, శ్రీధర్‌తో పాటు పలువురు భవన నిర్మాణ దారులు కార్మికులు పాల్గొన్నారు.

## జోరు వానలోనూ కొత్తపల్లి గీత ప్రచారం

**రంపచోడవరంలో బ్రహ్మరథం -అడుగు అడుగున హారతులు**

రంపచోడవరం, మే 7, ప్రభాతవార్త



జోరువానలోనూ అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రంపచోడవరం నియోజకవర్గం, గంగవరం మండలం ముజ్జేరు గ్రామంలో ప్రచార రథంపై నుంచి ఆమె ఓటర్లతో మాట్లాడారు. అనంతరం ఆ గ్రామంలోని రాములోరి గుడి ఆవరణలో మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల్నే గెలిపించాలని కోరారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో పాటు ఆ ప్రాంత ప్రజలకు వందనాలు తెలిపారు. అనకాపల్లిలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ తనను ఆశీర్వదించడం చాలా గర్వంగా ఉందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రశంసించారని గుర్తు చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని, దళితుల్ని చంపి డోర్ డెలివరీ చేసిన వాళ్లను రాజకీయ నేతలుగా చెలామణి చేస్తున్నారని విమర్శించారు. అన్ని చోట్లలానూ ఈ ప్రాంతంలోనూ గంజాయి రాజ్యమేలుతోందని, గిరిజనుల మీద నిందలేస్తూ, పెద్దలు మాత్రం పబ్బం గడుపుకొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో రంపచోడవరం ప్రాంతంలో జనసేనాని పవన్ కల్యాణ్ సభ ఏర్పాటు చేయించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు వేర్వేరు బ్యాలెట్లలో వరుస సంఖ్య–3వ నంబర్ వచ్చిందని, త్రిశూలం వలె టీడీపీ, బీజేపీ, జనసేన ఈ మూడు పార్టీలు కలిశాయని ఓటర్లంతా మమ్మల్ని దీవించి కూటమి పార్టీల అభ్యర్థుల్నే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## అందరి సంక్షేమాన్ని కాంక్షించే జగనన్నకు అండగా ఉందాం..

**వాహనమిత్ర ద్వారా డ్రైవర్లకు భరోసా కల్పిస్తున్న సిఎం జగన్ -ట్రక్కు యాజమాన్యాల సమస్యలపై దృష్టి సారిస్తాం -విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ**

గాజువాక, మే 7, ప్రభాతవార్త

అన్ని వర్గాల సమస్యలపై సమగ్ర అవగాహన, వాటిని పరిష్కరించాలన్న తపన ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. గాజువాక కూర్మన్నపాలెంలో మంగళవారం రావాణా మోటార్ ట్యాంక్ ట్రక్స్ఓనర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో గాజువాక అసెంబ్లీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనమిత్ర పథకం ద్వారా ఇంతవరకు అందిస్తున్న లబ్ధిని ఇకపై లారీ యజమానులకు కూడా వర్తింప చేస్తామని, ప్రమాద బీమా పరిమితిని పది లక్షల వరకు పెంచుతూ మెనిఫెస్టోలో పొందుపరిచిన అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి ఒక్కరి విస్తృత ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకునే తత్వం వైయస్ జగన్ మోహన్ రెడ్డిదని ఆమె పేర్కొన్నారు. విశాఖను రాజధానిగా చేసుకుని అభివృద్ధి చేసుకుంటే, విస్తారమైన సదుపాయాలు, అనేక మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. తనకు అవకాశమిస్తే గాజువాక ప్రాంతంలో ట్రక్కు నిర్వాహకులు ఎదుర్కొంటున్న పార్కింగ్ సమస్యలు, ఇక్కడ ఉన్న టోల్ గేట్ సమస్య తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని భరోసా ఇచ్చారు. విశాఖను అభివృద్ధి చేసుకుని, ఉత్తరాంధ్రకు దిక్సూచిలా తయారు చేసుకోడానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ఆయన ప్రతినిధులుగా ఎన్నికల్లో పార్లమెంటుకు పోటీ చేస్తున్న తనకు, గాజువాక నుంచి అమర్ నాథ్ ను ఓటు రూపంలో ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే గురునాథ రెడ్డి, అసోసియేషన్ నాయకులు టి.కృష్ణమూర్తి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవ విగ్రహాలుగా కులాల కార్పొరేషన్లు

**సామాజిక వర్గాలను జగన్ అవమానించారన్న గంటా**

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం హాయాంలో కులాల కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి అవమానించారని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. సరైన కార్యాలయాలు, కనీస నిధులు లేక ఈ ఐదేళ్ల కాలంలో ఏ సామాజిక వర్గానికి న్యాయం చేయలేదని విమర్శించారు. మధురవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన నగరాల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ కీలకమైన మధురవాడ ప్రాంతంలో ఇబ్బందిని నగరాల సామాజిక వర్గం నుంచి గతంలో చట్ట సభల ప్రాతినిధ్యం వహించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నగరాలకు కళ్యాణ మండపం నిర్మిస్తామని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హాయాంలో అభివృద్ధి అనే మాటను ప్రజలు మర్చిపోయారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధిని పట్టాలు పూర్తి చేస్తామన్నారు. విశాఖ పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ తమ చెప్పు చేతల్లో ఉంటూ ప్రజలు బానిసలుగా బతకాలని వైసీపీ కోరుకుంటోందని ధ్వజమెత్తారు. అయిదేళ్లలో యువతకు సరైన ఉపాధి చూపించలేని ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదన్నారు. ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉండాలంటే వైసీపీని ఓడించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి భీమిలి ఇంచార్జీ కోరాడ రాజబాబు, జనసేన నాయకులు చంద్రరావు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సీఎం రమేష్ ..

**ఉమ్మడి పక్షాల నాయకుల్లో జోష్..**

నర్సీపట్నం, మే 7, ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారంలో అనకాపల్లి పార్లమెంట్ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రతీరోజూ సుడిగాలి పర్యటన చేస్తూ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తూ ఉమ్మడి పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపుతున్నారు. ప్రచారంలో భాగంగా రమేష్ ఉమ్మడి జిల్లాలో అనకాపల్లి పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. అలాగే అల్లూరి సీతా రామరాజు వర్థంతి సందర్భంగా నర్సీ పట్నం అసెంబ్లీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో గొలుగొండ మండలం కృష్ణదేవి పేటలోగల అల్లూరిసీతారామరాజు సమాధిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి సేవలను కొనియాడారు. అల్లూరి చిహ్నంగా భీమవరంలో ప్రధాని నరేంద్రమోదీ దేశభక్తితో అల్లూరి సీతారామరాజు పెద్ద విగ్రహాన్ని స్థాపించి, ప్రపంచ స్థాయిలోనే అల్లూరి సీతారామరాజు చేసిన స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని గుర్తించేలా చేశారన్నారు. అనంతరం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎవరికి కూటమి అయిన బీజేపీ, టీడీపీ, జనసేన అభ్యర్థులను గెలిపించి ముచ్చటగా మూడవసారి మోదీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. కేంద్రంతో మంచి సంబంధాలు కలిగిన వ్యక్తిగా తాను ఈ ప్రాంతానికి పరిశ్రమలు, నీటి ప్రాజెక్టులు, యువతకు ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. నర్సీపట్నం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి అయ్యన్నపాత్రునికి ఎంతో అనుభవం ఉన్న నాయకునిగా మంచి పేరు ఉందని, కనుక పార్లమెంట్ అభ్యర్థిగా తనకు కమలం గుర్తుపై, అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి అయ్యన్నపాత్రుడు కు టీడీపీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. రాత్రి 7గం.లకు నర్సీపట్నం వేములపూడి గ్రామంలో బహిరంగ సభలో పాల్గొన్నారు. మరోవైపు... అనకాపల్లి ఎన్నికల కార్యాలయం లో సీఎం రమేష్ తనయుడు రిత్విక్ ఆధ్వర్యంలో పలువురు ఇతరపార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలియచేసి బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముత్యాలపాప, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు పాల్గొన్నారు.

## మీరు మాకు కావాలి... మీరే రావాలి

**మీ విజయమే లక్ష్యంగా పనిచేస్తాం -ఆత్మీయ సమావేశంలో పల్లాకు ముస్లింల భరోసా...మద్దతు**

గాజువాక, మే 7,ప్రభాతవార్త

గాజువాక ప్రాంత ముస్లింలతో నియోజకవర్గ కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా ముస్లిం కమిటీల నుంచి వందలాదిగా తరలివచ్చి ఆయనకు మద్దతు తెలిపారు. గాజువాక తెదేపా కార్యాలయంలో హాఫిజ్ రెహమాన్ నిర్వహణలో మంగళవారం జరిగిన సమావేశంలో జనసేన, బీజేపీ, తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ తాను గాజువాక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముస్లింలను కుటుంబ సభ్యులుగా చూస్తానని వారిపై ఎప్పుడూ ప్రేమాభిమానాలు ఉంటాయన్నారు. తన హయాంలో చేసిన అభివృద్ధిని ఈ సందర్భంగా వివరించారు. ఎల్బీ నగర్ మజీద్, షీలా నగర్ మజీద్‌లకు స్థలం, ఈద్గాలో ఫ్లోరింగ్, స్మశాన వాటికల అభివృద్ధి వంటివి ఎన్నో చేశామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. భాజపాతో జత కట్టడం అనేది రాష్ట్ర అభివృద్ధి కోసమేనని చెప్పారు. ఈ విషయంలో అపోహలను పక్కన పెట్టి కూటమి విజయానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ముస్లింలకు ఏ కష్టం వచ్చినా కుటుంబ సభ్యుడిగా మీ ముందుంటానంటూ వారికి భరోసానిచ్చారు. పల్లా మాట్లాడిన అనంతరం ముస్లింలంతా ముక్తకంఠంతో మీరే రావాలి... మీ పాలనే కావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బడా బాబు, రహమాన్, మదీనా వలి, ముర్తాజా, మూస, ముత్తుజ, బాబా, లంకా లత, ఆశ తదితరులు పాల్గొన్నారు.

అనితమ్మకు తిరుగులేదు.. ఆ నమ్మకం స్పష్టంగా ఉంది...

## పేట టిడిపికి కంచుకోట కావాలి.. అనితమ్మను ఆశీర్వదించిన చంద్రబాబు..

నక్కపల్లి, మే 7, ప్రభాతవార్త



పార్టీకి ఎనలేని సేవ చేసిన వంగలపూడి అనితమ్మను ఊహించిన మెజార్టీతో గెలిపించి పేట అంటే టిడిపి కి కంచుకోటగా నిరూపించాలని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనితను ఆశీర్వదిస్తూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనకాపల్లిలో జరిగిన మోడీ సభలో అనిత కోసం ఆయన మాట్లాడుతూ మీరు ఏమి చేసినా నన్నేమీ చేయలేరంటూ దూసుకుపోతూ టిడిపిలో అగ్రభాగాన ఉంటూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిందని, అందుకోసమే ఆమె కష్టం ఫలించబోతుందని చంద్రబాబు చెబుతూ అనిత గెలుస్తుంది అందులో ఎటువంటి సందేహం లేదని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. పార్టీకి ఎనలేని సేవలు చేసిన అనితను పేటలో అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆమెకి మా ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని చంద్రబాబు చెప్పారు.

## చంద్రబాబూ...ఇంత నీచుడివా

**రైతులు, విద్యార్థులు, మహిళలపై కక్షసాధింపు -ఆసరా, చేయూత, విద్యాదీవెన, ఇన్పుట్ సబ్సిడీల కింద నిధుల విడుదలను అడ్డుకున్న బాబు -బీజేపీతో పొత్తు- ఈసీపై ఒత్తిళ్లు, డీబీటీ విడుదలకు అడ్డంకులు : ఉప ముఖ్యమంత్రి బూడి**

అనకాపల్లి, మే 7, ప్రభాతవార్త

రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు ఎంత నీచానికైనా దిగజారుతారని ప్రజల సాక్షిగా రుజువైందని వైసీపీ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు అన్నారు. రాష్ట్రంలోని పేదలపై చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని, అమల్లో ఉన్న పథకాల కింద ప్రజలకు డీబీటీ అందకుండా చంద్రబాబు కుట్రలు పన్నారని అన్నారు. అనకాపల్లి వైఎస్‌ఆర్సీపీ ఎంపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు ఫిర్యాదులతో డీబీటీ పథకాల కింద నిధుల విడుదలకు ఈసీ నిరాకరిస్తోందని, ఇది ఎన్నికల కమిషనా పనా? ఎన్డీయే కమిషనా పనాఅనే అనుమానం రాష్ట్ర పజలకు కలుగుతోంది అన్నారు. ఎందుకంటే చంద్రబాబు ఫిర్యాదులు ఇవ్వడం, వెంటనే ఆ ఫిర్యాదులు పట్టుకుని నిజానిజాలతో సంబంధం లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. వాలంటీర్ల ద్వారా వృద్ధ్యాప్యంతో కదల్లేని పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రతినెలా పింఛన్ ను వారి ఇంటి వద్దకే అందిస్తుంటే, కేవలం చంద్రబాబు, వారి ముఠా ఫిర్యాదులను అడ్డంపెట్టుకుని అడ్డుకున్నారన్నారు. పింఛన్లు తీసుకోవడానికి మండుటెండల్లో లక్షలమంది అవస్థలు పడుతున్నారని, ప్రాణాలు కూడా కోల్పోతున్నారని అన్నారు. ఈ విషయంలో చంద్రబాబు దుష్ట పాత్ర పోషించారని హేళన చేశారు. చంద్రబాబు ఫిర్యాదులపై ఈసీ నిర్ణయం తీరు ఎట్టి పరిస్థితుల్లోనూ సమంజసం కాదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోందన్నారు. ఇక్కడితో ఆగిపోలేదని ఐదేళ్లుగా అమలవుతున్న డీబీటీ పథకాల విషయంలోనూ కూడా చంద్రబాబు, వారి ముఠా ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని నిధుల విడుదలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ పథకాలేవీ కూడా కొత్తవి కావు అని ఐదేళ్లుగా అమల్లో ఉన్నవని, పైగా ఇవి చివరి దశకు వచ్చిన పథకాలని, ఇలాంటి పథకాల కింద నిధులను అడ్డుకోవడం అన్యాయమన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ రూపొందించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఐదో సెక్షన్ పాయింట్ 2లో నిబంధన స్పష్టంగా చెప్తోందని, అమల్లో ఉన్న పథకాలు. అందులోనూ ముగింపు దశకు వచ్చిన పథకాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టంగా చెప్తున్నప్పటికీ... పేదల వ్యతిరేక అయిన చంద్రబాబు తన ఎత్తులను, జిత్తులను ప్రయోగించి, ఈసీపై ఒత్తిడి తెచ్చి అడ్డుకున్నారని, దీనివల్ల లక్షల మంది ఇబ్బందుల్లో పడ్డారన్నారు. ఫీజు రియింబర్స్మెంట్, దాదాపు 9,44,665 మంది విద్యార్థులు విద్యాదీవెన, ఇన్పుట్ సబ్సిడీ, చేయూత, ఈబీసీ నేస్తం, ఆసరా కింద ఇవ్వాల్సిన మిగులు నిధులను కూడా ఇవ్వనీయకుండా చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. ప్రజలందరికీ మేము ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై మీరు రెండుసార్లు బటనొక్కి ఓటు వేయండి, జూన్ 4 తర్వాత మళ్లీ జగనన్న వస్తారు, ఈ డబ్బులు అన్నీ కూడా మీమీ ఖాతాల్లో వేస్తారని భరోసా ఇచ్చారు. ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అలాగే కూటమి అభ్యర్థి కేంద్ర ప్రభుత్వం దన్నుతో తనపై హత్యాయత్నం కు పాల్పడ్డారని అన్నారు. తన గ్రామానికి వచ్చి తన ఇంటిపై దాడికి తెగబడ్డారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్ గాంధీ, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలకా రవి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన మధురవాడ యువత

**పార్టీలోకి స్వాగతం పలికిన గంటా, శ్రీభరత్**

భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం మధురవాడ 6వ వార్డు కు చెందిన 500 మంది యువత మంగళ వారం టీడీపీలో చేరారు. భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ వీరికి పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. విశాఖ పార్లమెం ట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు గరే గురునాథ్ ఆధ్వర్యంలో జరిగిన చేరికల కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గంటాకు మద్దతు పలికిన టాక్సీ డ్రైవర్లు..

పుణ్యక్షేత్రమైన సింహాచలంలో టాక్సీ స్టాండ్ ఏర్పాటుకు భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. టాక్సీలు నడుపుకుని స్వయం ఉపాధి పొందుతున్న వారికి కూటమి ప్రభుత్వం వచ్చాక సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. 98 వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం ఆధ్వర్యంలో పలువురు టాక్సీ డ్రైవర్లు మంగళవారం ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో గంటాను కలిశారు. టాక్సీ స్టాండ్ హామీ ఇచ్చిన గంటాకు మద్దతునిస్తామని ప్రకటించారు.

## అందరి సంక్షేమాన్ని కాంక్షించే జగనన్నకు అండగా ఉందాం..

**వాహనమిత్ర ద్వారా డ్రైవర్లకు భరోసా కల్పిస్తున్న సిఎం జగన్ -ట్రక్కు యాజమాన్యాల సమస్యలపై దృష్టి సారిస్తాం : విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ**

గాజువాక, మే 7, ప్రభాతవార్త



అన్ని వర్గాల సమస్యలపై సమగ్ర అవగాహన, వాటిని పరిష్కరించాలన్న తపన ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. గాజువాక కూర్మన్న పాలెంలో మంగళవారం రావాణా మోటార్ ట్యాంక్ ట్రక్స్ఓనర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో గాజువాక అసెంబ్లీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనమిత్ర పథకం ద్వారా ఇంతవరకు అందిస్తున్న లబ్ధిని ఇకపై లారీ యజమానులకు కూడా వర్తింప చేస్తామని, ప్రమాద బీమా పరిమితిని పది లక్షల వరకు పెంచుతూ మెనిఫెస్టోలో పొందుపరిచిన అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి ఒక్కరి విస్తృత ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకునే తత్వం వైయస్ జగన్ మోహన్ రెడ్డిదని ఆమె పేర్కొన్నారు. విశాఖను రాజధానిగా చేసుకుని అభివృద్ధి చేసుకుంటే, విస్తారమైన సదుపాయాలు, అనేక మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. తనకు అవకాశమిస్తే గాజువాక ప్రాంతంలో ట్రక్కు నిర్వాహకులు ఎదుర్కొంటున్న పార్కింగ్ సమస్యలు, ఇక్కడ ఉన్న టోల్ గేట్ సమస్య తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని భరోసా ఇచ్చారు. విశాఖను అభివృద్ధి చేసుకుని, ఉత్తరాంధ్రకు దిక్సూచిలా తయారు చేసుకోడానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ఆయన ప్రతినిధులుగా ఎన్నికల్లో పార్లమెంటుకు పోటీ చేస్తున్న తనకు, గాజువాక నుంచి అమర్‌నాథ్‌ను ఓటు రూపంలో ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే గురునాథ రెడ్డి, అసోసియేషన్ నాయకులు టి.కృష్ణమూర్తి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కోసం గాజువాక సిద్ధం కార్యక్రమానికి ర్యాలీగా వెళ్లిన దామా

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త



విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు, 86 వార్డు ఇన్‌చార్జ్ దామా సుబ్బారావు ఆధ్వర్యంలో ఫేజ్–6, గ్రీన్ ల్యాండ్ దగ్గర నుండి బైక్, ఆటో, కారు జగనన్న కోసం గాజువాక సిద్ధం–మీటింగ్‌లో పాల్గొనేందుకు, ర్యాలీగా వెళ్ళటం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు, జిల్లా కార్యదర్శి చేగొండి శ్రీనివాసరావు, చిట్టి దేవుడు, మండల కన్వీనర్ రామచంద్రరాజు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మలమ్మ, మాటూరి శ్రీనివాసరావు, పరదేశి, లక్ష్మణ్, కన్వీనర్లు బాలకృష్ణ, పత్తిపాటి శ్రీనివాసులు, దేవా, పెంటారావు, సాయి, నరేంద్ర, సత్యనారాయణ, దుర్గా రావు, ప్రసాద్, సరోజిని, ఇందిర, భారతి, గుండాసు రాజు, అల్లావుద్దీన్, నజీరుద్దీన్, లారా, నజీమ్, ఖాసీం, రెడ్డి, భాను, అప్పారావు, పద్మ, షారోన్, బూత్ లెవెల్ ఇన్‌చార్జిలు, గృహసారథులు, వైఎస్సార్సీపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణ రంగం కుదేలు

**భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా**



మధురవాడ, మే 7, ప్రభాతవార్త

చంద్రబాబు హయాంలో పరుగులు తీసిన అభివృద్ధి అయిదేళ్లుగా స్తబ్దుగా ఉండిపోయిందని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో ఆంధ్ర ప్రదేశ్‌ను నెంబర్ వన్‌గా నిలబెట్టారని చెప్పారు. మధురవాడ వైభవ్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన భవన కార్మికుల సమావేశం లో మాట్లాడుతూ ఏడాదిలో అందుబాటులోకి రానున్న భోగాపురం ఎయిర్ పోర్టు వల్ల మధురవాడ సహా విశాఖ పరిసరాల్లో అభివృద్ధి పరుగులు తీస్తుందని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్రానికి భారీగా వచ్చిన పెట్టుబడులు వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆగిపోయాయని అన్నారు. రాష్ట్రానికి రావలసిన పరిశ్రమలు కూడా ప్రక్క రాష్ట్రాలకు తరలి పోయాయని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బిల్డర్స్ బాధలు వినే నాథుడు కరువయ్యాడని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత భవన కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంలోని ఓ సీనియర్ మంత్రి సైతం ముఖ్యమంత్రిని కలిసే పరిస్థితి లేదన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ కూడా విశాఖలో ఇసుక మాఫియా పై పోరాటం చేశారని ప్రశంసించారు. వైసీపీలోని బడా బిల్డర్ భూములను కారుచౌకగా కొట్టేస్తున్నాడని ఆరోపించారు. పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి శ్రీభరత్ మాట్లాడుతూ వైసీపీ హయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎంపీ ఎంవీవీ బిల్డర్ బాగా బాగుపడ్డారని ఆరోపించారు. ఇసుక, సిమెంట్ ధరలు పెరిగిపోవడంతో నిర్మాణ రంగం కుదేలైందని ఆయన చెప్పారు. టిడిపి భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరికి నివాళులర్పించిన అయ్యన్న, సీఎం రమేష్

**పర్యాటక ప్రాంతంగా అల్లూరి నడయాడిన ప్రదేశాలను కేంద్ర ప్రాజెక్టుగా మోదీ దృష్టికి తీసుకెళ్తా..**

గొలుగొండ, మే 7, ప్రభాతవార్త



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నడియాడిన ప్రాంతాలను కేంద్ర ప్రాజెక్టుగా అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్తానని అనకాపల్లి పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుతో కలిసి ఏఎల్ పురం అల్లూరు పార్కులో అల్లూరి సమాధులకు, విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అల్లూరి నూరువ శత జయంతి సందర్భంగా అల్లూరికి నివాళులర్పించడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ ప్రాంతంలో మన్యం వీరుడుగా పేరుగాంచి ఎందరో అమాయకులకు ఉద్యమం స్ఫూర్తిని నింపిన మహనీ యుడని కొనియాడారు. అంతటి మహనీయులను దేశవ్యాప్త ఖ్యాతిని నింపేలా మోడీ కృషిచేసి భీమవరం లో అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించారని గుర్తు చేశారు. మన్యం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రాజెక్టుగా చేపట్టాలని సంకల్పంతో మోడీ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. నాటి పోరాటం నేటి స్వేచ్ఛ భావానికి స్ఫూర్తిదాయకం అవుతుందని అన్నారు. ఇన్ని శతాబ్దాలు గడిచిన అల్లూరి పోరాటం ఘన కీర్తిని నింపుతుందని, పోరాటమని చాటుతుందని అన్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గత టిడిపి బిజెపి కూటమి ప్రభుత్వంలో పార్కును పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు నీకరించామని అన్నారు. అనంతరం ప్రభుత్వం మారాక పార్కును, అల్లూరి స్మారక ప్రదేశాలను గాలికి వదిలేసారని తెలిపారు. ఆయన నింపిన ఉద్యమ స్ఫూర్తి ఈ ప్రాంత ప్రజల్లో ప్రతినిత్యం జ్వాలగా రగులుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే బోలెం ముత్యాల పాప, టిడిపి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, గౌరీ నాయుడు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్‌తో పాటు బిజెపి, టిడిపి, జనసేన పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కూనవరంలో 9న సిపిఎం అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భారీ బహిరంగ సభ

**హాజరుకానున్న సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి**

కూనవరం, మే 7, ప్రభాతవార్త



ఈనెల 9న ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం పార్టీ రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు, అరకు ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స విజయాన్ని కాంక్షిస్తూ అల్లూరి జిల్లా కూనవరంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం తెలిపారు. మంగళవారం రోజున స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బహిరంగ సభకు అఖిలభారత సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వర రావు, సిపిఐ రాష్ట్ర నాయకులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనేమనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, నిర్వాసితుల పక్షాన చట్టసభల్లో ప్రశ్నించే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్, మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, గుజ్జ మోహన్ రావు, సిపిఎం టౌన్ కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జనమే సంద్రమై కదలిరాగా...

**వాంబే కోలనీలో పల్లాకు జన నీరాజనాలు -సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం చేపట్టిన పల్లా**

గాజువాక, మే 7,ప్రభాతవార్త



తెదేపా, జనసేన ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టో పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించిందని జనసేన, బీజేపీ, తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 65వ వార్డు వాంబే కోలనీలో మంగళవారం పల్లా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా వాంబే కాలనీ వాసులు పల్లాకు హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు. పల్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి నెలలోనే సాధారణ పింఛన్ 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో 3 వేలు ఇస్తానని నమ్మబలికి ఓటర్లను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ఆ మొత్తాన్ని ప్రభుత్వ కాలపరిమితి పూర్తయ్యాక ఇచ్చాడని అలాంటి నేతను జనం నమ్మరని అన్నారు. రాజధాని నిర్మించలేని, పోలవరం పూర్తి చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ వైసీపీని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు నాయకులు రట్టి వాసు,బైపిల్లి గాంధీ, తిప్పల రమణారెడ్డి, కాకి స్వరూపారాణి, పొట్టి మూర్తి, పైడిరాజు పాల్గొన్నారు.

## అనితమ్మ గెలుపుకు తనయుడు నిఖిల్ ప్రచారం

నక్కపల్లి, మే 7, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత విజయాన్ని కాంక్షిస్తూ తనయుడు నిఖిల్ మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ బాబుని ఆశీర్వదించాలని ముఖ్యమంత్రిగా మళ్లీ రప్పిద్దా మంటూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ వారికి తెలియజేస్తూ ప్రచారం కొనసాగించారు. నిఖిల్‌కు గ్రామంలో మత్స్యకారు నాయకులు గోసల శ్రీకాంత్, గంగాధర్, చేపల రాజు గురువులు, కొవ్విరి వెంకటేష్ తదితరులు ఆధ్వర్యంలో ఆయనకు స్వాగతం పలికి ప్రతి ఒక్కరు పాయకరావుపేట నియోజకవర్గం అభ్యర్థి వంగలపూడి అనితమ్మ కుమారుడని తల్లిని గెలిపించమని మిమ్మల్ని అందరిని కోరడానికి వచ్చారని, వారికి పరిచయం చేస్తూ ముందుకు నడిపించారు. అనకాపల్లి పార్లమెంట్‌కి పోటీ చేస్తున్న సీఎం రమేష్‌కు కమలం గుర్తుపై ఓటు వేయాలని అనితమ్మకు బ్యాలెట్ వరుస నమూనాలలో ఒకటో నెంబర్‌లో ఉన్న సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని వారికి తెలిపారు.

## భీమిలి ప్రజలు సిద్ధం - అవంతి గెలుపు తథ్యం

భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం వైసీపీ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముకుందపురం పంచాయితీలలో ఎన్నికల ప్రచార ఘనంగా నిర్వహించారు. సమావేశంకి విచ్చేసిన అవంతికి సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలతో అశేష జనంతో ఘనమైన సాదర స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా అవంతి ప్రజల మధ్యకు అభివాదం చేసుకుంటూ వెళ్ళి రాబోయే ఎన్నికల్లో మే 13న ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతి అను నన్ను మూడోసారి ముచ్చటగా విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఓటు అభ్యర్థించారు. మే 13న మన గుర్తు ఏంటమ్మా అని అవంతి మహిళలను అడగగానే నిరంతరం ప్రజలు మధ్యకు వెళ్ళి వారి బాగోగులు అడిగి తెలుసుకుని పరిష్కారం చేసే నీలాంటి నాయకుడు కాక మరి ఎవరయ్యా మా గుర్తు అంటూ అవంతికి అశేష ప్రజానీకం ముక్తకంఠంతో జై కొట్టారు. మే 13న ఒక్క రోజు ఓటు రూపంలో నాకోసం నిలబడండి రాబోయే 5ఏళ్ళు నేను మీకోసం నిలబడతానని అని దృఢమైన నమ్మకం తో కూడిన భరోసా అవంతి కల్పించారు. కార్యక్రమం ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గత 5ఏళ్ళు ఏ నియోజక వర్గంలో అయితే పోటీ చేసి గెలిచి అదే నియోజకవర్గంలో మళ్ళీ పోటీ చేసే ధైర్యం నాకుంది. అందుకు గల కారణం రాజకీయ పాలనలో నాది ఒకటే సిద్ధాంతం నమ్మి గెలిపించిన ప్రజలకు మంచి సేవలు అందించడం. ప్రజలు కూడా అలాంటి వారిని ప్రజలు నమ్ముతారు అక్కున చేర్చుకుంటారు నేను ఇదే భీమిలిలో గత 5ఏళ్ళల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటుతో 2,500 కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగిందని, మునుపటి కంటే భీమిలిలో అభివృద్ధి పథంలో నడపడం జరిగిందని, నిరంతరం ప్రజలు మధ్యకు వెళ్ళి వారితో మమేకం అయ్యాను కనుకే ఈరోజు ధైర్యంగా ప్రజలను ఓటు అడగులుగుతున్నాను. మాటలతో కోటలు కట్టడం నాకు రాదు చేతలతో పనులు చేసి చూపడమే తెలిసిన పాలన కనుక అదే గత టీడీపి ప్రభుత్వం ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి గెలిచాక ప్రజలను విస్మరించి పదవులు అధికారం అనుభవించి పాలనను అటకెక్కించారని, వారి పాలనలో వారి కార్యకర్తలకు టిడిపి పార్టీ వారికే పథకాలు అమలు చేసేది పరిస్థితి ఉండేదని, వైసిపి ప్రభుత్వం వచ్చాక జగన్ మోహన్ రెడ్డి పాలనలో వినూత్న రీతిలో నూతన సంస్కరణలు తీసుకువచ్చి కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ప్రతీ పథకం నేరుగా ప్రజలకే అందించాలని వాలంటీర్లు వ్యవస్థను తీసుకువచ్చి గడప గడపకు వెళ్ళి ప్రజలకు సేవలు నేరుగా పైసా లంచం లేకుండా అందించడం చేశారని, రాష్ట్రంలో పథకం అందని ఇళ్ళు లేదని, కరోనా సమయంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు ఆపకుండా అందించిన గొప్ప నాయకుడు జగనన్న చంద్రబాబు ఆఖరికి వృద్ధులపై కక్ష కట్టి వాలంటీర్లు పెన్షన్లు అందనీయకుండా ఎలక్షన్ కమిషన్ వారితో కేసు వేయించి అది కూడా ఆపివేయడం జరిగింది. అలాంటి బాబు వస్తే ఈ వాలంటీర్ వ్యవస్థతో పాటు ప్రతీ పేదవాడికి అన్నం పెట్టే సంక్షేమ పథకాలు తీసి వేసేస్తాడని కనుక మే 13న మీరంతా ఒకసారి బాగా ఆలోచించుకొని భీమిలి ఎమ్మెల్యేగా మూడోసారి ముచ్చటగా నన్ను విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థిగా బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముకుందపురం సర్పంచ్ కలిమి గంగరాజు సిర్లపాలెం మాజీ సర్పంచ్ సిదగం అప్పలరాజు ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## హామీల్లో చిత్తశుద్ధి.. పాలనలో సుబుద్ధి కల నాయకుడు అవంతి

భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారంలో భాగంగా పందలపాక పంచాయితీలో ఎన్నికల ప్రచారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంకి విచ్చేసిన అవంతి శ్రీనివాసరావుకి పందలపాక పంచాయితీ సర్పంచ్ దవల నాగేశ్వరరావు (పంతులు) ఆధ్వర్యంలో గొట్టిపల్లి పంచాయితీ ప్రజలు అడుగడుగునా పూలవర్షంతో, సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలతో, డీజే మోతలతో, తీన్మార్‌తో, బాణా సంచా వెలుగులతో, కోలాటం ఆట పాటలతో, గుర్రపు సింహాసన వాహనం, అడుగడుగునా మంగళ హారతులు, గజమాల అలంకరణతో, ఘనమైన సాదర స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ 5ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం పాలనపై మీ అభిప్రాయం తెలుపమని అవంతి ప్రజలను అడగగా గత ప్రభుత్వాలు పాలనలో మేమంతా లంచాలతో దళారీ వ్యవస్థతో నరకం చూశామని వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా వద్దకే ప్రతీ పథకం ప్రతీ సేవలు అందుతున్నాయని మా పంచాయితీలో మీరు మున్నెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశారని మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్న మా భీమిలికి మీరే రావాలని కోరుకుంటున్నామని ముక్తకంఠంతో అవంతి పాలనా నాయకత్వంని బలపరచడం జరిగింది. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని ప్రలోభాలు పెట్టిన తలొగ్గక నిజాయితీగా ధైర్యంగా నిలబడిన ధైర్యశీలి సోదరుడు నాగు నాయకుడు అంటే అలా ఉండాలని నాగుని అవంతి కొనియాడారు. పందలపాకలో అవంతి కోసం పోటెత్తిన జనసముద్రంని చూసి సర్పంచ్ నాగేశ్వరరావు పట్ల అవంతి హర్షం వ్యక్తం చేశారు. మీకు అన్నం పెట్టే వారు ఎవరో సున్నం పెట్టే వారు ఎవరో మా కంటే మీకు బాగా తెలుసు కనుక నిరంతరం ప్రజలు బాగు కోరే మీ అవంతి కావాలో లేక గెలిచాక కనపడని మీ సమస్యలు ఊసే పట్టని వేరొక నాయకుడు కావాలో మీకు మీరుగా ఆలోచించుకొని రాబోయే ఎన్నికల్లో మే 13న ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఒక్క రోజున నా కోసం నిలబడండి రాబోయే 5ఏళ్ళు మీకోసం మీ మధ్య నిలబడతానని అవంతి అన్నారు. ప్రచారంలో భాగంగా సర్పంచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ పదవి అంటే అధికారంగా కాకుండా ప్రజలకు మంచి సేవలు అందించే విధంగా ఉండాలన్నదే అవంతి రాజకీయ ప్రస్థానం అని, ఆ ఆలోచనతోనే ఆయన నిరంతరం ప్రజలు మధ్యకు వెళ్ళి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ పరిష్కారం చేయాల్సినవి చేసి మిగిలిన పనులు అధికారులకు అప్పగించి త్వరితగతిన చేపట్టాలని చెప్పే గొప్ప నాయకుడు అని, మా కంటే అవంతి కోసం మీ అందరికి బాగా తెలుసునని ఏదైనా మంచి చెస్తాను అని మాటిస్తే తప్పనివారని, ఆయన పాలనలో వివక్ష చూపని పాలన, అవినీతి రహిత పాలన ఆయనకు ఉన్న గొప్ప వ్యక్తిత్వం గల నాయకుడు అని, భీమిలిని మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమం అభివృద్ధిలో నడిపించారని,విశాఖ జిల్లా రాజధానిగా అయితే ఉత్తరాంధ్ర బాగుపడుతుంది కనుక జగనన్న పాలనపై మాకంటే లబ్ధిపొందిన మీకే బాగా తెలుసు కనుక రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి ఎంపీగా బొత్సా ఝాన్సీ, ఎమ్మెల్యేగా అవంతిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగిందన్నారు. అనంతరం ప్రజలతో అవంతి మాట్లాడుతూ తన తండ్రి అయిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనను తన ఊపిరిగా చేసుకొని పేద బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి శ్రేయస్సే ధ్యేయంగా ప్రజలు పక్షాన ఓ సైనికుడు లా పాలనతో పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, వివక్ష చూపకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా అర్హత ఉండి కూడా ఏ ఒక్కరు ఏ కారణం చేతనైనా వివిధ సంక్షేమ పథకాలు పొందని అర్హులను జల్లెడ పట్టి మరీ ఏటా రెండు దఫాలుగా ఎలాంటి అవినీతి లంచం లేకుండా నేరుగా వారి ఖాతాల్లో కే జమ చేసే విధానం రాజకీయ చరిత్రలో ఒక్క వైసిపి పాలనలోనే చూస్తున్నాం అని, ప్రజలకు ఉచిత మెరుగైన వైద్యం, కార్పోరేట్ స్కూల్‌కి ధీటుగా ఉండే విద్య,లంచం లేని వాలంటీర్లు ద్వారా నేరుగా అందే పాలన, మెండుగా పండే రైతన్నల పంట పండాలన్నా, ఇలా ప్రతీ సంక్షేమంతో కూడిన పాలన కావాలంటే ఆంధ్ర ప్రదేశ్‌కి మళ్ళీ జగనే రావాలి అంటూ ఈరోజుల్లో రాజకీయ పాలనలో వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టడంతో పాటు మాట ఇచ్చి మాట తప్పని నాయకత్వం ఒక్క జగనన్నలోనే చూశామని, ఓట్లు కోసం పని చేసే మనసు జగనన్నది కాదని ప్రజలకు మంచి సేవలు అందించడమే ఆయన నాయకత్వంకి నిదర్శనం అని, మానవత్వం ఆయన కులం ప్రజాసేవ నాయకత్వం ఆయన పాలన ప్రస్థానం అని, నేను మీకు మంచి చేశాను అని మీకు అనిపిస్తే నాకు ఓటు వేసి గెలిపించండి అనే నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఆయన పాలనలో ప్రతీ ఒక్కరు సంతోషంగా ఉన్నారని ఇది మరువకుండా రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ నా గెలిపించేలా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భీమిలిలో నన్ను గెలిపించాలని అలాగే గెలుపుకై నాయకులు కార్యకర్తలు బాధ్యత తో పని చేయాలని పిలుపునిస్తూ మాట్లాడారు. అంబరాన్ని తాకిన సంబరంలా ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగించినందుకు సర్పంచ్ నాగేశ్వరరావుని అవంతి మెచ్చుకున్నారు. అనంతరం నాగేశ్వరరావు అవంతికి సత్కారంగా చిరు కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పీఎం పాలెం వి కన్వెన్షన్‌లో నగరాల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న శ్రీభరత్, గంటా శ్రీనివాస్

## భీమిలిలో స్వాహ స్వార్థం పాలన పోవాలి

### అవంతి ప్రజా సాయం పాలన రావాలి

భీమునిపట్నం, మే 7, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం వైసీపీ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పెదబాబు ఆధ్వర్యంలో భీమిలి మండలం పరిధిలో గల మజ్జివలస పంచాయతీలో 44వ రోజు ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు. మే 13న ఒక్క రోజు మీరు ఓటు అనే దీవెనలతో నాకోసం నిలబడండి రాబోయే 5ఏళ్ళు సంక్షేమ సుభిక్షమైన పాలనతో మీకోసం నేను నిలబడతాను అని ప్రజలకు సంపూర్ణ బాధ్యతతో కూడిన హామీ ఇచ్చిన నిరంతరం ప్రజా సేవా వాలంటీర్. ప్రచారంలో ప్రతీ ఒక్కరి నుంచి ఒకటే నినాదం నిరంతరం మా మధ్యే ఉండే అవంతి అయితేనే మాకు మేలు చేస్తాడు ఆయనపై ఎవ్వరు పోటీకి దిగినా మేమంతా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతినే గెలిపించుకుంటాం అని ప్రజలు అన్నారు. పర్యటనకు విచ్చేసిన అవంతికి, తీన్మార్ మోతలతో, మంగళ హారతులతో, భారీ అశేష ప్రజా ర్యాలీతో ప్రజలు నాయకులు కార్యకర్తలు జై జగన్ జై అవంతి నినాదాలతో అడుగడుగునా ప్రజలు నాయకులు అభిమానులు సాదర స్వాగతం పలికారు. అవంతి గెలుపు తథ్యం అంటూ యువతలో ఒకటే హుషారుతో నృత్యాలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నేను ఎమ్మెల్యే అయితే మీ ఊరిలో ప్రతీ ఒక్కరు ఎమ్మెల్యే అయినట్టు అని అవంతి భరోసా కల్పించారు. అవంతి 44వ రోజు కూడా ఎన్నికల ప్రచారంలో గడప గడపను తట్టి ప్రజలకు అభివాదం చేసుకుంటూ వెళ్ళి ముడోసారి ముచ్చటగా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను ఎమ్మెల్యేగా విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థిగా బొత్సా ఝాన్సీ ని అఖండ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మజ్జివలసకు ఓ చరిత్ర ఉంది రాజకీయ చరిత్రలో ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ప్రతీ ఎలక్షన్‌లో కాంగ్రెస్‌పై చేయి సాధిస్తూ మెజారిటీలో నిలవడం జరిగిందని వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు వివరించారు. అనంతరం అవంతి మహిళలతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో మహిళలకు హామీలు ఇవ్వడం తప్పా చేసింది ఏమీ లేదు వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ మహిళలకు పదవుల్లో రాజ్యాంగ హక్కులను పొందుపరుస్తూ వారికి పదవుల్లో సైతం 60శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వారిని ఉన్నత పదవుల్లో కూర్చోబెట్టిన ఘనత జగనన్నకే దక్కిందని, పదవుల్లోనే కాకుండా వారు సమాజంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వైఎస్సార్ చేయూత, డ్వాక్రా రుణ మాఫీ, ఆసరా ఇలా ఎన్నో నూతన పథకాలతో నూతన సంస్కరణలు మహిళలను మహారాజులుగా చేసి మహిళలకు నిలిచారని, గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ప్రజలు సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని,ఇచ్చిన మాటకు కట్టుబడి మీ మహిళలకే మేలు చేసే సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశ పెట్టిన నేరుగా మీ ఖాతా లోకే జమ చేయడం జరిగిందని, మహిళలు అంతా జగనన్న వెంటే ఉన్నారని, గత ప్రభుత్వంలో పెదోడు ఏడిస్తే జగనన్న ప్రభుత్వంలో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాల యాలు అధికారులు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించడం జరుగుతుందని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు గా చూసి అన్ని వర్గాలకు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా ఆయనకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం గెలుపుకు తోడ్పాడాలని పిలుపునిస్తూ మాట్లాడారు. అనంతరం రాబోయే ఎన్నికల్లో భీమిలి నన్ను రాష్ట్రంలో జగనన్నను, భీమిలిలో నన్ను, ఎంపీగా బొత్సా ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించడానికి మహిళా అక్కా చెల్లెళ్ళు, సోదరులైన మీరంతా సిద్ధమా అంటే సిద్ధం అంటూ మహిళలు జగన్ కావాలి అవంతి అంటూ సంతోషంతో నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండలం వైసిపి శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోరెత్తిన అవంతి ఎన్నికల ప్రచారం

### అంతిమ విజయం వైసీపీదే అంటున్న భీమిలి జనం

భీమునపట్నం, మే 7, ప్రభాతవార్త



లోకానికి వెలుగులు పంచే సూరీడుకి హద్దు పొద్దు ఉండదు- భీమిలి ప్రజలకు మూడో సారి మంచి చేయడానాకి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేయడానికి అవంతి పాదాలకు అలసట ఉండదు అనేలా 44వ రోజు కూడా ప్రచారంలో అవంతి దూసుకు పోతున్నారు. భీమిలి వైసీపీ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొట్నూరు గ్రామంలో 44వ రోజు ఎన్నికల ప్రచార కార్యక్రమం సింగనబంద, మజ్జిపేట పంచాయితీలలో ఘనంగా నిర్వహించారు. ప్రచార కార్యక్రమంకి విచ్చేసిన అవంతికి అడుగడుగునా గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు జై జగన్ జై అవంతి రావాలి జగన్ కావాలి అవంతి అంటూ నినాదాలతో హోరెత్తిస్తూ మంగళ హారతులతో సాదర స్వాగతం పలికారు. 44వ రోజు ప్రచారంలో భాగంగా అవంతి మజ్జిపేట, సింగనబంద పంచాయితీలలో దారిపొడుగునా ప్రజలకు అభివాదం చేసు కుంటూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని అవంతి అభ్యర్థించారు. మే 13న ఫ్యాన్ గుర్తు పై ఓటేసి ఆ ఒక్క రోజు నా గెలుపు కోసం నిలబడండి రాబోయే 5ఏళ్ళు మీకు మంచి పాలన అందించుటకై మీకోసం నేను నిలబడతాను అని అవంతి అన్నారు. ప్రజలను మన గుర్తు ఏంటని అడగగా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా గడప దగ్గరకు వచ్చి పథకాలు అమలు చేసిన వైసిపి పార్టీ ఫ్యాన్ గుర్తు- అదే మా నమ్మకం మా జెండా రాబోయే ఎన్ని కల్లో భీమిలిలో మిమ్మల్ని గెలిపించేందుకు మేమంతా ఓటు వేసే గుర్తు అదే బాబు మాకోసం 5ఏళ్ళు నిలబడ్డావు నీకోసం ఆ ఒక్క రోజు నిలబడతాం గెలిపించుకుంటాం అంటూ ప్రజలు ముక్తకంఠంతో పలకరించారు. అనంతరం అవంతి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనకు వైసీపీ ప్రభుత్వంలో జగనన్న అందించిన పాలనకు మధ్య వ్యత్యాసం ప్రజలైన మీకే బాగా తెలుసునని, గత ప్రభుత్వాలు పాలన మాదిరిగా వైసిపి పాలనలో లంచాలు లేవు, దళారి వ్యవస్థ లేదు, ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లేదు, నాయకులు పథకాలు అమలు కానీయకుండా అడ్డుకునే పరిస్థితి లేదు, అర్హత ఉంటె చాలు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్కడ కూర్చొని బటన్ నొక్కితే నేరుగా మీ ఖాతాల్లోకే డబ్బులు జమ అవుతున్నాయి. తొలి కోడి కూయక మునుపే మీ గడప దగ్గర కు వాలంటీర్లు వచ్చి తలుపు తట్టి చిరునవ్వుతో ఠంచన్‌గా పెన్షన్లుతో పాటు మీ పథకాలు అందించడం జరుగుతుంది. రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా మళ్ళీ జగనన్న వస్తేనే మీకు అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనతో పాటు మరింత సుపరిపాలన అందించడం జరుగుతుంది. లేదంటే గతంలో మాదిరిగా కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లంచాలు ఇవ్వడం ఇలా ప్రతీది నరకం చూడటమే కనుక మీకు అన్నం పెట్టె వారు కావాలో సున్నం పెట్టే వారు కావాలో మీకు మీరుగా ఆలోచించుకొని భీమిలీలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా ఎమ్మెల్యేగా, విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని అభ్యర్థిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండలం వైసిపి శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## దద్దరిల్లిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఎంపి అభ్యర్థి గుమ్మ తనూజ రాణి ర్యాలీ

### కూటమి పార్టీల నేతలు గుండెల్లో గుబులు పుట్టించేలా భారీగా తరలి వచ్చిన వైసీపీ శ్రేణులు

### -జగనన్న సంక్షేమ పాలన చూసి ఆకర్షితులై టీడీపీ, జనసేన పార్టీల నుండీ వైసీపీలో చేరికలు

పాడేరు,మే7,ప్రభాతవార్త





జి.మాడుగుల మండల కేంద్రం వారపు సంతలో పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరకువైసిపి ఎంపీ అభ్యర్థి డా.గుమ్మ తనూజరాణి జనసందోహం మధ్యలో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. వైసిపి భారీ ర్యాలీలో దద్దరిల్లిన వారపు సంత.ఈ ర్యాలీ ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చూసి ఆకర్షితులై విశ్వేశ్వరరాజు సమక్షంలో చేరిన పెదాలోచలి పంచాయితీ గొడుగు మామిడి గ్రామం, గడుతూరు పంచాయితీ రాళ్లపుట్టు గ్రామం, వంతాల పంచాయితీ మండి గరువు గ్రామాల నుండి టీడీపీ జనసేన పార్టీని విడిచిమత్స్యరాస విశ్వేశ్వర రాజుసమక్షంలో వైసిపి పార్టీలో చేరారు. కూటమి ప్రతి పక్ష పార్టీలకు గుండెల్లో గుబులు పుట్టించేలా మండలం గ్రామ నలుమూలల నుండీ జి.మాడుగుల వారపుసంతలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీకి భారీగా తరలివచ్చిన నాయకులు, మహిళలు, కార్యకర్తలు అభిమానులను ఉద్దేశించి మత్స్యరాస ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ మీ అందరి మధ్యలో ఉంటు ఎప్పుడు మీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థిగా తనూజ రాణికు నియమించారని కావున మీ అందరి చల్లని దీవెనలతో మమ్మల్ని ఆశీర్వదించి రెండు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్య రాస విశ్వేశ్వర రాజు, ఎంపి అభ్యర్థి తనూజరాణి కోరారు. జడ్పిటీసీ మత్స్యరాస వెంకట లక్ష్మీ, రాష్ట్ర యువజన కార్యదర్శి చెట్టి వినయ్, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మత్యకొండం నాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్న చైర్మన్లు డైరెక్టర్లు, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, మహిళలు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## అరకు పార్లమెంటు ఎంపి అభ్యర్థి గీత కూటమి అభ్యర్థులు గెలుపు ఖాయం

### పాడేరు బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి నరేంద్ర ప్రకాష్

పాడేరు,మే7,ప్రభాతవార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలే అరకు పార్లమెంట్ అభ్యర్థిని కొత్తపల్లి గీత, పాడేరు అసెంబ్లీ అభ్యర్థిని గిడ్డి ఈశ్వరి గెలుపు ఖాయమని బీజేపీ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి నరేంద్ర ప్రకాశ్ అన్నారు. ఆయన పాడేరు బీజేపీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 13 జరిగే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమకు అనుకూలంగా వుండే అవకాశం ఉందని అన్నారు, ముక్యంగా ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నామని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అనేకమంది పేదలకు మేలు జరుగుతుంది, గిరిజన ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతీ మారుమూల ప్రాంతాల్లో రహదారి నిర్మాణం చేయడంతో గ్రామాల్లో రవాణా సౌకర్యం కల్పించడం జరిగింది అని ఆయన తెలిపారు, విజయనగరం నుండి రంపచోడవరం వరకు విస్తరించి ఉన్నా ప్రాంతాల్ని కలుపుతూ జాతీయ రహదారి నిర్మాణం వేగవంతంగా జరుగుతుంది, పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణం వల్ల ఈ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. విద్యా పరంగా 17 ఇంగ్లీషు మీడియం ఏకలవ్య పాఠశాలలు నిర్మాణం చేస్తున్నారని ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నిధులు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఇవన్నీ తమ ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయానికి దోహద పడతాయని ప్రతీ ఓటరు నరేంద్ర మోడీ కి మద్దతు ఇచ్చి కమలం, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని మీ మీడియా ద్వారా ప్రజలని కోరి ప్రార్థిస్తున్నా అని ఆయన తెలిపారు పాడేరు అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి నరేంద్ర ప్రకాష్ వివరించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణా రావు,బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ పెనుమాక, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లకే స్వాతి, బీజేపీ పార్లమెంటరీ నాయకులు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పెద్ద ఎత్తున చేరిక

### పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన బోడపాటి శివదత్

నక్కపల్లి, మే 7, ప్రభాతవార్త



పాయకరావుపేట, నక్కపల్లి మండలాలలో పలు గ్రామాల నుండి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో జనసేనలో పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం నక్కపల్లిలో జరిగిన కార్యక్రమంలో శివదత్తు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిస్వార్థంగా రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని కూటమి ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి భారీగా జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు.గతంలో పవన్ కళ్యాణ్ చేతులు మీదుగా తోట నగేష్ కండువా కప్పుకోవడం జరిగిందన్నారు.ఆయన్ను ఆదర్శంగా తీసుకొని పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని 4 మండలాల నుండి భారీగా జనసేన పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. వై.సి.పి వారు ఒడిపోతున్నారని తెలిసి దుర్మార్గపు చర్యలు చేపడుతున్నారు.అనకాపల్లి ఎం.పి సి.ఎం రమేష్‌పై దాడికి పాల్పడ్డారని ఆ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డికి ఈ రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదన్నారు. ఆ సాంఘిక చర్యలు మానుకోక పోతే నిన్ను ఒక వారంలో ఈ రాష్టం నుండి తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అంతకుముందు పార్టీ లోకి చేరినవారు కర్రి చిన్నబ్బాయి మాజీ సర్పంచ్ (దోసలపాడు)కర్రి సుబ్రహ్మణ్యం మాజీ ఎం.పి.టి.సి(చీడిక కొత్తూరు) కొండేటి సూరిబాబు మాజీ ఎం.పి.టి.సి (పాయకరావుపేట)గర్లంక సూర్యచంద్ర మాజీ ఎం.పి.టిసి (అరట్లకోట)వాసంశెట్టి వెంకటరవణమ్మ మాజీ ఎం.పి టి.సి (పెద్ద రాంభద్రపురం)తో పాటు డి.ఎల్.పురం నుండి కొల్లు గోవింద్ ,అల్లు శివ అద్వర్యం లో 50 కుటుంబాల వారికి రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు ముఖ్య నాయకులు శానాపతి బాబురావు (మాస్టారు), ఆకేటి గోవిందరావు, కురందాసు అప్పలరాజు, పాము గణేష్, ఎలమంచిలి చంద్రావు, పులగ పూరి అప్పలనరస, నల్లల రాజు,రాజా రమేష్, జోగారావు, రాజు బంగారి, దమ్ము రాజు, పిక్కిగోవిందు కోడా,శివాజీ, రాము పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులతో టిడిపి అభ్యర్థి వంగలపూడి అనిత

నక్కపల్లి /పాయకరావుపేట, మే 7, ప్రభాతవార్త



టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా భవన నిర్మాణ కార్మికులతో కలిసి తాపీ పట్టుకొని సిమెంట్ చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను వారికి తెలియజేస్తూ చంద్రబాబు భవనిర్మాణ కార్మికులకు పెద్దపేట వేశారని, భవిష్యత్తులో వెయ్యబోతున్నారని, టిడిపిని ఆదరించాలని కోరుతూ బ్యాలెట్ నమూనాలో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒకటో నెంబర్‌లో సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్‌ను కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టో వివరాలను వారికి తెలిపారు. ఆమెతోపాటు పవనిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు ఉన్నారు.

## ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్..

### పటిష్టమైన భద్రత ఏర్పాట్లు... పరిశీలించిన ఆర్.ఓ గీతాంజలి...

నక్కపల్లి, మే 7, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమ, మంగళ వారాల్లో పలు రంగాలకు చెందిన ఉద్యోగులు పోస్టుల బ్యాలెట్ ప్రశాంతంగా ఉపయోగించుకున్నారు. పాయకరావుపేట నియోజకవర్గం ఆర్.ఓకే. గీతాంజలి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రెండు సెంటర్లు, ఎండిఓ కార్యాలయం వద్ద రెండు సెంటర్లు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించినందుకు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కు ఉదయం 9గంటల నుంచి వివిధ వర్గాలకు చెందిన ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. ముందుగా వారి వివరాలను పరిశీలించిన మీదట వారికి ఓటు హక్కు కల్పించారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లను కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు ఆర్.ఓకే. గీతాంజలి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ను పరిశీలిస్తూ వచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గంలో 1414 మంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవలసి ఉండగా సోమవారం మొదటి రోజు, రెండవ రోజు మంగళవారం కూడా పెద్ద ఎత్తున ఉద్యోగులు ఉపయోగించుకునేందుకు బారులు తీరారు. ఎండ అధికంగా ఉండడంతో ఎటువంటి అసౌకర్యాలు జరక్కుండా ఉండేటట్లు నాలుగు సెంటర్ల వద్ద పలు ఏర్పాట్లను ఎన్నికల సిబ్బంది చేశారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే. శ్రీకాంత్ తోపాటు పలువురు తహశీల్దార్లు, ఎన్నికల సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించారు. మంగళవారం కూడా పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేటట్లు ఏర్పాటు చేశారు.

## నగేష్ అన్న బాగున్నావా.. పలకరించిన తోట...

నక్కపల్లి, మే 7, ప్రభాతవార్త



నగేష్ అన్న బాగున్నారా అంటూ మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్‌ను జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పలకరించారు కాకినాడ జిల్లా తునిలో జరిగిన వారాహి యాత్ర సందర్భంగా తోట నగేష్ పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వ కలిసి 10 సమస్యలను ఆయనకు వివరించారు. ప్రధానంగా తాండవ, ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన పవన్ కళ్యాణ్ తప్పనిసరిగా రైతులు సమస్యలపై పోరాడుతానని సాధించడానికి కృషి చేస్తానని చెప్పినట్లు నగేష్ చెప్పారు.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన మీగడ సత్యనారాయణమూర్తి..



నక్కపల్లి, మే 7, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను ఉత్తరాంధ్ర చిరంజీవి ఫ్యాన్స్ నాయకుడు మీగడ సత్యనారాయణమూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. కాకినాడ జిల్లా తునిలో జరిగిన వారాహి యాత్రలో భాగంగా సత్తిబాబు ఆయన కలిసి అల్లూరి సీతారామరాజు చిత్రపటాన్ని అందజేశారు.



నక్కపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, జిల్లా పార్టీ మహిళా విభాగపు సమన్వయకర్త తుమ్మ కల్పన, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, కల్లూరు మహేష్, పోలినాటి వీరబాబు తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాలు జోగులు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించిన దృశ్యం.. (నక్కపల్లి, ప్రభాతవార్త)

8-5pg9Cheli.qxd:8-5pg9Cheli.qxd 1/1/02 6:27 AM Page 1



ఆరోగ్యానికీ, అందానికీ, చక్కటి జీవనశైలికీ వ్యాయామం అవసరం. అయితేకొందరు మహిళలు.. ఇంటి పనులూ, బాధ్యతలతోనే సమయం అంతా అయిపోతుంది. వర్కవుట్లు చేసే తీరిక మాకెక్కడిది అంటారు. వ్యాయామం అనగానే జిమ్‌కో, యోగా తరగతులకో వెళ్లనక్కర్లేదు. సులువుగా ఇంట్లోనే చేయగలిగే కొన్ని కసరత్తులు ఉన్నాయి. వాటిని మీ రోజువారీ పనులతోనే పూర్తి చేయొచ్చు. అదెలాగంటారా?



♦ ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచినా.. ఎక్కడో ఒక చోట సర్దాల్సినవి కనిపిస్తూనే ఉంటాయి. పండగలు, ప్రత్యేక సందర్భాలూ తరచూ వస్తూనే ఉంటాయి. వీటికోసం ఓ రోజు ప్రత్యేకంగా పెట్టుకునే బదులు.. రోజూ కాసేపు ఇందుకోసం సమయం కేటాయించండి. పైనున్న

# వ్యాక్స్‌కి ముందూ వెనకా..

అరల్లోని వస్తువుల్ని తుడిచి పెట్టడానికి కుర్చీలెక్కొద్దు. కాలి మునివేళ్లపై నిలబడి చేతులు పైకెత్తి అల్మరాలను శుభ్రపరచండి. ఇలా పది నుంచి పదిహేను నిమిషాల పాటు సమయాన్ని దీనికోసం కేటాయించుకోండి. ఇలా చేస్తే శరీరానికి ఫ్లెకినసబిలిటీ అలవడటంతోపాటు మీ షెల్ఫ్‌లు బద్ధికగా కనిపిస్తాయి. ఒకేసారి రెండింటికీ పరిష్కారం లభిస్తుంది.

♦. నీళ్లను రెండు లీటర్ల సీసాలో పోసి రోజూ ఉదయం ఓసారి, సాయంత్రం ఓసారి వాటిని అరచేతిలో పెట్టుకుని మిద్దెమీదకు తీసురకెళ్లండి. అక్కడ మొక్కలకు పోయండి. ఇలా రెండు మూడుసార్లు పైకీ, కిందకీ ఎక్కి దిగడం వల్ల కాలి కండరాలు దృఢంగా మారడమే కాదు. నీళ్ల బరువుకి చేతులూ టోన్ అవుతాయి.

♦ గంటలు గంటలు ఫోన్‌లు, ఛాటింగ్‌లు, నెట్ బ్రౌజింగ్ మనలో చాలామందే చేస్తుంటారు. మరి ఇలాంటప్పుడు పడుకుని, కూర్చుని మాట్లాడొద్దు. వీలైనంతవరకూ అటూ ఇటూ నాలుగు అడుగులు వేస్తే మంచిది అతిగా టివి చూస్తే ఊబకాయం పెరుగుతుందని అనేక అధ్యయనాలు ఇప్పటికే వెల్లడించాయి. దీనికి కారణం కదలకుండా కూర్చోవడం, అందులో లీనమై అధికంగా తినడం వంటివే. మరి అలా కాకూడదనుకుంటే ఓ పనిచేయండి. ఈ సారి టీవి చూసేటప్పుడు చేతిలో రిమోట్ లేకుండా చూసుకోండి. దాంతో ఛానెల్ మార్చాలనుకున్నప్పుడల్లా లేచి నాలుగడుగులు వేస్తారు. అలానే మీకు దగ్గర్లో నీళ్ల సీసాను పెట్టుకుంటే తినడానికి బదులు నీళ్లు తాగడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు.

♦ రోజూ ఉదయాన్నే పళ్లు తోమిన తరవాత అద్దంలో చూస్తూ పెద్దగా నవ్వండి. నిటారుగా నిలబడి వెనక్కి తలను వంచి ఇంటి పైకప్పును చూస్తూ ఓ పదిసార్లు పెద్దగా నోరు తెరవడం, మూయడం చేస్తుండాలి. దీని వల్ల డబుల్‌చిన్ సమస్యలు దూరమవుతుంది. మెడనొప్పులు, స్పాండిలైటిస్ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మంచిదే. ❐

# పురాతన నైపుణ్యాలను తరువాతి తరాలకు..

సాంకేతికత లేదు.. పెద్ద పనిముట్లూ లేవు అయినా మన పూర్వీకులు పటిష్టమైన నిర్మాణాలెన్నో చేపట్టారు. అవి ఇప్పటికీ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉన్నాయి. వాళ్ల నైపుణ్యం, ప్రతిభ.. రాబోయే తరాలకు పరిచయం చేయాలి కదా.. అంటూ ఆ బాధ్యతని తమ భుజాలకెత్తు కున్నారు 'ఎడా' సభ్యులు. ఈ క్రమంలో అంతర్జాతీ పురస్కారాలనీ అందుకున్నారు ఇంతకీ వీళ్లెవరు అంటే..

స్వాతి సుబ్రహ్మణ్యం, సవితా రాజన్, రితూ సారా థామస్.. ఆర్కిటెక్ట్‌లు. వీళ్లది కేరళ ఢిల్లీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో కలిసి పిజి చేశారు. అది 2017.. ఆర్కిటెక్ట్‌లంటే కొత్త నిర్మాణాలపైనే ఎందుకు దృష్టి పెట్టాలి? అందరికంటే భిన్నంగా ఎందుకు ప్రయత్నించకూడదు అని ఆలోచించారట ఈ ముగ్గురమ్మాయిలు. ఒకసారి ఏదో టూర్‌లో భాగంగా ఉత్తర భారతదేశంలో వెళ్లారు. అక్కడ పురాతన కట్టడాలు, ఆలయాలు వాళ్లని ఆకర్షించాయి. మన దక్షిణ భారతదేశంలో ముఖ్యం కేరళలో ఇలాంటివి ఎందుకు చాలా తక్కువ అనే ఆలోచన వచ్చింది. పరిశోధిస్తే.. అవి జీర్ణమయ్యే స్థితికి రాగానే పడేసి, కొత్తవి కడుతున్నారిని తెలిసింది. అప్పుడే మేము కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్‌లం అవ్వాలని నిర్ణయించుకున్నాం. దాని ఫలితమే 'ఎడా' అంటే దారమని అర్థం. పురాతన నైపుణ్యాలను తరవాతి తరాలకు జోడించడం మా లక్ష్యమని అర్థమొచ్చేలా ఆ పేరు పెట్టాం అంటారీ 30 ఏళ్ల యువతులు. పురాతన కట్టడాల సంరక్షణ, కూలిపోయే స్థితికి చేరిన వాటిని పునరుద్ధరించడం, వాటి డాక్యుమెంటేషన్ వంటివి వీరి నిధులు.





స్వాతి, సవిత, రితూ

**భయమేసింది...** తొలి ప్రాజెక్టుగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ ఆధ్వర్యంలోని 'రివైవింగ్ కోజికోడ్'లో భాగమయ్యారు. అక్కడ ఒక నేత ఫ్యాక్టరీని పునరుద్ధరించడంలో భాగస్వాములై అవార్డునీ అందుకున్నారు. తరవాత సంస్కృతి వారసత్వాన్ని కాపాడటంపై పనిచేస్తున్న 'ఆర్కైవల్ అండ్ రీసెర్చ్ ప్రాజెక్టుతో కలిసి మరిన్ని ప్రాజెక్టులు చేసి, గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సంస్థ ద్వారానే ఈ స్నేహ త్రయానికి 400 ఏళ్ల క్రితం నాటి కర్నికారా మండపం కోసం సొంతంగా పనిచేసే అవకాశం వచ్చింది. అది కోజికోడ్‌లోని భగవతి ఆలయ ప్రాంగణంలోని మండపం. ఏళ్ల చరిత్ర, ప్రకృతి ఒడిలో దాగున్న ఆ ఆలయం కోసం పనిచేయడానికి ఎంతో ఉత్సాహంగా వెళ్లాం. తీరా చూస్తే మండపం పూర్తిగా పాడైంది. అలా కదిలించినా పడిపోయేలా ఉంది. నిజానికి దీనినన చూడగానే చేయగలమా అన్న భయం వేసింది. కానీ 16 స్థంబాలతో వికసించిన పద్మంలా ఉన్న ఆ నిర్మాణం మమ్మల్ని ఆకట్టుకుంది. అందుకే దాన్ని కూల్చి ఆధునిక విధానంలో కట్టాలనుకుంటున్న గుడి ధర్మకర్తలు, స్థానిక ప్రజలతో మాట్లాడాం. తిరిగి అదే రూపు తీసుకొచ్చేలా ఒప్పించామంటారీ యువతులు.

**మహిళలు కాబట్టే..** తరవాత దానికయ్యే ఖర్చు రూపంలో సమస్య ఎదురైంది. ఆ మండపం తయారైంది టేకుతో! అంత ఎద్ద మండపాన్ని తిరిగి తీర్చిదిద్దాలంటే చాలా ఖర్చు అవుతుంది. దీంతో ప్రత్యామ్నాయాలపై దృష్టిపెట్టారు. ఆ కలప త్వరగా పాడవకుండా ఆయుర్వేదమూలికలతో చేసిన హార్నిష్ ఉపయోగించారు. సహజ రంగులు, పెంకులు, మట్టితో పూర్వ పద్ధతులను ఉపయోగించి మూడు నెలల్లో మండపాన్ని సిద్ధం చేసి, స్థానికుల మనసులు గెలుచుకున్నారు. నిజానికి ఊళ్లోవాళ్లు తోచిన సాయం చేస్తూ వచ్చారు. మాది అనుకుని సాయం చేశారు కాబట్టే, ఇంత వేగంగా పూర్తిచేయగలిగాం. ఇప్పుడక్కడ తిరిగి హోమాలు, పూజలు జరుగుతున్నాయని సంబరంగా చెబుతున్నారీ అమ్మాయిలు. శతాబ్దాల చరిత్రగల పురాతన కట్టడాన్ని పునరుద్ధరించినందుకు యునెస్కో అవార్డునీ గెలుచుకున్నారు. ఇందుకోసం 8 దేశాల్లోని 48 ప్రాజెక్టులతో పోటీపడ్డారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ నుంచి గోల్డెన్ లీఫ్‌తోపాటు ఇటలీలోని ఫెరారా యూనివర్సిటీ గుర్తింపు సహా పురస్కారాలెన్నో వరించాయి. అన్నట్టూ.. కర్నికారా మండపం కోసం పనిచేసిన ఆర్కిటెక్ట్‌లు, ధర్మకర్తలు, పనివారిలో చాలావరకూ మహిళలే. అందుకే కలిసి సాగడం సులువైందంటున్నారు. తాజా ప్రాజెక్టు విజయవంతం అవడంతో ఉత్సాహంగా మరికొన్ని పురాతన కట్టడాలపై దృష్టిపెట్టిన వీళ్ల ప్రయత్నం అభినందనీయమే కదూ! ★

ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి అడుగులు పెడుతుంటాం. ఈ ప్రేమ దీర్ఘకాలం కొనసాగాలంటే దంపతులు ఇరువురూపదేపదే ప్రేమలో పడాలంటున్నాయి అధ్యయనాలు. ప్రేమ ఉంది కదా అందుకే కదా కలిసి ఉంటున్నాం అనుకుంటున్నారా? కానీ బంధం బలపడాలంటే ఇదనదరి మధ్యా ప్రేమ

# దాంపత్యానికి నాలుగు స్తంభాలు !



మూలస్తంభంగా ఉండాలంటున్నారు నిపుణులు.

**.కమ్యూనికేషన్..** భార్యాభర్తల మధ్య కమ్యూని కేషన్ ప్రాణ వాయువు లాంటిది. ఇది లేకుండా జీవించడం ఎంత కష్టమో, దాంపత్యంలో భావ వ్యక్తీకరణ లేకపోతే బంధం బీటలు వారుతుంది. ఇలా కాకూడదంటే భాగస్వామి ఆలోచనలనూ, భావాలనూ స్వేచ్ఛగా వ్యక్తరిచేలా మనం మసలుకోవాలి. మా వారంటే నాకు చాలా ఇష్టం, గౌరవం ఉందంటే సరిపోదు. ఎప్పుడైనా ఆనతో చెప్పారా! బంధంలో ఏ విష యాన్ని అయినా స్వేచ్ఛగా పంచుకున్నప్పుడు మాత్రమే దాంపత్య జీవితం కలకాలం సాఫీగా సాగుతుంది. అంతేకాదు ఈ రోజు వంట బాగుందనో, లేక ఎందుకు అసటగా కనిపిస్తున్నావ్ ఏమైంది అనే చిన్న పలకరింపు ఆమెకెంతో ఊరటనిస్తుంది.

**తగ్గిచూడండి..** ఆలుమగలన్నాక చిన్నాచితకా గొడవలు రావడం సహజమే. ఆ సమయంలో ఎవరో ఒకరు మౌనం పాటిస్తే గొడవలు తగ్గుతాయి. అంత మాత్రం చేత మీరు తప్పు చేసినట్లు కాదు. ఇలా చేయడం వల్ల గొడవ తీవ్రత తగ్గుతుంది. దీని వల్ల ఇద్దరి మధ్యా దూరం పెరగుతుంది. కోపం తగ్గాక మీరు ఆవేశంలో ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు, మాట్లాడే తీరు మార్చుకోమని సున్నితంగా చెప్పాలి.

ఈ సూత్రం దంపతులు ఇద్దరికీ వర్తిస్తుంది మరి.

**రాజీపడటం..** ఎంత ప్రేమిస్తే ఏం ప్రయోజనం.. రాజీపడే మనస్తత్వం లేకపోతే అదంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. బంధంలో ముందుకు సాగాలంటే సానుభూతి, అవగాహన, క్షమాపణలు చెప్పడం.. అలవరచుకోవాలి. ప్రస్తుత కాలంలో ఎక్కువ యువజంటలు ఈ కారణాల వల్లే విడాకుల వరకు వెళుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయ. క్షమాపణ లేని చోటప్రేమ నిలవదు అంటున్నారు నిపుణులు.

**సమన్వయం..** దాంపత్యంలో వృత్తిగత, వ్యక్తిగతి జీవితాన్ని సమనవ్వయం చేసుకోగలిగితేనే మూడుపువ్వులూ ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఆఫీసూ, ఇంటి పనులకు పరిమితులు గీసుకోవాలి. ఆఫీసువేళల్లో ఇంటిపనినీ, ఇంటి దగ్గర ఆఫీసు పనులను చేయకూడదు. ఇలా చేయడం వల్ల కుటుంబంతో గడిపే నాణ్యమైన సమయం దెబ్బ తింటుంది. ఈ నాలుగు సూత్రాలను భాగస్వాములు ఇరువురూ అనుసరించి నప్పుడు బంధం మరింత బలంగా బలపడుతుంది. ఇక అపార్థాలకు తావుండదు. ★

కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో.. కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్‌ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు నిపుణులు. కాఫీ పొడి/గింజల వల్లఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలున్నాయని

# చర్మం, జుట్టు మృదువుగా..



చెబుతున్నారు.

**స్క్రబ్‌గా...** కాఫీపొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. ఇందుకోసం స్నానం చేసే సమయంలో కాఫీపొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రబింగ్ కోసంకాఫీ గింజలను సైతం వాడచ్చు.

**ముడతలు పడకుండా....**

చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఈక్రమంలో కాఫీ మంచి యాంటీ ఏజింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కలు టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగాకలిపి, బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.

**కళ్ల విషయంలో...** నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉంటాయి. వాటి కోసం సహజమైన ఉత్పత్తులతో పాటు మార్కెట్లో దొరికే వాటిని కూడా వాడుతూ ఉంటాం. ఈ క్రమంలో ఒకసారి కాఫీపొడిని కూడా ప్రయత్నించి చూడచ్చంటున్నారు నిపుణులు. కాఫీలో ఉన్న ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు, నిద్ర లేకపోవడం వల్ల అలసటకు గురైన కళ్లను తిరిగి సాధారణ స్థితిని తీసుకొస్తాయి. అలాగే కళ్ల కింద వచ్చే నల్లటి వలయాలను తగ్గించుకోవడానికి మనం ఉపయోగించే క్రీంలో మెత్తగా ఉండే కాఫీపొడి కొద్ది మొత్తంలో కలిపి రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.

**కురుల ఆరోగ్యాన్ని పెంచేలా...**

జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తుంటాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్‌గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. దీని కోసం కాఫీపొడిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తర్వాత దీనిని ఒక గిన్నెలోకి వడపోయాలి. ఈ నీటిని జుట్టుకు అప్లై చేసి ఇరవై నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. కాఫీపొడి జుట్టుకు కలరింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది. ❐

# ఎండ నుంచి రక్షగా !

ఎండలు ఎంతలా మండిపోతున్నా మనం బయటకు వెళ్లి తీరాల్సిందే! అలా వెళ్లేటప్పుడు వాటర్ బాటిల్‌ని తీసుకెళ్లున్నారా? అందులో ఉత్తనీరుని కాకుండా ఇవి కూడా జోడించండి.



ఎండ నుంచి ఉపశమనంతో పాటు పోషకాలు కూడా అందుతాయి.

- నీటిని కొద్దిగ తేనె, నిమ్మరసం, దంచిన అల్లం కలిపితే.. శరీరం నుంచి వ్యర్థాలు బయటకు పోవడంతోపాటు వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలుంటే తొలగిపోతాయి.
- తరిగిన కీరాదోస ముక్కలు, కచ్చాపచ్చాగా దంచిన పుదీనా ఆకులు కలిపిన నీళ్లు తాగితే ఎండ నుంచి ఉపశమనంతోపాటు, శరీరంలోని మలినాలు బయటకు పోతాయి. బరువు తగ్గడంతోపాటు హైబిపి నుంచి ఉపశమనం ఉంటుంది.
- సన్నగా తరిగిన పైనాపిల్ ముక్కలు, కొబ్బరిముక్కలు వీటిని ఫ్రిజ్‌లో ఉంచి తెల్లారి తాగి చూడండి. శరీరానికి మేలు చేసే కొవ్వులు అందడంతోపాటు.. ఎండ నుంచి తక్షణ ఉపశమనం కలిగించే ఎలక్ట్రోలైట్లు అందుతాయి.
- . దానిమ్మ గింజలు, దాల్చిన చెక్క వీటిని కలిపి తాగితే బిపి తగ్గి.. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది.
- సన్నగా చక్రాల్లా తరిగిన ఆరెంజ్ స్లైసులని నీళ్లలో కలిపి తాగితే బరువు తగ్గడంతోపాటు శరీరం ఎక్కువ సేపు తేమగా ఉంటుంది. ★

# ఊబకాయాన్ని నివారించే యోగర్ట్

అనేక వంటల్లో యోగర్ట్ ఉపయోగిస్తుంటాం. ఇంతకీ యోగర్ట్ రుచికి మాత్రమేనా అంటే కాదు. ఇది మంచి పోషకాహారం. ఇందులో క్యాల్షియం, విటమిన్లు, రైబోఫ్లావిన్, భాస్వరం, మెగ్నీసియం, పొటాషియం విస్తారంగా ఉన్నాయి. ఆరోగ్యనిపుణులు దీన్ని ఇమ్యూనిటీ బూస్టర్ అంటారు. యోగర్ట్‌లో ఎన్ని ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయో చూడండి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా, మృదువుగా ఉంచు తుంది. అరుచి, ఆకలి




మందగించడం లాంటి సమస్యలను నివారిస్తుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. జీవక్రియనుమెరుగుపరుస్తుంది. కడుపు బ్బరం, డయేరియా, మలబద్ధకం లాంటి సమస్యలను నివారి స్తుంది. ఊబ కాయం రానివ్వదు. ★

# అందమైన పంచలోహ పట్టీలు



అందెలు,.. ఆడపిల్లలకు రెట్టింపు అందాన్ని తెచ్చిపెడతాయనడంలో సందేహం ఏముంది? ఇవి అమ్మాయిల మనసు దోచుకోవడమే కాదు.. మగవారి గుండెల్లోనూ అలజడి రేపుతుంటాయట. అందుకే కాలి అందియలు ఘల్లుఘల్లుమన రాజహంసలా రావే..గజ్జె ఘల్లుమన్నాదిరో గుండె జల్లుమనానదిరో అంటే సినీ కవులు పట్టాల ప్రత్యేకతను చెప్పకనే చెప్పారు. పట్టీలు, అందియలు, గజ్జెలు..అంటూ ప్రాంతానికో పేరుతో పిలిచే ఇవంటే మగువలకు ఎంతో మురిపెం ఒకప్పుడు పెద్దా, చిన్నా తేడాలేకుండా ప్రతి మహిళా వీటిని ధరించేవారు. అయితే వీటిల్లో ఎక్కువగా వెండివే కనిపిస్తుంటాయి. ఇవి నాడుల్ని ప్రేరేపితం చేసి





ఆరోగ్యంగా ఉంచుతాయనేది పెద్దల నమ్మకం. బంగారాన్ని ధరించేవారు అరుదుగా ఉన్నా.. ఈ మధ్య కాలంలో అచ్చంగా పసిడిని తలపించేలా పంచలోహాలతో చేసిన పట్టీలకూ ప్రాధాన్యం పెరిగింది. పంచలోహాలంటే బంగారం, వెండి, రాగి, జింక్, ఇనుము అనే ఐదు లోహాల





కలయిక. ఇవి అచ్చంగా పుత్తడిని పోలి ఉండటం, మెరుపై ఎక్కువ కాలంల నిలిచి ఉండటంతోవీటితో చేసిన అందెలకూ ఆదరణ లభిస్తోంది. ★

# ఉపవాసం

ఆధ్యాత్మికం



మనమంతా కోరుకునేది ఆనందాన్ని. అందుకు మనశ్శాంతినిచ్చే పూజలూ, ఉపవాసాలూ ఎంతగానో తోడ్పడతాయి. ఉపవాసం గురించి ఆధ్యాత్మికవేత్తలు మనసు ఎంత నిలకడలేనిదో నాలుక కూడా అంతే చంచలమైంది. అది ఎన్నెన్నో రుచులు కోరుకుంటుంది. ఏవేవో తినాలనుకుంటుంది. అలాంటి జిహ్వాచాపల్యాన్ని తగ్గిస్తుంది ఉపవాసం. అంటే కేవలం ఆహారం తీసుకోకపోవడమే కాదు, పుణ్య దినాల్లో దైవాన్ని స్మరిస్తూ గడపటం. భక్తి పేరుతో అనుసరిస్తున్న ఈ ఆచారం శాస్త్ర ప్రకారమూ మంచిదే. 'ఉపవాసం ఉపకారి' అని మనం గుర్తుంచుకోవాలి. ఉపవాసం శారీరకంగా, మానసికంగా చురుగ్గా ఉండేలా చేస్తుంది. ఉపవాసం పూర్తయ్యాక భక్తిశ్రద్ధలతో దైవాన్ని స్మరించుకోవాలి. తర్వాత.. ఆయా కాలాలకు తగ్గట్టు ఆహారం తీసుకోవాలి. పూర్వ రుషులు కందమూలాలు మాత్రం తిని, సరోవరంలో తేటనీరు సేవించి సంవత్సరాల తరబడి తపస్సు చేసుకునేవారు. ఉపవాసం మంచిదైనప్పటికీ బాలలు, వృద్ధులు, రోగులు అభోజనంగా ఉండకూడదు అంటూ హితవు పలికారు. ఉపవాసంతో తోటివారి ఆకలి బాధ అర్థమవుతుందనే ఆంతర్యమూ ఉంది. దాంతో అన్నదానం చేయాలనే స్ఫూర్తి కలుగుతుంది. ఇది అత్యుత్తమ దానం. ఆకలితో ఎవరూ తపించకూడదన్నదే ఉద్దేశం. సాటి మనుషులే కాదు, చుట్టూ ఉన్న మూగజీవాల ఆకలి తీర్చడమూ కర్తవ్యవమే. అన్నం మినహా పండ్లు, ఫలహారాలూ అతిగా సేవించడం ఉపవాసం అనిపించుకోదు. ఇది పెద్ద ఉద్దేశానికి ఆటంకమే. అలాగే దేవుడికి కొబ్బరికాయ, పండ్లు, బెల్లం లాంటివి నైవేద్యంగా సమర్పించడంలో ధర్మసూక్ష్మం ఉంది. అవి ప్రసాదంగా తీసుకోవడం వల్ల నీరసం పోయి శక్తి చేకూరుతుంది. ఆహారం అధికమయ్యే కొద్దీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పొట్టలో కొంతభాగం ఖాళీగా ఉంటే జీర్ణప్రక్రియ సవ్యంగా ఉంటుంది. అనారోగ్యాలు దరిచేరవు. తామ సుగుణాన్ని పెంచే ఆహారం కూడదు. సూర్యాస్తమయం తర్వాత తినకూడదు లాంటివి భక్తి, ఆచారం పేరుతో శ్రేయోదాయకం. ★

# ఆరోగ్యానికి పండ్ల రసాలు

**ఆరోగ్యకరమైన జీవితానికి పునాది పసితనంలోనే** పడుతుందంటారు. అయితే ఆ పునాదులను నిర్మించే బాధ్యత మాత్రం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంది. బయట ఎండలు మండుతున్నాయి కొంచెం తాగిస్తే ఏమవుతుందిలే అన్న భావనతో కొంతమంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు కూడా కూల్‌డ్రింక్స్, చక్కెరలు అధికంగా ఉండే పానీయాలు వంటివి ఇస్తుంటారు. కానీ వీటి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. బాల్యంలో చక్కెర పానీయాలు తాగిన పిల్లలు, భవిష్యత్తులో ఊబకాయం బారిన పడే ప్రమాదం ఉందని స్వాన్సీ యూనివర్సిటీ తాజా పరిశోధనలో వెల్లడైంది. అందుకోసైం పరిశోధకులు 14 వేల మంది బ్రిటిసన పిల్లల ఆహారశైలిని



పుట్టిన నాటి నుంచి పెద్దయ్యేవరకూ పరిశీలించారు. అందులో సోడా, కూల్‌డ్రింక్‌లు లాంటి పానీయాలు తాగే అలవాటు ఉన్న రెండేళ్లలోపు పిల్లలు 24 ఏళ్లు వచ్చేసనరికి ఊబకాయం బారిన పడానదరట. కెలోరీలు, కొవ్వు, ప్రొటీన్, పంచదారలు ఎక్కువగ ఉండడమే అందుకు కారణం. అయితే, తాజా పండ్ల రసాలను తాగిన పిల్లల్లో ఈ సమస్య లేదట. అంతేకాదు, ఇవి తాగిన పిల్లలు పెద్దయ్యాక కూడా చేపలు, పండ్లు, ఆకుకూరలు తినడం లాంటి మంచి ఆహార నియామాలు అలవరచుకుంటే, ఈ డ్రింగ్స్ తాగిన పిల్లలు బర్గర్లు, పిజ్జాలు, ఫ్రెంచ్ ఫ్రైస్, మాంసం, చాక్లెట్లు, స్వీట్లు వంటివి అధికంగా తినడానికి అలవాటు పడ్డారట. అదే క్రమంలో వారిలో అనేక అనారోగ్యాలకు హేతువైన ఊబకాయానికి దారితీసిందట. అందుకే తొలినాళ్లలోనే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లు నేర్పించాలి. అవే వారి ఆరోగ్యానికి శ్రీరామరక్ష! ★

## అక్కడ జగనన్న ఆదేశిస్తే ఇక్కడ రాజన్న అమలు చేస్తాడు!

మెంటాడ, మే 7 ప్రభాతవార్త :



ప్రపంచ స్థాయిలో లేని పథకాలు మన రాష్ట్రంలో ప్రతి ఒక్క ఇంటికి తప్పకుండా అందించడంలో జగనన్న ప్రభుత్వం ఎప్పుడూ ముందున్నదని రాజన్నదొర అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా చంద్రబాబు సీఎం పదవి చేసి ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుసునన్నారు. అలాగే సూపర్ -6 అంటూ అమలు కాని పథకాలను ప్రజలకు వద్దకు తెచ్చి చంద్రబాబు మభ్య పెడుతున్నారన్నారు. చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పి ఇంటి వద్ద వీలు చైర్‌కు పరిమితం చేస్తారన్నారు. అదేవిధంగా మ్యాన్‌ఫెస్టోను అభివృద్ధి చేసే దిశగా విడుదల చేస్తే నమ్మశక్యం గాని, అమలు కాని పథకాల మ్యానిఫెస్టోను పెట్టి ప్రజలను నమ్మించడం ఎంతవరకు సాధ్యమన్నారు. రానున్న 13వ తేదీన పోలింగ్‌లో మీ రాజన్న మీ అందరికీ అందుబాటులో ఉండే దొర మీ కష్టసుఖాల్లో వ్యక్తికి అత్యధిక మెజారిటీతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్ళీ జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా రాష్ట్ర ప్రజలు నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు.

## మా ఓటు రాజన్నదొరకే : వృద్ధులు



సాలూరు, మే 7 ప్రభాతవార్త :

సాలూరు మండలం పెదపదం పంచాయతీ బాగువలసలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వైసీపీ మహిళాధ్యక్షురాలు రెడ్డి పద్మావతి, మండల ఉపాధ్యక్షుడు రెడ్డి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా వాలంటీర్లు మళ్ళీ ఇంటికి రావాలన్నా, పేదవాడి భవిష్యత్ మారాలన్నా, లంచాలు లేని పాలన కొనసాగాలన్నా మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి సీఎం అవ్వాలని, దానికి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొర, అరుకు ఎంపి అభ్యర్థి తనుజారాణికి నాలుగో నెంబర్‌లో ఉన్న ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆ గ్రామంలో ఉన్న వృద్ధులు ప్రతి నెల మీ ఇంటి దగ్గరే పింఛన్లు అందిస్తున్న రాజన్నదొరకే మీ ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో సర్పంచ్ రెడ్డి సుకన్య, చింతాడ బాస్కరరావు, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా సంధ్యారాణి ప్రజలకు చేసిందేమిటో చెప్పగలరా

మక్కువ, మే 7 ప్రభాతవార్త :



అనునిత్యం రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే విధంగా ప్రసంగాలు గుప్పిస్తున్న మాజీ టీడీపీ ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి తన హయంలో ప్రజలకు చేసిందేమిటో బహిరంగంగా చెప్పగలరా అని సాలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొర సవాల్ విసిరారు. మంగళవారం మండలంలోని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కొండపుట్టి, నంద పంచాయతీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రాజన్నదొరకు ఆయా పంచాయతీల ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా రాజన్నదొర నంద పంచాయతీలో మాట్లాడుతూ మండల ఆడపడునంటూ చెప్పుకు తిరుగుతున్న ఆమె గిరిజన ప్రాంత ప్రజలకు అభివృద్ధి చేయలేదని రాజన్న విమర్శించారు. కేవలం ప్రజల సానుభూతి పొందేందుకు నటిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై తనపై విమర్శలు చేయడం సరికాదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేస్తే పేద ప్రజల అభివృద్ధి కుంటుపడుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు చేసిన కుట్రవల్లే పింఛన్‌దారులు అవస్థలకు గురికావాల్సి వచ్చిందని తెలిపారు. మళ్ళీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పింఛనదారులు ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తామన్నారు. మళ్ళీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని గిరిజనులను కోరారు. ఎప్పటిలాగే సంక్షేమ పథకాలు అందాలంటే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, సర్పంచ్‌లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైకాపా నుంచి టీడీపీలోకే చేరికలు

విజయనగరం, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి :



విజయనగరం పట్టణంలో గల 7డివిజన్ నుంచి వైసీపీకి చెందిన కరగాన సూరిబాబు, అవాల గురినాయుడు, పల్ల సంతోష్, కోరాడ రమణతో పాటు 14 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అంతేకాక 12వ డివిజన్ వైకాపా నాయకులు జలగడుగుల ఆనంద్, బండి హేమంత్, కేశవశెట్టి వెంకటేష్, బండి సత్యనారాయణతో పాటు 22 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం 16వ డివిజన్‌కు చెందిన పిళ్ళా మహేష్, పిళ్ళా దిలిప్, మజ్జి సురేష్, ఎం.చైతన్యతో పాటు 25 కుటుంబాల వారు వైసీపీ ప్రభుత్వంపై విసిగి చెంది తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ తీర్థం పుచ్చుకున్న వారందరికీ ఎన్డీఎ కూటమి అభ్యర్థి అదితి గజపతిరాజు సాదర స్వాగతం పలుకుతూ పార్టీ కండువాలను వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడుపై నమ్మకంతో టీడీపీలో చేరారన్నారు. పార్టీలో చేరిన వారందరూ కష్టపడి పని చేసి మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి తమను, పార్లమెంటరీ పార్ల అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించాలి

కంచిలి, మే 7 ప్రభాతవార్త

సోంపేట మండలం ఎర్రముక్కాం, సిరిమామిడి గ్రామాల్లో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, జనసేన ఇన్‌చార్జ్ దాసరి రాజు, బిజెపి కన్వీనర్ నిర్మలరెడ్డి పాల్గొని ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం

టెక్కలి, మే 7, ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం టెక్కలి మండలం అయోధ్యపురం, బన్నువాడ, టెక్కలి పంచాయతీలో గడప గడపకు ఎన్నికల ప్రచారంను ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక ప్రజాహిత కార్యక్రమాలు, అఖిలాంధ్ర తెలుగు ప్రధానికం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులు, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పేర్కొని మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి



ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ అనే నన్ను, ఎంపీగా పోటీ చేస్తున్న పేరాడ. తిలక్‌ను గెలిపించాలి అని కోరారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వనికి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తమ గ్రామానికి వచ్చిన తమ ఆత్మీయ నేతకు గ్రామ ప్రజలు జేజేలు పలికారు. తమ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో ఉన్న అపూర్వ ఆదరణను చూసి పులకించిపోయారు. ప్రజాహితం కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దువ్వాడ వివరించారు. పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసిపి సర్కార్ కే దక్కిందని దువ్వాడ వివరించారు. ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించి, గ్రామాల రూపు రేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రామ రాజ్యాన్ని తలపించే అద్భుతమైన పరిపాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సాకారం అయిందన్నారు. సంక్షేమ రాజ్యం ఇదేవిధంగా కొనసాగా లంటే, అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అంటే, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి అండదండలు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన విజ యం అందించడం ద్వారా సంక్షేమ పథకాలు కలకాలం కొనసాగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల. సుజాత, అయోధ్యపురం పంచాయతీ గొల్లపెల్లి తేజ, ఢిల్లి, బన్నువాడ పంచాయతీ మోహన్, ఫాల్గుణ, సోమేష్, జిల్లా వైసీపీ పార్టీ మహిళా అధ్యక్షులు చింతాడ మంజు, వైస్ ఎంపిపి సభ్యులు మన్నేల కిషోర్, రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కిల్లి అజయ్, టెక్కలి మండలం జేసీయస్ కన్వీనర్ శిగిలిపల్లి మోహన్, టెక్కలి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు, వివిధ హెూదాలలో గల సీనియర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జూన్ 4న పరిపాలన రాజధాని విశాఖలోనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తా

### ఇచ్ఛాపురం బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

ఇచ్ఛాపురం, మే 7 ప్రభాతవార్త



పరిపాలన రాజధాని విశాఖపట్నంలో జూన్ 4న ముఖ్యమంత్రిగా మరోసారి తాను ప్రమాణస్వీకారం చేస్తానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇచ్ఛాపురంలో పర్యటించారు. బహిరంగ సభలో మాట్లాడుతూ ఉత్తరాంధ్రను ఆరు జిల్లాలుగా విభజించి పరిపాలన వికేంద్రీకరణ చేశామని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 400 కోట్ల రూపాయలతో మూలపేట పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతుందని అన్నారు. దీనికి అనుబంధంగా బుడగట్లపాలెం, మంచినీళ్లపేట ఫిషింగ్ హార్బర్లు, పూడిమడక జెట్టీలు నిర్మాణం జరుగుతుందని అన్నారు. బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో ఉందని దీనికి అనుబంధంగా విశాఖపట్నం వరకు ఆరు లైన్ల రహదారి నిర్మాణం కూడా జరుగుతుందని అన్నారు. విశాఖపట్నంలో అథోని డేటా సెంటర్, ఇన్ఫోసిస్ సెంటర్లు ఏర్పాటు చేశామని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నామని అన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్యపై 700 కోట్ల రూపాయలతో హిరమండలం సర్ఫేస్ వాటర్‌తో తాగునీటి సౌకర్యం 80 కోట్ల రూపాయలతో కిడ్నీ హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్‌ను తానే శంకుస్థాపన చేసి తానే ప్రారంభించానని అన్నారు. నాలుగు మెడికల్‌కాలేజీలో ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు. పార్వతీపురం, పాడేరు, నర్సీపట్నం గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని, విజయనగరంలో మరోమెడికల్ కళాశాల ఏర్పాటుచేశామని అన్నారు. విజయనగరంలో జెఎన్‌టియు యూనివర్శిటీ, సాలూరులో గిరిజన విశ్వవిద్యాలయం, కురుపాంలో ట్రైబర్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశామని అన్నారు. ఐటిడిఎ పరిధిలో నాలుగు మోడరన్ కళాశాలలు ఏర్పాటు చేశామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో 400 కోట్ల రూపాయలతో 400 సెల్ టవర్లు ఏర్పాటు చేసి సాంకేతికపరంగా సిగ్నల్ వ్యవస్థ అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాటు చేశామన్నారు. 1.53లక్షల మంది గిరిజన ప్రాంత జనాభాకు 3.23లక్షల పట్టాలు అందజేశామని అన్నారు. ప్రస్తుత ఎన్నికలు ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలు కాదని, రాబోయే ఐదేళ్ల అభివృద్ధి కొనసాగింపుకు జరగబోయే ఎన్నికలని జగన్ గెలిస్తేనే పథకాలు కొనసాగుతాయని చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపు పలికినట్టేనని అన్నారు. మోసం చేయడం చంద్రబాబు నైజం అని చరిత్ర చెబుతుందని అన్నారు. 59 నెలల్లో 2.70 లక్షల కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. చంద్రబాబు హయాంలో తన ఖాతాలో జమ అయ్యాయని అన్నారు. 2014లో వచ్చిన కూటమి ఇచ్చిన మేనిఫెస్టో అమలు చేయకుండా మరోమారు అదే కూటమి సూపర్ సిక్స్ పేరుతో మోసాలకు సిద్ధంగా ఉందని అన్నారు. 31లక్షల ఇళ్లపట్టాలు మహిళల పేరుతో ఇచ్చామని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఢిల్లీ పీఠం కదలలంటే శ్రీకాకుళం ఎంపీ ఓటుకు తొలి అడుగు పడాలని అన్నారు. ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌కు, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ మద్ది చిన్నశ్రీను, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకరాజ్యలక్ష్మి, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాసురెడ్డి, నిమ్మన దాసు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనాన్ని దోపిడీ చేసిన వైసీపీ



ఆముదాలవలస, మే 7 ప్రభాతవార్త

తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్ లక్షల కోట్లు ప్రజాధనం లూటీ చేశారని ఆయన ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన అనంతరం అతని పరివారం ప్రజాధనాన్ని లక్షలాది కోట్లు లూటీ చేశారని శ్రీకాకుళం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పురపాలక సంఘంలో 1వ వార్డు తిమ్మాపురం, 19వ వార్డు పాత ఆముదాలవలస, 20వ వార్డు వెంగళరావుకాలనీ, 21వ వార్డు కుద్ది రాం, ఐదవ వార్డు అక్కివలస, పంతులపేట, తదితర వార్డులో వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు సోదరి తల్లి విజయమ్మ జగన్‌కు అధికారం కట్టబెట్టేందుకు ఎంతో సాయం చేశారని, ఎన్నికల అనంతరం అధికారం చేపట్టిన తర్వాత చిన్నపంచి కూడా ఇవ్వకుండా పక్కన పెట్టేశారని, చెల్లికి తల్లికి మేలు చేయనివాడు రాష్ట్ర ప్రజానీకానికి ఏం చేస్తాడని ప్రశ్నించారు. సంక్షేమం పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. మాట తప్పను మడం తిప్పనని చెప్పి ప్రజలు, ఉద్యోగులకు ఇచ్చిన మాట తప్పారని దుయ్యబట్టారు. కాలనీల పేరుతో నాగావళి, వంశధార నదుల్లో ఇసుకను దోపిడీ చేసి జగన్ అండ్ కో ఇసుక అమ్ముకున్నారని, సామాన్యుడికి ఇసుక అందుబాటులో లేకుండా చేశారని ఆగ్రహంవ్యక్తం చేశారు. రూపాయి ఇచ్చి ప్రజల నుంచి పది రూపాయలు లాక్కున్నారని తప్పుబట్టారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏ గ్రామంలోనైనా అభివృద్ధి జరిగిందా అంటూ ప్రశ్నించారు. నాశిరకం మద్యం అమ్మకాలు చేపట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, మద్యం నిషేదించిన తర్వాతే ఓటు అడిగేందుకు వస్తానని చెప్పిన జగన్‌రెడ్డి మద్యపానం ఎందుకు నిషేదించలేదని నిలదీశారు. తెలుగుదేశం జనసేన బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టనున్నారని ధీమా వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన వెంటనే సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయనున్నామని ప్రజలకు తెలిపారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకువచ్చి రైతుల నెత్తిపై ప్రభుత్వం కత్తి పెట్టిందని మీ తాలుకా భూమి పుస్తకాలపై జగన్మోహన్‌రెడ్డి ఫోటో ఎందుకని నిలదీస్తూనే మీ భూమిపై మీకు హక్కు లేకుండా జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నారని మే 13న జరగనున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని గీత, సంపదరావు మురళీధర్, పాగోటి తవుడు, మాజీ కౌన్సిలర్ రెడ్డి గౌరీ, రెడ్డి రాంబాబు, తంగి గురయ్య, తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని అమర్నాథ్, తమ్మినేని విద్యాసాగర్, బోయిన సునీత, సిమ్మ మాధవి, తదితరులు పాల్గొన్నారు.



## అభ్యర్థి శ్రీనివాస్ సమక్షంలో టిడిపిలోనికి భారీగా చేరికలు

గజపతినగరం, మే 7 ప్రభాతవార్త



గజపతినగరం నియోజక వర్గం పరిధిలోని జామి, గంట్యాడ మండలాలకు చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి కటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ సమక్షంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ తీర్ధంపుచ్చుకున్నారు. భీమసింగి పంచాయితీలోని పాత భీమసింగి కి చెందిన వైసిపి నాయకులు సారిపల్లి నారాయణమూర్తి, జొన్నాడ స్వామిబాబు, గులమజ్జి నాగభూషణం, నేటేత్తి రమణ, మజ్జి సత్యనారాయణ,శ్రీను,దుప్పాడ కృష్ణ,బాలి మనోజ్, బాలి వినోద్, నాగరాజు తదితరులు పార్టీలో చేరారు. వీరికి టిడిపి కండువాలు కప్పి అభ్యర్థి శ్రీనివాస్ టిడిపి పార్టీలోనికి ఆహ్వానించారు. అలాగే గంట్యాడ మండలంలోని బుడతనాపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల ఉపాధ్యక్షులు రంధి రామునాయుడు ఆధ్వర్యంలో శెట్టి బలిజ సామాజిక వర్గానికి చెందని వైసిపి నాయకులు సరిపల్లి ఎర్రినాయుడు,సరిపల్లి అక్కునాయుడు,సరిపల్లి గంగరాజు,పిట్ట కృష్ణ, పిట్ట గణేష్,రెడ్డి తరుణ్,సారిపల్లి శ్రీను, పిట్ట ఎర్రయ్య,పిట్ట కొండబాబు తదితరులు టిడిపిలో చేరారు. అలాగే కొండతామరాపల్లి గ్రామానికి చెందిన ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి నరకాసుర పాలన నకు విసుగుచెంది తమ పార్టీలోనికి వీరందరూ చేరినట్లు ప్రకటించారు.

## వైసిపి పాలనలో కుంటుపడిన అభివృద్ధి

### కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి లోకం నాగమాధవి ఆరోపణ

నెల్లిమర్ల, మే 7 ప్రభాతవార్త :



వైసిపి హాయాంలో గత ఐదేళ్ల కాలంలో నియోజక వర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, సంక్షేమ పాలన అందించడంలో వైసిపి పాలకులు విఫలమయ్యారని టిడిపి,జనసేన, బిజెపి కూటమి ఎంఎల్ఎ అబ్యర్థి లోకం నాగమాధవి ఆరోపించారు. జన విజయ యాత్రలో భాగంగా ఆమె మంగళవారం భోగాపురం మండలం రామచంద్రపేట, రావివలస, గల్లిపేట, బైరెడ్డి పాలెం,రెడ్డి కంచేరు,గూడెపువలస గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, టిడిపి భోగాపురం మండల కమిటి అద్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెకు అన్ని గ్రామాల్లోనూ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మద్దతుగా నినాదాలతో మార్మోగించారు. పూలవాన కురిపించారు.ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో ఎంఎల్ఎ గా ఉన్న బడ్డుకొండ అప్పలనాయుడు నియోజక వర్గాన్ని పీల్చి పిప్పి చేశారని విమర్శించారు. పేద ప్రజల సమస్యలను పెడచెవిన పెట్టారని, నియోజక వర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, ప్రతి ఇంటికి కుళాయి అని 2019లో ప్రజలకు హామి ఇచ్చిన అధికారంలోనికి వచ్చిన తర్వాత తాగునీటి ప్రోజక్టులపై దృష్టి సారించలేదని ఆమె విమర్శించారు. భూదందాలు,బలవంతపు సెటిల్మెంట్‌లు,కబ్జాలతో నియోజక వర్గానికి కేరాఫ్‌గా మారారని ఆరోపించార. ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ఇంటికి వెళ్లినా కనీస స్పందన ఉండేది కాదని ఆమె పేర్కొన్నారు.మత్స్యకారులను ఇటుకవలు,గీత కార్మికులను గత ఐదేళ్లగా నియోజకవర్గంలో అణగదొక్కాడని వాళ్లకు ఆర్థిక సుస్థిరత కల్పించలేదని , యువత పరిశ్రమలు లేక ఉపాధి లేక గత ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆమె అన్నారు. భోగాపురం భూనిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిల విషయంలో బడ్డుకొండ అప్పలనాయుడు అవకవతవకలకు పాల్పడిన విషయం నియోజక వర్గం అంతా తెలుసని అలాంటి వ్యక్తి మళ్లీ వచ్చి ఓటు అడగడం హాస్యాస్పదంగా ఉందని మాధవి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు,కర్రోతు సత్యనారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## టెక్కలిని జగనన్నకు కానుకగా ఇద్దాం



### రెడ్డిక సామాజిక వర్గం ఆత్మీయ సమ్మేళనం సభలో కాయల వెంకటరెడ్డి

సంతబొమ్మాళి, మే 7

ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గంలో అత్యధికంగా ముఖ్య బలం ఉన్న మనం ఈ ఎన్నికల్లో ఐక్యంగా పని చేసి దువ్వాడను గెలిపించి ముఖ్యమంత్రి జగనన్నకు కానుకగా ఇద్దామని ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



పిలుపునిచ్చారు. సంతబొమ్మాళి మండలం హెచ్‌ఎన్‌పేట వైసీపీ కార్యాలయం ఆవరణలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రెడ్డి సామాజికవర్గం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడడం మనందరి లక్ష్యమని అందుకు మనమంతా ఈ ఐదు రోజులు బాధ్యతగా పని చేయాలని ఆయన కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కువ సంఖ్య బలం ఉన్న మనకు గత పాలకులు నిర్లక్ష్యం వల్ల చట్ట సభలలో సముచిత స్థానం దక్కలేదన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక రెడ్డిక సామాజికవర్గాన్ని గుర్తించారని అనాన్రు. ఇక్కడ వ్యక్తులు ముఖ్యం కాదు వ్యవస్థ ముఖ్యమని, జగనన్నను దృష్టిలో పెట్టుకుని మనమంతా పని చేయాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. గడచిన ఎన్నికల అనంతరం జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో జెడ్పీటీసీగా పోటీ చేసిన పాల వసంతరెడ్డికి సంతబొమ్మాళి మండలంలో 14వేల పైచిలుకు ఓట్లు మెజార్టీ వచ్చిందని ఈ ఎన్నికల్లో కూడా ఆ మెజార్టీ తగ్గకుండా మీరంతా పని చేయాలని ఆయన కోరారు. గతసారి జరిగిన ఎన్నికల్లో సునామిలా అత్యధికంగా స్థానాలు గెలిచిన జగనన్న టెక్కలి ఇచ్ఛాపురంలో గెలవకపోయినా ఈ రెండు నియోజకవర్గాల్లో మునుపెన్నడూ లేని అభివృద్ధి చేశారని అందుకు మూలపేట పోర్టు నిదర్శమని అన్నారు. బావనపాడు సర్పంచ్ బుద్దా మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలువురు రెడ్డిక సామాజికవర్గం నాయకులు మాట్లాడారు. టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎఎంసి చైర్మన్ సుగ్గు పుణ్యావతి, పరపటి మీనకేతన్‌రెడ్డి, పిలక రవికుమార్, రెడ్డి పాల మహేష్‌రెడ్డి, నక్క భీమారావు, మోడీ భాస్కర్‌రెడ్డి, బుద్దా రాజ్యలక్ష్మి, రెడ్డి సామాజికవర్గం నాయకులు పాల్గొన్నారు.

## బాబు నియంత్రణలో ఎన్నికల కమిషన్

### వైసిపి అభ్యర్థి, ఎంఎల్ఎ బొత్స విమర్శ

గజపతినగరం, మే 7 ప్రభాతవార్త



రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు అధీనంలో ఉందని ఎంఎల్ఎ, వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు చంద్రబాబునాయుడు ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలుపై ఆంక్షలు విధించడం, పేద ప్రజలపై కక్ష సాధింపు చర్యగా ఉందని విమర్శించారు. పేద ప్రజలకు మేలు చేయలేని చంద్రబాబు తమ ప్రభుత్వం మేలు చేస్తుంటే చూసి ఓర్వ లేక పోతున్నాడని దుయ్యబట్టారు. ప్రకక రాష్ట్రం అయిన తెలంగాణలో రైతుల ఇన్‌పుట్ సబ్సిడీకి ఎటువంటి ఆంక్షలు లేకపోగా మన రాష్ట్రంలో ఈసి ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ నెల ఏడు లక్షల రైతులకు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ అలాగే 610 కోట్ల విద్యదీవెన, చేయూత పథకాలు పంపిణీ కి సంబంధించి ఈసి ఆంక్షల వల్ల సకాలంలో లబ్దిదారులకు అందజేయలేని పరిస్థితి ఏర్పడిందని అప్పలనర్సయ్య అన్నారు. ప్రస్తుతం నడుస్తున్న పథకాలపై ఆంక్షలు విధించడం దేశంలో ఎక్కడా లేదన్నారు. చంద్రబాబునాయుడు ఫిర్యాదుల వల్లనే ఈసి ఈ విధంగ వ్యవహరిస్తున్నదని దీని వల్ల లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. చంద్రబాబునాయుడుకు ఓటమి భయం పట్టుకుందని, అందువల్లనే ప్రభుత్వ పథకాలను అడ్డుకుంటున్నారని అన్నారు. 14 సంవత్సరాలుసిఎం పనిచేసిన ఆయన తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే పరిస్థితి లేకపోయిందని ఎద్దేవా చేశారు. ఈసి తన నిర్ణయాలను పునఃసమీక్ష చేయాలని కోరారు. తమ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను విమర్శలు చేసిన చంద్రబాబునాయుడు అవే పథకాలను కాపీ కొట్టి తన మేనిపెస్టోలో పెట్టుకున్నారని విమర్శించారు. ఎన్నికల్లో మరో సారి చంద్రబాబుకు ఓటమితప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గార తవుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు,మండల సురేష్, రేగ సురేష్ కర్రి రామునాయుడు, కర్రి నానాజీ, కనకల సుబ్రహ్మణ్యం,బయిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## కేశుపురంలో నీలోత్పల ప్రచారం



ఇచ్ఛాపురం, మే 7 ప్రభాతవార్త

తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి బెందాళం అశోక్ సతీమణి నీలోత్పల కేశుపురం పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. సన్యాసిపుట్టుగ, నీలాపుపుట్టుగ, కేశుపురం, బూర్జపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అశోక్‌ను, ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, దుర్గాసి నీలవేణి, మంగి లక్ష్మి, దక్కత కామేశ్వరరావు, సాడి సహదేవరెడ్డి, కె.నరేంద్ర, పెదిని బాబ్జీ, లోపింటి పద్మనాభం, కాళ్ల గోపి, ధర్మరాజు, బోరుభద్ర లోహిదాసు, నూకరాజు, పురుషోత్తం, లోకనాధం, భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.



## Format C-1

### Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate: MARADANA VENKATA NAIDU,S/o Ramaswamy, Door No.1-155, Nalla Veedhi, Uddavolu Village, Terlam Mandal, Vizianagaram District.

Name of Political Party : JAI BHEEM RAO BHARATH PARTY

Name of election : GENERAL ELECTION 2024 (ALPA)

Name of Constituency : 14-BOBBILI

I, MARADANA VENKATA NAIDU (Name of Candidate) a candidate for the above mentioned election. Declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases:

| S.No. | Name of Court | Cases No. and Date | Status of Case(s) | Section of the Acts Concerned & brief description of office(s) |
|---|---|---|---|---|
| 1. | District Court, Srikakulam | 310/2023 Dt.15-07-2023 | Pending at Srikakulam District Court. | Sec. No.302/120, 153, 505 |

In the case of election to Council of States or election to Legislative Council by MLA's mention the election concerned in place of name of constituency.

8-5pg10.qxd:8-5pg10.qxd 1/1/02 6:29 AM Page 1




# ఏకపక్ష మ్యాచ్‌లకు చెక్

## హైబ్రిడ్ పిచ్‌లపై ఆట

## ఐపిఎల్‌లో మరో ప్రయోగం

### బ్యాటర్లు, బౌలర్లకు సమాన అవకాశం





**న్యూఢిల్లీ:** క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణపై భారత్ మరో కొత్త ప్రయోగానికి తెరతీసింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో ఇప్పటికే కొత్త రూల్స్‌తో ప్రయోగాలు చేస్తున్న బిసిసిఐ మరో ప్రయోగానికి రెడీ అయింది. ఏపక్షంగా సాగుతున్న మ్యాచ్‌లకు చెక్ పెట్టే లక్ష్యంతో దేశంలోనే తొలి సారిగా హైబ్రిడ్ పిచ్‌లను ఏర్పాటు చేసే దిశగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) చర్యలు చేపట్టింది. తద్వారా బ్యాటర్లు, బౌలర్లకు సమానంగా సహకరించేలా హైబ్రిడ్ పిచ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రస్తుతం క్రికెట్‌లో నాన్ హైబ్రిడ్ పిచ్ (డస్ట్, గ్రీన్ పిచ్)లు వాడుతున్నారు. ఇందులో కొన్ని బ్యాటింగ్‌కు అనుకూలిస్తే, మరికొన్ని బౌలింగ్‌కు సహకరిస్తాయి. ఈ నేపథ్యంలో ఈ ఐపీఎల్ సీజనులో ఎక్కువ శాతం ఏకపక్షంగా సాగుతున్నాయి. బ్యాటర్లే బాదేస్తున్నారు తప్ప బౌలర్ల విజృంభణ అంతంత మాత్రంగానే ఉంటోంది. ఇలా ఈ సీజనులో 200కు పైగా స్కోరులు తరచూ నమోదవుతున్నాయి. 200+ లక్ష్యం కూడా నిలవట్లేదు. ఇప్పటి వరకూ జరిగిన 55 మ్యాచ్‌ల్లో 30 ఇన్నింగ్స్‌ల్లో 200+ స్కోరు, 12 సార్లు 190-200 మధ్య రికార్డ్ స్కోర్లు నమోదయ్యాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ అయితే ఏకంగా రెండు సార్ల ఐపీఎల్‌లో కేవలం నాలుగు మ్యాచ్‌ల వ్యవధిలో అత్యధిక స్కోరు రికార్డును బ్రేక్ చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో జరిగిన మ్యాచ్‌లో సన్ రైజర్స్ 287 పరుగుల స్కోరు చేస్తే, ఆ కొండంత లక్ష్యాన్ని ఛేదించే దిశగా బెంగుళూరు జట్టు 262 పరుగుల స్కోరుకు దగ్గరగా వెళ్లింది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ 223 పరుగులు చేస్తే, రాజస్థాన్ రాయల్స్ ఆఖరు బంతికి ఆ లక్ష్యాన్ని ఛేదించింది.

ఇలా ఈ భారీ స్కోర్ల పోరున్నింటిలో బౌలర్లు దారుణంగా తేలిపోయారనే చెప్పాలి. వీటన్నింటికి కారణం పిచ్ నుండి సహకారం ఏ మాత్రం వారికి లేకపోవడమే. అందుకే ఒక్క మంచి బంతిని కూడా బౌలర్లు సంధించ లేక పోయారు. ఇటువంటి పరిస్థితుల్లో బ్యాటర్లు, బౌలర్లకు సమానంగా సహకరించేలా హైబ్రిడ్ పిచ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల స్టేడియం వేదికగా జరిగే ఐపీఎల్ మ్యాచ్ కోసం ఈ హైబ్రిడ్ పిచ్‌లను ఉపయో గించనున్నారు.

ఈ ట్రాక్‌ల్లో సహజసిద్ధమైన గడ్డిని అమరుస్తున్నారు. వీటితో పాటు 5 శాతం పాలిమర్ కూడా కలిసి ఉంటుంది. దీంతో పిచ్‌లు చాలా సేపు తాజాగా ఉంటాయి. బౌలర్లు సమర్ధవంతంగా బంతులు సంధించవచ్చు. స్థిరంగా బౌన్స్ రాబట్టవచ్చు. ఈ హైబ్రిడ్ పిచ్‌లపై తొలి మ్యాచ్ ఈ సీజనులో ఈ నెల 9వ తేదీన పంజాబ్ కింగ్స్‌కు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య హైటెన్షన్ మ్యాచ్ జరగనుంది. ఈ రిజల్ట్ ఆధారంగా త్వరలో అహ్మదాబాద్, ముంబయి స్టేడియంలలో కూడా ఈ హైబ్రిడ్ పిచ్‌లను ఏర్పాటు చేయనున్నారు.



# మహిళా టి20లో ఎదురు లేని భారత్

### బంగ్లాతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 4 ఆధిక్యత

### ఈ నెల 9 జరగనున్న చివరి మ్యాచ్

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ టూర్‌లో ఉన్న టీమిండియా మహిళల క్రికెట్ జట్టు వరుస విజయాలతో ఎదురు లేకుండా పోయింది. బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ టీమ్‌తో జరుగుతున్న 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ మహిళా టీమ్ తమదైన శైలిలో విరుచుకుపడుతోంది. వరుసగా నాలుగో టీ20లోనూ బంగ్లాదేశ్ జట్టును చిత్తుచేసి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 4-0తో ఆధిక్యంలో నిలిచింది. తాజాగా వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో ఇండియా 56 పరుగులు (డక్ వర్త్) తేడాతో గెలిచింది. 14 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత ఇండియా 6 వికెట్ల నష్టానికి 122 పరుగుల చొప్పున స్కోర్ సాధించింది.

హర్మన్ ప్రీత్ కౌర్ 26 బంతుల్లో 39 పరుగులు, 5 ఫోర్లు కొట్టగా, రిచా ఘోష్ 15 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, శృతి మంధాన 18 బంతుల్లో 22 పరుగులు, 3 ఫోర్లు, దయాలన్ హేమలత 14 బంతుల్లో 22 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సులతో రాణించారు. ఇక షఫీలీ వర్మ 4 బంతుల్లో 2 పరుగులకే ఔట్ అయింది. అలాగే సజీవన్ సజన 5 బంతుల్లో 8 పరుగులు, ఒక ఫోరుతో నాటౌట్‌గాను, పూజా వస్త్రాకర్ 2 బంతుల్లో ఒక పరుతోనే ఔటయింది. ఆ తర్వాత బంగ్లాదేశ్ ఉమెన్ టీమ్ టార్గెట్‌ను 125 రన్స్‌గా లెక్కగట్టగా ఛేజింగ్‌లో ఆ టీమ్ 14 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 68 పరుగుల స్వల్ప స్కోరు మాత్రమే చేసింది. దిలారా అక్తర్ 25 బంతుల్లో 21 పరుగులు, 2 ఫోర్లు, రుబియా హైదర్ 17 బంతుల్లో 13 పరుగులు, ఒక ఫోరు, షహారోఫా ఖతన్ 11 బంతుల్లో 11 పరుగులు చేసి, 2 ఫోర్లు చేసి బంగ్లాదేశ్ జట్టు స్కోరుకు ఊపిరి పోయగా, రీతు మోని 6 బంతుల్లో ఒక రన్, ముర్షిదా ఖాతూన్ 5 బంతుల్లో ఒక రన్, నిగర్ సుల్తానా 2 బంతుల్లో 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు టీమిండియా ప్లేయర్ హర్మన్‌కు లభించింది. ఇక బాంగ్లాదేశ్, భారత్ మధ్య 5 మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటి వరకూ 4 మ్యాచ్‌లు జరగ్గా, చివరి మ్యాచ్ ఈ నెల 9వ తేదీన జరగనుంది.



## విశ్వ క్రీడలకు భారత్ అథ్లెట్ల అర్హత

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పురుషుల, మహిళల 4/400 రిలే జట్లు బెర్తును దక్కించుకున్నాయి. నసావు (బహమన్) వేదికగా జరుగుతున్నప్రపంచ అథ్లెటిక్స్ రిలేస్‌లో భారత్‌కు రెండో స్థానం దక్కడంతో ఇరు జట్లకూ ఒలింపిక్స్‌కు కోటా ఖరారైంది. మహిళల విభాగం రెండో రౌండ్ హీట్‌ను తెలుగమ్మాయి జ్యోతికా శ్రీదండి, రూపాలీ చౌదరీ, ఎంఆర్ పూవమ్మ, సుభా వెంకటేషన్ 3 నిముషాల 29.35 సెకన్లలోనే పూర్తి చేసి 3 నిముషాల 28.54 సెకన్లలో పూర్తి చేసిన జమైకా తర్వాత రెండో స్థానంలో నిలిచారు. మరోవైపు 4/400 రిలే రేసులో మహ్మద్ అనాస్, మహ్మద్ అజ్మల్, అరోకియా రాజీవ్, అమోజ్ జాకబ్‌తో కూడిన పురుషుల జట్టు 3 నిముషాల 3.23 సెకన్ల వ్యవధిలో లక్ష్యాన్ని పూర్తిచేసింది. అమెరికా 2 నిముషాల 59.95 సెకన్ల వ్యవధితో అగ్రస్థానాన్ని దక్కించుకుంది.

## ఏసియన్ బాక్సింగ్‌లో భారత్ గోల్డెన్ పంచ్‌లు



**న్యూఢిల్లీ:** ఏషియన్ అండర్-22 యూత్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో భారత యువ బాక్సర్లు తమ ప్రత్యర్థులను పసిడి పంచ్‌లతో అదరగొడుతున్నారు. ఆస్తానా వేదికగా జరిగిన వేర్వేరు కేటగిరీలలో భారత్ బాక్సర్లు ఐదు స్వర్ణాలను కైవసం చేసుకున్నారు. పురుషుల 48 కిలోల ఫైనల్‌లో బ్రిజేష్ 5-0 తేడాతో కిర్గిస్థాన్‌కు చెందిన ముమినోవ్‌ను మట్టి కరిపించాడు. 51 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ ఆర్యన్ కిర్గిస్థాన్‌కు చెందిన కమిలోవ్‌ను ఓడించి భారత్ ఆనందాన్ని డబుల్ చేశాడు. అలాగే 63.5 కిలోల విభాగంలో యశ్వర్ధన్ 4-1తో తజకిస్థాన్ బాక్సర్ గపురోవ్ రుస్తన్‌ను చిత్తు చేశాడు.

ఇక మహిళా బాక్సింగ్‌లో సైతం భారత్ గోల్డెన్ పంచ్‌లు విసిరారు. మహిళల 52 కిలోల కేటగిరీలో నిషా 5-0తో కజకిస్థాన్‌కు చెందిన ఒటిస్ బెను మట్టికరిపించగా, 52 కిలోల విభాగంలో లక్ష్మి రిఫరీ స్టాప్ ది కాంటెస్ట్ (ఆర్ఎస్‌సి) నిర్ణయంతో మంగోలియాకు చెందిన నోముండరీపై గెలిచి స్వర్ణం గెలుచుకున్నారు. మరో తొమ్మిది మంది తమ ఫైనల్ బౌట్లలో ఓడి సిల్వర్ మెడల్స్‌తో ఇంటిదారి పట్టారు.

# ట్రేడింగ్ వేళలు పొడిగింపు ఇప్పట్లో లేనట్లే!

**ముంబై, మే 7:** డెరివేటివ్స్ సెగ్మెంట్ లో ట్రేడింగ్ సమయంలో పొడిగించేందుకు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ చేసిన ప్రతిపాదనను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి పక్కన పెట్టింది. స్టాక్‌బ్రోకర్ కమ్యూనిటీలో ఈ అంశంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. ఎన్ఎస్ఇ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆశిష్ కుమార్ చౌహాన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో ప్రధాన ఎక్ఛేంజీలైన బిఎస్ఇ, ఎన్ఎస్ఇ కార్యకలాపాలు మధ్యాహ్నం 3.30 గంటలతో ముగుస్తున్నాయి. క్యాష్, ఎఫ్అండ్ఓ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ కూడా అదే సమయంతో నిలిచిపోతోంది. అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా వ్యవహరించేందుకు వీలుగా తొలి దశలో ఇండెక్స్ ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్‌ను సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించాలని ఎన్ఎస్ఇ సెబీకి ప్రతిపాదించింది. రెండో దశలో రాత్రి 11.30 గంటల వరకు, మూడో దశలో క్యాష్ మార్కెట్ ట్రేడింగ్ గంటలను సాయంత్రం 5 గంటల వరకు పొడిగించాలి తన ప్రతిపాదనల్లో పేర్కొంది. దేశీయ కాలమానం ప్రకారం, మన మార్కెట్ల అనంతరం యూరోపియన్ మార్కెట్లు ప్రారంభమవుతాయి. అమెరికా మార్కెట్లు రాత్రి 7 గంటలకు తెరుచుకుంటాయి. దీనివల్ల మార్కెట్ అనంతరం అంతర్జాతీయంగా ఏదైనా పరిణామం జరిగితే, దానికి అనుగుణంగా ట్రేడర్లు అప్రమత్తం అవ్వడానికి వీలుంటుందని ఎన్ఎస్ఇ పేర్కొంది. ఎన్ఎస్ఇ చేసిన ఈ ప్రతిపాదన పట్ల కొందరు స్టాక్ బ్రోకర్లు అభ్యంతరాలు లేవనెత్తారు. ట్రేడింగ్ సమయం పెంపు వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు.




దీనివల్ల అదనపు మ్యాన్ పవర్ కూడా అవసరం పడుతుందని, నిర్వహణ పరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సంప్రదాయ స్టాక్ బ్రోకర్లు, సెబీకి తమ అభిప్రాయాన్ని తెలియచేశారు. డిస్కౌంట్ బ్రోకర్లు మాత్రం గడువు పొడిగింపునకు మొగ్గుచూపారు. ఈ ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో ప్రస్తుతానికి ఈ నిర్ణయాన్ని సెబి పక్కనపెట్టింది. భవిష్యత్తులో బ్రోకర్ల మధ్య ఏకాభిప్రాయం కుదిరితే ట్రేడింగ్ సమయం పెంపు పట్టాలెక్కే అవకాశం ఉంది.

## లావాదేవీల్లో ఫోన్‌పే, గూగుల్‌పే టాప్

**ముంబై, మే 7:** యుపిఐ లావాదేవీల విషయంలో ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటిఎం వాటా నానాటికీ తగ్గుతోంది. ఈ యాప్ వేదికగా చేసే యుపిఐ లావాదేవీలు వరుసగా మూడో నెలా క్షీణించాయి. ఏప్రిల్ నెలకుగానూ ఎన్‌పిసిఐ విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పేటిఎం వేదికగా మార్చిలో 1230.04 మిలియన్ లావాదేవీలు జరగ్గా, ఏప్రిల్ నెలకొచ్చే సరికి 9శాతం క్షీణించి 1117.13 మిలియన్ లావాదేవీలు మాత్రమే నమోదయ్యాయి. మొత్తం యుపిఐ లావాదేవీల్లో కంపెనీ వాటా సైతం 8.4శాతానికి చేరింది. ఫిబ్రవరిలో ఈ వాటా 10.8శాతంగానూ, మార్చిలో 9.13శాతంగానూఉంది. ఇక యుపిఐ లావాదేవీల్లో ఫోన్‌పే, గూగుల్ పే హవా కొనసాగుతోంది. 6500 మిలియన్ లావా దేవీలతో 48.8శాతం మార్కెట్ వాటాతో ఫోన్‌పే అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, 5,027.3 మిలియన్ లావాదేవీలు, 37.8శాతం వాటాతో రెండో స్థానంలో గూగుల్‌పే కొనసాగుతోంది. లావాదేవీలు, మార్కెట్ వాటా పరంగా తక్కువే అయినప్పటికీ, ఇతర యాప్‌ల నుంచి పెద్దగా పోటీ లేకపోవడంతో పేటిఎం మూడో స్థానంలో కొనసాగుతోంది. క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపుల కోసం ఉపయోగించే క్రెడ్ యాప్ నాలుగో స్థానంలో ఉంది. ఏప్రిల్ నెలలో 138.46 మిలియన్ లావాదేవీలను ఈ యాప్ నిర్వహించింది. పేటిఎం లావాదేవీలతో పోలిస్తే ఎనిమిదోవంతు మాత్రమే.




యుపిఐలావాదేవీల విషయంలో ఫోన్‌పే, గూగుల్‌పే మొదటి నుంచీ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. పేటిఎం మూడోస్థానంలో ఉన్నప్పటికీ, ఒకప్పుడు మెరుగైన మార్కెట్ వాటా ఉండేది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఎప్పుడైతే ఆర్‌బిఐ చర్యలు తీసుకుందో అప్పటి నుంచి పేటిఎం లావాదేవీల్లో పతనంమొదలైంది. మార్కెట్‌వాటాలో క్షీణత మొదలైంది. ఆ సమయంలో టాప్-2లో ఉన్న యాప్‌ల మార్కెట్ వాటా పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం థర్డ్ పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్‌గా పేటిఎం వ్యవహరిస్తోంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్ బ్యాంకులు పేటిఎంకు పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ బ్యాంకులుగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పేటిఎం తన స్థానాన్ని పదిలం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.

## భారత్ ఎఫ్ఎంసిజి 6.6శాతం వృద్ధి

**న్యూఢిల్లీ, మే 7:** భారతీయ ఎఫ్ఎంసిజి పరిశ్రమ 6.6శాతం వృద్ధిని కనబరుస్తుందని ఒక నివేదిక వెల్లడించింది. 2023 మొదటి మూడు నెలల్లో నమోదైన 3.1శాతం వృద్ధితో పోలిస్తే, ఈ త్రైమాసికంలో వాల్యూమ్ పరంగా దానిని అధిగమించిందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా ఒకప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఎఫ్ఎంసిజికి మంచి ఆదరణ ఉండగా, రాను రాను అది కాస్త క్షీణిస్తుంది. ఇదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి క్రమంగా పెరుగుతోంది. 2024 మొదటి త్రైమాసికంలో గ్రామీణ వృద్ధి, పట్టణ వృద్ధిని మించి పోయింది. గతంలో పోలిస్తే, ఈ త్రైమాసికంలో 5.7శాతం పడిపోయింది. జాతీయ స్థాయిలో ఆహార, ఆహారేతర రంగాలు రెండూ వినియోగ వృద్ధికి దోహదపడ్డాయి. మార్చి 3, 2024 వరకు మూడునెలల్లో, నాన్-ఫుడ్ కేటగిరీకి ఎక్కువ డిమాండ్ ఉంది. అదే ఆహార రంగంలో వాల్యూమ్ వృద్ధి నాలుగవ త్రైమాసికంలో 5.3శాతం నుంచి వరుసగా 4.8శాతానికి తగ్గింది. దీనికి వ్యతిరేకంగా ఆహారేతర వర్గాలు మెరుగుపడ్డాయి. నాలుగవ త్రైమాసికం 2023లో 9.6శాతంతో పోలిస్తే సమీక్ష కాలంలో 11.1 శాతానికి చేరుకుంది. దీనిలో గ్రామీణ ప్రాంతాల్లో నుంచి 12.8శాతం వృద్ధి చెందింది. ప్రత్యేకించి వ్యక్తిగత సంరక్షణ, పర్సనల్ కేర్ అండ్ హోమ్ కేర్ విభాగాలకు మంచి ఆదరణ నెలకొంది. ఎఫ్ఎంసిజి పరిశ్రమలో పెద్ద, చిన్న కంపెనీల మధ్య పోటీ నెలకొంది. పెద్ద కంపెనీలతో పోలిస్తే గత రెండు త్రైమాసికాల్లో చిన్న తయారీదారులు ఆహారేతర విభాగాలలో ఎక్కువ వాల్యూమ్ వృద్ధి రేటును చూపించారని నివేదిక పేర్కొంది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నా, సూచీలు గరిష్టస్థాయిలకు చేర డంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. ఉదయం సెన్సెక్స్ 73,973.30 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 73,259.26 పాయింట్ల వద్ద కనిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 383.69 పాయింట్లు నష్టపోయి 73,511.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 140.90 పాయింట్లు నష్టపోయి 22,302.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.52గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, టిసిఎస్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై రాణించగా, హాంకాంగ్ మార్కెట్లు నష్టపోయాయి.



# వాణిజ్యం

## ఆఫీసు అమ్మేస్తున్న అదానీ..


**ముంబై, మే 7:** దేశ ఆర్థిక రాజధాని ముంబై లో అదానీగ్రూప్ కంపెనీ తనకున్న 10 అంత స్తుల ఆఫీసు కార్యాలయాన్ని విక్రయించాలని నిర్ణయించింది. మహానగరంలోని ఎక్కువగా రద్దీ ఉండే కమర్షియల్ ఏరియా అయిన బాంద్రా కుర్లా కాంప్లెక్స్ ఏరియాలో ఉన్న అదానీ రియాల్టీకి చెందిన వాణిజ్య సముదా యాన్ని విక్రయించడానికి సిద్ధమైంది. విక్రయించబోతున్నది అదానీ గ్రూప్ రియల్ ఎస్టేట్ విభాగమైన అదానీ రియాల్టీకి చెందిన కార్యాలయ భవనం అని తెలుస్తోంది. 10 అంతస్తుల ఆఫీస్ బిల్డింగ్ ఇన్‌స్పైర్ బికెసికెసిని విక్రయించేందుకు అదానీ రియాల్టీ కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్న విషయం విదితమే. తాజాగా అదానీ గ్రూప్ ఈ బిల్డింగ్ విక్రయంకోసం అమెరికాకు చెందిన ప్రసిద్ధ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ బ్లాక్‌స్టోన్ గ్రూప్‌తో సీరియస్ చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. ఈ ప్రాపర్టీని అమెరికా ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న ప్రైవేట్ ఈక్విటీ సంస్థ రూ.1,800 కోట్ల నుంచి రూ.2వేల కోట్లు వెచ్చించి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే చాలా కాలంగా అదానీ గ్రూప్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ విభాగం ఈ ప్రాపర్టీని విక్రయించి 10 అంతస్తుల కార్యాలయ భవనాన్ని మానిటైజ్ చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న విషయం విదితమే. దీని విక్రయానికి అదానీ గ్రూప్ గతంలో బ్రూక్‌ఫీల్డ్ ఇండియా, షాపూర్జీ పల్లోంజీ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్‌తో సహా దేశవిదేశాల్లోని ప్రముఖ పెట్టుబడిదారులతో చర్చలు జరిపింది. బ్లాక్‌స్టోన్ గ్రూప్ కూడా ఇంతకుముందు ఆస్తిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపింది. చాలా సంవత్సరాల తర్వాత అదానీ రియల్టీ మళ్లీ ఆస్తిని కొనుగోలు చేయడానికి అమెరికా సంస్థ ఆసక్తి కనబరుస్తోంది. కరోనా మహమ్మారి సమయంలో అనిశ్చితి కారణంగా 2020లో చర్చలు విఫలమయ్యాయి. అయితే ఇప్పుడు ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ ఫెరగడంతో బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ ప్రాంతం విలువపెరిగింది. కాబట్టి ఈ ప్రాపర్టీని కొనేందుకు అమెరికాపెట్టుబడి సంస్థ తన ఆసక్తిని కనబరుస్తున్నట్లు తెలిసింది.



## ఇంటెల్‌తో మెక్‌కాఫే టైఅప్

**ముంబై, మే 7:** యుఎస్ ఆధారిత సైబర్ సెక్యూరిటీ కంపెనీ మెక్‌కాఫే అమెరికన్‌చిప్ తయారీ సంస్థఇంటెల్ సహకారంతో డీప్‌ఫేక్ డిటెక్షన్ టెక్నాలజీను రూపొందిస్తుంది. కథనాల ప్రకారం మెక్‌కాఫే డీప్‌ఫేక్ డిటెక్టర్ సింథటిక్ కంటెంట్‌ను గుర్తించడానికి ఇంటెల్‌కోర్ అల్ట్రా ప్రాసెసర్‌లలోని న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్ (ఎన్‌పియు)ను వాడు కుంటూ ఏఐ అల్గారిథమ్‌లను అమలు చేస్తుంది. ఇది పని చేస్తుందని కంపెనీ తెలిపింది. ఈ సందర్భంగా మెక్‌కాఫే చీఫ్‌టెక్నాలజీ ఆఫీసర్ స్టీవ్ గ్రోబ్‌మాన్ మాట్లాడుతూ, 'ఇంటెల్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభవాన్నిస్తుంది. ఏఐ రూపొందించిన డీప్‌ఫేక్‌ల్లో నకిలీ వాటిని గుర్తించేలా కొత్త టెక్నాలజీను వాడుతున్నాం.

డీప్‌ఫేక్ ప్రాసెసింగ్‌కోసం వ్యక్తిగత డేటాను క్లౌడ్‌కు పంపాల్సిన అవసరం లేకుండా విశ్లేషణ మొత్తం డివైజ్‌లోనే జరుగుతుందని మెక్‌కాఫే తెలిపింది. ఈ ప్రక్రియ వినియోగదారు గోప్యతకు ప్రాధాన్యం ఇస్తుందని చెప్పింది. ఈ టెక్నాలజీ పనితీరును 300శాతం మెరుగుపరిచేలా కొత్త విధానం ఉపయోగ పడుతుందని తెలిపింది. రానున్న కొన్ని నెలల్లో డీప్‌ఫేక్ సంబంధించిన విడియోలను కనుగొనేందుకు మరిన్ని ల్యాంగ్వేజీలను వినియోగించనున్నట్లు చెప్పింది. మెక్‌కాఫే డీప్ ఫేక్ డిటెక్టర్ ఏఐ ఆధారిత టెక్నిక్‌లను వినియోగిస్తుంది. ఏఐ ట్రాన్స్‌ఫామ్ ఆధారిత 'డీప్ న్యూరల్ నెట్‌వర్క్' మోడల్‌లతో



ఇంటెల్ కోర్ అల్ట్రా ప్రాసెసర్ టెక్నాలజీకు చెందిన ఎన్‌పియును ఉపయోగిస్తున్నాం. దాంతో వినియోగదారులకు శక్తివంతమైన ఏఐ డీప్‌ఫేక్ డిటెక్షన్ సామర్థ్యాలను అందించనున్నామన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.